విమర్శనాత్మక పక్షపత్రిక

సంపాదకుని పరిచయము

"ఆంధ్రధనగార" పత్రిక ఆంధ్రప్రదేశ్ అవతరణా ప్రత్యేక సంచిక ప్రచురిస్తున్నారని నాకు తెలిసినపుడు ఆంధ్రప్రదేశ్‌లోల ఒకజర్నలిస్టుగా నాఆనందానికి అవదులు లేవని నాకు నేను చెప్పు కోవటం కొంత ఆత్మస్తుతి అవుతుందేమే కాని, నేను ఈ క్రింది ఉదహరిస్తున్న నాల్గు మాటలు నిప్పులు చెరిగే నిజాలు – ఎవరుకాదనలేని నగ్నసత్యాలు.

మిత్రులు గుడివాడ జయరామ్ ఈ నాటి ప్రగతి రాజకీయాలకు యువతరం ప్రతినిధి జయరాంజీవితంలో జరుగుబాటు కొరకు సర్దు బాటు తెలియదు. తిరుగుబాటు అలజడి ఆందోళన అతని ఫిలాసఫి. స్వార్థ పూరిత రాజకీయాల శిరస్సుపై గండ్రగొడ్డలి విసరగల హీరో జయరామ్. అని చెప్పటం నిజాన్ని నిలువుటద్దంలో చూపటమే అవుతుంది.

జయరాం ఎవరికి ఏమేరకు మేలు చేసాడనే కంటే చుట్టువున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చునే కంటె యింత చిన్నదైన ఒక చిరు దీపాన్ని ప్రతి రంగములోను వెలిగించటం అతనిలోని ప్రత్యేకత. 1973 లో నిరుద్యోగులను విద్యావంతులను సమైక్య పరచి వారికి స్వయం ఉపాధికల్పనా పధకం క్రింద చౌక డిపోలు కేటాయించడానికి అతను సల్పిన కృషిని అంచనా వేయలేము.

1973 లో హరిజన గిరిజన హాస్టల్సులో పని తీరుపై ఆనాటి గవర్నరు సలహాదారుడు శ్రీ హెచ్. సి. శరీన్‌తో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి హాస్టలు నిర్వహణను ప్రభుత్వ పరంచేయించ డములో శ్రీ జయరాం సల్పిన పోరాటం మరువలేనిది. 1973 లో అస్తవ్యస్తంగా వున్న గుంటూరు మునిసిపాలిటీని సరిదిద్దేందుకు ఒక ఐ.ఎ.యస్. ఆఫీసరు కావాలని పోరాడి శ్రీ జి. పి. రావును స్పెషల్ ఆఫీసరుగా నియమింపచేయడం జయరాం కృషియే.

1978 లో డాక్టరు చెన్నారెడ్డి ప్రభుత్వములో హరిజనులకు ప్రాతినిధ్యములేదని పీడిత తాడిత జనంప్రాతినిధ్యము కొరకు నిరవధిక నిరహార దీక్ష సల్పుతానని అల్టిమేటమ్ ఇచ్చి, వారికి ప్రాతినిధ్యము కల్పించిన ఘనత జయరాంకే దక్కుతుంది.

మద్రాసునగరములో ఆలనా పాలనా లేకుండా వున్న అమరజ్యోతి శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక భవనానికి ప్రతి సంవత్సరము ప్రభుత్వము ద్వారా భవనం పరిపాలనా బాధ్యతకు 35 వేల రూపాయలు గ్రాంటు ఇప్పించేందుకు – ఆంధ్రధనగార సంపాదకునిగా జయరాం చేసిన కృషిని చరిత్రాత్మకమైనది.

ఇలా వ్రాసుకుంటూ పోతూవుంటే మిత్రులు జయరాం సల్పిన పోరాటాలు. కార్యక్రమాలు ఒక పెద్ద ఉద్గ్రంథమైతుంది. ఆంధ్రధనగార సంపాదకునిగా ఒక జర్నలిస్టుగా అతను పోరాటము సల్పని అంశము లేదు.

ఒక మనిషిగా జయరాం గాంధేయవాది, రేపటి తరాన్నిగూర్చి ఆలోచించే స్పంధన పూరిత మైన యువ హృదయం అయితే 'ఏ రంగములోనైనా రాజీలేని రాజకీయ పోరాటం నాది అని' విశ్వశించే యువసేనాని.

"ఆంధ్రధనగార" పత్రికలో నిజాన్ని, నిర్భయముగా ముందుండిచెప్పి యెందరో శత్రువులను కొని తెచ్చుకొన్నారు. ఆయన మంచి కొరకు, మార్పుకొరకు, మరణమైన లెక్కచేయని సేవ అతనిలో వున్నది. అందుకే జయరాం గూర్చి, పరిచయంచేసే అవకాశము నాకులభించినందుకు నాకెంతో ఆనం దంగా వుంది. భవిష్యత్తులో జయరాం తలపెట్టే ప్రతికార్యక్రమము దిగ్విజయం అవుతుంది.

ఏది ఏమైనా ఉరిత్రాళ్లను సహితము ఉయ్యాలలో జంపాలఊగే సాహసం సమయస్ఫూర్తి జయరాంకు భగవంతుడు ఇచ్చిన వరాలు. .... అందుకే అడుగడుగున పిడుగుల మోతతో అతను పయనిస్తున్నా ప్రతిరంగము విద్యావేదిక కావాలనే మరొక సారి భగవంతునుని ప్రార్థించుచున్నాను.

ఇట్లు

"జాగ"

ఆంధ్ర నగారా

ఎడిటర్: గుడివాడ జయరాం సంచలనాత్మక పక్షపత్రిక

ఆంధ్రప్రదేశ్ అవతరణ ప్రత్యేక సంచిక శుభాకాంక్షలతో

ప్రత్యేక సంచిక వెల : రూ. **30-00**

ORIENTAL RESEARCH INSTITUTE
TIRUPATI
No. ......
Date ......
S. V. UNIVERSITY LIBRARY

ముఖచిత్రం —
T. R. ఇంద్ర

ముద్రణ —
రామా ప్రింటర్సు అండ్ బైండర్సు
బాబు ఆర్టు ప్రింటర్సు
సహాయమాత ప్రింటర్సు
ఉషోదయా ప్రింటర్సు
సౌత్ ఇండియా ప్రింటర్సు
గుంటూరు.

కవరుపేజీ ముద్రణ :
శక్తి ప్రోసెస్
రాయపురంరోడ్, మద్రాసు.

కార్యాలయం :
ఆంధ్రనగార
కొత్తపేట
గుంటూరు - 522 001.

105173

సంచిక విడుదల
26 జనవరి 1985

విషయ సూచిక

		పేజీ నెం.
1.	సందేశాలు	1, 2
2.	సంపాదకీయం	3
3.	గేయం	4
4.	దశదిశలూ వెదజల్లి న-మన ఆంధ్ర సంస్కృతి	5
5.	నవయుగ వైతాళికులు	7
6.	భాషా రాష్ట్ర ఉద్యమం-వివరాలు	11
7.	అమరజీవి-ఆంధ్రోద్యమం	12
8.	ఆంధ్రుల చిరకాల వాంఛ	17
9.	ఆంధ్ర ప్రదేశ్ పూర్వగాథ	31
10.	సంచార జాతులు	34
11.	మన రాష్ట్రపతులు	39
12.	మన గవర్నర్లు	43
13.	మన ముఖ్యమంత్రులు	57
14.	మరపురాని మన ముఖ్యమంత్రులు-సభాపతులు	67
15.	ఆంధ్ర ప్రదేశ్‌లోని పండుగలు	70
16.	ఆంధ్ర ప్రదేశ్ తొలి గవర్నరు-తొలి ప్రధాన కార్యదర్శి	73
17.	అల్లూరి సీతారామరాజు	74
18.	తెలుగు గవర్నర్లు	75
19.	ఆంధ్ర ప్రదేశ్‌లోని కళలు	77
20.	ఆంధ్ర రాష్ట్ర అవతరణ ముఖ్యఘట్టాలు	80
21.	తెలుగునాడు వైతాళికులు	81
22.	మన ఆంధ్ర ప్రదేశ్ ఆస్థాన కవులు	83
23.	తెలుగు సినీ బ్రహ్మ	87
24.	చెంచు పుట్టుక	90
25.	చరిత్ర పుటలలో రాజకీయ చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన గర్తపురి మండలము	91
26.	గుంటూరు జిల్లా నుంచి మంత్రిత్వ స్థాయిలో ప్రసిద్ధి చెందిన ప్రముఖులు	93
27.	గుంటూరు జిల్లా పురోగమనానికి ఆంధ్రా బ్యాంకు	95
28.	గుంటూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి జిల్లా అధికారుల అవిశ్రాంత కృషి	97
29.	గుంటూరు జిల్లాలోని వ్యవసాయరంగ ప్రగతి	102
30.	విధి నిర్వహణలో కలెక్టరు, జాయింట్ కలెక్టరు గార్లు	104
31.	కార్యదక్షతగల రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు	106
32.	ప్రగతి పథంలో గుంటూరు జిల్లా పారిశ్రామిక రంగము	107
33.	మన పొన్నెకంటి హనుమంతరావుగారు	111
34.	ఆంధ్ర దేశ చరిత్రలో ముఖ్య ఘట్టాలు	115



RAJ BHAVAN,
HYDERABAD-500041.
8th January, 1985.

MESSAGE.

I am glad to know that "Andhra Nagara" a Telugu fortnightly published from Guntur is bringing out a Special issue on the 26th January, 1985 commemorating the formation of Andhra Pradesh.

I am confident, the Special issue which highlights some of the important achievements of the State and different facets of the Socioeconomic growth, history and culture will provide a useful referencematerial to the readers.

I wish the publication every success.

(Sd.) SHANKER DAYAL SHARMA

యన్. టి. రామారావు
ముఖ్యమంత్రి

హైదరాబాద్
తేది : 2-1-1985

సందేశం

'ఆంధ్ర నగార' ప్రత్యేక సంచికను - రాష్ట్రానికి సంబంధించిన చారిత్రక అంశాలను, వర్తమాన విశేషాలను, ప్రగతి కార్యక్రమాలను పొందుపరుస్తూ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా వెలువరించడానికి ప్రయత్నిస్తుండడం ఎంతో ముదావహం.

ఈ సందర్భంలో 'ఆంధ్ర నగార' సంపాదకులకు నా అభినందనలు తెలియచేస్తూ, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

ప్రత్యేక సంచిక జయప్రదం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

(సం.) యన్. టి. రామారావు

కె. రోశయ్య

హైదరాబాద్
తేది : 1-1-85

సందేశం

మిత్రులు శ్రీ జయరాంకు,

నమస్తే, ఆంధ్రనగార ప్రత్యేకసంచికను రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ప్రచురించుటకు కృషిజేస్తున్నందుకు సంతోషం. చిరకాలంగా గుంటూరుజిల్లాకు మనరాష్ట్రంలో ఒక ప్రత్యేకత నున్నది. ప్రత్యేక సంచికలో జిల్లాలోని సర్వతోముఖ వికాసాన్ని పొందుపరుచుట శ్లాఘనీయం.

మీ ప్రయత్నం జయప్రదం కావలెనని ఆశిస్తున్నాను.

మిత్రుడు
కె. రోశయ్య.

సంపాదకీయం

ఎందరో మహానుభావులు
అందరకూ మా వందనాలు !

అనాదిగా విశ్వమానవేతిహాసంలో ఓ విశిష్టమైన స్థానాన్ని నిలుపుకున్నది ఆంధ్ర జాతి ఒక్కటేనని చెప్పక తప్పదు.

ఈ జాతికి గత చరిత్ర ఎంతో వున్నది. అయితే ఏనాడు, ఏ దుర్ముహూర్తంలో ఎవరిచేతకాని తనంవల్లనో ఈ ఆంధ్రజాతి ఛిన్నాబిన్నమై ఐక్యతను కోల్పోయింది.

అనేక ప్రాంతాల్లో అనేకానేకుల నాయకత్వంలో, పరపీడన పాలనలో ఈ జాతి మనుగడ సాగించినా, తన ప్రాచీన సంస్కృతినీ, భాషను, సామాజిక ఆచార వ్యవహారాలను మాత్రం కోల్పోకుండా, మరువకుండా నిలబెట్టుకున్నది.

ఛిన్నాభిన్నమైన జాతిని తిరిగి ఒకే చోటకుచేర్చి, జాతి ఐక్యతను నిలబెట్టాలని చాలా, చాలా మంది ఆంధ్ర నాయకులు అనేక ఉద్యమాలు చేపట్టారు. కానీ, స్వార్థపరులైన కొంతమంది తమ అధికారం నిలుపుకోవడంకోసం జాతి ఐక్యతకు అడ్డు గోడల్లా నిలబడ్డారు.

శతాబ్దాలుగా త్రిశంకు స్వర్గంలో బ్రతుకుతూన్న ఆంధ్రులను స్వార్థపరులైన నాయకులనుండి వేరుచేసి, ఈ జాతికొక గుర్తింపు, ప్రత్యేకత తేవాలనే తపనతో 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, తన నూరేళ్ల బ్రతుకును జాతి ఐక్యత కోసం ఫణం పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రావతరణ!....దానితర్వాత సమగ్ర ఆంధ్రప్రదేశ్ అవతరణ ! !

ఆరుకోట్ల ఆంధ్రుల ప్రత్యేకతను, దాని పూర్తి చరిత్రను ప్రచురించి ఆంధ్రులకు ఆంధ్ర ప్రదేశ్ వార్షికోత్సవ సందర్భమున కానుకగా ఇవ్వాలని 'ఆంధ్ర నగారా' ఆశించింది. ఆ కార్యక్రమంలో కృత కృత్యురాలైంది.

ఈ ప్రత్యేక సంచికకు కావలసిన అమూల్యమైన వ్యాసాలను, చారిత్రక విశేషాలను, రాష్ట్ర ప్రగతిశీల కార్యక్రమాల వివరాలను మాకు అందించిన మా మిత్రులందరకూ కృతజ్ఞతలు చెప్పుకోవడం మా విధి.

అంతేకాక, 'ధనమూలమ్ ఇదమ్ జగత్' అన్న సూక్తి ప్రకారం, పత్రికా ప్రచురణకు ప్రకటనలద్వారా తమఆర్థిక సహకారాన్ని, హృదయపూర్వకంగా అందించిన ప్రకటనకర్తలకు మా నమస్సులు!

'కళ కాసుకోసంకాదు - కళ ప్రజలకోసం' అనే మాటను యదార్థంచేసిన ముఖపత్రచిత్ర కారునికి, అన్నివిధాలా మాతో సహకరించి, ఈ పత్రికను సాధ్యమైనంత అందంగా ముద్రించిన వారికి మా అభినందనలు.

ఈ ప్రత్యేక సంచికలో అనేకానేక విషయాలను సేకరించుటలో మేము చాలా చాలా ఇబ్బందుల నెదుర్కోవడం గూడా జరిగింది. అయినాసరే, ఈ కార్యక్రమంలో మేము విజయం సాధించామనే గర్వంతో, ఈ ప్రత్యేక సంచికను కోల్పోయిన ఆంధ్రజాతి కీర్తిని తిరిగి నిలబెట్టిన ఆ అమరజీవి స్మృత్యర్థం చంద్రునికో నూలుపోగన్నట్లుగా సమర్పించుకుంటున్నాం.

లక్ష్యసాధనకోసం శ్రమిస్తున్న 'ఆంధ్ర నగరా' ఆంధ్రులందరిదీ. ఈ పత్రికా నిర్వహణలో అప్పుడు, ఇప్పుడూ, ఎప్పుడూ మీ అండదండలే మా ప్రగతికి మూలం.

"ఎందరో మహానుభావులు - అందరకూ మా వందనాలు"

— ఎడిటర్



జె. బాపురెడ్డి IAS

గేయం

తెలుగంటే వెలుగురా
వెలుగంటే తెలుగురా
తెలుగు వెలుగు దూర దూర
తీరాలను వెలిగెరా!

వెలుగువోలె వినువీధుల
వెడలుటయే తెలుగురా
చెలిమివోలె ఎద ఎదలో
మెలగుటయే తెలుగురా —

మంచి మనసు మాట్లాడే
మాటే మన తెలుగని
మంచి మనిషి అనుటకే
మరో పేరు తెలుగని
నిరూపించు కున్నపుడే
నీ దేశం తెలుగురా
నీ భాష వెలుగురా —

భాషలన్నిటికి తెలుగు
భాష ఆత్మ బంధువని
సంస్కృతులన్నింటికి తెలుగు
సంస్కృతి రససింధువని
చాటుటయే తెలుగురా
సమదృష్టియె వెలుగురా

దశదిశలా వెదజల్లిన
మన ఆంధ్ర సంస్కృతి

కృష్ణా, గోదావరి, తుంగభద్రా నదీజలాలతో పునీతమైనది మన ఆంధ్ర దేశం. ఆంధ్ర సంస్కృతీ విశిష్టతలు, ఆంధ్ర శిల్పకళా నైపుణ్యం ఆంధ్ర వీరుల శౌర్య పరాక్రమాలు వేనోళ్ళ ప్రశంసలందుకొన్నవి. మహిమాన్వితమైన మన ప్రాచీన చరిత్ర పలుశాసనాలలో, తాళపత్ర గ్రంథాలలో యిప్పటికీ నిగూఢంగా దాగి వుంది. ఇవన్నీ యావదాంధ్రులకు గర్వకారణమైన విషయాలు.

ధాన్యకటకం రాజధానిగా శాతవాహనులు రాజ్య పరిపాలన చేశారు. అప్పట్లో ఆంధ్రసాహిత్యం, కళలు, నౌకావ్యాపారం అభివృద్ధి చెందినవి. ఈకాలం 'స్వర్ణయుగ'మని చరిత్రలో పేరుగాంచినది. అమరావతి, నాగార్జునకొండ ప్రాంతాలు ప్రపంచ విఖ్యాతి చెందినవి. అచ్చట స్థాపించబడిన బౌద్ధ విశ్వవిద్యాలయాలు గొప్ప విశిష్టతను సంతరించుకొన్నవి.

క్రీ. శ. 1050 నుండి 1350 వరకు ఓరుగల్లును రాజధానిగా చేసుకొని కాకతీయులు ప్రతాపరుద్రుడు, గణపతి దేవుడు, రాణి రుద్రమదేవి రాజ్య పరిపాలన గావించారు. దక్షిణాన కాంచీపురంవరకు వీరు తమ పాలనను విస్తరింపచేశారు. శాతవాహనుల తర్వాత యింతటి రాజ్యవిస్తరణ గావించిన వారులేరు. మనజాతీయ సంస్కృతిని, కళలను వీరు పెంచి పోషించారు.

ప్రాచీనాంధ్ర శిల్పకళాప్రాభవానికి అమరావతి, నాగార్జునకొండలు ఎట్టి తార్కాణమో ఓరుగల్లు శిల్పాలు మున్నగునవి అంతటి ప్రసిద్ధి చెందినవి.

తుంగభద్రానదీ తీరాన గల హంపీ క్షేత్రం రాజధానిగా శ్రీకృష్ణదేవరాయల సామ్రాజ్యం వర్ధిల్లినది. తెలుగు వైభవంమరల వివిధ రంగాలలో ప్రవర్ధమానమైనది. సంగీత సాహిత్యాలు ప్రసిద్ధి కెక్కినవి.

కాకతీయుల కాలంలో సంస్కృతాంధ్ర కన్నడ భాషలలో మహాపండితుడైన పాల్కురికి సోమనాథుడు ప్రభృతులు; శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాలు ఆంధ్ర భాషా సరస్వతికి మంగళ నీరాజనాలర్పించారు. మన తెలుగు భాష 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్", అని గణుతి కెక్కినది.

క్రీ. శ. 1565 - 1686 వరకు ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన గోల్కొండ సుల్తానులు కూడా ఆంధ్ర సాహిత్యాన్ని, కళలను పోషించారు. అక్కన్న మాదన్నలను మంత్రులుగా నియమించి రాజ్యపాలన సాగించారు. ఇది వారి మత సహనానికి తార్కాణం. గోల్కొండ రాజ్యం ఆంధ్ర రాజ్యమే.

ఔరంగజేబు రాజ్య విస్తరణ కాంక్షతో గోల్కొండ రాజ్యంపై దాడిచేసి తానీషాను

చంపి, ఆంధ్ర దేశాన్ని జయించడంతో పాటు, ప్రక్కనున్న మహారాష్ట్ర, కర్నాటక భూభాగాలను కూడా వశపరుచుకొన్నాడు. ఔరంగజేబు మరణానంతరం మొగల్ సామ్రాజ్యం విచ్ఛిన్నమై పోయింది.

1724 నుండి మనకూ మొగలాయి పాదుషాలకు సంబంధం లేకుండా పోయింది. ఆంధ్ర దేశం అసఫ్‌జాహి వంశం వారి పరిపాలన క్రిందకు వచ్చింది. నిజాం-ఉల్-ముల్క్ హైదరాబాదు ప్రాంతాన్ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకొన్నాడు. 1748 లో ఆయన మరణించాడు. అప్పట్లో వర్తకం పేరున మన దేశానికి వచ్చిన 'ఈస్టిండియా కంపెనీ', క్రమేణా తన రాజ్య విస్తరణకు పూనుకొంది. స్వదేశీ సంస్థానాధీశుల రక్షణల కంటూ, వీరు తమ సైన్యాలను వుంచి, వాటి కయ్యే ఖర్చు నంతనూ ఆయా ప్రాంతాల రాజుల నుండే రాబట్టే పద్ధతి నొకదానిని ప్రవేశపెట్టారు. వారిపై తమ బ్రిటీష్ రెసిడెంట్లను అక్కడ కాపలా పెట్టేవారు. ఇట్టి విధానం వల్ల స్వదేశీ రాజులు వారికి కీలుబొమ్మలైనారు. కడకు భారత దేశ మంతటిపైన బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు సార్వభౌమాధికారం లభించింది. సైన్య సహకార పద్ధతి సంగీకరించిన నిజాం రాజు, కోస్తా ఆంధ్ర జిల్లాలను బ్రిటిష్ ప్రతినిధి క్లయివుకు 1766 లో జాగీరుగా యిచ్చాడు. 1788 లో యిలానే గుంటూరు జిల్లాను యిచ్చివేశాడు. బ్రిటిష్ సైన్య పోషణ ఖర్చుల క్రింద 1800 లో బళ్ళారి, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలను బ్రిటిష్ వారికి దఖలుపరిచాడు. 1801లో నెల్లూరు జిల్లాను ఆర్కాట్ నవాబునుండి బ్రిటిష్ వారు కాజేశారు. వీటినే అప్పట్లో 'దత్త మండలాలని' పిలుస్తుండేవారు. రాయలేలిన సీమ గావున 'రాయలసీమ'గా యివి ప్రస్తుతం వాడుకలోకి వచ్చినవి.

ఈ విధంగా బ్రిటిష్ వారు సంక్రమింప చేసుకొన్న తెలుగు ప్రాంతాన్ని, మదరాసు రాజధానిలో కలిపి, తమ పరిపాలన క్రిందకు తెచ్చుకొన్నారు. హైదరాబాద్, దక్కన్ ప్రాంతం స్వదేశీ సంస్థానంగా వుండిపోయింది. శతాబ్దాల తరబడి ఒకటిగా వుండిన తెలుగుజాతిని విచ్ఛిన్నం చేసినది నిజానికి అసఫ్‌జాహి నవాబులేనని మరువరాదు. వీరిక్కడ ఆంధ్ర భాషను, సంస్కృతిని అణచివేశారు. వాక్సభా స్వాతంత్ర్యాలు మున్నగు పౌరసత్వ హక్కులన్నిటిని కాలరాచివేశారు. నిజాం రాజ్య పాలనలో యితర భాషలను అణచివేసి ఉర్దూకు పట్టంగట్టారు. మతతత్వాన్ని రేకెత్తించి, ప్రజలపై నిరంకుశ పాలన సాగించారు.

With the best Compliments of:

Telephones: Off.: 20856
Res.: 21326

Siva Commercial Corporation

Dealers: 'S C C' Brand Steel and Wooden Furniture, Sofa Sets "M.M. Foam" & Sponge Goods, Fans, Mixers, Grinders, Pressure Cookers and Travel Goods etc.,

RLY. STATION ROAD,

GUNTUR - 522 001 (A. P.)

నవయుగ వైతాళికులు

బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనా ఫలితంగా మన స్వాతంత్ర్యం, సంస్కృతి, అభ్యుదయం కుంటుపడినదని చెప్పవచ్చు. నిద్రాణమైన ఆంధ్ర జాతిని మేల్కొల్పిన నవయుగ వైతాళికులు కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు ప్రభృతులు.

తెలుగు దేశంలో తమ అసంఖ్యాక రచనలు, ప్రసంగాల ద్వారా వీరేశలింగంగారు స్త్రీ విద్యాభివృద్ధికి, సంఘ సంస్కరణకు పూనుకున్నారు. సనాతనాచార పరుల అంధ విశ్వాసాలను ప్రతిఘటించి, స్త్రీ పునర్వివాహాలకు మూలపురుషుడైనారు. 'దేశమును ప్రేమించుమన్నా! మంచి యన్నది పెంచుమన్నా' అనే ఆంధ్ర జాతీయ గీతాన్ని విశాలదృక్పథంతో గురజాడవారు ఆంధ్ర ప్రజలకు అందించారు. వట్టి గొప్పలు చెప్పకోక ప్రజల కింత మేలు చేయమన్నారు. స్వంత లాభము కొంత మానుకొ, పొరుగు వానికి తోడు పడమని ఆయన ప్రబోధించారు. గిడుగు రామమూర్తిగారు వ్యవహారిక భాషావాదాన్ని ప్రచారం గావించి, భాషావిప్లవం తెచ్చారు. కొమర్రాజు లక్ష్మణరావుగారు హైదరాబాదులో 'విజ్ఞాన ఆంధ్ర మండలి' ని స్థాపించి, తెలుగు దేశంలో విజ్ఞాన దీపం వెలిగించారు. ఆ మండలి ద్వారా అనేక చారిత్రిక, వైజ్ఞానిక గ్రంథాలు ప్రకటించి, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించి చైతన్యం కల్గించారు. మత సాంఘిక విప్లవం ప్రారంభించిన వారు రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు.

ఆనాటి జాతీయోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనకున్నా, తెలుగువారి నుత్తేజపరచి, చైతన్యం కలిగించిన వీరి బహుముఖ కృషి అత్యంత శ్లాఘనీయమైన దనుటకు సందియం లేదు.

స్వరాజ్య ఉద్యమంలో ఆంధ్రులు అఖండ త్యాగాలు చేశారు. ఆంధ్ర మహిళలు సైతం వీరోచిత పాత్రను నిర్వహించారు. వేలాది వాలంటీర్లు దేశ సేవలో తమ సర్వస్వాన్ని ధార బోశారు.

హరిజనోద్ధరణ, అస్పృశ్యతానివారణ, స్వదేశీ వ్రతం, హిందీ ప్రచారం, జాతీయ విద్యాలయాల స్థాపన మున్నగు సంఘ సంస్కరణ, నిర్మాణ కార్యక్రమాలన్నింటిలోను ఆంధ్రదేశం ముందున్నది.

'ఆంధ్ర రత్న' దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు అద్వితీయ ప్రతిభా విశేషాల గల సాహసి. దేశ భక్త కొండా వెంకటప్పయ్యగారు దేశారాధకులైన అగ్రగణ్యులలో సౌజన్యమూర్తి. వరిపూర్ణవ్యక్తిగా దేశోద్ధరణలో, వితరణకు పేరొందినది 'విశ్వదాత' 'దేశోద్ధారక' కాశీనాధుని నాగేశ్వరరావుగారు, ఆంధ్ర కేసరి ప్రకాశం ధైర్య సాహసాలతో తుదివరకు త్యాగమయ జీవితం గడపిన ఆంధ్ర నాయకుడు. మేధా సంపన్నుడైన కాంగ్రెస్ చరిత్రకారుడుగా, గాంధీ సిద్ధాంత

భాష్యకారుడుగా పేరు గాంచినది డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు. అకుంఠిత దీక్షాబద్ధకంకణుడై ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై గాంధేయమార్గాన అసువులర్పించింది 'అమరజీవి' పొట్టి శ్రీరాములుగారు. ఇలా తెలుగుదేశం దేశభక్తులను గన్న తల్లి.

రాజకీయాలతో పాటు, సంఘసంస్కరణాభిలాష, ఆధ్యాత్మిక ధర్మానుసరణ ఆంధ్ర దేశభక్తులలో గాంధీ యుగారంభం నుండి పెరుగుతూ వచ్చింది. కులమత వర్ణ విచక్షణలను పాటించని సంఘ సంస్కరణ దృక్పథం వీరందరిలో ద్యోతకమవుతుంటుంది.

ఆంధ్ర నాయకులు అతి సామాన్యకుటుంబాలలో పుట్టి పెరిగి, సాధనతో అబ్బిన తెలివితేటలవలన, ఉపకారవేతనాల సహాయంతో ఉన్నత విద్య నభ్యసించి విద్యావంతులైనవారు.

ఈ స్వాతంత్ర సమరయోధులు, మహాత్మా గాంధీ నాయకత్వాన జరిగిన సహాయ నిరాకరణోద్యమంలో, ఉప్పు సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, పరప్రభుత్వపు శిక్షలననుభవించినవారు. వీరి త్యాగమయ గుణాలే ఆంధ్ర ప్రజల విశ్వాసాన్ని చూరగొనేటట్లు చేయగలిగినవి. దేశం కోసం, ప్రజల కోసం కృషి చేసిన ఆంధ్ర నాయకులకు ప్రజలు గౌరవాంజలు లర్పించారు. వారి విగ్రహాలను ప్రతిష్ఠించుకున్నారు. ప్రజలు ఇచ్చిన బిరుదులే వారి సార్థక నామధేయాలై, నేటికీ శాశ్వతంగా నిలిచివున్నవి. నాటి స్వాతంత్ర్యోద్యమ రథ సారథులు వేసిన పునాదులపైనే నేటి స్వరాజ్య సౌధం నిర్మింపబడింది.

'వందేమాతరం' ఉద్యమ కాలంలో మహా త్యాగశీలిగా గణుతికెక్కి' దేశారాధకులకు ఆదర్శప్రాయమైనది గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు. 1921లోనే భారత జాతీయ కాంగ్రెస్ సంస్థకు జాతీయ పతాకాన్ని రూప కల్పనచేసి, గాంధీజీ చేతి కందించినది పింగళి వెంకయ్యగారు.

రాజా మహేంద్ర ప్రతాప్, శ్యాంజీ కృష్ణశర్మ మున్నగు విప్లవ నాయకులతో కలిసి 'గదర్ పార్టీ'లో పాలు పంచుకున్నవారు దర్శి చెంచయ్యగారు. సుభాస్‌బోస్ నాయకత్వాన ఏర్పడిన భారత జాతీయ సేవలో తన కర్తవ్యాన్ని నిర్వహించింది డాక్టర్ కనకరాజుగారు.

ఇలా ఎందరెందరో స్వాతంత్ర్య సమర వీరులైన వేలాది స్త్రీ, పురుషులను, పిన్నలను, పెద్దలను దేశానికర్పించింది ఆంధ్ర దేశం.

సంఘసంస్కరణల విషయంలో కందుకూరి, రఘుపతి వెంకట రత్నంనాయుడు నిర్వహించిన ప్రముఖ పాత్ర దక్షిణ భారతానికే తలమానికమైనది.

అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల వారి ఆధ్వర్యాన జరిగిన ఆంధ్రదేశ పౌరగ్రంథాలయోద్యమం, వయోజన విద్యా ప్రచారం ఆదర్శప్రాయమైనవి.

ఆచార్యరంగా గారి నాయకత్వాన నిర్వహింపబడిన ఆంధ్ర రైతాంగ విద్యాలయాలు, వేసంగి శిక్షణా శిబిరాలు కర్షకులలో అపూర్వ చైతన్యాన్ని, సంచలనాన్ని కలిగించినవి.

భాషాప్రయుక్త రాష్ట్రోద్యమం యావద్భారత దేశానికే మార్గదర్శకమైంది. ఆంధ్ర దేశం సంగీత, సాహిత్య, కళా రంగాలలో ముందంజవేసి, స్వీయ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోగలుగుతుంది.

ఫ్యూడల్ భూస్వాముల, దేశ్ ముఖ్ ల దుర్నీతికి వ్యతిరేకంగా వ్యవసాయ విప్లవ పోరాటాలు ఆరంభమైనవి తెలంగాణా గడ్డపైననే.

మరల నల్గొండ జిల్లాలోని పోచంపల్లి గ్రామంలోనే పూజ్య వినోబా ప్రారంభించిన భూదానోద్యమానికి అంకురార్పణ జరిగింది.

భూమిని దానం చేసింది ఆ గ్రామ రైతు పెద్ద శ్రీ వి. రామచంద్రారెడ్డి, భూములను దానంగా స్వీకరించింది ఆ ప్రాంత హరిజనులు. యావద్భారతంలో ఇది చరిత్రను సృష్టించింది.

'ఆంధ్ర పితామహ' మాడపాటి హనుమంతరావు, ఆదిరాజు వీరభద్రరావు, సురవరం ప్రతాపరెడ్డి, స్వామి రామానంద తీర్థ, జమలాపురం కేశవరావు, బూర్గుల, వెంకటరంగారెడ్డి ప్రభృతులు తెలంగాణాలో ప్రసిద్ధ నాయకులుగా గణుతికెక్కారు. మన తత్త్వవేత్తలైన వల్లభాచార్య, విద్యారణ్య స్వామి మొదలగువారు, ప్రముఖ వాగ్గేయకారులైన క్షేత్రయ్య, త్యాగరాజస్వామి, అన్నమాచార్య మున్నగువారు దేశ ప్రజలచే ఆరాధింపబడుతున్నారు.

డాక్టర్ రాధాకృష్ణ, జిడ్డు కృష్ణమూర్తి ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్తలుగా కొనియాడబడుతున్నారు.

దేశ పరిపాలనా రంగంలో సర్వేపల్లి రాధాకృష్ణ, వి. వి. గిరి, నీలం సంజీవరెడ్డి గారలు 'రాష్ట్రపతులు'గా దేశంలో అత్యున్నత స్థానాలు అలంకరించారు.

శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్, శ్రీ నీలం సంజీవరెడ్డి, పార్లమెంటు సభాపతులుగా కేంద్ర శాసన సభా నిర్వహణ కార్యభారం వహించిన వారు. ఇలానే అఖిల భారత ప్రశస్తి గడించిన ఆంధ్ర నాయకులు వున్నారు. ఆనందాచార్యులు, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య కాంగ్రెస్ మహా సభ అధ్యక్షపీఠాన్ని. 'దేశభక్తి' కొండ వెంకటప్పయ్యగారు, ఎ.ఐ సి.సి. అధ్యక్షస్థానాన్ని అలంకరించారు.

అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులుగా న్యాయపతి సుబ్బారావు, బారు గోవిందరావు, కళా వెంకటరావు, అల్లూరి సత్యనారాయణ రాజు, పి. వి. నరసింహారావు, వి. బి. రాజు ప్రభృతులు పనిచేశారు.

అ. భా. కిసాన్ సభ నాయకుడుగా, స్వతంత్ర పార్టీ అధ్యక్షుడుగా ఆచార్య ఎన్. జి. రంగా, సి. పి. ఐ. ప్రధాన కార్యదర్శిగా చంద్ర రాజేశ్వరరావు, సి. పి. ఎం. ప్రధాన కార్యదర్శిగా పుచ్చలపల్లి సుందరయ్య ప్రతిపక్షాల జాతీయ పార్టీల నాయకులుగా వ్యవహరించారు.

ఎల్లాప్రగడ సుబ్బారావు 'యాంటిబయొటిక్సు'లో అపార పరిశోధన గావించి, అంతర్జాతీయ కీర్తి గడించారు.

ఇంజనీరింగ్ శాస్త్ర పరిజ్ఞానాన్ని సముపార్జించుకొనడమేగాక, ఆ సాంకేతిక జ్ఞానాన్ని పరిపాలన రంగంలో కూడా అమలుపరిచే సదవకాశం లభించి, అనేక జల, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి డాక్టర్ కె. ఎల్. రావు కారణభూతులైనారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తలలో నొకరుగా పరిగణింప బడుతున్న వారు డాక్టర్ సూరి భగవంతం.

'భారతరత్న' మోక్షగుండం విశ్వేశ్వరయ్య మైసూరులో తెలుగు వారి కుటుంబంలో జన్మించి మైసూరు పారిశ్రామికాభివృద్ధికే గాక, హైదరా

బాద్‌లో హైకోర్టుల నిర్మాణానికి ప్రాతిపదికలు వేసిన వారు.

కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు న్యాయ పదవి నధిష్ఠించిన వారు.

హరికథలలో ఆదిభట్ల నారాయణ దాసు, నాటక రంగంలో బళ్ళారి రాఘవ, స్థానం నరసింహా రావు, యడవల్లి సూర్యనారాయణ, మాధవపెద్ది వెంకట్రామయ్య, కపిలవాయి రామనాథశాస్త్రి, ఈలపాట రఘురామయ్య, బందా కనకలింగేశ్వరరావు మున్నగు వారు గొప్ప ప్రశస్తి నార్జించిన వారు.

ద్వారం వెంకటస్వామి నాయుడు ఫిడేలు వాయిద్యంలోను, వైణిక శిఖామణి ఈమని శంకరశాస్త్రి, చిట్టిబాబు వీణావాయిద్యంలోను సిద్ధహస్తులు. బందరు పిచ్చిహరి, చినమౌలా సాహెబ్ గొప్ప నాదస్వర విద్వాంసులు.

విజయరాఘవరావు హిందూస్థానీ ఫ్లూట్ వాయిద్యంలో గొప్ప ప్రతిభ సంపాదించిన సంగీత, నృత్యకళాకారుడు.

మంగళంపల్లి బాలమురళీకృష్ణ, అతి బాల్యంలోనే పాటకచేరీలు చేయనారంభించి, అనేక సంకీర్తనలు స్వయంగా రచించి, గాత్ర కచేరీలు చేయడమేగాక, వీణ మృదంగ కంజర వాయిద్యాలపై గొప్ప నేర్పుగడించిన సంగీత కళానిధి.

వేదాంతం సత్యనారాయణశర్మ కూచిపూడి నాట్యంలో స్త్రీ వేషధారియై, భామా కలాపం మున్నగునవి ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను గావిస్తున్నారు. కూచిపూడి లక్ష్మీనారాయణశాస్త్రి, చింతాకృష్ణమూర్తి, వెంకట్రామయ్య ప్రభృతులు సుప్రసిద్ధ నాట్యాచార్యులు. యామినీ కృష్ణమూర్తి, ఓలేటి వెంకటేశ్వర్లు, నేదునూరి కృష్ణమూర్తి కర్నాటక సంగీత కచేరీలుచేస్తూ రసజ్ఞుల ప్రశంస లందుకుంటున్నారు.

తెలుగు సినిమా రంగంలో ఘంటసాల, ఎన్.టి.ఆర్. నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు, ఎస్. వి. రంగారావు, నాగయ్య, భానుమతి, అంజలీదేవి, శారద మొదలగు సినీకళాకారులు, దర్శకులుగా నిర్మాత, గూడవల్లి రామబ్రహ్మం, సి పుల్లయ్య, నాగిరెడ్డి, చక్రపాణి మొదలైన వారు కీర్తిప్రతిష్టల నార్జించినవారు.

'రామాయణ కల్పవృక్షం' రచించిన జ్ఞానపీఠ బహుమతి గ్రహీత కీ. శే. విశ్వనాథవారు, 'మరో ప్రపంచం' పిలిచింది అని చాటి, సంప్రదాయ సిద్ధంగా వస్తున్న భావనలపైన, భాషపైన సామ్యవాద పోకడలు ప్రవేశ పెట్టారు శ్రీ శ్రీ. బహుభాషా పండితుడు పుట్టపర్తి నారాయణాచార్యులు.

తిరుపతి వెంకట కవులు, వీరేశలింగం, చిలకమర్తి, పానుగంటి వారు, తదనంతరం దివాకర్ల వేంకటావధాని, వానమామలై వరదాచార్యులు, జాషువా, తుమ్మల, దాశరథీ, ప్రభృతులు ప్రముఖ సాహితీ నేతలుగా పరిగణింపబడుతున్నారు.

భాషా రాష్ట్రోద్యమం - వివరాలు

భారతదేశంలో రాష్ట్రాల పునర్నిర్మాణం ఏ పద్ధతిలో, ఏ సూత్రాల మీద ఆధారపడి చేయాలనే విషయాన్ని, భారత రాజ్యాంగ సూత్రాలను నిర్ణయించుటకు గాను అఖిలపక్ష సభవారిచే లోగడ శ్రీ మోతీలాల్ కమిటీ నియామకం జరిగింది. 1928 లో వారొక నివేదికను తయారు చేశారు. తదాది మన జాతీయోద్యమం స్థూలంగా ఆ సూత్రాలనే అనుసరిస్తూ వచ్చింది.

భాషా ప్రాతిపదికను గురించి మోతీలాల్ కమిటి ఇలా వ్రాసింది :

"దేశం యొక్క కార్యక్రమం అన్యభాషా మూలకంగా జరిగినట్లయిన, ప్రజల లౌకిక వ్యవహారములకు ఆటంకమును, జాతీయాభివృద్ధికి నిరోధమును కలుగుట తప్పదు. ప్రజల దైనందిన కార్యక్రమం విదేశ భాషా మూలకంగా జరుగు దేశములలో ప్రజాస్వామ్య ప్రభుత్వ పరిపాలన సాధ్యంకాదు. జన సామాన్యమునకు అర్థమయ్యే భాషలో దేశ రాజకీయ కార్యకలాపాలన్నీ జరుపుట అవశ్య కర్తవ్యం. రాష్ట్రాలు శీఘ్రంగా అభివృద్ధి చెందవలెనన్న, రాష్ట్ర భాషా మూలంగా ఆ యా రాష్ట్ర వ్యవహారాలన్నిటినీ జరుపుట తప్ప మరో మార్గం లేదు.

భాష అనునది ప్రత్యేక జాతీయ విజ్ఞానం మీద, అనాది సిద్ధములగు ప్రత్యేక జాతీయ సాంప్రదాయముల మీద ఆధారపడి వుంటుంది. భాషాప్రయుక్త రాష్ట్రంలో యివన్నీ రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతవి. ఒక రాష్ట్రంలోనే అనేక భాషలుండినట్లయితే, ఎడతెగకుండా కష్టములు సంభవిస్తుంటవి."

మన దేశంలో భాషా రాష్ట్రాలు ఎలా ఏర్పడగలవో వివరిస్తూ ఆ కమిటీ నివేదికలో ఇలా పేర్కొన బడింది.

"భారత దేశమును ఒకసారి పరికించితిమేని, ప్రత్యేక భాషా రాష్ట్రములే గన్పించును. సిక్కు పాంచాలములో పంజాబీభాష తప్ప ఆర్యావర్తమంతటిలో హిందూస్థానీ విభాగమే వుంది. వంగ, అస్సాం, ఓఢ్ర, ఆంధ్ర. తమిళ, మలయాళ, కన్నడ, మహారాష్ట్ర ఘూర్జర, సింధు మొదలగు రాష్ట్రములున్నవి. ఈ భాషలు మాట్లాడు ప్రజలు తమకు ప్రత్యేక రాష్ట్రములు కావాలని చాల కాలం నుండి ఆందోళన గావిస్తున్నారు. రాష్ట్ర విభజనకు పూనుకునే సమయంలో, వీరి కోర్కెలను చక్కగా ఆలోచించవలసి వుంటుంది.

............ఐతిహాసిక లోకములుగాని, వైజ్ఞానిక లోపములుగాని రాష్ట్ర పునర్నిర్మాణమునకు ప్రతిబంధకములు కాజాలవు. ఆయా ప్రజల ఇచ్ఛా ప్రాబల్యమునకే హెచ్చు ప్రాముఖ్యత ఇవ్వవలసి వుంటుంది. రాష్ట్ర పునర్నిర్మాణాలకు చెప్పుతున్న అభ్యంతరాలన్ని అర్థికములే గాని, అన్యములు కావు, అత్యధిక ప్రజల కోర్కెలను నిరాకరించిన ఎడల రాష్ట్రాభివృద్ధికి తోడ్పడవలసిన ప్రజల శక్తి సామర్థ్యములు అవసరముగాని అందోళనల యందు వినియోగించబడి, చవిటి యందు నాటిన విత్తనముల వలె నిష్ఫల మవుతవి"

అమరజీవి - ఆంధ్రోద్యమం

'ప్రాతీయ భాషలు సంపూర్ణ ఔన్నత్యం చెందవలెనంటే, భాషా ప్రయుక్తంగా పునర్విభజన అత్యంతావశ్యకం' అని గాంధీజీ అన్నారు.

మాతృ భాషను ప్రేమించి అభివృద్ధిపరచుకోవాలనడం న్యాయ సమ్మతమైన ప్రజాతంత్ర కోర్కె. భారత జాతీయోద్యమం మొదట నుండీ దీనిని సమర్థించుతూ వచ్చింది. 1920 లోనే భాషా ప్రాతిపదికగా రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలేర్పడినవి. ప్రజలు పరిపాలనలో సన్నిహిత భాగస్వాములు గావడానికి భాషా రాష్ట్ర వాంఛ, చాల ప్రధానమైనది. ఇది బోధనా భాషగా, పరిపాలనా భాషగా, న్యాయ స్థానము భాషగా అభివృద్ధి చెందడం ముఖ్యం. ఇది ప్రజాతంత్ర మాత్రమే గాక, మన జీవితానుభవ సత్యం కూడా.

ఆంధ్రాభ్యుదయ కృషికి గాను, ప్రథమాంధ్ర మహాసభ 1913లో బాపట్లలో జరిగింది. అప్పటి నుండి మద్రాసులోని ఆంధ్ర జిల్లాలతో ప్రత్యేక రాష్ట్ర మేర్పర చాలని ఆందోళన సాగింది. అన్ని వర్గాల వారు ఆంధ్రోద్యమంలో పాల్గొంటూ వచ్చారు. 1937 లో ఆంధ్ర - రాయలసీమ నాయకులమధ్య ఏర్పడిన 'శ్రీబాగ్' ఒడంబడితో అంతకు ముందున్న విభేదాలకు స్వస్తి చెప్పడం జరిగింది.

1938, 1948 సంవత్సరాలలో రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రి వర్గాలేర్పడినప్పుడు రెండుసార్లు శాసనసభ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి సంబంధించే తీర్మానాలను ఆమోదించడం కూడా జరిగింది. కాని వాటి అమలు పరచడంలో శ్రద్ధ తీసుకొనలేదు.

స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన కీర్తి శేషులైన 'దేశభక్త' కొండ వెంకటప్పయ్య, 'ఆంధ్ర కేసరి' ప్రకాశం, డాక్టర్ పట్టాభి, శ్రీ గాడిచెర్ల హరి సర్వోత్తమరావు మున్నగువారు ఆంధ్రోద్యమానికి కూడా నాయకత్వం వహించి నడిపించారు. రాష్ట్రావశ్యకతను గురించి దేశభక్త, డాక్టర్ పట్టాభి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు గ్రంథాలు వ్రాశారు. అనేక మహాసభలు జరిగినవి. కవులు, గాయకులు రాష్ట్ర ప్రబోధం గావించారు. ఆంధ్ర రాష్ట్ర వాంఛ ఆంధ్ర ప్రజల సర్వ జనాంగీకారమైనది.

కలగా పులగపు రాష్ట్రంలో కలిపి ఉంచబడిన ఫలితంగా, ఆంధ్రులు తమ వృత్తి వ్యాపారులతోను, భాషా విషయకంగాను, ఆర్థికాభివృద్ధులతోను, ప్రాజెక్టుల పరిశ్రమల నిర్మాణంలోను అన్నింటా తమకు అన్యాయం జరుగుతున్నదని, అందుచేత భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన సత్వరమే జరగాలని రాష్ట్ర రాజకీయ పక్షాలు ఎలుగెత్తి చాటినవి. విద్యా సంస్థలన్నిటితో ఆంధ్రాభ్యుదయ వారోత్సవాలు జరిగినవి.

తెలుగుగడ్డ కృత్రిమంగా విభజింప బడినప్పటికీ, ఎక్కడున్నా తెలుగువాళ్ళ మంతా ఒకటేననే భావన క్రమేణా ప్రబలుతూ వచ్చింది.

ఆంధ్రుల సహజసిద్ధమైన ఈ కోర్కెను పర పరిపాలకులు ఎంతకాలమో అణచి వుంచజాలక పోయినారు.

'ఆంధ్రోద్యమం' ఆంధ్ర-తెలంగాణ ఉభయ ప్రాంతాల్లోను రెండు పాయలుగా ఒకే ఆశయ సిద్ధికి కృషిచేస్తూ వచ్చింది.

ఈ విధంగా వందేమాతరం ఉద్యమంతో ప్రభావితులైన ఆంధ్రులు, నలుబదేండ్లకు పైగా స్వరాజ్య ఉద్యమంతో పాటు, నిరంతరం సాగించిన ఆంధ్రోద్యమ ఫలితంగా స్వతంత్ర భారతంలో ప్రప్రథమంగా 'స్వరాష్ట్రం' సాధించుకోగల్గారు. భాషా రాష్ట్రాల నిర్మాణానికి బీజం వేసిన వారిలో ఆంధ్రులు అగ్రగణ్యులుగా పరిగణింపబడినారు.

బ్రిటిష్ ప్రభుత్వం వైదొలగి, నూతన భారత రిపబ్లిక్ ఏర్పడి కొలది కాలమైన తర్వాత ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి కేంద్రం ఆమోద ముద్ర వేసింది. యావద్భారతంలో భాషా రాష్ట్ర ఏర్పాటుకు ఆంధ్రులే మార్గ దర్శకులైనారు.

ఆంధ్ర రాష్ట్రమేర్పడుటకు చివరి ఘట్టం మాత్రం యిందు సంగ్రహంగా పేర్కొంటాను.

1947 ఆగష్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కాని ఆంధ్రుల చిరకాల వాంఛితం ఇంకా నెరవేరలేదు. ఆంధ్ర రాష్ట్ర మేర్పడలేదు.

1951 ఆగస్టులో సుప్రసిద్ధ దేశారాధకుడు స్వామి సీతారాం (గొల్లపూడి సీతారామశాస్త్రి గారు) రాష్ట్ర సిద్ధికోసం నిరసన వ్రతం బూనారు. స్వామి సీతారాం సత్యాగ్రహంలో కాంగ్రెస్ వాదు లెవ్వరూ పాల్గొన రాదని రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఆంక్ష విధించింది. ఆయన 36 రోజులు సాగించిన కఠోర దీక్ష స్వరాష్ట్ర వారి యెడల ఆంధ్రదేశ మంతటా నూతనోత్సాహోద్రేకాలను రేకెత్తించింది. చివరకు పూజ్య వినోబాభావే సలహాతో ఆయన దీక్షా విరమణ జరిగింది.

అప్పటి సార్వత్రిక ఎన్నికల సందర్భంలో నెహ్రూ ఆంధ్ర దేశంలో కూడా పర్యటించారు. ఆ సభలలో ఎల్లెడలా రాష్ట్ర నినాదాలు చేయబడినవి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం మీ చేతులలో వుందని నెహ్రూ అన్నారు.

అన్ని పార్టీలు భాషా రాష్ట్ర సమస్యను ఎన్నికలలో ప్రధానాంశంగా ప్రజల ముందుంచినవి. ఆంధ్ర దేశంలో అప్పుడు కాంగ్రెస్ ఓటమికి కారణాలలో ఆంధ్ర నాయకుల మధ్య చీలికలతో పాటు, రాష్ట్ర వాంఛను ప్రభుత్వం త్రోసి పుచ్చటం కమిటీలతో కాలహరణం చేస్తుండడం ముఖ్యమైనదిగా గమనించవలసి వుంది.

స్టేట్ కౌన్సిల్‌లో భాషా రాష్ట్ర నిర్మాణాన్ని గురించి శ్రీ తుషార్ ఛటర్జీ ఒక తీర్మానం ప్రవేశ పెట్టారు. నిర్వివాద ప్రాంతాలతో ప్రత్యేక ఆంధ్ర జిల్లాలను విడదీయాలంటూ శ్రీ పి. సుందరయ్య ప్రభృతులు ఒక తీర్మానం తెచ్చారు. మద్రాసు శాసన సభలో కూడా శ్రీ తెన్నేటి, వావిలాల, నాగిరెడ్డి ప్రభృతులు ఈ విధమైన తీర్మానాలనే ప్రతిపాదించారు.

వీటికి సమాధానంగా, మద్రాసు నగరం విషయంలో ఆయా పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని, ఒడంబడికను సాధించడానికి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవనీ, అది వెల్లడించ

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాల సందర్భంగా

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఆంధ్ర లూథరన్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్

గుంటూరు

మా కళాశాలగా గత 34 సంవత్సరాలు అత్యుత్తమమైన ఉపాధ్యాయ శిక్షణా కేంద్రముగా మంచి పేరు సంపాదించుకొంది. యావదాంధ్ర దేశానికి, మా క్రైస్తవ సంఘానికి మా కళాశాల ఒక గర్వకారణము.

మా కళాశాలలో అడ్మిషన్లు బహుఖచ్చితముగా నిబంధనల ననుసరించి జరుపబడును. ఇది మైనారిటి క్రైస్తవ సంస్థ. అందుచే మైనారిటి క్రైస్తవులను యాభై శాతము తక్కువ కాకుండ చేర్చుకోవలసిన బాధ్యత మాపై ఉన్నది. అయితే ఇతరులనుకూడ మేము చేర్చుకుంటూనే యున్నాము. షెడ్యూలు కులాల వారికి, వెనుకబడిన తెగల వారికి దాదాపు పదునెనిమిది శాతము రిజర్వేషను కలదు, ముఖ్యమైన విషయం ఏమిటంటే, అన్ని వర్గాలలోను ప్రతిభయే ప్రాతిపదికగా సెలక్షను ఉంటుంది. ఇది మా క్రైస్తవ ధర్మమై యున్నది. మరీ ముఖ్యంగా నూతన ప్రభుత్వం, మరియు విశ్వ విద్యాలయము యొక్క ఆంక్షయై యున్నది. ప్రాస్పెక్టసులో తెలియ జేసినట్లుగా మీ B. A. / B. Sc. / M. A. / M. Sc. మార్కులను, ప్రవేశ పరీక్షలోని మార్కులను కలిపి మెరిట్ లిస్టు తయారుచేయబడును.

ఆ ప్రాస్పెక్టసులోనే, మీరెవ్వరు సెలక్షన్ పద్ధతిపై వత్తిడి తేవద్దని హెచ్చరించి యున్నాము. మీలో ఎవ్వరైనను అట్టి ప్రయత్నములు చేయుచున్నచో వ్యధాప్రయాసలకు గురి కాగలరని గుర్తు చేస్తున్నాం. ఈ విషయంలో మాకెట్టి బాధ్యత లేదు. మా ప్రమేయ మసలే లేదు. ప్రతిభ ఉండి సెలక్షను కాబడే విద్యార్థులకు అన్యాయం చేయుట పాపమే కాక, అధర్మం కూడా.

ఇది క్రైస్తవ సంస్థ. త్యాగధనులు, నిస్వార్థపరులైన క్రైస్తవ సంఘ పితరుల సేవా ప్రార్థనల ఫలితమే "ఈ క్రీస్తు సంస్థ". మంచి పద్ధతులు, చక్కని విద్యావిధానము, క్రమశిక్షణ, కష్టించి శ్రమించుట, మత, నైతిక విలువలు పెంపొందించుట మా ఆశయములు.

క్రైస్తవ సంఘం ఈ సంస్థ ద్వారా క్రీస్తు ప్రభువుకు మహిమ, ఘనత కలగాలని ఆశించుచు, ఆదేశించుచున్నది.

దరఖాస్తుదారులు, వారి శ్రేయోభిలాషులు, ఈ విషయము గుర్తించి సహకరించ వలసినదిగా మా ప్రార్థన, హెచ్చరిక !

—కాలేజి ప్రధానాచార్యులు, అధ్యాపక బృందము

వీలుకాని 'రహస్యమ'ని అప్పటి ముఖ్యమంత్రి రాజాజీ చెప్పారు. కేంద్ర సాచివేతకు రాష్ట్ర ప్రభుత్వ పేచీలు సైతం తోడైనవి. ఇట్టి నిస్సహాయ వాతావరణంలో సుప్రసిద్ధ గాంధేయవాది పొట్టి శ్రీరాములుగారు 1952 అక్టోబర్ 19 నుండి మద్రాసులో ప్రాయోపవేశం ప్రారంభించారు.

ఈ స్థితిలో అఖిలపక్ష ప్రతినిధుల సభ జరిగింది. మద్రాసు నగర ప్రాంతాన్ని ఛీఫ్ కమిషనర్ రాష్ట్రంగా చేసి, ప్రత్యేకంగా ఆంధ్ర జిల్లాలతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచాలని కోరుతూ తీర్మానం గావించి ముఖ్య నాయకులు సభనుండి నిష్క్రమించారు. అనంతరం, అధిక సంఖ్యాకులు 'నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరచాలని' మరో తీర్మానం ఆమోదించారు. మద్రాసు నగరం మున్నగు సమస్యలు 'జన నిర్ధారణ ద్వారా' తేల్చుకో వచ్చునన్నారు. ఇక మీదట ఆంధ్ర శాసన సభ్యులందరూ విడిగా తెలుగులో ప్రసంగించాలని కోరారు.

శ్రీరాములుగారి ప్రాయోపవేశంతో, రోజులు గడచిన కొలది ఆంధ్ర ప్రాంతమంతా అట్టుడికినట్లయింది. విద్యార్థులు ఆందోళనకు పూనుకున్నారు. శాసన సభలో విరామ తీర్మానాలను త్రోసివేసినప్పుడు వివిధ పక్షాలకు చెందిన 50 మంది సభ్యులు 'వాకౌట్' చేశారు

ఒకవైపు ఆంధ్ర నాయకులలోనే ఐక్యత చేకూరలేదు. మరొకవైపు ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం యివ్వడంలేదు. ఇట్టి స్థితిలో 58 రోజుల కఠోర నిరాహారానంతరం, రాష్ట్ర సిద్ధికై శ్రీరాములుగారు ఆత్మార్పణ గావించారు.

ఈ దారుణ వార్త, దావానలం వలె ఆంధ్రావనంతా వ్యాపించింది ఎక్కడి రైళ్ళు అక్కడ ఆగిపోయినవి అన్ని చోట్ల హర్తాళ్ళు. సమ్మెలు, బ్రహ్మాండమైన ప్రజా ప్రదర్శనలు జరిగినవి. ఆ నాల్గు రోజులు ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ఆగిపోయినవి. ఎచ్చట జూచినా పోలీసు లాఠీ ఛార్జీలు, కాల్పులే! వాల్తేరు వద్ద కాల్పులలో 15 మందికి గాయాలు తగిలి, ఒక స్త్రీ మరణించింది. నెల్లూరులో ఐదుగురు, అనకాపల్లిలో ముగ్గురు, తాడేపల్లి గూడెంలో ఇద్దరు, ఈ విధంగానే రాజమండ్రి మున్నగుచోట్ల, 12 మంది అసువులర్పించారు. కోపోద్రిక్తులయిన విద్యార్థులు, ప్రజలు రెచ్చిపోయి ప్రభుత్వ ఆస్తులకు, రైలు మార్గాలకు నష్టం కలిగించారు. రూ 50 లక్షల రైల్వే ఆస్తి నష్టమైనట్లు ఆ తర్వాత ప్రభుత్వం ప్రకటించింది. కాల్పులలో మరణించిన మృతవీరుల శవాలతో నెల్లూరులో 5 గంటల పాటు 80 వేల మంది జనసమూహం పెద్ద పెట్టున నిరసన ప్రదర్శన జరిపింది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ సుబ్బతాత రాజు మొదలగువారు తమ శాసన సభ్యత్వాలకు రాజీనామా యిచ్చివేశారు.

పొట్టి శ్రీరాములు గారి ఆత్మాహుతితో గాని ప్రభుత్వ దృక్పథంలో మార్పు రాకపోయింది. నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి అంగీకరిస్తూ ప్రధాని నెహ్రూ వెంటనే పార్లమెంటులో ప్రకటన చేశారు.

ఇందుకు 3 ప్రధాన కారణాలుగా పేర్కొనవలసి వుంది. మొదటిది శ్రీరాములుగారు నిరసన వ్రతానికి ఎన్నుకొన్నది ఆంధ్రులందరూ ముక్త

కంఠంతో కోరుతున్న ఏకైక జాతీయ వాంఛ. రెండవది సత్వర రాష్ట్ర నిర్మాణానికై ఆంధ్ర ప్రజలు చూపిన అప్రతిహత ప్రజాశక్తి. మూడవది రాష్ట్ర సమస్యపైన, నిరసన వ్రతంపైన, పోలీసు కాల్పులు నిర్బంధ విధానం పైన అనేక తీర్మానాలు తెచ్చి అధికారపక్షాన్ని వత్తిడి పెట్టిన ప్రతిపక్షానికి చెందిన ప్రజా ప్రతినిధుల కృషి. ఇవన్నీ కలిసి ఆంధ్రుల చిరకాల వాంఛను ఈడేరేట్లు చేయగలిగినవి. కేంద్ర నాయకుల హృదయాలలో మార్పు తేగలిగినవి.

'జె. వి. పి. నివేదిక ననుసరించి ఆంధ్ర రాష్ట్రం ఏర్పరుస్తామ'ని ప్రధాని నెహ్రూ గావించిన ప్రకటనకు అందరూ హర్షామోదాలు తెలిపారు. కేంద్రం రాష్ట్ర మంత్రివర్గ అభిప్రాయాలను కూడ తెలుసుకొని, ఆంధ్ర రాష్ట్ర బిల్లును తయారు చేసి, పార్లమెంటు చేత ఆమోదింప చేసింది. అంతట ఆంధ్ర రాష్ట్ర మేర్పడింది. విశాలాంధ్రకు నాంది ప్రస్తావన అయింది. ●

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భమున
మా శుభాకాంక్షలు

హిందూ కాలేజీ - గుంటూరు

స్వర్ణోత్సవ సంవత్సరం

[స్థాపితం : 1935-85]

నాగార్జున యూనివర్శిటీకి అనుబంధం

అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం - సత్ఫలితాలు.

1. హిందూ కాలేజీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణా తరగతులు.
2. హిందూ కాలేజీ ప్రిపరేటరీ స్కూల్ ఆధ్వర్యంలో సెంట్రల్ హయ్యర్ సెకండరీ శిక్షణ
3. హిందూ కాలేజీ స్వర్ణోత్సవాల సందర్భంగా 'ఇందిరా విద్యాలయ' ఏర్పాటు.

ఆంధ్రుల చిరకాల వాంఛ !

నిజాం ఆంధ్రోద్యమం :

ఏనాడు 1900 లో కీ. శే. కొమర్రాజు లక్ష్మణరావుగారు కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం నెలకొల్పారో, ఏనాడు 1904 లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాల ఏర్పాటు చేశారో - అప్పటి నుంచి కూడా నిజామాంధ్రులలో సాంస్కృతిక సంబంధాలు భాషాభిమానం పెంపొందసాగినవి. ప్రజలలో జాగృతి, చైతన్యం హెచ్చినవి. ఆంధ్రోద్యమం బలపడి నిజాం సంస్థానం రద్దు కావాలని, బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని కోరసాగారు. క్రమేణా హైదరాబాద్ విచ్ఛిత్తి, తమతమ మాతృ భూభాగాలలో సంలీనం గావడం - ఈ రెండు ముఖ్య సమస్యలు సంస్థాన ప్రజోద్యమానికి ముఖ్యమైన పునాదులైనవి. ఉభయ ప్రాంతాలలో ఆంధ్ర మహాసభలు ప్రశంసనీయమైన కృషి గావించినవి.

విశాలాంధ్ర మహాసభ :

1949 నవంబర్ 26 న విశాలాంధ్ర మహాసభ స్థాపించబడింది. అప్పటికి ఆంధ్ర రాష్ట్రం గూడా ఏర్పడలేదు. స్వదేశీ సంస్థానాలను విభజించి, ఆయా భాషా ప్రాంతాలను భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా సంలీనం చేయాలనే ఆందోళన తీవ్రతరమైంది.

1948 లో మైసూర్, 1949 లో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో సంలీనమై రాజ్యాంగంలోని పార్టు 'బి' రాష్ట్రాలుగా ఏర్పడినవి.

ఈ సమయంలో 1953 ఫిబ్రవరిలో వరంగల్లులో విశాలాంధ్ర మహాసభ స్థాయీ సంఘ సమావేశం జరిగింది. శ్రీ రామానంద తీర్థ, ప్రకాశం, ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలకు చెందిన నాయకులందరూ హాజరైనారు. ప్రకాశంగారు, 'విశాలాంధ్ర నిర్మాణమే యావదాంధ్రుల జన్మహక్కు' - అన్నారు. శ్రీ ఎం. ఎస్. రాజలింగం, శ్రీ కోదాటి నారాయణరావు, డాక్టర్ టి. యస్. మూర్తి ప్రభృతులు, వారి సహచరులు ఈ మహాసభను జయప్రదం గావించడంలో తీవ్ర కృషి చేశారు.

1950 నవంబర్ 26 న విశాలాంధ్ర మహాసభ ప్రథమ వార్షికోత్సవానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ సందేశం పంపుతూ, 'విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణమునకై కృషి సార్థకమగుగాక ! త్వరలో విశాలాంధ్ర సిద్ధి జరగగలదని ఆశిస్తున్నాను' అన్నారు.

శ్రీ ప్రకాశంగారు ఆంధ్ర రాష్ట్ర తాత్కాలిక రాజధాని కర్నూలు నిర్ణయాన్ని గురించి పేర్కొంటూ, 'అఖిలాంధ్రకు యిది మొదటి మజిలీ' అన్నారు. 'హైదరాబాద్ రాజధానిగా అగుటకు యిది తొలిమెట్టు మాత్రమే' నన్నారు.

With Best Compliments of :

With over 40 year Skilled Workmanship
We Offer



High Pressure Hydraulic Triplex Plunger Test Pumps Pressure upto 2500 Kgs/Cm² and Discharge Capacity upto 300 Lit/Min. with Water or Oil media for testing pressure of Boilers & De-scaling.

Design Patent No. 147518

We are also Manufacturers of TOBACCO REDRYING PLANTS

Capacity upto 5000 Kgs./Hour of various designs.

* **Hydraulic Cotton Baling Presses of Single & Double Stages.**
* **Tobacco Baling Presses of Required Capacities.**
* **Hand Operated Hydraulic Test Pumps upto 1000 Kgs. Cm².**
* **Recipients of Silver Shield National Award from Govt of India for Import Substitution of Tobacco Redrying Plant in 1971.**
* **Best Import Substitution Award for Hydraulic High Pressure Triplex Plunger Test Pumps in 1977 from A. I. I. E. Hyderabad.**

Grams : YEMJBEYES' **Phones : 20388, 20845**

M. GOVIND & SONS

MANUFACTURE EXPORTERS

~~RAJA'S GARDEN~~

GUNTUR - 522 001 (A. P.)

స్టేట్ కాంగ్రెస్ సభలు :

1950 లో నిజామాబాద్‌లో జరిగిన స్టేట్ కాంగ్రెస్ మహాసభ, 1953 లో హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభ - హైదరాబాద్‌ను తక్షణం విభజించి తెలుగు, మహారాష్ట్ర, కన్నడ ప్రాంతాలను ఆయా పరిసర భాషా రాష్ట్రాలలో సంలీనం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానాలు గావించినవి.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం కూడా 'వెంటనే హైదరాబాద్ స్టేట్‌ను రద్దు చేయాలని, హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర ఏర్పర చాలని' తీర్మానించింది.

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత కర్నాటక, మహారాష్ట్ర కాంగ్రెస్ పి. సి. సి. లు కూడా ఇట్టి తీర్మానాలనే ఆమోదించినవి.

విశాలాంధ్ర సమ్మేళనం :

హైదరాబాద్ నగరంలో 1954 జూన్ 13, 14 తేదీలలో శ్రీ శ్రీ అధ్యక్షతన జరిగిన విశాలాంధ్ర మహాసభలు చాలా ప్రాముఖ్యము గలవి. 'విశాలాంధ్ర ఏర్పడడానికి ప్రధానంగా కావలసినది హైదరాబాద్ సంస్థానాన్ని విభజించి తెలంగాణాను ఆంధ్ర రాష్ట్రంలో చేర్చటం. కనుక హైదరాబాద్ రాష్ట్ర విభజనపై యావదాంధ్రుల శక్తిని కేంద్రీకరించడం అవసర' మని మహాసభ అభిప్రాయ పడింది. విశాలాంధ్ర స్థాపన ప్రధాన లక్ష్యంగా ప్రకటించింది. లోగడ ఆమోదించిన ఏకగ్రీవ తీర్మానాలను త్రోసిపుచ్చి రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పరిచేందుకు అవకాశం కల్పించాలని కోరిన హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ చర్యను విశాలాంధ్ర సదస్సు నిరసించింది.

భాషా అల్ప సంఖ్యాకుల భయ సందేహాలను తొలగించేందుకు ఉర్దూ, హిందీ భాషా అల్ప సంఖ్యాకుల భాషా, సంస్కృతులకు హామీ యిస్తూ సదస్సు తీర్మానించింది.

ఉస్మానియాను హిందీ విశ్వ విద్యాలయముగా మార్చరాదని, ప్రాంతీయ భాషల్లో విద్యా బోధనకు ఏర్పాటు చేయాలని, ఉర్దూ మాతృభాషగా గలిగిన వారికి తగు సౌకర్యాలు కలుగ చేయాలని తీర్మానించింది.

కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీలు, నిజాం ఆంధ్ర మహాసభ, అఖిల హైదరాబాద్ కార్మిక సంఘం, రైతుసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, విశాలాంధ్ర నిర్మాణాన్ని కోరుతూ తీర్మానించినవి.

విశాలాంధ్రోద్యమం క్రమేణా అభివృద్ధి చెందుతూ వచ్చింది. కాని విశాలాంధ్ర నిర్మాణానికి అనేక అవరోధాలను అధిగమించ వలసి వచ్చింది.

'గతంలో మాదంతా దక్కన్ సంస్కృతి' అంటూ ఇత్తెహాదుల్ ముసల్మాన్ సంస్థకు చెందిన వారు కొందరు భాషా రాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకించసాగారు. 'స్టేట్‌లోని ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటకుల దంతా ఒకే సంస్కృతి గావున - హైదరాబాద్ సంస్థానాన్ని విడదీయ రాదనే వాదనలు లేవదీశారు. ఇదికూడా దక్కన్ సంస్కృతి అను వాదానికి మారు రూపమే తప్ప వేరుకాదు. మరికొంతకాలానికి హైదరాబాద్‌ను

విడగొట్ట వలసిందేగాని, ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటు చేయాలనే నినాదాన్ని లేవదీశారు. అప్పట్లో హైద్రాబాద్, సికిందరాబాద్ నగరాల్ని కలిపి ఒక చీఫ్ కమీషనర్ రాష్ట్రం చేయాలనే వాదనగూడా వుండేది. అయితే బహుజనాభిప్రాయం మాత్రం హైదరాబాద్ సంస్థాన విచ్ఛిత్తికి, పరిసర భాషా రాష్ట్రాలలో సంలీనానికి సుముఖంగా వుండేది. ఇవి ఫజులాలీ కమిషన్ రాక ముందున్న రాజకీయ పరిస్థితులు.

ఫజులాలీ కమిషన్ :

1952 అక్టోబర్ 2 వ తేదీన ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేసిన తదనంతరం, 1953 డిశంబర్ 2 వ తేదీన పార్లమెంటులో రాష్ట్ర పునర్నిర్మాణ సమస్యపై ఫజులాలి కమిషన్‌ను నియమించడం జరిగింది.

ఈ కమిషన్ విచారణకు వచ్చినప్పు తెలుగు ప్రాంతాలన్నిటిలోను బహు కొం మంది తప్ప, విశాలాంధ్ర నిర్మాణానికే అనుకూలంగా వున్నారు. ఉభయ ప్రాంతాల రాష్ట్ర కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ సంఘాలు దీనిని బలపరచినవి.

హైదరాబాద్‌లో కొన్ని అపశృతు వినిపించినవిగాని, అవి అంతటితో సమసిపోయి పని చెప్పవచ్చును. కమిషన్ నివేదిక ప్రకటితమైన తర్వాతనే మరలా తెలంగాణాలో సంచనం ఆరంభమయింది.

ఫజులాలీ కమిషన్ సమైక్య విశాలాంధ్ర

With the best Compliments of :

Phones : Offi.: 20566
Resi.: 22881

Maruthi Book Depot

EDUCATIONAL PUBLISHERS & BOOK SELLERS

63, Main Road,
GUNTUR - 522 003.

నిర్మాణమే ఆదర్శప్రాయమైన రాష్ట్రం అని స్పష్టపరిచింది. కాని 1961 లో ఏర్పడే తెలంగాణా అసెంబ్లీలోని మూడింట రెండువంతులు దీనిని సమర్థించవలె నన్నది. అప్పటిదాకా ఈ 6 సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణాను నెల కొల్ప వచ్చునని సిఫార్సు చేసింది. ఏకగ్రీవంగా అందరూ కోరుతున్న హైదరాబాద్ సంస్థానాన్ని విచ్ఛినం చేయడం సమంజసమని ఈ కమిషన్ సూచించింది. అయితే, యిది సిఫార్సు మాత్రమే గాని, నిర్ణయం కాదని గమనించ వలసివుంది.

ఫజులాలీ కమిషన్ నివేదికపై అప్పట్లో శ్రీ తెన్నేటి విశ్వనాధం వ్యాఖ్యానిస్తూ 'వీరి వాదన, అంతా విశాలాంధ్ర నిర్మాణానికి అను కూలంగాను, డిక్రీ మాత్రం ప్రత్యేక తెలంగా ణాకు వున్నద'ని అన్నారు.

ఫజులాలీ కమిషన్ నివేదికపైన స్థూలంగా రెండు ముఖ్యాభిప్రాయాలు వెలువడినవి. స్టేట్ లోని ఒకవర్గం వారు, కమిషన్ అభిప్రాయంలో విశాలాంధ్ర వాంఛనీయమే నన్నారు గావున, మరి ఐదేండ్లు ఆపి వుంచితే అస్థిమిత పరిస్థితులు, అనవ సర సంఘర్షణలు కలుగవచ్చునని కావున ఇప్పుడే ఆంధ్ర – తెలంగాణా ప్రాంతాల విలీకరణ జరగా లని కోరారు.

మరొక వర్గంవారు 1961 ఎన్నికలలో శాసన సభలలోని మూడింట రెండుపాళ్ళ మెజా రిటీ సమర్థించకపోతే శాశ్వతంగా తెలంగాణా రాష్ట్రమే వుంచాలన్నారు. తమ వాదన కొందరు ఉద్యోగులను, శాస్త్రజ్ఞులను కూడదీసి తెలంగాణా రాష్ట్రమే స్వయం సమర్థవంతమైనదని రుజువు చేయ పూనుకొన్నారు. సోదరాంధ్రుల మీద అనుమానాలను వైషమ్యాలను పురి గొల్ప జూచారు.

ఫజులాలీ కమీషన్ నివేదిక తుదినిర్ణయం కాదనీ, దీనిని రాష్ట్ర శాసనసభలు, పార్లమెంటు చర్చించి తీర్మానించవలసి వుంటుందని, సమ గ్రంగా తమతమ అభిప్రాయాలు తెలియ చేయ వచ్చునని, ప్రజాస్వామిక విధానాన్ని భారత ప్రధాని ప్రకటించారు. అనంతరం కేంద్ర ప్రభు త్వ అగ్ర నాయకులతో సంప్రదింపులు ఆరంభ మైనవి.

ఈ సందర్భంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో అప్పటి హైదరాబాద్ ముఖ్యమం త్రిగా వున్న శ్రీ బూర్గుల రామకృష్ణారావు సత్వర విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణానికి అనుకూ లంగా ఒక స్పష్టమైన వైఖరిని తీసుకున్నారు. ఎలాగూ – హైదరాబాద్ విచ్ఛిత్తి జరుగుతున్నది కావున, మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణా ప్రాంతాలు తమ పరిసర భాషా రాష్ట్రాలతో చేరడం సమంజసమని, 6 సంవత్సరాలు విశా లాంధ్ర నిర్మాణాన్ని ఆపడం వలన, అనేక అభి వృద్ధి కార్యక్రమాలు కుంటుపడి, ఇదొక ఎన్నికల సమస్యగా తయారై కూర్చొంటుందని, అందుచే తక్షణ విశాలాంధ్ర నిర్మాణమే అత్యంత వాంఛనీయమని ఆయన వాదించారు.

సరియైన తరుణంలో ప్రజల భావాను గుణ్యంగా శ్రీ రామకృష్ణారావు అనుసరించిన వైఖరి, రాజకీయ విజ్ఞత, కేంద్ర ప్రభుత్వ వర్గా లలో విశాలాంధ్రకు సుముఖత కల్గించడమేగాక, తెలంగాణాలోగూడా యిందుకు అనుకూల వాతావరణం కలిగించింది. ఆంధ్ర, హైదరాబాద్

ముఖ్యమంత్రుల ఏకాభిప్రాయాలు, ప్రధాన రాజకీయ పార్టీల ఆమోదాలు, తెలుగు ప్రాంతాల విలీనీకరణకు అప్పట్లో మార్గాన్ని సుగమం చేసినవి.

ఇరువైపుల ఆందోళనలు :

ప్రత్యేక తెలంగాణా ! విశాలాంధ్ర ! అనే సమస్యపైన ఇరువైపులా సభా, సమావేశాలు, సమ్మేళనలు జరిగాయి.

ఫీల్ ఖానాలో జరిగిన ఆంధ్ర - తెలంగాణాల విలీనీకరణ సమ్మేళనంలో హైదరాబాదు రాజధానిగా తక్షణం విశాలాంధ్ర నిర్మాణం గావించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడం జరిగింది.

ఆదినుండి భాషా రాష్ట్ర విభజనను ప్రబోధిస్తున్న శ్రీ స్వామి రామానందతీర్థ ఆనాడిలా ఉపన్యసించారు :

"ప్రత్యేక తెలంగాణా దుర్బల రాష్ట్రం అవుతుంది. ప్రజాస్వామిక శక్తులను అణచివేయుటకు స్వప్రయోజనపరులకు అప్పుడు ఎంతో అవకాశం కలుగుతుంది. ఆ విధంగా కాక, విశాలాంధ్ర ఏర్పడితేనే భారత రిపబ్లిక్ సమైక్యతకు తోడ్పడుతుందని ప్రత్యేక తెలంగాణా కావాలని కోరేది కేవలం ఆవేశంతో కూడుకున్నదే గాని, హితయుక్తమైనది కాదు."

విశాలాంధ్రను కోరే, కాంగ్రెస్ వాదులకు విశాలాంధ్ర కార్యాలయం ముఖ్య కేంద్ర

With the best Compliments of:

Phone : 21702

Netaji Tutorial College

Koritepadu Road, GUNTUR-7.

Principal :

P. SIVAIAH, B. A.,

స్థానమైనది. విశాలాంధ్ర ఆవశ్యకతను వివరిస్తూ శ్రీ దేవులపల్లి రామానుజరావు చక్కని పుస్తకం కరపత్రాలు ప్రకటించారు. అప్పట్లో విశాలాంధ్ర మహాసభ కార్యదర్శిగా వున్న శ్రీ పాగా పుల్లారెడ్డి గావించిన కృషి ప్రశంసనీయం. ఒక సౌహార్ద ప్రతినిధి వర్గం బయలుదేరి, ఆంధ్ర ప్రాంతాలు కూడా పర్యటించింది.

వివిధ దృక్పథాలకు చెందిన మహిళలు కూడా ప్రత్యేక సమ్మేళనం జరిపి, సత్వర విలీనీకరణ కోరుతూ తీర్మానించారు.

తెలంగాణా ప్రజల యోగక్షేమాలు విశాలాంధ్రలోనే భద్రంగా వుండగలవని, స్టేట్‌లో ప్రచురించబడుతున్న "ఆంధ్ర జనత", "తెలుగుదేశం", "కాకతీయ" పత్రికలు ప్రముఖ వ్యాఖ్యలు, సంపాదకీయాలు ప్రకటించినవి. ప్రత్యేక సంచికలు వెలువరించినవి.

ఈ కృషి ఫలితంగా అంతకు పూర్వం హైదరాబాదు విభజనను ప్రతికూలించిన వారిలో సైతం కొంత మార్పు కలిగింది. పండిత నరేంద్రజీ హైదరాబాదు విభజన జరిగినప్పుడు ఇక విశాలాంధ్ర స్థాపన సహేతుకమని ప్రకటన చేశారు.

మంత్రి శ్రీ మెహెదీ నవాజ్ జంగ్ మున్నగువారు విలీకరణను సమర్థించారు. మొదట్లో విభజనను ప్రతికూలించిన శ్రీ మందుముల నరసింగరావు ప్రభృతులు తెలంగాణాను సత్వరమే ఆంధ్రలో కలిపి విశాలాంధ్ర నేర్పరచడమే శ్రేయస్కరమని ప్రకటించారు.

ఈ విధంగా ప్రత్యేక నినాదం లేవదీసిన ఒక వర్గంవారు తప్ప, మిగిలిన వారనేకులు విశాలాంధ్రనే సమర్థించారు. కాయస్థులు, ఉద్యోగులు, కడకు ఆర్యసమాజం వారుకూడా విలీనీకరణకు సుముఖులుగా మారారు.

ప్రతాప్ గిర్జి కోటీలో ముస్లిం అల్ప సంఖ్యాక వర్గాలవారు ప్రత్యేక కన్వెన్షన్ జరిపి, విశాలాంధ్ర నేర్పరచమని కోరారు.

ఆనాడు వారి న్యాయ సమ్మతమైన కోర్కెలను వివరించారు.

సంస్థానంలో ఉర్దూ భాష చాలాకాలం నుంచి ప్రభుత్వ పాలకభాషగా వుంది. కొందరు మత దురహంకారం లేపారు. అంతమాత్రంచేత మహమ్మదీయులంతా ఆ కోవకు చెందినవారనుట పొరపాటు. హిందూ - ముస్లిములలో వైషమ్యాలు వుంటుండేవి. కాని మహమ్మదీయ జనసామాన్యం విశాల రాష్ట్రంలోనే తమ మత, భాషా సంస్కృతులకు రక్షణ లుంటాయని క్రమేణా గుర్తించసాగారు. ముస్లిం విద్యార్థికులలో కూడా కొంత మార్పు కలిగింది. అప్పట్లో హైదరాబాద్ కార్పొరేషన్ డిప్యూటీ మేయరుగా వున్న శ్రీ మీర్ అహమదల్లీ ఖాన్, శ్రీ మగ్దుం మోహిద్దీన్ విశాలాంధ్ర నిర్మాణానికి ముస్లిములలో శ్లాఘనీయమైన కృషిచేశారు. ప్రత్యేక తెలంగాణావాదాన్ని సమర్థిస్తూ స్టేట్‌లో ముస్లిములు బహిరంగ ఊరేగింపులలో పాల్గొనలేదు.

రాష్ట్రాల పునర్విభజన పరిశీలనకై కేంద్రం నియమించిన ఫజులాలీ కమీషన్ విచారణకు వచ్చినప్పుడు తెలంగాణాకు సంబంధించిన రాష్ట్ర శాసన సభ్యులు మొత్తం 94 మందిలో 69 మంది విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణం కావాలని కోరారు. కమీషన్‌కు సమర్పించిన విజ్ఞాప

నలో మంత్రులు మాత్రమే సంతకాలు చేయలేదు.

మొదట్లో కొందరు హైదరాబాద్ సంస్థానాన్ని యథాతథంగా వుంచవలెనని కోరారు.

సంస్థాన విచ్ఛిత్తి తప్పదనే స్థితి ఏర్పడిన తర్వాత ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నినాదం లేవనెత్తారు.

ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు, ఆంధ్రులందరూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోరుతున్న సమయంలో ఆంధ్ర ప్రాంతాలను ఒక పరిపాలనా విభాగంగా (Administrative unit) గా వుంచితే సరిపోతుందని ఆచార్య రంగా గారు అప్పట్లో సూచించారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన అనంతరం విశాలాంధ్ర నిర్మాణానికే ఆంధ్ర పార్లమెంటు సభ్యులు కేంద్రప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

ప్రత్యేక తెలంగాణా వాదుల చర్యలు:

దీనికి ప్రతిద్వంద్విగా ప్రత్యేక తెలంగాణా వాదులు విజృంభించారు. ఆవేశపరులైన విద్యార్థులలో మరింత ఉద్రేకాలు రెచ్చగొట్టారు. ఆంధ్రులు తమపై పెత్తనం చేయడానికే వస్తున్నారని, హైదరాబాద్ వంటి సుందర నగర రాజమును కాజేయడానికి విశాలాంధ్రకు రాజధానిగా కోరుతున్నారని, ఆంధ్రనుంచి వలసవచ్చి తెలంగాణాకు ద్రోహం చేయ తలపెడుతున్నారని, ఉప

WITH BEST COMPLIMENTS OF :—

Phones : Offi. : 20852
Res : 21021

Tellakula Jalayya Polisetty Somasundaram College

Managed by

Vasavi Vidyanidhi Committee

GUNTUR - 522 006 (A. P.)

President : MADDI SUDARSANAM   Secretary : MAJETI MUTYALA RAO

Principal : B. SUBBA RAO, M.Com., LL.B., M.Phil.,

న్యాసాలిస్తూ గోడలపైన అసభ్య నిందాపూర్వక నినాదాలు వ్రాస్తూ, వీధులలో ప్రదర్శనలు లేవదీశారు. మధ్యతరగతి వర్గంలోను, ఉద్యోగస్తులలోను, విద్యార్థులలోను గల అనుమానాలను అవకాశంగా గొని, వాటినింకా ప్రజ్వరిల్ల చేశారు. కర్నూలులో జరుగుతున్న నాయకుల సంప్రదింపుల్లో పాల్గొనుటకు కూడా ప్రత్యేక తెలంగాణా నాయకులు తిరస్కరించారు.

ఆవేశపరులైన వారు కొందరు విశాలాంధ్ర కార్యాలయంపై బడి గోలచేయడం, సుహృద్భావంగా వచ్చిన శ్రీ తెన్నేటి విశ్వనాథం గారికి నిరసనగా నల్లజెండాలు చూపి, అగౌరవపరచడం, విశాలాంధ్ర సదస్సులో అల్లరికి పూనుకోవడం, శ్రీ వి.బి. రాజుగారిని వేదికపై నుండి లాగివేయబూనడం, సికింద్రాబాద్‌లో ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారిని న్యూనత పరచడం, డాక్టర్ జయసూర్యపై రాళ్ళురువ్వడం మున్నగు దుశ్చర్యలు అప్పట్లో జరిగినవి.

ఈ విధంగా, ఆ పక్షం రోజులు ముల్కీ-నాన్-ముల్కీతో నాటి ఉద్రిక్త వాతావరణం తీవ్రతరం చేశారు. అప్పటి యదార్థ విషయాలన్నీ పత్రికాముఖంగా వెలువడినవే. అయితే ఈ నల్ల జెండాల ప్రదర్శనలు, దౌర్జన్యాలు ప్రత్యేక తెలంగాణా వాదన బలహీనతకు ప్రతిబింబంగానే పరిగణించబడినవి. సంస్కారం గలవారు, ప్రశాంతంగా మంచి చెడ్డలను ఆలోచించేవారు మాత్రం ఆ చిలిపి పద్ధతులను అసహ్యించుకొన్నారు. ఆంధ్రైక్యత భగ్నపరచి లేత మనస్సులలో శాశ్వత విషబీజాలు నాటే వైమనస్యాలను పోగొట్టడానికి కొంతకాలం పట్టింది.

ఆంధ్ర నాయకుల హామీలు :

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రాంతంలోని రాజకీయ పార్టీలలో ప్రముఖ వ్యక్తులలో స్థూలంగా ఏకాభిప్రాయమే వున్నది.

తెలంగాణా వారి అనుమానాలను పోగొట్టడానికి గాను, వారు కోరే హామీలు యిచ్చుటకు ఆంధ్ర నాయకులు తమ సంసిద్ధతను తెల్పారు.

1) గవర్నమెంటు ఉద్యోగాలలో వారి జనాభా ప్రాతిపదికపై తెలంగాణా వారికి తగినంత ప్రాతినిధ్యం యివ్వగలమని -

2) విశాలాంధ్రలో నిర్మించబోవు ఏ పెద్ద ప్రాజెక్టు అయినా ఆంధ్ర - తెలంగాణాకు ఉమ్మడిగా చెంది వుండగలదని -

3) కాలేజీలు, సాంకేతిక శిక్షణా సంస్థల విషయములో హామీలు యివ్వగలమని -

4) మద్యపానం వలన వచ్చిన ఆదాయం తెలంగాణా అభివృద్ధి ప్రణాళికలకు ఖర్చు చేసుకొన వచ్చునని, మొదలగు గ్యారంటీలు యిస్తూ బహిరంగ ప్రకటనలు చేశారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని కూడ ఏర్పాటు చేయవచ్చునని, ఒడంబడికను చట్ట సమ్మతంగా వ్రాయడం కూడా తమ కిష్టమేనని అని ఆంధ్ర నాయకులు అన్నారు. ఈ ప్రకటనలు వాగ్దానాలు స్టేట్ ప్రజలలో కొంత సద్భావాన్ని కలిగించినవని చెప్పవచ్చును.

కాంగ్రెస్ అధిష్టాన వర్గ వైఖరి :

కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఆంధ్ర - తెలంగాణా నాయకులను ఢిల్లీకి ఆహ్వానించి వారితో సంప్రదింపులు జరిపింది.

'తెలంగాణా ప్రాంతం వారి సమ్మతితో తక్కిన భాషా రాష్ట్రాల నిర్మాణం జరిగినప్పుడు ఆంధ్ర - తెలంగాణా విలీనీకరణం గావడం వాంఛనీయం' అని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తూ కేంద్ర కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

ఈ తీర్మానంపై కూడా రెండు భిన్నాభిప్రాయాలు, వ్యాఖ్యలు బయలుదేరినవి.

1) 'ఈ సమస్యకు సంబంధించిన ప్రజల ఇష్టంతో' అనడం వలన తెలంగాణా ప్రజాభిప్రాయం విశాలాంధ్ర నిర్మాణానికి ప్రతికూలమని, హైకమాండ్ వారిచ్చినది కేవలం సలహా మాత్రమేనని, ప్రత్యేక తెలంగాణా నాయకులు వ్యాఖ్యానించి, తమ వెనుకటి ధోరణిలోనే వ్యవహరించసాగారు

2. అప్పటికే విదర్భను మహారాష్ట్రంలో విలీనీకరణ చేయాలని ఒప్పించిన కార్యవర్గం తక్షణం ఆంధ్ర-తెలంగాణాల విలీనీకరణకు సుముఖంగా వున్నదని, ఆ విధంగానే తీర్మానించిందనీ విశాలాంధ్రవాదులు ప్రకటించారు.

ఆ సందర్భంలోనే తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవానికి భారత రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ రాజేంద్ర ప్రసాద్

WITH BEST COMPLIMENTS OF :—

The Uma Maheswari Soap Mfg. Co-op. Cottage Industrial Society Ltd.,

Manufacturers of : Sandya Washing Soaps & Kutir Toilet Soaps

Aided by Khadi & Village Industries Board (A.P.)

Regd. No. INDS 124

President : T. PADMAVATHI

RAILPET - GUNTUR - 522 001.

వచ్చారు. 'ఆంధ్ర రాష్ట్రంలో మీకిప్పుడు రెండు యూనివర్సిటీలున్నవని' 'తెలంగాణా చేరికతో ఈ రాష్ట్రానికి మూడు యూనివర్సిటీలు ఏర్పడగలవని', ఈ మూడు మూడు విధాలుగా ప్రత్యేకత వహించాలని అన్నారు దానిని బట్టి అగ్రనాయకుల దృక్పథం వెల్లడయింది.

కేంద్ర నాయకులు, ప్రజలు విశాలాంధ్రకు సుముఖులుగా వున్నప్పటికీ; హైదరాబాద్ కాంగ్రెస్ సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. అప్పటికే స్టేట్ కాంగ్రెస్‌లో శ్రీ కె. వి రంగారెడ్డి గార్లకు అధిక్యత వుండేది.

'ఫజులాలీ కమీషన్ సూచించినట్లుగా, తెలంగాణా ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలి' అని వీరు తీర్మానించారు. తెలంగాణాకు అనుకూలంగా 73 మంది, విశాలాంధ్రకు అనుకూలంగా 21 మంది ఓటు చేశారు.

జిల్లాల వారీగా చూస్తే తెలంగాణా ప్రాంతంలో 10 డి.సి.సి.లున్నవి. వీటిల్లో సికిందరాబాద్ నగర కాంగ్రెస్, మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీలు వెంటనే విశాలాంధ్ర నిర్మాణం కావాలని కోరినవి. ఇక్కడ ఒక్క ముఖ్యవిషయం గమనించవలసివుంది. తెలంగాణాలో 2 లక్షల మంది మాత్రమే కాంగ్రెస్ సభ్యులున్నారు. జనాభా ఒక కోటి మంది వున్నారు. వయోజన ఓటింగ్ ద్వారా ఎన్నికైన శాసన సభ్యులు 69 మంది తక్షణం విశాలాంధ్ర నిర్మాణాన్ని కోరుతూ కేంద్రానికి విజ్ఞాపన పత్రం పంపించారు.

స్టేట్ కాంగ్రెస్‌లో విశాలాంధ్రను కోరే వర్గంగాక, ఆంధ్ర మహాసభ, పీపుల్సు డెమాక్రాటిక్ ఫ్రంటు మున్నగు సంస్థలు సత్వర విశాలాంధ్ర నిర్మాణాన్ని గాఢంగా వాంఛించినవి.

శాసనసభ అభిప్రాయం :

తీవ్ర ఆందోళనల, హర్తాళ్ళ అనంతరం, జంటనగరాలలో 144 వ సెక్షను అమలు జరుపబడినది. గట్టి పోలీసు బందోబస్తులతో డిశంబర్ 25 వ తేదీన హైదరాబాద్ శాసన సభ సమావేశం జరిగింది. అయితే అసెంబ్లీ భవనం ఎదుట చేయ తలపెట్టిన ప్రదర్శనలను మాత్రం ప్రత్యేక తెలంగాణా వాదులు విరమించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రత్యేక తెలంగాణా వాదుల ఆధ్వర్యాన వుంటే, శాసన సభలో అత్యధిక సంఖ్యాకులు విశాలాంధ్రకు అనుకూలంగా వున్నారు.

హైదరాబాద్ శాసనసభ మొత్తం 8 రోజులు, 33 గంటల సేపు రాష్ట్ర పునర్నిర్మాణ సంఘ నివేదికను చర్చించింది. మొత్తం 178 మంది సభ్యులలోను 147 మంది చర్చలలో పాల్గొని, తమ అభిప్రాయాలను వ్యక్తీకరించారు. వీరిలో 103 మంది తక్షణం విశాలాంధ్రను కోరారు. 29 మంది మాత్రమే ప్రత్యేక తెలంగాణా కావాలని ప్రసంగించారు. తెలంగాణా ప్రజా ప్రతినిధులు 105 మందిలోను 73 మంది వెంటనే విశాలాంధ్రను కోరారు. చివరి నిమిషంలో వచ్చిన హోంమంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ ఆదేశంతో అధికార తీర్మానంపై ఓటింగ్ మాత్రం తీసుకోలేదు.

శాసనసభా చర్చలలో కొన్ని ముఖ్య విషయాలు బయటకు వచ్చినవి.

ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారు విశాలాంధ్రావశ్యకతను ముందుగా వివరించారు. 'తెలంగాణా స్వయం సంపూర్ణత గలది' అనే వాదనను ఆయన వ్యంగ్యంగా విమర్శిస్తూ 'ఒక బిచ్చగాని పొట్ట కూడ స్వయం సంపూర్ణమైనదిగా భావిస్తాడు' అని అన్నాడు. (**A beggers bowl is also self sufficient**).

'ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే భూస్వామ్య శక్తుల ప్రాబల్యం వుంటుంది. దీనిని ఎదుర్కోడానికి ప్రజాస్వామికంగా వ్యవహరించేందుకు ఆంధ్ర-తెలంగాణా విలీనీకరణ అవసరం. హరిజనులు, వెనుకబడిన జాతులు భాషా అల్పసంఖ్యాక వర్గ హక్కుల సంరక్షణ విశాలాంధ్రలోనే సాధ్యపడగలదని' శ్రీ రామకృష్ణారావు వివరించారు.

ముఖ్యమంత్రి ప్రసంగించిన తర్వాత యావదాంధ్ర జాతీయ సమస్యపైన ప్రతిపక్షానికేమీ భేదాభిప్రాయం వుండవలసిన అవసరం లేకపోయింది. ఈ వైఖరే ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేశపాండే ప్రసంగాలలోను స్పష్టపడింది.

ఈ సమస్య పరిష్కారంలో నిర్దుష్ట వైఖరి తీసుకోలేని బలహీనత పి.యస్.పి. సభ్యుల విధానాలలో కనుపించింది. విశాలాంధ్రను మార్కెట్‌లో సరుకుకు అమ్మినట్లు అమ్మ జూస్తున్నారని

WITH BEST COMPLIMENTS OF :—

Tel Address : 'MOPED' Tel Phone : 21113

Pesto - Chem Industries

Pesticides Formulation Licence No. 64
SSI REGN. No. 01/07/04830/PMT/SSI/APSI Dt. 4-10-77
Manufacturers of :
Pesticides & Insecticides, Manures & Mixtures

Factory : E. 2 Govt. A. P. Industrial Estate
Office : Madras Bazaar Road, G U N T U R - 522 003.

ఉభయ వర్గాలను వీరు విమర్శించారు. అయినప్పటికీ ప్రజా సోషలిస్టు పార్టీలోగూడా ఎక్కువ మంది విశాలాంధ్రకే సుముఖులుగావున్నట్లు చెప్పారు.

శ్రీ చెరువు మాధవరెడ్డి, ఎం. పి. అధ్యక్షత న సమావేశమైన తెలంగాణా పి.యస్.పి. ప్రతినిధులు విశాలాంధ్రను కోరారు. కర్నూలులో సమావేశమైన ఆంధ్ర-తెలంగాణాల పి.యస్.పి. కార్యవర్గ సభ్యులు గావించిన నిర్ణయాన్ని వీరు అధిక సంఖ్యలో ఆమోదించారు. తెలంగాణాకు కొన్ని ప్రత్యేక రక్షణ సదుపాయాలు కలిగించే పద్ధతిన నిజాం సంస్థానాన్ని విచ్ఛిత్తి చేసిన తర్వాత విశాలాంధ్ర నిర్మాణం జరుగవలెనని కర్నూలు సమావేశంలో తీర్మానించబడింది. ఇక ప్రత్యేక తెలంగాణా నాయకుల ఉపన్యాసాలు కేవలం ఆవేశంతో కూడుకొన్నవే గాని - హేతుయుక్తమైనవిగాని సూత్రబద్ధమైనవిగాని కావని శాసన సభావేదికపై మరోపర్యాయం రుజువయింది.

ఆంధ్ర శాసన సభ తీర్మానము

ఆంధ్ర శాసన సభ సమావేశమై తక్షణ విలీనీకరణను కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆంధ్ర అసెంబ్లీ తీర్మానంలో తెలంగాణా వారు కోరుతున్న హామీలకూడా పొందుపరచబడినవి.

'తెలంగాణా అభివృద్ధి ప్రత్యేకమైన బాధ్యతగా పరిగణింప బడుతుందనీ, ఉద్యోగాలలోను, విద్యాసంస్థలలోను, జనాభా ప్రాతిపదికపైన కేటాయించడం ద్వారాను, ఇరిగేషన్, అభివృద్ధి ప్రణాళికలద్వారాను, తెలంగాణా అభివృద్ధికి హామీలు యివ్వ బడుతవని' స్పష్టీకరించారు.

అప్పటి ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు ఉపన్యసిస్తూ, "ఉభయులం కలసిమెలసి మన భాషా సారస్వతాలను ఇతర సాధన సంపదలను అభివృద్ధిపరచుకోవాలని కోరుతున్నాముగాని, ఇంతకంటె మాకేమి దురుద్దేశ్యం లేదని" చెప్పారు. 'ఆంధ్ర-తెలంగాణాలు ఐక్యమైననాడు పరిపాలన పరిపుష్టమై, సాంస్కృతికంగా సమైక్యమై యావదాంధ్రులు బహుముఖ ప్రయోజనాలు పొందగలం' అన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలలో ఈ సమస్యపైన ఐక్యత వల్లనూ శాసన సభలో వెలుపలకూడా ఏకాభిప్రాయమే వుండుట వల్లనూ, తెలంగాణాలో కొందరికిగల అనుమానాలు తీరేటట్లు సమాధానం చెప్పటమూలంగానూ, అన్నిటికీ మించి ఉభయ ప్రాంత నాయకులు సమాధాన పూర్వవైఖరి నవలంబించడం వల్లనూ విశాలాంధ్ర నిర్మాణానికి మార్గం సుగమం చేయండి.

1956 జనవరిలో ఢిల్లీ పార్లమెంటు సమావేశం జరిగింది. అత్యధిక సంఖ్యాకులైన పార్లమెంటు సభ్యులెల్లరూ విశాలాంధ్ర కనుకూలంగా మాట్లాడారు.

జనవరి మాసంలోనే కేంద్రమంత్రులు, రక్షణశాఖామంత్రి శ్రీ కైలాసనాథ్ కట్జూ, రైల్వేల మంత్రి శ్రీ బహదూర్ శాస్త్రి, విదేశాంగ శాఖామంత్రి డాక్టర్ సయ్యద్ మహమ్మద్ మొద

లగు ప్రముఖులందరూ హైదరాబాదువచ్చి, స్వయంగా వాస్తవ పరిస్థితులను గమనించారు.

అప్పటికి మొదట్లోవున్న ఆవేశకావేషాలు తగ్గి, విద్యార్థి సోదరులుకూడా కొంత ప్రశాంతంగా ఆలోచించసాగారు. ప్రత్యేక తెలంగాణా నాయకులకు, కేంద్ర నాయకత్వ అభిప్రాయాలకు భిన్నంగా పోగల ప్రజా బలంగాని, జాతీయోద్యమ అండదండలుగాని లేవు. అశేష ప్రజావాహిని ముందు వీరిచర్యలు తాళలేకపోయినవి. క్రమేణా విలీనీకరణకే సానుకూల వాతావరణ మేర్పడింది.

1951 లో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారికి హైదరాబాదులో విందుచేస్తూ 'హైదరాబాద్‌ను యథాతథంగా వుంచడమే తన అభిమతమని, కేంద్రంకూడా, యిందుకు తోడ్పడుతుందని ఆశిస్తున్నామని' నిజాం నవాబ్ అభ్యర్థించారు. ఆయన కొన్నాళ్ళు రాజప్రముఖ్ పదవిని అలంకరించ గలిగాడు కాని, హైదరాబాద్ సంస్థానాన్ని విభజింపకుండా అడ్డుకోలేక పోయినాడు.

మధ్యకాలంలో ఎట్టి ఒడిదుడుకులు సంభవించినా, చివరకు ప్రధాని నెహ్రూ కేంద్ర అగ్ర నాయకులు అనుసరించిన ప్రజాస్వామ్య విధానం వలన భాషాప్రయుక్తమైన రాష్ట్ర నిర్మాణ వ్యవస్థ సాధ్యమయింది. 'ఆంధ్రప్రదేశ్' అవతరించింది. తెలుగు ప్రజల చిరకాల వాంఛితం ఈడేరి, సంతోష భరితులైనారు.

With best Compliments of:

M/S. TEACHING AIDS ENTERPRISES

2nd Line, Potturivari Thota,

G U N T U R - 1.

ఆంధ్రప్రదేశ్ పూర్వగాథ

— తామ్రపత్ర గ్రహీత

1956 నవంబరు ఒకటవ తేదీన 20 జిల్లాలతో భాగ్యనగరం [లేక జంటనగరాలు హైదరాబాదు - సికింద్రాబాదు] లో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు పాతికేళ్ల పూర్తి అయ్యాయి. పెద్దఎత్తున ప్రభుత్వ పర్యవేక్షణలో రజతోత్సవ వేడుకలు జరుపుకొన్నది. ఈ మధ్యకాలములో అనేక బాలారిష్టాలను, ఒడుదుడుకులను ఎదుర్కొని పాతికేళ్ళ పరువంలోకి అడుగు పెట్టింది. దీని పూర్వగాథలను తరచి చూస్తే ఈ క్రింది విశేషాలు గుర్తుకు వస్తాయి. ఆంధ్ర ప్రదేశ్‌కు, ఆంధ్ర ప్రజలకు ఒక చరిత్ర, సంస్కృతి వున్నది వాటిని ప్రస్తావిస్తే ఆత్మస్తుతిలా కనపడినా అవి సత్యదూరములని, వాస్తవాలుగా సతమతమవుతున్నదన్న వాదులే లేకపోలేదు.

సృష్టికి ప్రతిసృష్టి చేసిన బ్రహ్మర్షి విశ్వామిత్రమహర్షి మేనకల దౌహిత్రుడు (శకుంతల దుష్యంతుల కుమారుడు) భరతుడు పాలించిన దేశం భారత దేశంగానూ, భరతవర్షంగానూ, దానిలోని ప్రజలను భారతీయులుగాను, భారతజాతిగాను ఏనాడో గుర్తింపుపొందారు. భారత జాతికి మూలపురుషుడు భరతుడు అని చెప్పకతప్పదు. ఆయనను జాతికి పిత అని చెప్పుకోవలసినది.

భారతదేశంలో అంతర్భాగంగా వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా అంత చరిత్రవున్నది.

భరతుని మేనమామ అని పేర్కొనతగిన వ్యక్తి 'ఆంధ్రుడు' అనే రాజు సాక్షాత్తు విశ్వామిత్రుని ఔరస పుత్రులలో ఒకరు. ఆయన పరిపాలించిన ప్రాంతం ఆంధ్రదేశంగా పేరుపొందింది. ప్రజలు ఆంధ్ర జాతిగా వెలుగులోకి వచ్చారు. వారు భారతయుద్ధంలో రారాజు సుయోధనుని పక్షాన వుండి పోరాటంలో పాల్గొన్నట్టు మహాభారత కథనం.

రామాయణకాలంలో, ఈ ఆంధ్రదేశం దండకారణ్య ప్రాంతంలో అంతర్భాగమై జన్మస్థానంగా విలసిల్లుతూ వింధ్యకు దక్షిణాన గోదావరి ప్రాంతాన వున్నట్టు కనపడుతున్నది. ఇది పురాణేతిహాసాలలో నిక్షిప్తమైవున్నట్టు తెలుస్తున్నది.

ఈ గ్రంథాలను విశ్వసించడానికి ఎన్నో ఆధారాలు వున్నాయి. మన రాష్ట్రములో అధిక సంఖ్యలో నున్న ప్రాచీన శివాలయాల్లో కొన్ని ఆలయాలలో పరశురాముడు అగస్త్యుడు ప్రతిష్టించిన శివలింగాలు లేకపోలేదు. వీరిద్దరు విశ్వామిత్ర మహర్షికి సమకాలికులే. విశ్వామిత్రునికి పరశురామునికి సన్నిహిత సంబంధాలు వున్నాయట.

గుంటూరుజిల్లా తెనాలిలోని ఒక శివాలయములోని శివలింగాన్ని పరశురాముడు ప్రతిష్ఠించినట్టు దానిలో దాఖలాలు వున్నాయి. అగస్త్యమహర్షి వింధ్య పర్వతాలను దాటి దక్షిణ దిక్కుగా సంచరిస్తూ అడుగుపెట్టని ప్రదేశం ఈ ప్రాంతములో లేదు. ఇది కొన్ని యుగాల కాలం నాటి మాట.

రామాయణ కాలంలో శ్రీరాముడు శ్రీశైలం క్షేత్రాన్ని సందర్శించి శ్రీభ్రమరాంబా సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వార్లకు అర్చనలు జరిపాడని, మహాభారత కాలంలో ధర్మరాజు సోదరసమేతంగా శ్రీశైలాన్ని దర్శించి వేర్వేరు శివలింగాలను ప్రతిష్ఠించడమే కాక మూలవిరాట్టుకు అర్చనలు జరిపినట్టు ఆలయ ప్రాంగణములో వున్న శిలాఫలాకాలే ప్రత్యక్ష ఆధారాలు. ధర్మరాజు స్వయంభవు మంగణాద్రి స్వామిని దర్శించి కొండ దిగువ మంగళగిరి (గుంటూరు జిల్లా)లో వున్న శ్రీ లక్ష్మీ నరసింహా స్వామివారి ఆలయములో మూలవిరాట్టును ప్రతిష్ఠించినట్టు క్షేత్రపురాణంలో ప్రస్తావించబడ్డది. వీటి అన్నిట దృష్ట్యా ఆంధ్రులు చరిత్ర హీనులు కారని, వారికి ఒక చరిత్ర, విశిష్టమైన సంస్కృతి సంప్రదాయాలు వున్నాయని తెలుతున్నది.

ఆంధ్రదేశం సువిశాలమైనది. ఒకనాడు దీని సరిహద్దులు దక్షిణాన తమిళనాడులోని మధురవరకు ఉత్తరాన వింధ్య పర్వతాలవరకు తూర్పు పడమర సముద్ర తీరాలవరకు వ్యాపించి వుండేవి. ఈ ప్రాంతంలో జైన, బౌద్ధమతాలు ఆదరణలో వున్నాయి. వాటి ప్రభావం బాగా వున్నట్టు నాటి వివిధకట్టడాలు అవశేషాలే నిదర్శనాల్లు. పెక్కు రాజవంశాల ఏలుబడిలో వున్నదీ ప్రదేశం. వివిధ రంగాలలో ఆంధ్రదేశం అగ్రగామి గానే వున్నది. తక్షశిల నలందా విశ్వవిద్యాలయాలతో సరితూగ గలిగే స్థాయిలో ఇక్కడ రెండు విశ్వవిద్యాలయాలు బౌద్ధుల పర్యవేక్షణలో భాసిల్లాయి. వాటితో ఒకటి అమరావతిలోను, రెండవది కృష్ణానది తీరానవున్న నాగార్జున కొండ చరియల వద్ద వుండేవని నాటి శిధిలాల వల్ల తెలుస్తున్నది.

ఈ రెండూ నేటి గుంటూరుజిల్లాలోనే వున్నాయి. ఆంధ్రావనిలో కృష్ణా తీర ప్రాంతాన బౌద్ధ శిధిలాలు అవశేషాలు నేటికి కొట్టవచ్చినట్టు కనపడుతున్నాయి. ఒకనాడు ఉత్తరాన మదిరవరకు, దక్షిణాన మధురవరకు, తూర్పు సముద్రకోస్తాలో వున్న కటకం వరకు, పడమర కోస్తా వరకు వ్యాపించిన ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు కాలపరిస్థితుల ప్రభావంవల్ల తగ్గుముఖం పట్టినవి. కాకతీయుల కాలంలో త్రిలింగ దేశంగా రూపొంది తెలుగునాడుగా మార్పు చెందినది. తరువాయి కాలంలో సరిహద్దులు మరింత కుదించుకునిపోయి సర్కార్, రాయలసీమ తెలంగాణాప్రాంతాలుగా మార్పుచెంది చివరకు 20 జిల్లాలతో కూడిన ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగాలుగా మిగిలిపోయాయి.

ఒకనాడు ఆంధ్రప్రదేశ్‌లోని పెద్ద పట్టణాలు, నగరాలు, మహానగరాలుగా విలసిల్లిన ప్రదేశాలు ఈనాడు చిన్న చిన్న పట్టణాలు, బస్తీలు, పల్లెలు, కుగ్రామాలుగా దర్శనమిస్తున్నాయి. నాడు విదేశాలకు ఓడలపై సరుకులు రవాణాచేసిన చీరాల ఓడరేవు, బందరు రేవు ఇప్పుడు నామమాత్రాన వున్నాయి.

అలనాడు ఆంధ్రదేశంలోని ఒక్కొక్క ఊరు ఒక్కొక్క పరిశ్రమకు ప్రసిద్ధి వుండేదట. కలంకారి పరిశ్రమకు బందరు తివాచీల పరిశ్రమలకు ఏలూరు, బొమ్మలకు కొండపల్లి, నక్కపల్లి, నిర్మల్, తిరుపతి పేరుపొందాయి.

నార, పట్టుబట్టల ఉత్పత్తికిజగ్గయ్యపేట కేంద్రం కాగా, పెద్దాపురము పట్టువస్త్రాలకు కాణాచి అయింది. కంబళ్ళ ఉత్పత్తికి రాయలసీమ తెలంగాణా ప్రాంతాలు ప్రముఖస్థానం వహించాయి. నేడు భారత ప్రభుత్వానికి విదేశ మారక ద్రవ్యం సమకూర్చి పెట్టే వస్తువులలో జీడిమామిడి (జీడిపప్పు) తోటలు గుంటూరు జిల్లాలోని బాపట్లతాలూకా ఒకటి. తోటల పెంపకములో అదికేరళతో పోటీ పడుతోంది.

జగన్నాధ పండితరాయలు, సిద్దేంద్ర యోగి క్షేత్రయ్య, త్యాగయ్య, పోతన, వేమన, తాళ్ళపాక అన్నమా చార్యులు, నారాయణతీర్ధులు, సిద్ధనాగార్జునుడు, మొల్ల ముద్దుపళని శ్రీమతి లీలావతి (లీలావతి గణితం) హంపి విద్యానగరం (విజయనగరం) నిర్మాణానికి నాందిపలికిన విద్యారణ్య స్వాములవారు తెలుగునాట ఉద్భవించిన కారణజన్ములు. వారు ప్రాతః స్మరణీయులుగా నిలిచియున్నారు. నాడు తెలుగుజాతి అభ్యున్నతికి వీరందరు పాటుబడిన అభినందనీయులే. ఇక తెనాలి రామకృష్ణ కవి, వేములవాడ భీమకవి, వాక్సుద్ధి కలిగిన మహనీయులు.

తెలుగు భాషకు రూపకల్పన జరగడానికి కారకుడైన రాజరాజ నరేంద్రుడు, దాని అభ్యున్నతికి దోహదం చేసిన శ్రీ శ్రీకృష్ణదేవరాయలుకు, తరువాయి కాలములో తెలుగు నిఘంటువు తెలుగులోకి రావడానికి అవిరళ కృషిచేసిన సి. పి. బ్రౌన్‌కు నమస్సులు అర్పించకతప్పదు. తెలుగు కవి-పండితులను, కళాకారులను అభిమానించి వారిని ప్రోత్సహించిన మొగల్ చక్రవర్తులు లేకపోలేదు. వారి కాలంలోనే కోనసీమకు చెందిన జగన్నాధ పండితరాయలు పేరు వెలుగులోకి వచ్చిందట. రాజరాజ నరేంద్రుని పేరుతో నన్నయ్య భట్టారకుడు వ్యాసుని మహా భారతాన్ని తెలుగులోనికి అనువదించడమే కాక తెలుగు భాషకు ఒక వ్యాకరణాన్ని వ్రాసి వాగానుశాసను డయ్యాడట. రెడ్డిరాజుల వంశానికి చెందిన వేమనరెడ్డి మొదటనుంచి రసికుడుగా గడిపినప్పటికి విరాగి అయి యోగి వేషునగా మారి "విశ్వదాభిరామ వినురవేమ" మకుటంతో తేట తెలుగులో కవిత చెప్పి జాతికి మేలు చేకూర్చాడు వేమన పద్యాలను సేకరించి వాటిని సమగ్ర గ్రంథరూపంలో శ్రీ సి. పి. బ్రౌన్ ముద్రించి తెలుగువారికి మహోపకారంచేసిన మహనీయులు. అదేవిధంగా ఇప్పుడు విజయనగరం జిల్లాకు కేంద్ర స్థానమైన విజయనగరం సంస్థానాధీసులు శ్రీ పూసపాటి ఆనంద గజపతి రాజుగారు తెలుగు కవులను పండితులను కళాకారులను ఇతోధికంగా ప్రోత్సహించారు. అదే విధంగా పిఠాపురము సంస్థానాధీసులు తెలుగు భాషలో "చిన్న మాంబ" ముద్రణాలేఖిని పేరిట టైప్‌రైటర్ వెలుగులోకి రావడానికి కారకులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి జౌళి పరిశ్రమ (బట్టల మిల్లు) స్థాపకు కృషిచేసిన ప్రముఖులు శ్రీ గూడూరు లక్ష్మణరావుగారు. ఈ మిల్లు అవశేషాలు, శిధిలావస్థలో వున్న కట్టడాలు నేటికి కృష్ణా కెనాల్ స్టేషన్ ఎదురుగా కనపడుతుంటాయి. అవి ఫ్యారీ కంపెనీవారి (ఎరువుల కంపెనీ) ప్రక్కన వున్నాయి

ఇతిహాసాల కాలంనాటి ఆంధ్రుల శౌర్యప్రతాపాలు పట్టుదల నేటికి నిలిచి వున్నాయని చెప్పడానికి వర్తక కంపెనీ ప్రభుత్వకాలంలో జరిగినా బొబ్బిలియుద్ధముతో సహా పెక్కుయుద్ధాలే ప్రస్తావించ తగినవి. రాజుల అంతః కలహాలు, కుటుంబస్పర్ధలు కొన్నియుద్ధాలకు మరలా కారణమని చెప్పబడుతున్నది. ఉదాహరణకు పల్నాటి యుద్ధమే తార్కాణం. ఆంధ్ర, తెలుగు రాజవంశాలు చితికి పోవడానికి రాజ్యాలు పతనం కావడానికి, ఇవి హేతువు అని చెప్పక తప్పదు.

దేశంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే పోరాటాలు ఉద్యమాలు, అందో

శనలు ఫలప్రదం కావడానికి రెండు శతాబ్దాలు పడితే ఆంధ్రప్రదేశ్ అవతరణకు సుమారు నాలుగున్నర దశాబ్దాల కాలం తీసుకొన్నది. ఈ విషయంలో ఆంధ్రజాతి విమర్శలను, వెన్నుపోట్లను తట్టుకొంటూ కష్టనష్టాలను సహనంతో భరిస్తూ ఆందోళన జరిపి వీరభోజ్యంగా స్వరాష్ట్రమనే తన కోర్కెను నెరవేర్చుకొన్నది భాషాప్రయుక్త రాష్ట్రావతరణకు నాంది పలికినది.

ఆంధ్రజాతి ఆశించిన భాషా రాష్ట్రానికి నామకరణ చేసే సమయంలో పేరు విషయంలో తలెత్తిన వివాదాన్ని పరిష్కరించాలన్న సదుద్దేశ్యంతో అప్పటి కేంద్ర హోమ్ మంత్రి కీ॥ శే॥ గోవింద వల్లభ్ పంత్ దీనికి ఆంధ్రదేశంఅని నామకరణం చేస్తే బాగుంటుందని చేసిన సూచనను కీ॥ శే॥ అల్లూరి సత్యనారాయణ రాజుతో సహా పలువురు ప్రముఖులు తిరస్కరిస్తూ ఆంధ్రప్రదేశ్ అని నామకరణం చేయాల్సిందేనని పట్టుపట్టారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో ఆంధ్రప్రదేశ్‌ను తెలుగునాడుగా పేరు మార్చాలని సభాసదులలో ఒకరు చేసిన సూచనకు నాటి ఆంధ్రరాష్ట్రముఖ్యమంత్రిససేమిరా వల్లకాదు రాష్ట్రానికి ఆ పేరే వుండాలన్న అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు. (ఇది పత్రికలలో వచ్చిన వార్త) అప్పటికే రాష్ట్రం రెండు వేర్పాటు ఉద్యమాలను ఎదుర్కొన్న కారణాన్న ఆ పెద్దమనిషి ఆ సూచనచేసి వుంటారని, పేరు మార్పువల్ల వచ్చే ప్రయోజనం వుండదు, మనః ప్రవృత్తులలో మార్పురావడం అవసరము అన్న అభిప్రాయంతో మాజీముఖ్యమంత్రి దానిని తిరస్కరించి వుంటారని తోస్తున్నది.

తెలుగోడి గోడు

ప్రస్తుతం దేశంలోను, రాష్ట్రంలోను సర్వే సర్వత్రా అసంతృప్తి, నిరాశ నిస్పృహలు తాండవిస్తున్నాయి. సత్యం వధ, ధర్మం చర సూక్తికి విలువ తగ్గుతున్నట్టు కనపడుతున్నది. సత్యం వధ-ధర్మం చెరగా మార్పు చెందుతున్నదా అను అనుమానం తలెత్తుతున్నది.

మన పరిస్థితి : మన పూర్వులు ప్రతిఫలాపేక్ష లేకుండా ఆపన్నులను ఆదుకొనడంలో పోటీపడ్డారు. వ్యక్తిత్వాన్ని నిలుపుకొనడం లోనూ, వ్యష్టి సమిష్టి సంక్షేమం విషయమును వారు మరువలేదు. భీరుత్వం వారి రక్తంలోనే లేదు. అవసరమైతే ప్రాణాలు సైతము పణంగా పెట్టడానికి సర్వసన్నద్ధమై వుండేవారు. ఈ లక్షణాలు మనలో ఎంతమందికి ఎంతలో వున్నాయన్నది ఎవరికి వారు ఆలోచించుకొనవలసిన విషయం. ఇప్పుడు మీరు చేస్తున్నది ఏమిటి అని పరులు అడిగితే మనము సరియైన జవాబు చెప్పగలిగే స్థితిలో వున్నామా ? అన్నది ప్రశ్న. ఉదాహరణకు కర్నూలు జిల్లా కంబంలో శ్రీ కృష్ణదేవరాయల కాలంలో త్రవ్విన చెరువుకు మరమ్మత్తులు జరిపించి దానిని పూర్వస్థాయికి తెచ్చే విషయాన్ని విస్మరించిన మనము మన ప్రభుత్వం ముందు తరాలవారికి మిగిల్చేది ఏమిటి అన్నది జవాబులేని ప్రశ్నలలో ఒకటి. కంబం చెరువు లాంటి పురాతన వనరులను పరిరక్షించుకొని వాటివల్ల ప్రయోజనాలను పొందలేక పోతున్నాము. ప్రాచీన కట్టడాల పరిస్థితి మెరుగు పరిచి వాటిని వినియోగించు కొనలేని స్థితిలో వున్నాము.

యిక మనము కొత్తగా నిర్మించు కొంటున్న కట్టడాలు ప్రాజెక్టుల తీరు తెన్నులు గురించి, మన వ్యవసాయక వ్యాపార వాణిజ్య సాంఘిక రంగాల నాటి నేటి పరిస్థితులను బేరీజువేసి ఆలోచించు కొంటే మనమంతా ప్రగతి ప్రధాన పురోగమిస్తున్నామా లేక తిరోగమిస్తున్నామా అన్న అనుమానం తలెత్తుతుంది. మిగతా స్థితిగతులను కూడా జ్ఞాపకం చేసుకొంటే మనల్ని మనము నిందించుకొనవలసిన దుస్థితి ఏర్పడడం ఖాయము.

"గొంతెత్తి చాటు"

"శ్రీ కొవ్వూ"

నగారా - ఓ ఆంధ్ర నగారా !!!
పసివాడవి పసికందువు -
కావాలి పసగలిగిన ప్రముఖుడవు
నీ లేతమనసును పెంచుకొని పంచు -
ఎలుగెత్తి గొంతెత్తి చాటు
నీకేక కావాలి వంచితులకు చేటు -
అధికారపు అంధత్వంలో
అర్థులు చాస్తున్న లంచగొండితనం -

ఆకలి మనుషుల ఆక్రందనలు
లక్షలాది నిరుద్యోగుల బాధల గాధలు
స్వతంత్ర 'భారతి'లోని
కట్నాల బజారులో -
లేమిని మింగిన యువతుల మూగవేదనలు
నేటికీ పూటకూటికి
కడుపుకోసం పడుపు వృత్తి
దొంతరలు దొంతరలుగావున్నై -

అక్రమాలరొక్కతో రాటుతేలిన రాక్షసత్వం
నిండిన ఈ అస్తవ్యస్త వ్యవస్థను
అందించు సంఘటిత సంఘర్షణలు
నీ పయనం కావాలి జాతికి గమ్యం
నీ ధ్యేయం కావాలి జాగృతికి నిలయం
కావాలి జాతికి నీవే జాతి నిలం
నగారా ! ఓ ఆంధ్రనగారా ! ! !
ఎలుగెత్తి గొంతెత్తి చాటు -

★ సంచార జాతులు ★

- యస్. కృష్ణారావు & డా॥ జి. ప్రకాశరెడ్డి
ఆంథ్రొపాలజీ విభాగము (ఆ. యూ.)

సంచార జాతులనగా ఏ ప్రదేశములో కూడా స్థిరపడక, అక్కడక్కడ కొంత కొంత కాలము గడుపుతూ సంచార జీవనాన్ని గడిపే గిరిజనులు. వీరు లేని ప్రదేశమే లేదు. మనదేశంలో నైతేనేమి యితర దేశాలలో నైతేనేమి చాలమంది యిలా జీవిస్తున్నారు. యురేషియా, పశ్చిమాసియా, ఆఫ్రికాలలో అధిక సంఖ్యలో కన్పిస్తారు. లాప్పులు (Lapps), ఎస్కిమోలు (Eskimos), మసాయి (Masai), హాటెన్‌టాట్ (Hottentot); మొదలైన జాతులంతా ఈ కోవకుచెందిన వారే. ఇంగ్లాండు, వేల్సు (Wales), దేశాలలోనే 15 వేల జనాభాకు పైబడి యున్నారు. రెయిన్‌డర్ (Reindeer); ఆవుల పెంపకము, గుఱ్ఱాల వర్తకము; జ్యోతిష్యము (Forecasting) మొదలయినవృత్తులు, వ్యవసాయ కూలీపనులు చేస్తూ ఉదరపోషణ జరుపుకుంటున్నారు. మనదేశంలో మూడు కోట్లకు పైబడి యున్న గిరిజన సంతతిలో 115 క్రిమినల్ జాతులు (Criminal Tribes) ఉన్నారు. క్రిమినల్ జాతులనగా దొంగతనము, మొదలయిన సంఘ వ్యతిరేక పనులు మునుపు చేయడం మూలంగా వారిని నేరాలు చేసే తెగలుగా పేర్కొన్నారు. వీరందరిని సంచార జాతుల క్రిందనే పరిగణిస్తారు. వీరి సంఖ్య ఇప్పుడు 60 లక్షలకు పైబడి ఉంది. వీరు ఆంధ్ర ప్రదేశ్ మొదలుకొని దాదాపు అన్ని రాష్ట్రాలలోను విస్తృతంగా నివసిస్తున్నారు. కొంతమంది పశువులను కాచుకుంటూ జీవనము గడుపుతుంటారు. అడవులలో లభించిన జంతువులను, కంద మూలాలు, తేనె మొదలయిన పదార్థాలను సేకరించుకుంటూ పోతారు. తిండికి కావలసినంత ఉంచుకొని మిగరా వస్తువులను గ్రామాలలో విక్రయిస్తారు. మరి కొంతమంది కూలి, యింక యితర వృత్తులను చేపట్టుతూ బ్రతుకు గడుపుతుంటారు. అవసరమయిన ప్రదేశానికి వారి సామాను, రవాణా చేయడానికి తమ వద్దనున్న గుఱ్ఱాలు, గాడిదలు, ఆవులు, ఎద్దులు మొదలయిన జంతువులు సహాయపడతాయి పల్లెటూళ్ళకు దగ్గరలో చెట్ల క్రింద బసలు వేస్తుంటారు. చిన్న చిన్న గుడారాలు, తాటాకు పాకలు తాత్కాలికంగా నిర్మించుకుంటారు. వేటాడటం, వలపన్నడం, చేపలుపట్టడంలాంటి వృత్తులను అవలంభిస్తుంటారు. త్రాళ్ళు, చాపలు, బుట్టలు అల్లి అమ్మటము, ఆకు పసర్లను ఔషధాలుగా విక్రయించడము, వడ్రంగిపని, పశువులకొమ్ములను సునుపు పట్టడము లాంటి పనులు, తాటాకుల గొడుగులు తయారుచేసి అమ్మటము; గొడుగులను మరమ్మత్తు చేయడంలాంటి వృత్తులన్నీ చేస్తుంటారు జంతువుల ఆటలు, భిక్షాటన పాటలు మొదలయిన కలాపాలను సాగిస్తూ ఉపాధి జరుపుకుంటారు. రక రకాల వృత్తులను చేపట్టడం బట్టి వీరిని, 1) ఆహారాన్వేషణ లేక సాంస్కృతిక సంచారులు (Food-gathering or Cultural Nouads) 2) గొర్లకాపరులు (Pastoral Nouads), 3) నేరస్థులు (Ex-Criminal Tribes), 4) వృత్తి లేక ఋతు సంచారులు (Occupational or seasonal Nouads), 5) భిక్షాటన సంచారులు (Beggar Nouads) అను 5 తరగతులుగా విభజించవచ్చు.

మన రాష్ట్రంలో ఈ సంచార జీవనాన్ని సాగిస్తున్న గిరిజనులలో యూనాది, చెంచు, ఎరుకల, బాలసంతోష లేక బాల సంతు, లంబాడి, పాముల, దొమ్మర, దొక్కల, మందుల, బుడబుక్కల, గిరికల, పిచిగుంట్ల, పెద్దింటి,గొల్ల, పరికముగ్గుల, ఇరుల, దాసరి, సిక్లిగారు, పూసల, విల్లియసు, రాజమల్లు మొదలయిన జాతుల వారున్నారు. వారి ఉనికి సంచార జీవనాన్ని గూర్చి క్లుప్తంగా తెలుసుకుందాము.

యూనాది : (Yanadi)

నెల్లూరు, గుంటూరు, చిత్తూరు ప్రాంతాలలో విస్తృతంగా వీరు కన్పిస్తారు. నల్లని ఛాయకలిగి పొట్టిగాఉన్నను దేహదార్ఢ్యం కలవారే. నిరాడంబరత ఉన్నదానితో సంతృప్తి మున్నగు లక్షణాలు వారి సాంప్రదాయ సిద్ధమైన జీవితములో బాటలుకాగా నిర్మలమైన జీవితాన్ని సాగిస్తున్నారు. మద్యపానం, ఇంగ్లీషు మందులు వీరికి గిట్టవు. ఆహారపు టలవాట్లు, మతపరమైన నమ్మకాలు (Religion beliefs), గోత్ర లక్షణాలు మొదలయిన వాటన్నింటిలోను వీరు చెంచులతో పరిపోలియుంటారు. కొండ

లపై మునుపు వలసపోయిన చెంచులే పిదప పల్లపు ప్రదేశాలలో నివాస మేర్పరచుకొని యానాదు లయినారని ప్రతీతి.

చెంచు (Chenchu) :

ఉంగరాలజుత్తు, చిన్నముఖము, ఐదు అడుగుల ఎత్తు కలిగియున్న ఈ చెంచులు చిత్తూరు, కర్నూలు, నల్గొండ జిల్లాలలో విస్తరించియున్నారు శరీరఛాయ నలుపు కావడంతో శరీరము కప్పుకొని గడిపేస్తారు. జంతువులను వేటాడటం, పశువులను మేపడం చేస్తుంటారు. మార్గమధ్యలో దొరకు పనికివచ్చిన పదార్థాలన్నింటిని కూడబెడతారు. అత్యధిక భాగం అరణ్యాలలోనే గడపుతుంటారు. కాబట్టి వీరిని ఆటవిక సంచారులు అని కూడ అంటారు. అడవిలో లభించు ఎర్రపెలగడ్డ, చెంచుగడ్డ, ఉర్రగెడ్డ, నూలుగడ్డ మొదలయిన కందమూలాదులనే కాకుండా, దేవదారుఆకులు, బొడ్డాకు, చెంచలాకు, మల్లకూర, పుల్లకూర, అటికమామిడికూర మొదలయిన ఆకుకూరలను ఏరి కూర వండుకుంటారు. వీటితోబాటు తేనె, యిప్పపూవు కూడ చలికాలంలో లభిస్తాయి వేసవి, వర్షాకాలాలలో కందమూలాదులతో గడిపేస్తారు. ఉడతలు, కుందేళ్ళు, అడవి ముంగిసలు, నెమళ్ళు, లేళ్ళు మొదలయిన జంతువులను విల్లంబులతో వేటాడుతారు. కొండగొర్రె, కొండ తాబేళ్ళను పట్టుకుంటారు వీరు 'చెంచులక్ష్మి'ని కుమార్తెగాను, 'నరసింహస్వామి'వారిని అల్లునిగాను నమ్ముతారు. ఆ స్వామివారి మీదగల భక్తిని పురస్కరించుకొని 'U' ఆకారపు నామాలను నుదుటిపై పెట్టుకుంటారు. నెమలి చర్మాన్ని ధరిస్తుంటారు. దానిని నరసింహస్వామి ఇచ్చిన కానుకగా నమ్ముతారు. శుభ సమయాలలో చెంచునాట్యం వేస్తుంటారు. అందరు వరుసగా చేతులు పట్టుకొని అటుయిటు వంగుతూ, అప్పుడప్పుడు కాళ్ళు కదుపుతూ ఆడుతారు. మధ్య మధ్య కేకలు కూడ వేస్తుంటారు. అది వారి ఆనందానికి నిదర్శనము.

ఎరుకల (Yerukala) :

'ఎరుకల' అనే పదము 'ఎరుక' సోది నుండి పుట్టింది. సోది చెప్పడం వీరి వృత్తిలో ఒకభాగం కాగా ఎరుకల అనే పేరు సార్థకమయింది. ముఖ్యంగా ఆడవాళ్ళు యీ వృత్తిని చేపడతారు. చేయి ముఖము చూసి చెప్తుంటారు. మొదట కొత్తపూర్ణమ్మ, మారెమ్మ, కనకదుర్గమ్మ శ్రీరాములు, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు మొదలయిన దేవతలను ప్రార్థిస్తారు. గవ్వ (రీ, చదరపు అంగుళాల వైశాల్యం కలిగియున్న ఈ గవ్వను పసుపు, కుంకుమలతో అలంకరించి ముందుగానే సిద్ధపరచుకుంటారు)ను బుట్టనుండి వెలికితీసి పూజిస్తారు. ఆ గవ్వ కొత్తపూర్ణమ్మ దేవతను సూచిస్తుంది. ఈ దేవతలను పురస్కరించుకొనియే సతుపది (sathu-padi), కావాది (Kavadi), మనుపది (Manupadi), మెంద్రగూతి (Mendraguthi) అనే అటువంటి నాలుగు గోత్రాలు వీరిలో వెలసినట్లు తెలుస్తుంది. వీరు మాట్లాడే భాషలో ఒరియా, తెలుగు భాషల మిశ్రమ శబ్దము వినిపిస్తుంది. ఎద్దుల బేరము, ఉప్పు వ్యాపారం, చాపలు అల్లడం, మొదలయిన పలు వృత్తులను చేపట్టడంబట్టి దబ్బాల ఎరుకల, ఉప్పుఎరుకల, ఎద్ల ఎరుకల, కుంచెరుకల, పాముల ఎరుతల, కోతుల ఎరుకల అను ఏడు ఉప జాతులు పుట్టాయి. మూరు మనువులున్నాయి. స్త్రీ ఏడు మనువులదాకా అంగీకరింపబడుతుంది. పురుషుడు ఎన్ని వివాహాలయినా చేసుకోవచ్చు. ఒకేసారి నలుగురు భార్యలతోనైనా కాపురం చేయడానికి ఆటంకములేదు. కుటుంబంలోని మొదటి యిద్దరు ఆడపిల్లలను మేనమామ (maternal uncle) తనకొడుకుల కోసం నిర్ధారించుకొనే ఆచారమున్నది.

బాలసంతు (Balasanthu) :

వీరు సతానలవలె జోగి దండుకుంటూ తిరుగుతుంటారు. తెలంగాణా ప్రాంతంలో హెచ్చుగా కన్పిస్తారు. పిల్లలకు సంతోషపరచుపాటలు, బాలనాగమ్మ, బొబ్బిలి, కర్నూలు నవాబు కథలు, రామాయణము మహాభారతాలకు సంబంధించు కథలను పాటలరూపంగా పాడుతూ భిక్షదండుకుంటూ పోషణ జరుపుకుంటారు ఉడుములు, నక్కలు మొదలయిన జంతువులను వేటాడి భుజిస్తారు. ఆడవాళ్లు చాపలు అల్లి విక్రయిస్తారు.

లంబాడి (Lambadi) :

రాయలసీమ, తెలంగాణా, గుంటూరు, కృష్ణా ప్రాంతాలలో వీరి సంచార మత్యధికము. పురుషులు దృఢంగా మోటుగాకన్పించినను తెలివయినవారే. స్త్రీలు పొడవుగా చూడముచ్చటగా ఉంటారు. శరీరమంతా గాజులు, పూసలు, యింక యేవేవో అల్లికలత్తో అలంకరించుకుంటారు పశువుల పెంపకమంటే చాలయిష్టము. కిళ్లీ ఆకులు అమ్మటం, పొగాకు మొదలయిన లోటల్లో కూలిపనులుచేస్తూ ధాన్యాలు కూడబెట్టుకుంటారు. వరి అన్నము తిన్నను జొన్నరొట్టె అంటే ప్రీతి. పెళ్ళిళ్ళు అందరిలాగనే జరుపుకుంటారు. మూడవరోజున పెళ్ళికూతురికి క్రొత్తబట్టలు ధరింపజేసి పెండ్లికుమారుని యింటికి పంపుతారు. ముందుగా వృషభాన్ని శుభసూచకంగా

యింటిలోకి పంపి ఆవెంట పెళ్ళికూతుర్ని పంపిస్తారు. మగబిడ్డనికంటె తల్లి మెడకు వెండి తీగను కడతారు. అట్లే రెండవ సారికూడ మగబిడ్డను కంటే అట్లాగే కడతారు. పాటలు, డాన్సులంటె చిన్న నుండి పెద్దదాకా పంచప్రాణాలు.

పాముల (Pamula) :

ఈ జాతి తమిళులనుండి ఉద్భవించిందను అభిప్రాయమున్నది. వీరిలో దాసరి, పెద్దటి, మిందల, గంచెర్ల, ముంగి మొదలయిన ఉపశాఖలున్నాయి. పాములనుపట్టి వాటిని మచ్చికచేసి వాడవాడలలో ఆడిపిస్తూ జీవనోపాధికి లోటులేకుండా బ్రతుకుతుంటారు. పదిరోజుల కొకసారి విషము పిండి సీసాలలో పొదుపుచేస్తారు. చావుబ్రతుకులలో ఉన్నమనిషి ప్రాణాన్ని కొంతకాలముదాకా నిలపడానికి ఉపయోగపడుతుందన్న అభిప్రాయముతో, ఆయుర్వేద అల్లోపతిక్ వైద్యులు విషాన్ని పాములవాండ్ర దగ్గర కొంటారు. వీరు కాకులను, పిల్లులను, ముంగిసలను, ఎలుకలను తింటారు.

దొమ్మర (Dommara) :

మొనదేరిన గడ్డము, దృఢమైన దవుడ ఎముకలు, విశాలనేత్రాలు కలిగియున్న దొమ్మరులు మంగోలియను (Mongolian) లను పోలియుంటారు వీరు ఒరిస్సానుండి వచ్చి మనరాష్ట్రంలో వలస పోయినారు. వీరు పందులను, గార్ధభాలను పెంచుతారు. చోటు మారినప్పుడు వారి వారి సామాన్లు మోయడానికి యీ గార్ధభాలు ఉపయోగపడతాయి. పల్లెటూళ్ళ పొలిమేరలలో అప్పటికప్పుడు చిన్నచిన్న గుడిసెమాదిరి నివాసాలను కట్టుకుంటారు. ఆయా గ్రామాలలో సర్కస్ మేజిక్‌ల లాంటి పనులు, త్రాడు పట్టుకొని డాన్సు చేయడం మొదలయినవి చూపుతూ, బియ్యం, ధాన్యాలు, బట్టలు, డబ్బులు దండుకుంటూ జీవనాన్ని గడుపుతుంటారు. వేటాడటం, చేపలుపట్టడం చేస్తుంటారు. సాధారణంగా అన్నిరకాల జంతువులను తింటారు. ఉడతలు, పాములు. పందులు, కాకులు, బాతులను భుజిస్తారు. కర్రదువ్వెనలు తయారుచేయడం, చాపలల్లడం లాంటి పనులను చేపట్టి వాటిని గ్రామాలలో అమ్ముతుంటారు. వీరు మాట్లాడే భాషలో 'ముండారీ' సంపర్కమున్నట్లు అనిపిస్తుంది.

డొక్కల (Dokkala) :

రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో వీరి సంచారము ఎక్కువ. 'డొక్క' అనగా 'పేగు' వీరు పేగుల నుండి జన్మించినారను విశ్వాసముంది. దానితో 'డొక్కల' అనే పదము సార్థకమయింది. వీరిలో బానాల, కారాని, పోతేటి, జాడ, గౌరవరం, డాపర్, అల్లం అనే శాఖలు కూడ ఉన్నాయి దొక్కలవాళ్ళ, వారి యిష్టదైవమైనటువంటి జాంబవంతుని వారసులుగా భావిస్తారు. గోడలతోకట్టిన యిండ్లలో నివసించడం పూజ్యనీయము కాదనే నమ్మకం ఉండటంవల్ల పర్ణశాలలందే నివసిస్తారు. చాపలు అల్లి విక్రయిస్తుంటారు.

మందుల (Mandula) :

చెట్ల నుండి మందులను (Herbal medicines) తయారుచేసి అమ్మడము వీరి ప్రధానవృత్తి. అర్ధగోళాకారంగా చిన్నచిన్న గుడిసెలను తయారుచేసుకొని కావలసినంత కాలం నివసిస్తారు. ఎంత దూరమయినా సామాన్లను వారే మోసుకొని పోతారు. గోరోజనం, కస్తూరి మొదలయిన ఔషధాలను కూడ అమ్ముతారు. కుంకుమ, తాళంచెవులు, తాళం కప్పలు, పూసలు, అద్దాలు మొదలయినవి ఊళ్ళలోకి తీసుకెళ్ళి అమ్ముతుంటారు. క్రైస్తవ మతాన్ని ఉద్దేశించిన పేర్లు కలిగియున్నను హిందూ మతాచారాలు పాటించడం పరిపాటి. రుద్రాక్షమాలలు ధరిస్తారు. అప్పుడప్పుడు తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనాలు చేస్తుంటారు. నరసింహస్వామి, ఆంజనేయుడు, శ్రీరాముడు మొదలయిన దేవతారాధనలు సలుపుతూ ఉంటారు.

బుడబుక్కల (Budabukkala) :

గుంటూరు, నల్గొండ, ఖమ్మం, అనంతపూర్ జిల్లా ప్రాంతాలలో విరివిగా కన్పించినను, ఆంధ్రప్రదేశ్ అంతటను వీరు పర్యటిస్తుంటారు. కాబట్టి వీరిని గూర్చి తెలియని ఆంధ్రుడే లేడు. 'బుడబుడక్' అను శబ్దమువచ్చేటటువంటి వాద్యమొకటి చేతపట్టుకొని పాటపాడుతూ వాయిస్తుంటారు. నుదుటిపై చందనము బొట్టు, కనుబొమ్మల మధ్య నల్లనిరంగు మచ్చ, తలపాగ, పొడవాటి రంగురంగుల బట్టలు శరీరంపై వ్రేలాడదీయడం లాంటివి 'నక్కజంగము' '(నక్కజంగము' జాతివారున్నూ, సంచారులే. ఎడమచేతిలో తాళాలు, కుడిచేతితో 'సితార' భుజంపై పెట్టుకొని యింటి పెద్దలను పిన్నలను పొగుడుతూ వాద్యాలను వాయిస్తారు. ఇలా భిక్షదండుకుంటు జీవిస్తారు.)

వారిలాగ అలంకరించుకొని ఇంటింట మేలుకొలుపులను ప్రారంభిస్తారు. పులి చర్మాలను ధరిస్తుంటారు. సంక్రాంతిపండగ రోజులలో వీరి హడావుడి అధికంగా కన్పిస్తుంది యింటి పెద్దలను సుఖాకాంక్షలను తెలుపు కీర్తనలతో దీవిస్తారు. ఆయా ఇళ్ళవారు బదులుగా ధాన్యాలు, డబ్బులు,

బిట్టుఇచ్చి సంతోషపెడతారు. బుడ బుక్కలవాళ్ళలో కూడ ఆరె బుడబుక్కల చాకల బుడబుక్కల, తురక బుడ బుక్కల, సాయిరి బుడబుక్కల అన్నటు వంటి నాలుగు ఉపశాఖలున్నాయి.

గిరికల (Girikala) :

ఈ ప్రజల సంచారం అదిలాబాదు ప్రాంతంలో అధికంగా కన్పిస్తుంది పల్లె టూళ్ళలో జరిగే యాత్రలలో వీరి హడా వుడి చూడొచ్చు. రంగుల రాట్నం త్రిప్పుతూ టిక్కెట్లను పిల్లలకు పెద్ద లకు అమ్ముతారు. వారిని ఆనందపరుస్తూ డబ్బు కూడబెట్టుకుంటారు. ఒక లావు పాటి త్రాడు (సుమారు రెండు మీటర్ల పొడవుంటుంది) ముక్కను చేతిలో పట్టుకొని, ప్రజలకు జాలి కలిగేటట్లు శరీ రంపై బొబ్బర్లు యేర్పడినంత గట్టిగా కొట్టుకుంటారు ఈ విధంగా కూడ, కొంత డబ్బు సేకరించుకుంటారు. ఈ గిరికల జాతిలో జక్కుల, మొగిలి, ఆవుల, గాజుల, మేరుగొల్ల అను రకాల వారున్నారు.

పిచ్చిగుంట్ల (Pitchiguntla) :

కుంతి మల్లారెడ్డి వంశమునుండి పిచ్చి గుంట్ల వారు ఉద్భవించారని అంటారు గ్రామీణుల గోత్రాలు, యితర గౌరవ మర్యాదలను పొగడ్తూ ఢంకా బాకాలు వాయిస్తుంటారు. కాటమరాజుకథ, కలి కోడికథ, పావనాకమ్మకథ మొదలయిన కథలు వినిపిస్తూ ప్రజలను ఆనందపరుస్తుం టారు. వీరు పందులను పెంచుతుంటారు.

పెద్దింటిగొల్ల (Peddintigolla) :

రాయలసీమ ప్రాంతంలో వీరెక్కువగా తిరుగుతుంటారు. స్త్రీలు పచ్చబొట్టు పొడ వటం లాంటి పనులు చేస్తారు. పురుషులు కనుకట్టు మంత్రాలు మొదలయిన చిన్న చిన్న ఉపాయాలతో తమకు తెలిసినకొన్ని విద్యలను చూపుతూ దినం గడుపుకుం టారు. వనమూలికలకు సంబంధించిన ఔషధాలను కూడ విక్రయిస్తుంటారు. కోళ్ళను, పందులను పెంచుతారు వీరి పూర్వీకులు "ఎరుకల" భాష మాట్లాడినను వీరికి మాత్రంరాదు. "తెలుగు" బాగా మాట్లాడతారు.

పలుకుముగ్గుల (Paluku Muggula)

పచ్చబొట్లు పొడుస్తూ పోషణ జరుపు కొనేవారిలో వీరొకరు. గుంటూరు ప్రాం తంలో ఎక్కువగా కన్పిస్తుంటారు. రక రకాల డిజైనులు వేస్తారు. అవిసాకు, మండపసుపు, బొగ్గు కలిపి ముద్దగా తయారుచేసి వాడతారు. డిజైనులకు కావ లసిన సరకులన్నీ తమతోతెచ్చుకుంటారు. పండగ రోజుల్లో రకరకాల ముగ్గులుకూడ అవసరమయిన వాళ్ళవాకిళ్ళలో వేస్తుం టారు. సోదిచెప్తారు. రోగుల జబ్బులను తమకు తెలిసిన మంత్ర విద్యలు బ్లాక్ మాజిక్ (Black Magic) లతో నివారిం చడానికి ప్రయత్నిస్తారు. ఈవిధంగా "కోటివిద్యలు కూటికొరకే" అన్నట్లుగా రకరకాల వృత్తులను చేపట్టి ఉదరపోషణ చేసుకుంటారు.

ఇరుల (Irula) :

యానాది, విల్లియనులవలె నల్లని ఛాయగల వారు ఇరుల. చిత్తూరు ప్రాం తంలో అధికంగా కనబడుతుంటారు. అడవులలో కర్రలనుకొట్టి మోపులుగాకట్టి వాటిని బియ్యం, ధాన్యాలకు, పాతబట్టలకు ("బార్టరు" విధానం వలె) వస్తుమార్పిడి చేసుకుంటారు. మర్రి, తామర ఆకులను కూడపెట్టి అమ్ముతారు. అవి విస్తరి ఆకులుగాపని చేస్తాయి. తెల్ల చీమలను, ఎలుకలను, పందికొక్కులను తింటారు. జ్యోతిష్యం కూడ చెప్తారు. కాని యింటి దగ్గరనే చెప్తారు. పాము, ఎలుకలు కరవ డంవల్ల బాధపడిన వారికి మంత్రోపా యంచే నివారిస్తారు. రోగాలతో బాధ పడిన వారిని కూడ యానాదీలవలె ఛూత వైద్యంలాంటి నివారణోపాయాలను అవ లంబిస్తారు

దాసరి (Dasari) :

వీరికి భిక్షాటన ప్రధాన వృత్తి. వీరిని వైష్ణవ మతావలంబకులని అంటారు. నుదుటిపై నామాలు, మెడలో రుద్రాక్షి మాలలు ధరించి శిరముని పాత్రవహించి బిక్షదండుకొని జీవితం గడుపు కుంటారు. వీరిని అనుకరించుకొని (imitation) అదే పేరుతో బ్రతికే ఇతర జాతి మనుషులు కూడ ఉన్నారు. అటు వంటి వారిలో దొంగ దాసరి, గంటదాసరి, మాల దాసరి అను మూడు శాఖలున్నాయి. వీరు దొంగతనాలు చేస్తుంటారు. దానికి కూడ ఎల్లమ్మ, హనుమంతుడు మొదల యిన దేవతలను ఆరాధిస్తారు. బలులను కూడ యిస్తారన్న వదంతిగలదు. గంట దాసరి వాళ్ళు పూసలు, అద్దాలు, సబ్బులు, సూదులు, దువ్వెనలు మొదలయిన సరకు లను అమ్ముతూ జీవిస్తారు. చిన్న చిన్న వీధి నాటకాలు వేస్తుంటారు.

Tel. : CRANE

Phone : 21065

Crane Betel Nut Powder Works

PROPRIETOR :

(REGD. 182634)

GRANDHI SUBBA RAO

Ramanamakshetram Road,
Sampatnagar,
GUNTUR - 522 004

A P G S T No. G GIII GIII 3225
C S T No. 1864
DATE : 13—7—78

PHONES : 20097
RES. : 24618

N. K. PLASTICS

Mfg. of : POLYTHENE BAGS & LINERS

Tobacco Colony — GUNTUR - 522 001 A. P.

PROPRIETOR :

C. N. KRISHNA RAO, B. Sc.,

మన రాష్ట్రపతులు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు

మనదేశానికి రెండవ రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మద్రాసు జిల్లా తిరుత్తణిలో 1888 సెప్టెంబరు 5వతేదిన జన్మించారు.

మదనపల్లె, మద్రాసు నగరాలలో విద్యాభ్యాసం చేసి ఆయన వేదాంత శాస్త్రంలో యం. ఏ. పట్టాన్ని పొందారు. తర్వాత ప్రభుత్వ కళాశాలలో వేదాంత శాస్త్రంలో లెక్చరర్‌గా ప్రవేశించి ఎన్నోచోట్ల వేదాంత విద్యాబోధన గావించారు. మైసూరు విశ్వవిద్యాలయంలో వేదాంత ఆచార్యులుగా పని చేశారు.

1935లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. మైసూరులో ఆయనకు వీడ్కోలు చెప్పినపుడు ఆయన అధిష్ఠించిన శకటాన్ని రైల్వే స్టేషన్‌వరకు స్వయంగా లాగుకొని పోయి తమగౌరవాన్ని ప్రదర్శించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా ఆయన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ ఖ్యాతిని గడించి పెట్టారు.

శ్రీ రాధాకృష్ణన్ రెండు పర్యాయాలు ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్ష పదవిని నిర్వహిస్తుండగా ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయం ఆయనకు ఆచార్య పీఠాన్ని యిచ్చి గౌరవించింది. ఆయన ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో మూడేండ్లపాటు ఆచార్యత్వం నిర్వహించి స్వదేశానికి తిరిగివచ్చి కాశీలోని హిందూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా నియుక్తులయ్యారు.

1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత శ్రీ రాధాకృష్ణన్ మాస్కోలో భారత రాయబారిగా నియుక్తులైనారు. అప్పటి రష్యానియంత స్టాలిన్ రెండు పర్యాయాలు డాక్టర్ రాధాకృష్ణన్‌తో సమావేశం జరిపి అపూర్వ గౌరవప్రపత్తులు కనపరిచారు. స్టాలిన్ దర్శించిన విదేశ రాయబారి శ్రీ రాధాకృష్ణన్ మాత్రమే.

1950లో యిప్పటి రాజ్యాంగం అమలులోకి వచ్చి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మొదటి రాష్ట్రపతిగా యెన్నికయ్యారు. పదేళ్ళపాటు ఉపరాష్ట్రపతిగా వుండి ఆయన రెండవ రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డారు.

డాక్టర్ రాధాకృష్ణన్ విశ్వవిఖ్యాత వేదాంత పండితుడుగా వాసికెక్కారు. వారు జగద్విఖ్యాత ఆచార్యుడు. ఆయన జన్మదినం సెప్టెంబరు 5వతేదీని ఉపాధ్యాయ దినంగా రూపొందించి దేశం వారిని సత్కరించింది.



డాక్టర్ జకీర్‌హుస్సేన్

డాక్టర్ జకీర్‌హుస్సేన్ 1897వ సంవత్సరంలో హైదరాబాదులో జన్మించారు. ఆయన ఆఫ్రిదే ఆఫ్ఘాన తెగకు చెందినవారు. ఆయన పూర్వీకులు ఉత్తరప్రదేశ్‌లోని ఫరుకాబాద్ జిల్లాలోని క్విమ్‌గంజ్‌లో స్థిర నివాసం యేర్పాటు చేసుకొన్నారు. ఆయన తాతగారు హైదరాబాదుకు తరలివచ్చి స్థిరపడ్డారు. డాక్టర్ జకీర్ తండ్రి శ్రీ ఫిదాహుస్సేను నైజాము కొలువులో మున్సిఫ్ ఉద్యోగంలో చేరి మేజస్ట్రేటుగా ప్రమోటు అయ్యారు. కాని ఆయన తన 39వ యేటనే మరణించారు. అప్పుడు జకీర్ వయస్సు ఎనిమిదేళ్ళు మాత్రమే.

భర్త మరణించగానే జకీర్ హుస్సేన్ తల్లి తనపూర్వీకుల నివాసం క్విమ్‌గంజ్‌కి

వచ్చి క్షేమం చేసుకొన్నది. కాని 1911లో విజృంభించిన ప్లేగువ్యాధికి ఆమెగురియై మరణించింది. శ్రీ జకీర్ కుటుంబసభ్యు లెందరో ఆ వ్యాధికి గురియై మర ణించారు.

ఆయన 1913లో మెట్రిక్యులేషన్ పరీక్షలో కృతార్థులై అలీఘర్‌లో మహమ్మడన్ ఆంగ్లో ఓరియంటల్ కళాశాలలో చేరారు. ఆయన అక్కడ ఒకవంక అధ్యయనం చేస్తూ మరొకవంక అధ్యాపక వృత్తి నిర్వహిస్తుండగా 1920లో ఆయనలో విప్లవాత్మకమైన మార్పు కలిగింది. బ్రిటిషుపాలకులతో సహాయ నిరాకరణం చేయవలసిందన్న గాంధీ మహాత్ముని ప్రబోధం విని ఆయన కళాశాల ఉద్యోగాన్ని, అధ్యయనాన్ని వదలివేశారు. అదేసమయంలో ఖిలాఫత్ ఉద్యమం కొనసాగింది.

అదే సంవత్సరం సెప్టెంబరు మాసంలో కలకత్తాలో జరిగిన ప్రత్యేక కాంగ్రెసు తన విధానంగా స్వీకరించింది.

ఆటుతర్వాత కొద్దివారాలలో డాక్టర్ జకీర్ హుసేన్ అలీసోదరుల యొక్క, హకీం అజ్మల్‌ఖాన్ యొక్క సహకారంతో జామియా మిలియా అనేవిద్యాసంస్థను నెలకొల్పారు. అదినేడు దేశంలో కెల్లా గొప్ప ప్రాచ్య విద్యాకళాశాలగా వెలుగొందు చున్నది.

విద్యాతృష్ణతీరని డాక్టర్ జకీర్ జర్మనీకి వెళ్ళి బెర్లిన్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ డిగ్రీకి అధ్యయనం చేశారు. యూరోపులో గడిపిన కాలంలో డాక్టర్ హుసేన్ ఎందరో ప్రముఖ భారతీయులను, విదేశీయులను కలుసుకొన్నారు.

ఆయన అధ్యయనంలో మేధావి. ఆయన అర్థశాస్త్రంలో బెర్లిన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టం పొందారు.

ఆయన విదేశాలలో వున్నకాలంలో జామియా అశ్రద్ధకుగురియై ఆర్థికయిబ్బందుల పాలయింది. డాక్టర్ హుసేన్ హకీం అజమల్ ఖాన్ దగ్గరకు ఒకప్రతినిధి వర్గాన్ని తీసికొని వెళ్ళారు. ఆ సంస్థను అలీఘర్ నుండి ఢిల్లీకి తరలించారు. డాక్టర్ జకీర్ హుసేన్‌కి పూవులంటే భక్తి. ఆయన బీహారు గవర్నరుగా వున్నా, రాష్ట్రపతిగావున్నా, నిత్యం తోటపని చేస్తుండేవారు.

డాక్టర్ హుసేన్ 1958 నుండి 1962 దాకా బీహారు గవర్నరుగా పనిచేశారు. ఆ పదవీకాలం ముగియగానే ఆయనను ఉపరాష్ట్రపతిగా ఉండవలసిందని పండిత నెహ్రూ ఆహ్వానించారు. ఉపరాష్ట్రపతిగా ఆయన రాజ్యసభ చైర్మన్‌గా వ్యవహరించి ఆ సంస్థకు ఎంతో హుందాతనాన్ని గౌరవాన్ని సమకూర్చారు. రాజ్యసభ చైర్మన్‌గా ఆయన అన్నిరాజకీయపార్టీల మన్ననలను పొందగలిగారు.

1967లో డాక్టర్ హుసేన్ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఆయనే మొదటి ముస్లిం రాష్ట్రపతి. ఆయన ఎన్నిక పాకిస్తాన్ చేస్తున్న ప్రచారానికి గొడ్డలిపెట్టు అయింది. వారు అవలంబించిన రెండు జాతుల వాదం పసలేనిదని రుజువైంది. రాష్ట్రపతిగా ఆయన పదవీ కాలం పూర్తి కాకనే 1969 మే 3వ తేదీన పరమ పదించారు.

శ్రీ వరాహగిర వెంకటగిరి

శ్రీ వరాహగిరి 1894వ సంవత్సరం ఆగస్టునెల 10వ తేదీన గంజాం జిల్లాలో జన్మించారు. తండ్రి శ్రీ వరాహగిరి జోగయ్యపంతులుగారు ప్రముఖ న్యాయవాది. ఆయన చాలాకాలం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా వున్నారు.

శ్రీ గిరి 1913లో బారిష్టర్ పరీక్షలో కృతార్థులై స్వదేశానికి తిరిగివచ్చారు. ఆయన విదేశాలలో వుండగా భారత దేశస్వాతంత్ర్యం కోసం పోరాడుతూ విదేశాలలో తల దాచుకొన్న పెక్కుమంది విప్లవ వీరుల పరిచయంతో పాటు ఐర్లాండు స్వాతంత్ర్య పోరాటం యొక్క గతివిధులను బాగా అవగాహన చేసుకొన్నారు. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చేసరికి సహాయ నిరాకరణోద్యమం జోరుగా సాగుతుంది. వెంటనే శ్రీ గిరి న్యాయవాద వృత్తిని వదలిపెట్టి ఆ ఉద్యమంలో పాల్గొని జెయిలుకు వెళ్ళారు.

శ్రీ గిరిగారు మొదటినుండి కార్మికోద్యమాలపట్ల విశేషమైన ఆసక్తిని చూపారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును నెలకొల్పిన వారిలో శ్రీ గిరి అగ్రగణ్యులు. వారు 1929లో

ఆ సంస్థకు అధ్యక్షులయ్యారు. 1927లో ఆల్ ఇండియారైల్వేమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా వున్నారు. 1928 నుండి 1936 వరకు యీ ఫెడరేషనుకు వారు ప్రధాన కార్యదర్శి. కార్మికుల ప్రతినిధిగా రెండవ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరయ్యారు. 1935-36 సంవత్సరాలలో శ్రీ గిరిగారి నాయకత్వంలో ఆయన బెంగాల్ నాగపూర్ రైల్వే సమ్మెను విజయవంతంగా సాగించారు. అదే సమయంలో 1935 రాజ్యాంగ ప్రకారం మద్రాసు శాసన సభకు జరిగిన ఎన్నికలలోవిజయం పొందారు. అప్పుడు ఆయన బొబ్బిలి నియోజకవర్గం నుండి పోటీచేసి జస్టిస్ పార్టీనాయకుడు బొబ్బిలి రాజాగారిని ఓడించారు. 1937 లో శ్రీ రాజాజీ నాయకత్వాన యేర్పడిన మద్రాసు మంత్రివర్గంలో శ్రీ గిరి కార్మిక పారిశ్రామిక శాఖలమంత్రిగా వున్నారు. ఆ కాలంలో పారిశ్రామికులమధ్య కార్మికులమధ్య సత్సంబంధాలు నెలకొల్పటానికి శ్రీ గిరి ఎంతో కృషిచేశారు. 1947-45 మధ్యకాలంలో మరల ఆయన మద్రాసు ప్రభుత్వ మంత్రిగా వున్నారు.

1949-50 మధ్యకాలంలో శ్రీ గిరి శ్రీలంకలో భారత హైకమీషనర్‌గా పనిచేశారు. 1952లో పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో శ్రీ గిరి పోటీచేసి విజయం పొందారు. 1957 వరకు పార్లమెంటు సభ్యులుగా వున్నారు. 1952 మే నెల 12వ తేదీ నుండి 1953 సెప్టెంబరు 10వ తేది వరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖామాత్యులుగా పనిచేసి ప్రభుత్వ విధానాలకు అసమ్మతి సూచకంగా రాజీనామా చేశారు.

శ్రీ గిరి పలు రాష్ట్రాలలో గవర్నరు పదవిని సైతం నిర్వహించారు. 1957 జూన్ 19 నుంచి 1960 జూన్ 30వరకు ఉత్తరప్రదేశ్ గవర్నరుగాను, 1960 జూలై 1 నుంచి 1963 ఏప్రిల్ 1వరకు కేరళ గవర్నరుగాను 1964 ఏప్రిలు 2 నుంచి 1967 మే 12 వరకు మైసూరు గవర్నరుగాను పనిచేశారు.

1967 మే 13వ తేదినుంచి ఇండియా వైస్ ప్రసిడెంటుగా 1969 మే 3 వరకు పనిచేశారు. 1969 ఆగస్టు 24 తేదినుంచి 1974 ఆగస్టు 23 వరకు భారత రాష్ట్రపతిగా పనిచేశారు.

భారత రాష్ట్రపతులు - పదవీ కాలములు

1)	డాక్టరు బాబు రాజేంద్రప్రసాద్	26-1-50	12-5-62
2)	సర్వేపల్లి రాధాకృష్ణ	13-5-62	12-5-67
3)	జాకీర్ హుసేన్	13-5-67	3-5-69
4)	వి. వి. గిరి	3-5-69	19-7-69
5)	మహ్మద్ హిదయతుల్లా (ఆక్టింగ్)	19-7-69	23-8-69
6)	వి. వి. గిరి	24-8-69	23-8-74
7)	ఫక్రుద్దీన్ ఆలిఅహమ్మద్	24-8-74	11-2-77
8)	బి. డి. జత్తి	11-2-77	24-7-77
9)	నీలం సంజీవరెడ్డి	25-7-77	24-7-82
10)	జైల్ సింగ్	25-7-82	
11.	R. Venkataraman		
12	Shankar Dayal Sharma		

భారత ప్రధాన మంత్రులు - పదవీ కాలములు

1)	జవహర్‌లాల్ నెహ్రూ	15-8-47	27-5-64
2)	గుల్జారిలాల్‌నందా	27-5-64	11-6-64
3)	లాల్ బహదూర్ శాస్త్రి	12-6-64	10-1-66
4)	గుల్జారీలాల్ నందా	11-1-66	23-1-66
5)	శ్రీమతి ఇందిరాగాంధి	24-1-66	23-3-77
6)	మొరార్జి దేశాయి	24-3-77	27-7-79
7)	చరణసింగ్	27-7-79	21-8-79
8)	ఇందిరా గాంధి	14-1-80	31-10-84
9)	రాజీవ్ గాంధి	31-10-84	
10)	[illegible]		

APGST No. H H II IN 2606/72-73 dt. 15-2-73
CST No. N H N 1420/72-73 dt. 15-2-73

Grams : MILLSFED
Phone : 4 5 4 2 0

Andhra Pradesh State Federation of Co-op. Spinning Mills
Federal Body for the Co-op. Spinning Mills in the State

No. T. B. 875

Posnett Bhavan, 4th Floor, Ramkot, HYDERABAD - 500 001

Running Mills :

1. Andhra Co-Op. Spinning Mills LTD. Guntakal
2. Rajahmundry Co-Op. Spinning Mills LTD, Rajahmundry
3. Chirala Co-Op, Spinning Mills LTD., Chirala
4. Nellore Co-Op. Spinning Mills LTD., Nellore
5. Karimnagar Co-Op. Spinning Mills LTD., Anthergoan,
6. Adilabad Cotton Grower Co-Op. Spinning Mills LTD., Adilabad.

Under Construction :

1. Sathavahana Cotton Growers Co-Op. Spinning Mills LTD., Sattenapalli
2. Balaji Co-Op. Spinning Mills LTD. Satyaveedu.

Ten other Mills are being Established :

Doing Invaluable Service For The Weavers.
A Weaker Section In The State By Providing,
High Quality Of Yarn At Low Rates, An Integral Part Of The 20Point Programme, Of National Development.

N. Narasappa, M.L.A
Chairman

M. V. Thomas, I.P.S
Vice-Chairman & Managing Directo

చెందిన తర్వాత శ్రీ టి. యమ్. వర్గీస్ లాంటి సహ కార్యకర్తలతో సంప్రదించే అవకాశం ఆయనకు లభించింది. యువకుడుగా ఆయన విశేషంగా ప్రయాణాలు చేయలేదు. కాని రాజకీయ నాయకుడు అయిన తర్వాత ఇండియా అంతటా తరచుగాను, విస్తృతంగాను ఆయన ప్రయాణాలు చేయవలసిన అవసరం కలిగింది. హిందూధార్మిక గ్రంథాలు రామాయణము, మహాభారతము, భగవద్గీత ఆయనకు హిందూమత విశిష్టతను, పరమాత్మయందు అచంచలమైన భక్తివిశ్వాసాలను కలిగించాయి.

శ్రీ తాను పిళ్ళై మొట్టమొదట గుమాస్తాగా జీవితం ఆరంభించారు. కొంత కాలంపాటు ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించారు. 1915లో న్యాయవాదిగా వృత్తిని చేపట్టారు. 1927లో ఆయన మొదటిసారిగా తిరువనంతపురం పడమర నియోజక వర్గంనుంచి తిరువాన్కూరు లెజిస్లేటివ్ అసెంబ్లీకి (శ్రీ మూలం అసెంబ్లీ) సభ్యుడుగా ఎన్నికై చాలా సంవత్సరాలు సభ్యుడుగా కొనసాగారు. క్రమక్రమంగా ఆయనలోని నాయకత్వ లక్షణాలు వికసించి ఆయనను అగ్రశేణి నాయకునిగా చేశాయి. కులమతం ద్వేష భావాలమూలంగా తిరువాన్కూరులో అసహాయ ఆందోళన విజృంభించినప్పుడు తానుపిళ్లై చేసిన కృషి ఉద్రిక్తతను తగ్గించి ఘోర ప్రమాదం సంభవించకుండా చేసింది. అదే సమయంలో సంస్థాన పరిపాలనా వ్యవహారాలలో ప్రజలకు భాగస్వామ్యం ఉండాలన్న తలంపుతో, ఆలక్ష్యసాధనకోసం ట్రావన్‌కోర్ స్టేట్ కాంగ్రెసు యేర్పాటు చేయబడింది. అప్పట్లో శ్రీ పిళ్లైకి శ్రీ సి. కేశవన్, శ్రీ ఎ. జె. జాన్ లాంటి మిత్రుల సహాయ సహకారాలు లభించాయి. అదే కాలంలో శ్రీ తానుపిళ్లై న్యాయవాద వృత్తిని విడనాడి పూర్తి కాలపు రాజకీయ కార్యకర్తగా రూపొందారు. ఆయన స్టేట్ కాంగ్రెసు నాయకుడయ్యారు. 1938లో శ్రీ తానుపిళ్లై నాయకత్వంలో మహారాజాగారికి ఒక మెమోరాండం సమర్పించబడింది. ఆ ప్రార్థనా పత్రంలో పౌరహక్కుల విషయంలోగల నిర్బంధాలను తొలగించాలని, సంస్థానంలో ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించబడాలని కోరబడింది. ప్రార్థనా పత్రం, అందలి ప్రజల కోరికలను గురించిన విశేష ప్రచారం దేశం అంతటా జరిగింది. సంస్థానంలో స్టేట్ కాంగ్రెసు శాసనోల్లంఘనం ఆరంభించింది. ఇతర నాయకులతో పాటు శ్రీ పిళ్లై కారాగారంలో పుంచబడ్డారు. సంస్థానం అంతటా శాసన విరుద్ధ కార్యాలు, నిర్బంధాలు, అల్లర్లు ప్రారంభం అయ్యాయి. స్టేట్ కాంగ్రెసు ప్రారంభించిన ఉద్యమాన్ని ప్రభుత్వం నిషేధించింది ఇక్కడ జరుగుతున్న వ్యవహారాలను గురించి తెలుసుకొని గాంధీమహాత్ముడు, సరియైన అదను రాలేదని భావించి, ప్రార్థనా పత్రాన్ని ఉపసంహరించుకొని సమస్యలని సామరస్యంతో పరిష్కరించటానికి ప్రయత్నించవలసిందిగా శ్రీ తానుపిళ్లైకి తంతి యిచ్చారు. ప్రార్థనా పత్రం ఉపసంహరించబడింది. ప్రభుత్వం నాయకులను విడుదల చేసింది. అయినప్పటికి స్టేట్ కాంగ్రెసు పట్ల ప్రభుత్వం అమిత్ర వైఖరిని ప్రదర్శించటం మానలేదు.

1939లో స్టేట్ కాంగ్రెసు తిరిగి శాసనోల్లంఘనం జరపటానికి నిర్ణయించి శ్రీ పిళ్ళై ఛైర్మన్‌గా ఒక కార్యాచరణ సంఘాన్ని యేర్పాటు చేసింది. ఈసారి గాంధీజీ తన పూర్తి ఆమోదాన్ని తెలుపుతూ ఆశీర్వాదములు అందించారు. ప్రభుత్వం శ్రీ పిళ్ళైను తక్షణమే నిర్బంధించింది. 1939 మే నెలలో శ్రీ పిళ్ళై, గాంధీ మహాత్ముని సలహాలు, సూచనలు పొందటానికి ఆయనను రాజకోటలో కలుసుకొన్నారు. అటు తర్వాత స్టేట్ కాంగ్రెసు గాంధీ మహాత్ముడు సూచించిన పద్ధతులనే అవలంభించింది. శ్రీ పిళ్ళై నాయకత్వంలో బాధ్యతాయుత ప్రభుత్వం కావాలన్న కోరికపై ఉద్యమం నడిచింది. స్వతంత్ర భారతదేశంలో తిరువాన్కూరు స్వతంత్ర దేశంగా ఉండాలన్న ఉద్యమం శ్రీ పిళ్ళై తీవ్రంగా తన అభ్యంతరాన్ని తెలియజేశారు. ఆయన తిరువాన్కూరు ప్రభుత్వ దృష్టిలో శత్రువుగా కనపడ్డారు. అందువల్ల అతి త్వరలో, అతితరచుగాను నిర్బంధించబడటం జరిగింది. 1947 జూలై 30వ తేదీన తిరువాన్కూరు సంస్థానం భారతదేశంలో విలీనం కావటానికి అంగీకరించింది. అప్పుడు కారాగార నిర్బంధంలోవున్న శ్రీ తానుపిళ్ళై విడుదల చేయబడ్డారు. సెప్టెంబరు 4వ తేదీన రాష్ట్రంలో సంపూర్ణమైన బాధ్యతాయుతమైన ప్రభుత్వం నెలకొల్పబడగలదని మహారాజు ప్రకటన చేశారు. చేయవలసిన మార్పులను సూచించటానికి శ్రీ పిళ్ళై అధ్యక్షతన ఒక సంస్కరణల సంఘం నియమించబడింది.

1948లో శాసన సభకు జరిగిన ఎన్నికలలో శ్రీ తానుపిళ్ళై విజయాన్ని సాధించి కాంగ్రెసు పార్టీ నాయకుడుగా ఎన్నుకోబడ్డారు. మార్చి 24వ తేదీన ఆయన ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలను స్వీకరించారు. అయినప్పటికి సుమారు ఆరు నెలలు గడిచిన దరిమిలా ఆయన తన సహచరులలో అభిప్రాయభేదం కారణంగా రాజీనామా యిచ్చారు. ఆయన సోషలిస్టు వర్గంలో చేరి రాష్ట్రంలో ఆ వర్గానికి ఛైర్మన్ అయ్యారు. ప్రచారం కోసం జనత అనే ఒక చిన్న పత్రిక ప్రారంభించబడింది. ఆ పత్రికకు శ్రీ పిళ్లై సంస్థాపక సంపాదకుడుగా పనిచేశారు. 1954లో

వాన్కూరు, కొచ్చిన్ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ మద్దతుతో ప్రజాసోషలిస్టు పార్టీ అధికారంలోకి వచ్చింది. శ్రీ తానుపిళ్లై మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యారు. దురదృష్టవశంచే ఒక యేడాది లోగానే కాంగ్రెసు పార్టీ మద్దతు ఉపసంహరించుకోవటం, శ్రీ తానుపిళ్లై రాజీనామా చెయ్యటం జరిగింది. అయినప్పటికి అయన ప్రజాసోషలిస్టు పార్టి చైర్మన్‌గా కొనసాగారు. 1960లో ఆయన మూడవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. ఈసారి కేరళ రాష్ట్రానికి. 1962లో ఆయన పంజాబు గవర్నరుగా నియమించబడ్డారు. 1964 వరకు ఆయన ఆ పదవిలో వున్నారు. తర్వాత ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమించబడ్డారు. 1968 వరకు అయన అక్కడే గవర్నరుగా వున్నారు.

వ్యక్తిగతమైన అలవాట్లలోను జీవన విధానంలోను అయన ఆడంబరం లేని స్పష్టవాది. ఆయన నిత్య ఖద్దరు ధారి. నిజాయితీలోను, దీక్షలోను అయనకు ఆయనేసాటి. ఆయన చక్కని వక్త. సరళమైన భాషలో మనస్సుకు హత్తుకొనేటట్లు మాట్లాడగల వ్యక్తి. అయనకు సొంత రాష్ట్రం పట్ల విశేషమైన అభిమానం. ఈ గుణములవల్ల ప్రజలు విధేయులై వుండేవారు.

సాంఘిక విషయాలలో ఆయన ఉదారమైన భావాలు కలిగి వుండేవారు. కులం, జాతి పేర వివక్ష ఆయన ఎరుగడు. ప్రతి వ్యక్తిని, ప్రతి వస్తువును నడిపించగల సర్వ నియామకశక్తి పరమాత్మపట్ల ఆయనకు అచంచలమైన విశ్వాసం. వ్యక్తి దృక్పథాన్ని విస్తృత పరచటానికి, భావసమైక్యత సాధించటానికి పాశ్చాత్య విద్యావిధానం మంచిదని ఆయన అభిప్రాయం. ప్రతి వ్యక్తికి ఒక హద్దు వరకు తప్పక విద్య వచ్చి ఉండాలని, ఆయన ముఖ్యమంత్రిగా వుండగా యస్. యల్. సి. స్థాయివరకు ఉన్నత పాఠశాల విద్యను ఉచితం చేశారు. తిరువనంతపురం పట్ల, తిరువాన్కూరుపట్ల ఆయనకి అపారమైన ప్రేమాభిమానాలు ఉన్నప్పటికి ఆయన స్వచ్ఛమైన జాతీయవాది. ఐకమత్యాన్ని బలాన్ని యిచ్చేది జాతీయవాదమేనని ఆయన నమ్మకం. ఆయన గాంధీగారి శిష్యుడు. లక్ష్యసాధనకి అహింసా మార్గమే శ్రేయస్కరమని ఆయనభావం. ఇండియాలో బ్రిటిషువారి దోపిడీవిధానాన్ని ఆయన అసహ్యించుకొని, ఐకమత్యభావాన్ని కలిగించేవారి రాజ్యాంగ పద్ధతులు, మిగిలిన ప్రపంచంలో సంబంధాలను నెలకొల్పేవారి విద్యావిధానం ఆయన మెప్పుకు పాత్రమయ్యాయి. బ్రిటిషువారి ప్రజాస్వామ్య సంస్థలను ఆయన ఆమోదించారు. అటువంటి భావాలు కలిగివున్నందువల్ల ఆయన బ్రిటిషు పాలననుండి ఇండియా స్వతంత్రంకావాలని వాంఛించినా ఇండియా కామన్వెల్తు కూటమిలో వుండటాన్ని ఆమోదించగలిగారు.

ఆయన తన జాతీయులను దుష్పరిపాలననుండి, జాతివిచక్షణావిధానాన్నుండి కాపాడటానికి కృషిచేశారు. బ్రిటిషువారి పాలనలోని ఒక సంస్థానమునుండి తిరువాన్కూరు స్వతంత్ర భారతంలో ఒక రాష్ట్రంగా రూపొందటానికి, రాజరికం నుండి బాధ్యతాయుత ప్రజాస్వామంగా రూపొందటానికి కృషిచేసిన సారధులలో శ్రీ తానుపిళ్లై అగ్రగణ్యులు.

శ్రీ ఖాండూభాయిదేశాయి

1952 లో మోడీనగర్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు వార్షికసమావేశాల సందర్భంలో ఆసంస్థ అధ్యక్షపదవినుండి విరమణచేస్తున్న శ్రీ ఖాండూభాయిదేశాయిని గురించి అప్పటి ఆ సంస్థ ప్రధానకార్యదర్శి కీర్తిశేషులు శ్రీ హరిహరనాథశాస్త్రి మాట్లాడుతూ కాంగ్రెసు సంస్థలో మహాత్ముని స్థానం ఎటువంటిదో ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసులో శ్రీ ఖాండూభాయిస్థానం అటువంటిదని అభివర్ణించారు. మనదేశంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం యింతటి బాధ్యతాయుతమైన రూపాన్నిపొందటంలో శ్రీ ఖాండూభాయి నిర్వహించినపాత్ర అసదృశమైనట్టిది. ఆయన తన జీవితాన్నంతటినీ కార్మికోద్యమంకోసం ధారపోశారంటే అతిశయోక్తి కాదు.

దక్షిణ గుజరాత్‌లోని బల్సార్ నగరానికి శ్రీ మహాదేవదేశాయి, శ్రీ భూలాభాయిదేశాయి, శ్రీ మురార్జీదేశాయిలాంటి ప్రముఖవ్యక్తులను దేశానికి సమర్పించిన గౌరవం లభిస్తున్నది. శ్రీ ఖాండూభాయి దేశాయికూడా అక్కడే 1898 అక్టోబరు 23వ తేదీన ఒక పేదబ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి తలాటిగావుంటూ వ్యవసాయం చేసుకొంటూ వుండేవారు. శ్రీ ఖాండూభాయి 1917 లో బల్సార్‌లోని భాయ్ అయాబాయి హైస్కూలునుండి మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులై బొంబాయిలోని విల్సన్ కళాశాలలో చేరారు. ఆయన అత్యంత మేధావంతుడైన విద్యార్థిగా

పరిగణించబడ్డారు. గాంధీ మహాత్ముని సిద్ధాంతాలు, నాయకత్వం ఆయనను ఆ దశలోనే ఎంతో ప్రభావితంచేశాయి. అందుచే 1929 లో కాలేజీలు, స్కూళ్లు వదలివేయవలసిందిగా జాతిపిలుపు యిస్తూనే శ్రీ ఖాండూభాయి ఉజ్వలమైన తన కళాశాల చదువుకు స్వస్తిచెప్పి సహాయనిరాకరణోద్యమంలో మునిగిపోయారు.

తరువాత శ్రీ ఖాండూభాయి అహమ్మదాబాద్‌లోని గుజరాత్ విద్యాపీఠంలో చేరారు. ఆ విద్యాపీఠంలో పట్టభద్రులై బొంబాయిలోని ఒక జాతీయపాఠశాలకి ప్రధానోపాధ్యాయులు అయ్యారు.

కార్మికోద్యమంలో ప్రవేశం

గాంధీమహాత్ముని మార్గదర్శకత్వంలో అహమ్మదాబాదులో ఆరంభించబడిన

కార్మికోద్యమం బాగాబలపడి, దానిప్రభావంతో మహాజన్ అనే జౌళి కార్మికుల సంఘం అహమ్మదాబాద్‌లో అవతరించింది. యూనియన్‌ని నెలకొల్పి శ్రీమతి అనసూయాబేన్ శారభాయి నడిపించారు. ఈ యూనియన్‌యొక్క సంస్థాపకసభ్యులలో ప్రముఖ స్వాతంత్రోద్యమ నాయకుడు, మహాత్మాగాంధీకి అతిసన్నిహితుడు అయిన శ్రీ శంకరలాల్ జి బ్యాంకర్ ఒకరు. ఈ కార్మికయూనియన్ అవతరించటానికి, వికాసం పొందటానికి శ్రీ బ్యాంకర్ ఎంతో కృషిచేశారు. సహాయనిరాకరణోద్యమం కొనసాగుతున్నరోజులలో శ్రీ శంకర్‌లాల్ బ్యాంకర్‌తో శ్రీ ఖాండూభాయి పరిచయం యేర్పడింది. శ్రీ ఖాండూభాయిలోను నైసర్గికంగావున్న ప్రజానాయకత్వ లక్షణాలను గమనించిన శ్రీ బ్యాంకర్ ఆయన నిరుపేదవర్గాలలో తాదాత్మ్యంపొంది పనిచేయగల దక్షతకలవారని తెలుసుకొన్నారు. అందుచే శ్రీ శంకర్‌లాల్, జౌళిమిల్లు కార్మికుల సంఘంలో ప్రవేశించి పూర్తిబాధ్యతలు వహించిన కార్యకర్తగా వుండమని శ్రీ ఖాండూభాయిని కోరారు.

గాంధీజీ దేశంలోని ప్రజలను దోపిడీ ప్రవృత్తిలేని అహింసాయుత సమాజంగా తీర్చిదిద్దాలని అభిలాషపడ్డారు. ఈ కార్యక్రమంలోని భాగమే కార్మికోద్యమంలో పనిచేయటం. యువకుడైన ఖాండూభాయి మహాత్ముని యీ లక్ష్యాన్ని గుర్తించి హృదయపూర్వకంగా ట్రేడ్‌యూనియన్ తన జీవితాశయంగా స్వీకరించాడు.

కొత్త వరవడులు

గాంధీమహాత్ముడు కార్మికుల ఉద్యమంలో తాను చేయదలచుకొన్న ప్రయోగాలకు జౌళి కార్మికుల సంఘం ప్రయోగశాల అని పేర్కొన్నారు. ఈ అసోసియేషన్‌లో చేరటంవల్ల శ్రీ ఖాండూభాయి దేశాయికి గాంధీమహాత్ముడు చెప్పిన కొత్తవరవడులను దర్శించగల అపూర్వ అవకాశం లభించింది. గాంధీమహాత్ముని మార్గదర్శకత్వంలో, శ్రీ ఖాండూభాయి, శ్రీ శంకర్‌లాల్‌బ్యాంకర్, శ్రీమతి అనసూయాబేన్‌లాంటి నాయకుల సాహచర్యంతో కార్మికోద్యమంలో అంతవరకు అనుసరించబడుతున్న ఆర్థికసిద్ధాంతాలు అప్పటికి తగినవికావని గుర్తించి, వర్గపోరాటంయొక్క అప్రస్తుతత్వాన్ని తెలుసుకోగలిగాడు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో అహింసాయుతమార్గాల ప్రయోగం దృష్ట్యా శ్రీ ఖాండూభాయి కొత్త పద్ధతులను అవలంబించి, సమిష్టిగా సంప్రదింపులు జరపటం, ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారా తగాదాలను పరిష్కరించటం, అలా కాని యెడల మధ్యవర్తుల పరిష్కారాన్ని గౌరవించటం లాంటి క్రొత్త వైఖరిని ప్రవేశపెట్టాడు.

ఆర్థికాభివృద్ధి మాత్రం చాలదు
సామాజిక చైతన్యం కావాలి

కార్మికులను సురక్షితమైన మానవులుగా, చక్కని పౌరులుగా, తీర్చిదిద్దటానికి గాంధీమహాత్ముడు అవలంబించిన వైఖరిలో, పద్ధతులలో, సాంకేతిక విధానంలాగల ప్రాశస్త్యాన్ని ఉపయోగంలో పెట్టటానికి శ్రీ నందా, శ్రీ ఖాండూభాయిదేశాయిలు ఆరంభంగావించారు. కార్మికునకు మంచి దినసరి కూలిపొందేలా చూడటంచాలదని అతని వ్యక్తిత్వం సర్వతోముఖమైన వికాసం పొందాలన్న మహాత్ముని వాదనను అనుసరించి, అధికంగా హరిజన కులానికి చెందిన అహమ్మదాబాద్ కార్మి

కులయొక్క సాంఘిక, పౌరజీవితాలను బాగుచేయటానికి శ్రీ నందా, శ్రీ ఖాండూ భాయిలు కృషిచేశారు, వారిద్దరు కార్మికుల జీవితం సర్వతోముఖ వికాసాన్ని పొందాలని, వారు వ్యక్తిగతంగా, సామాజికంగా బలపడాలని అభిప్రాయపడ్డారు. అహమ్మదాబాద్ కార్మికులలో ట్రేడ్ యూనియన్ శిక్షణతోపాటు, సాంఘిక శిక్షణసైతం యేకకాలంలో గడపటం వల్లనే వారిసంస్థ, జౌళికార్మికుల సంఘం దేశంఅంతటికీ శక్తిశాలియైన ట్రేడ్ యూనియన్ కాగలిగిందంటే అతిశయోక్తి కానేరదు.

పౌరసత్వ ఉద్యమం

కార్మికవర్గాలలో పౌరసత్వభావాన్ని పెంపొందించటంలో సైతం శ్రీ దేశాయి చాలా కృషిచేశారు. జౌళి కార్మికుల సంఘం కార్మికులు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో పురపాలక సంఘపు ఎన్నికలలో పోటీచేసింది. అహమ్మదాబాద్ కార్మికనాయకులు నగరంయొక్క పరిపాలనా వ్యవహారాలలో కీలకమైన పాత్రను వహించారు.

భయం ఎరుగని యోధుడు

మహాత్మాగాంధీ మార్గదర్శకత్వంలో శ్రీ ఖాండూభాయిదేశాయి పారిశ్రామిక తగాదాలను పరిష్కరించటానికి కొత్త విధానాన్ని కనిపెట్టారు. ఆయన భయమెరుగని యోదుడు, విజయవంతంగా సమ్మెలు జరిపించటంలో ఎంతో సాటిలేని మేటి.

సమ్మెలు జరిగించే సమయాలలో కర్మాగారాల ప్రధాన ద్వారాలవద్ద పికెటింగు కొనసాగించినంతమాత్రంతో అది సమ్మె అనిపించుకోదని, కార్మికులలో ఆత్మచైతన్యం పెంపొందించేందుకుకొన్ని మవులికమయిన చర్యలు అవసరమని ఆయన భావించారు. దీనికి అనుగుణంగా కార్మికులకు ప్రత్యేకంగా నివాసప్రాంతాలను యేర్పాటు చేయటం అవసరమని ఆయన గుర్తించారు. శ్రీ ఖాండూభాయి నడిపించిన కొన్ని సమ్మెలు ఆరు నెలల నుండి ఎనిమిది నెలల కాలందాకా కొనసాగాయి. అయినప్పటికి కార్మికులు దృఢంగాను, ప్రశాంతంగాను నిలబడగలిగినందువల్ల యాజమాన్యం క్రిందికి దిగక తప్పలేదు. శ్రీ ఖాండూభాయి దేశాయి నాయకత్వంలో జౌళి కార్మికుల అసోసియేషన్ జరిపినసమ్మెలు అన్నీ ప్రశాంతంగానే జరిగాయి.

మరింత బాధ్యత

1937 లో శ్రీ నందా బొంబాయి ప్రభుత్వంలో పార్లమెంటరీ సెక్రెటరీ అయినందువల్ల అహమ్మదాబాదు జౌళి కార్మికుల అసోసియేషన్ వ్యవహారాలు, గుజరాత్‌లో యితరచోట్లవున్న ట్రేడ్ యూనియన్ల నిర్వహణబాధ్యత పూర్తిగా శ్రీ దేశాయిపైన పడింది.

ఇతర కేంద్రాలలో కృషి

అహమ్మదాబాదులోని జౌళి కార్మికులు తమ అహింసాయుత విధానాలద్వారా మంచి వేతనాలు, యితర ఉద్యోగ సదుపాయాలు సాధించుకోగా, దేశంలో జౌళి విషయాలలో మరో పెద్దకేంద్రమైన బొంబాయిలోని జౌళి కార్మికులు అసంతృప్తికరమైన పరిస్థితులను ఎదుర్కోవలసివచ్చింది. వారు సౌష్ఠవమైన సంస్థను నిర్మించుకోలేక పోయారు. అందుచే శ్రీ దేశాయి దేశంలోని యితర ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలలోకూడా బలమైన సంఘములను యేర్పాటుచేయటానికి ఉద్యమించారు. అందుచే ఆయన అహమ్మదాబాదులో కార్మికులకు ట్రేడ్ యూనియన్ శిక్షణ గరపటానికి మొదటి శిక్షణకేంద్రం నిర్వహించారు. ఈ పథకం క్రింద శ్రీ ఖాండూభాయి దగ్గర శిక్షణ పొందిన తొలి కార్యకర్తలలో కీర్తిశేషులు శ్రీ అంబేకర్ ఒకరు. ఆయన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జౌళి కార్మికుల సంఘాన్ని స్థాపించి వ్యవస్థీకరించారు.

ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ స్థాపన

తగిన సమయం రాగానే ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును స్థాపించటంలో శ్రీఖాండూభాయి ప్రధానమైనపాత్రను నిర్వహించారు. ఈ సంస్థ చక్కని వికాసం పొందటానికి ఆయన, కీర్తిశేషులు శ్రీ హరిహరనాథశాస్త్రి ఎంతో పాటుపడ్డారు. 1947-48 లో ఆయన ఆ సంస్థకి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అటుతర్వాత 1952 వరకు ప్రసిడెంటుగా పదవీ బాధ్యతలు నిర్వహించారు.

పురపాలక వ్యవహారాలు

శ్రీ ఖాండూభాయిదేశాయి కార్మికోద్యమంలో పూర్తి కాలాన్ని వినియోగించే దత్తచిత్తుడైన వ్యక్తి అయినా అహమ్మదాబాద్ నగరం యొక్క పౌర వ్యవహారాలలో, దేశంయొక్క ఆర్థిక

రాజకీయ వ్యవహారాలలో ప్రముఖపాత్ర నిర్వహించారు. ఆయన ఇరవయియేళ్ళ పాటు అహమ్మదాబాద్ మునిసిపాలిటీలో సభ్యులుగా వున్నారు. జౌళి కార్మిక సంఘానికి చెందిన తన యితర సహచరులతోను, ఆ కాలంలో ఎన్నికైన యితర మునిసిపల్ సభ్యులతోను కలసి శ్రీ దేశాయి అహమ్మదాబాద్ నగరాన్ని నేటి రూపం ధరించటానికి వీలుగా తీర్చిదిద్దారు.

శాసన సభలలో సభ్యత్వం

శ్రీ ఖాండూభాయి దేశాయి 1937లో బొంబాయి శాసన సభకి సభ్యుడుగా యెన్నుకోబడ్డారు. ఆ సమయంలోనే ఆయన పారిశ్రామిక తగాదాలకు శాంతియుతమైన పరిష్కారం చేకూరటానికి చట్టం చేయటంలో ఎంతో సహాయపడ్డారు. దేశంలో యిటువంటి శాసనం చేయబడటం యిదే ప్రథమం.

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత శ్రీ ఖాండూభాయి బొంబాయి శాసన సభా నియోజక వర్గంనుండి రాజ్యాంగ నిర్మాణ సభకు సభ్యుడుగా యెన్నుకోబడ్డారు. రాజ్యాంగ నిర్మాణ సభలో కార్మికులు, పరిశ్రమలు, రైల్వేలు, ఆర్థిక విషయాలు, అన్నిరకాల ఆర్థిక వ్యవహారాలపై జరిగిన చర్చలలో వాగ్వాదాలలో ఆర్థికంగా పాల్గొన్నారు. మేనేజింగ్ ఏజన్సీలు, అటువంటి యితర వ్యవస్థలకి వ్యతిరేకంగా ఆయన పట్టుదలతో పోరాడారు.

కార్మిక శాఖామాత్యుడుగా

నెహ్రూ మంత్రి మండలిలో కార్మిక శాఖామాత్యుడుగా శ్రీ దేశాయి కార్మికుల శ్రేయస్సుకు ఎంతో కృషి చేశారు. సామాజిక భద్రత, ఉద్యోగం నుండి తొలగించినపుడు, సంస్థలు మూతపడినపుడు కార్మికులకు యివ్వవలసిన పరిహారం విషయంలో ఆయన శాసనాలు రూపొందించారు. వేతనాల పరిష్కార విషయంలో త్రిపక్ష సంఘాల నియామకం విషయం ఆయన రూపొందించినదే. ఆయన మంత్రిగా వుండగానే దక్షిణ పూర్వ ఆసియాలోకెల్ల పెద్ద సమస్య అయిన వ్యవసాయ కార్మిక దర్యాప్తు జరిగి నివేదిక ప్రకటించబడింది.

ప్రముఖమైన సంఘాలలో కర్తృత్వం

బొంబాయి జౌళి వ్యవహారాల దర్యాప్తు సంఘంలో సభ్యుడుగా ఆయన ఎంతో కృషి చేశారు. వేతనాల ప్రమాణాలు నిర్ధారించటానికి ఆధారమైన విధానాన్ని రూపొందించటంలో ఆయన సహాయపడ్డారు. ఈ పరిష్కార పథకం దేశం మొత్తానికి ఉదాహరణగా ఉపయోగపడింది.

ఆర్థిక సంఘంలో సభ్యుడుగా దేశానికి సముచితమైన ఆర్థిక విధానాన్ని రూపొందించటంలో ఆయన ఎంతో కృషి చేశారు. ఫెయిర్ వేజస్ కమిటీలో కార్మిక వర్గాల ప్రతినిధిగా సభ్యత్వం నిర్వహించి జాతీయ వేతన విధానాన్ని, కనీస వేతన విధానాన్ని రూపొందింపజేశారు. ఈ కమిటీ తయారు చేసిన నివేదిక యజమానులకు, పనివారికి, న్యాయం నిర్ణయించే మధ్యవర్తులకు మార్గదర్శక గ్రంథంగా ఉపయోగపడుతున్నది.

భారత జాతీయ కాంగ్రెసులో

శ్రీ ఖాండూభాయిదేశాయి భారత జాతీయ కాంగ్రెసు యొక్క వివిధ కార్యక్రమాలలో క్రియాశీలకమైన పాత్ర నిర్వహించారు. గుజరాత్ రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షుడుగా వున్నారు. చాలాకాలంపాటు అఖిల భారత కాంగ్రెసు కమిటీ సభ్యుడుగాను, కాంగ్రెసు కార్యవర్గంలో సభ్యుడుగాను వున్నారు.

1942లో బ్రిటిషు ప్రభుత్వం ఆయనను చెరసాలలో వుంచింది.

అంతర్జాతీయ కార్మిక రంగం

1950 మే నెలలో భారతీయ కార్మికుల ప్రతినిధి వర్గ నాయకుడుగా శ్రీ ఖాండూభాయి జినీవా వెళ్ళారు. 1953వ సంవత్సరం సెప్టెంబరు నెలలో టోక్యో నగరంలో జరిగిన అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ వారి రెండవ ఆసియా ప్రాంతీయసమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన "గ్రామీణ ప్రజల అవసరాలను గురించి, వారి సంక్షేమాన్ని గురించి పూర్తి శ్రద్ధ వహించకపోతే, వారిలో కొనుగోలు శక్తిని కలిగించకపోతే పెద్ద పరిశ్రమల స్థాపన విషయంలో యెటువంటి చర్య తలపెట్టినా ఆత్మహత్యా సదృశ్యం కాగలదు" అని అభిప్రాయపడ్డారు. ఉపన్యాసాన్ని ముగిస్తూ "మహా జాతిపిత మహాత్మాగాంధీ ప్రేమ, సుహృద్భావాల ద్వారా శత్రువులను నిర్జించే విధానాన్ని మాకు నేర్పినారు. అతిత్వరలోనే ఆ లక్ష్యాన్ని సాధించగలమని ఆశిద్దాం" అని తెలియజేశారు.

శ్రీ ఖండూభాయి 1962 లో బెర్లిన్ నగరంలో జరిపిన ఐ.సి.యఫ్.టి.యు. ఏడవ ప్రపంచ కాంగ్రెసు సమావేశానికి కూడా హాజరయ్యారు. జూలై 12 వ తేదీన ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఖండూభాయి దేశాయిని ప్రత్యేక ఆహ్వానితునిగా ఆహ్వానించారు. అధ్యక్షుడు శ్రీ దేశాయిని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు స్థాపకునిగా అభివర్ణిస్తు కాంగ్రెసులో ఉపన్యసించ వలసినదని అర్థించారు. బెర్లిన్ కాంగ్రెసులో శ్రీ దేశాయి జేసిన ఉపన్యాసం అంతర్జాతీయ కార్మికోద్యమంలో ఒక చారిత్రాత్మకమైన పత్రంగా వెలయుచున్నది. " మహాత్మా గాంధీ యజమాని, పనివాడు అంటూ ఎటువంటి భేదం ఉండరాదని వారుభయులు సమస్త జాతికి సహ ధర్మకర్తృత్వం నిర్వహించాలని మాకు ప్రబోధిస్తు వుండేవారు " అని ఆయన అక్కడ ఉపన్యసిస్తు తెలియజేశారు.

ఆయిల్ ఇండియా ఛైర్మన్ పదవి పారిశ్రామిక రంగములో సైతం శ్రీ దేశాయి తన ప్రతిభా విశేషాలను ప్రదర్శించారు. 1 9 6 2 నుండి ఆయిల్ ఇండియా లిమిటెడ్ అనే ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థకు ఛైర్మన్‌గా వుండి శ్రీ దేశాయి ఉత్పాదన పెంపొందించటంలోను, ఆర్థిక సౌష్టవం చేకూర్చటంలోను సమర్థవంతంగా పనిచేసారు. ఆయన మార్గ దర్శకత్వంలో ఆయిల్ ఇండియా తన సిబ్బందికి ఎన్నో సదుపాయాలు, సంక్షేమ వసతులు సమకూర్చింది.

శ్రీ దేశాయికి ప్రచారం అంటే ఏ మాత్రం ఇష్టంలేదు. అధికారపు పదవు అంటే ఆయనకు ఇష్టంలేదు. వాటంతట అవి లభ్యం అయితే కార్మికుల యొక్క, జాతియొక్క సంక్షేమానికి దానిని వినియోగిస్తారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో ఆయన ఎటువంటి పదవి చేపట్టక పోయినా ఆయన ఆ సంస్థకి చైతన్య స్రవంతిగా, ఆత్మగా వ్యవహరించారు. ఆ సంస్థకు చెందిన కార్యకర్తలందరూ ఆయన పట్ల ఆదరం విధేయత కలిగి ఉన్నారు. ప్రజా జీవితంలో గాని, ప్రభుత్వంలో గాని ఎటువంటి బాధ్యత వహించవలసి వచ్చినా ఆయన విశిష్టతతో, విజాయితీతో వ్యవహరించారు. ఆయన ఎక్కడ ఉన్నా ఆయన హృదయం పేదవారి సంక్షేమం కోసమే పరితపించేది. ఆయన దృష్టిలో ట్రేడ్ యూనియన్ కార్యక్రమం యితర కార్యాల కంటే ప్రముఖంగా వుండేది. సతం అహింసలపై ఆధారపడిన కార్మికోద్యమం సృజించటంలో ఆయన దత్తచిత్తులై కృషి చేశారు.

శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా

శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా రాజస్థాన్‌లోని ఝలవార్‌లో 1916వ సంవత్సరం జూలై నెల 31 వ తేదిన జన్మించారు. తండ్రి శ్రీ పురుషోత్తమదాస్ సుఖాడియా. ఆయన బొంబాయిలోని విక్టోరియా జూబిలీ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో చదివి ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో లైసెన్సియేట్ డిప్లొమా పొందారు. 1939 లో శ్రీమతి ఇందుబాలను పరిణయమాడారు. ఇద్దరు కుమారులు ఐదుగురు కుమార్తెలు కలిగారు. వ్యవసాయం వృత్తిగా స్వీకరించారు. గతంలో కాంగ్రెసు (యు) లో సభ్యులు, 1972 ఫిబ్రవరి నుండి 1975 వరకు కర్నాటక గవర్నరుగాను 1976లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గాను 1976-77 లో తమిళనాడు గవర్నరుగాను పదవీబాధ్యతలు నిర్వహించారు. 1954 నవంబరు నుంచి 1971 జూలై వరకు రాజస్థాన్ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. 1946లో మేవారు రాష్ట్రంలో సివిల్ సరాఫరా పనులు, పునరావాసశాఖల



మంత్రిగా పనిచేసారు. 1948 లో రాజస్థాన్ ప్రభుత్వంలో అభివృద్ధిపనుల శాఖామాత్యుడుగా, 1951లో రాజస్థాన్ సివిల్ సప్లయిస్, వ్యవసాయం, నీటి పారుదల మంత్రిగావున్నారు. 1952 నుండి 54దాకా రాజస్థాన్ ప్రభుత్వంలో వ్యవసాయం నీటిపారుదల, కరువుపనులు శాఖల మంత్రిగాపనిచేశారు. రాష్ట్రంలో భూసంస్కరణలు, పంచాయతీరాజ్ వ్యవహారా కృషి చేశారు. 1952 నుండి 71 దాకా రాజస్థాన్ శాసనసభలో సభ్యుడు.

క్రీడలు, పొలంపనులు అంటే చాలా ఆసక్తి.

అందులోను పొలంపనులపట్ల విశేషమైన ఆసక్తి.

"మన పరిపాలనా సమస్యలు" అనే పుస్తకాన్ని ఆర్థిక, రాజకీయ, సామాజిక విషయాలపై పెక్కు వ్యాసాలు రచించారు.

శ్రీ ఆర్. డి. భండారే

యం. ఏ., యల్.యల్.బి.

శ్రీ ఆర్. డి. బండారే 1916 వ సంవత్సరం జూలై నెల 16 వ తేదిన జన్మించారు. ఆయన తండ్రి పేరు శ్రీ ఘోరడిబా హరిబా బండారే. ఎల్ఫిన్‌స్టన్ కళాశాలలోను, బొంబాయిలోని భిల్సా కళాశాలలోను ప్రభుత్వన్యాయశాస్త్ర కళాశాలలోను విద్యాభ్యాసం చేశారు. న్యాయవాదిగా, న్యాయశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేశారు.

శ్రీ భండారే 1942-45 సం॥లలో బొంబాయి మున్సిపల్ ఉద్యోగుల సంఘ కార్యదర్శిగా, 1952-54 లో బొంబాయి జౌళి కార్మికుల యూనియన్ ఉపాధ్యక్షుడు గాను, 1958-62 లలో బొంబాయి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు గాను వున్నారు. 1963-66 లలో నవభారత్ మజదూర్ మహాసభ అధ్యక్షుడు గాను, 1949-52 లో ఇన్‌ఫీరియర్ విలేజ్ సర్వెంట్సు యూనియన్ ప్రెసిడెంటుగాను పనిచేసారు. 1948 నుండి 57 వరకు బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడుగా, 1952-56 లో బొంబాయి విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యుడుగాను వున్నారు. బొంబాయిలోని డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ కల్చరల్ సొసైటీకి ఛైర్మన్‌గాను, భారతీయ బుద్ధమహాసభ ప్రెసిడెంటుగాను పనిచేసారు.

మూడేళ్ళపాటు బొంబాయి విశ్వవిద్యాలయంలో పి. హెచ్.డి. పట్టం కొరకు బుద్ధకాలీన సామాజిక, రాజనైతిక సంస్థలు అన్న అంశంపై పరిశోధన సాగించారు. ఆయన 'ఇండియాలోని బౌద్ధుల సమస్యలు' అన్న పేరుతో ఒక గ్రంథాన్ని, 'తన్ దార్ దోవన్- కామ్ గర్,' 1962 లో బొంబాయి విశ్వవిద్యాలయం గైకొన్న నిర్ణయానికి వ్యతిరేకంగా 'ఉదయష్ కళాశాలలు' అన్న అంశంపై చిన్నగ్రంథాలను ప్రచురించారు

ఆయన బొంబాయిలో సామాజిక, సాంస్కృతికవిద్యారంగాలలో విశేషంగా పాల్గొని ఎంతో సేవ చేశారు. 1957-62 సంవత్సరాలలో బొంబాయి శాసనసభలోను 1960-62లలో మహారాష్ట్ర శాసన సభలోను, సభ్యుడుగా వున్నారు. ఆయన భారతీయ రిపబ్లికన్‌పార్టీ సంస్థాపక సభ్యులలో ఒకరు. 1964-66 లలో ఆ పార్టీ అధ్యక్షుడుగా పనిచేశారు.

ఆయన మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లోను, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లోను, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ కోర్టులోను సభ్యులుగా పనిచేశాయ. 1967-70లలో నాల్గవ లోక్‌సభలలోను, 1971 నుండి 1983 ఫిబ్రవరి 4వ తేదీ వరకు అయిదవ లోక్ సభలోను సభ్యులు.

శ్రీ భండారే లోక్‌సభ హక్కుల సంఘం ఛైర్మన్‌గాను, అడ్వకేట్స్ బిల్లు సెలెక్టు కమిటీలోను, అస్పృశ్యతా వ్యతిరేక నేరాలచట్టం సెలెక్టుకమిటీలోను సభ్యులుగా వున్నారు. ఆయన కొఠారీ కమీషన్ నివేదికను అధ్యయనం చేసి, కొత్త భారతీయ విద్యావిధానం రూపొందించటానికి యేర్పాటుచేయబడిన పార్లమెంటు సభ్యుల సంఘంలో సభ్యులుగా వున్నారు.

1967 లో ఐక్యరాజ్యసమితి 22వ జనరల్ అసెంబ్లీ ప్రతినిధివర్గానికి సలహాదారుగా వ్యవహరించారు. 1969 లో వియన్నాలో జరిగిన ఐ.సి.యు. కౌన్సిల్ సమావేశంలో ప్రతినిధిగా వున్నారు.

శ్రీ భండారే అమెరికా, ఇంగ్లండు, ఇటలీ, యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్, పోలండు, స్కాండినేవియా దేశాలలో జర్మనీ, ఫ్రాన్సు మొదలగు దేశాలలో విస్తృతంగా పర్యటనలు జరిపారు. వాలీ బాల్, ఫుట్‌బాల్ ఆటలలోను, భారతీయ క్రీడలలోను విశేషమైన ఆసక్తి చూపించారు.

పఠనము, రచనలు సాగించుట, ఆటలు ఆయన అనుబంధవృత్తులు. రాజకీయాలు, ఆర్థిక వ్యవహారాలు, మతసంబంధ వ్యవహారాలపట్ల విశేష ఆసక్తి.

1973 ఫిబ్రవరి 4వ తేదీన బీహారు గవర్నరుగా పదవీబాధ్యతలు స్వీకరించారు.

శ్రీ ఖండారే 1939 లో శ్రీమతి శకుంతలాబాయిని వివాహమాడారు వారికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం

శ్రీమతి శారదా ముఖర్జీ

శ్రీమతి శారదాముఖర్జీ 1919 ఫిబ్రవరి నెల 24వ తేదీన బొంబాయి నగరంలో జన్మించిరి. తండ్రి పేరు శ్రీ ప్రతాప సీతారామ్‌పండిట్.

ఆమె బొంబాయిలోని కెథిడ్రల్ బాలికోన్నత పాఠశాలలోను, ఎల్ఫిన్‌స్టన్ కళాశాలలోను, బొంబాయి విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర కళాశాలలోను, విద్యాభ్యాసం చేశారు. అర్థశాస్త్రంలో బి. ఏ. ఆనర్సు పట్టా స్వీకరించారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఆమె స్క్వాడ్రన్‌లీడర్ శ్రీ సుబ్రతో ముఖర్జీని వివాహమాడింది. ఆయన దరిమిలా ఎయిర్ చీఫ్ మార్షల్ హోదా పొందిన మొదటి భారతీయ వైమానిక దళాధిపతి అయ్యారు.

శ్రీమతి శారదాముఖర్జీ ఎన్నో సంవత్సరాలు సాంఘిక కార్యకర్తగా పనిచేసింది. ఆమె చాలా సంవత్సరాలు చెషైర్ హోమ్స్ ఇండియా సెంట్రల్ ట్రస్టు ట్రస్టీల బోర్డులో సభ్యులుగా పనిచేసింది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బెనివొలెంటు అసోసియేషన్ కార్యకారిణీ సమితిలో సభ్యురాలుగా పనిచేసింది. సైనికదళాల సంక్షేమ సంఘం చైర్మన్‌గా ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ ప్రెసిడెంట్ షిప్‌లో శిశువుల సంఘం ఉపసమితి సభ్యురాలుగా పనిచేసింది. రక్షణ వ్యవహారాల ప్రణాళికా సంఘానికి చెందిన పరిపాలనా వ్యవహారాల సంస్కరణల అధ్యయనవర్గం ఆమె సభ్యురాలిగా పనిచేసింది.

ఆమె 1962 లోను మరల 1967 లోను మహారాష్ట్రలోని ఉత్తర రత్నగిరి నియోజకవర్గంనుంచి కాంగ్రెసు టిక్కెట్టుపై పార్లమెంటు సభ్యురాలిగా యెన్నుకోబడింది.

ఆమె అవిభక్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగాను, ఆలిండియా కాంగ్రెసు కమిటీ సభ్యురాలుగాను వున్నారు.

పార్లమెంటు సభ్యురాలుగా వున్నపుడు నేషనల్ షిప్పింగు బోర్డులాంటి పలుప్రముఖ సంఘాలలోను, రక్షణ మంత్రిత్వశాఖ సంప్రదింపుల సంఘంలోను సభ్యురాలుగా పనిచేసింది. ఆమె జాతీయ చిన్నమొత్తాల పొదుపుకు సంబంధించిన సలహాసంఘం చైర్మన్‌గా వున్నారు.

ఆర్థిక వ్యవహారాలు, తాత్విక విషయాలు, సంస్కృత వాఙ్మయం, రక్షణ వ్యవహారాలు అంటే ఆమెకు విశేషమైన అనక్తి. ఆమె రాజకీయ రక్షణ వ్యవహారాలపై ఎన్నో వ్యాసాలువ్రాసి ప్రచురించారు. ఆమెకు క్రీడలు, సంగీతము, పఠనముపట్ల అసక్తి మెండు.

ఆమె యూరోపు దేశాలలోను, అమెరికాలోను, పశ్చిమాశియా దేశాలలోను, ఇండోనేషియావరకు దూరప్రాచ్యదేశాలలోను విస్తృతంగా పర్యటనలు సాగించారు. ఆమె జర్మనీ, బ్రిటన్, సెనెగల్ దేశాలకు వెళ్ళిన పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు. సోవియట్ యూనియన్, ఔటర్ మంగోలియా మొదలైన దేశాలను సందర్శించిన పార్లమెంటరీ ప్రతినిధివర్గాలలో సభ్యురాలుగా వ్యవహరించింది.

శ్రీమతి శారదాముఖర్జీ 1977వ సంవత్సరం మే నెల 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పదవీబాధ్యతలను స్వీకరించారు. గవర్నరుగా ఆమె ఎన్నో సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనటం జరిగింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికోసం ఆమె "చేతన" అను స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పి సంస్థాపక అధ్యక్షురాలిగా మార్గదర్శకత్వం నిర్వహించారు. చేతన సంస్థకు యిప్పటికి ఆమె చీఫ్ పేట్రన్‌గా వుంటున్నది. ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని గ్రామాలను ఎంపికచేసుకొని యీసంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో అపారమైన ప్రగతిని సాధించింది.

ఆంధ్రప్రదేశ్‌లో కని విని ఎరుగని తుఫాను, ఉప్పెన ప్రమాదం సంభవించినపుడు బాధితప్రజలకు సహాయం అందిం

చటం, వారికి పునరావాసం కల్పించ టంలో ఆమె చాలా శ్రద్ధతీసుకొని కృషి చేశారు. ఈ కార్యక్రమాలను నిశితంగా పరిశీలించి నిర్వహించటానికి ఆమె రాజ భవన్‌లో ఒక ప్రత్యేక కార్యాలయాన్ని ప్రారంభం చేశారు.

1978 ఆగస్టు 14వ తేదీన ఆమె గుజరాత్ గవర్నరుగా బదిలీకాబడి నూతన పదవీబాధ్యతలు స్వీకరించారు. అయినప్పటికి ఆమె రాష్ట్ర సంక్షేమ కార్య క్రమాలపట్ల ఆసక్తి ప్రదర్శిస్తునే వున్నారు. భారతీయ రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖకీ, సెంట్ జాన్ అంబులెన్స్ అసోసి యేషన్ గుజరాత్ సొసైటీకి, హింద్ కుష్టునివారణ సంఘం గుజరాత్ విభాగా నికి ఆమె ఎంతో సహాయం చేశారు. జవా నుల సంక్షేమనిధికి కమిటీ చైర్మనుగా, ట్యుబర్‌క్యులోసిస్ అసోసియేషను రాష్ట్ర శాఖకి, భారత స్కౌట్సు మరియు గైడ్స్ రాష్ట్రశాఖకి ఆమె ప్రధాన పోషకురాలుగా వుంటున్నారు.

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకై యేర్పాటు చేయబడిన సంక్షేమ నిధి నిర్వా హణ సంఘానికి శ్రీమతి ముఖర్జి ప్రసి డెంటుగా వుంటున్నారు. గుజరాత్ గవ ర్నరుగా, ఆంధ్రప్రదేశ్‌లోమాదిరి "చేతన గుజరాత్" అనే సంస్థను నెలకొల్పి ఆమె ప్రసిడెంటుగా వుంటున్నారు.

శ్రీమతి ముఖర్జి మహిళల అభివృద్ధి పట్ల విశేషమైన ఆసక్తిప్రదర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికిశ్రద్ధచూపుతున్నారు. శ్రీమతిముఖర్జి 1979 ఫిబ్రవరిలో మహిళా సంఘాల స్వయం జీవనోపాధి సమితి సహకార ములో ప్రగతిపథంలో మహిళల భాగ స్వామ్యం అన్న అంశంపై సమావేశం జరిపించారు. అనేకులు హాజరైన యీ సమావేశంలో గుజరాతు నుండియేగాక దేశం యితరభాగాల నుండికూడా ఎందరో సాంఘిక కార్యకర్తలు, మేధావులు పాల్గొనటం జరిగింది.

శ్రీ కె. సి. అబ్రహామ్

శ్రీ కోచక్కన్ చక్కో అబ్రహామ్ 1899 సంవత్సరం జనవరి 2వ తేదీ జన్మించారు. ఆయన కొచ్చిన్‌లోని కన్న యన్నూర్ తాలూకా అయ్యంపిల్లి అనే గ్రామంలో జన్మించారు. తండ్రి శ్రీ కోచక్కన్‌కోరత్‌చక్కో. ఎర్నాకుళం లోని మహారాజా కళాశాలలోను, మద్రాసు క్రిస్టియన్ కళాశాలను అధ్యయనంలో చేసి పట్టభద్రులై సైదాపేటలోని శిక్షణ కళాశాలలో బి. టి. డిగ్రీ తీసుకొన్నారు.

1922 లో రాఘవన్న యూనియన్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరారు. 1959 వరకు ఆ పదవిలోనే కొనసాగారు.

1951 లో తిరువాన్కూర్ కొచ్చిన్ అసెంబ్లీకి పోటీచేశారు.

1954 లో అసెంబ్లి సభ్యులుగా ఎన్ని కైనారు. 1957 లో కేరళ అసెంబ్లి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. లిబరేషన్ ఉద్యమంలో పాల్గొని కారాగారశిక్ష అను భవించారు.

1960 లో తిరిగి కేరళ శాసన సభకు ఎన్నికైనారు. 1964-67 సంవత్సరాలలో కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్య క్షులుగా పనిచేశారు. 1965 లో ఎర్నా కులంలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

1965 లో మళ్ళా అసెంబ్లికి ఎన్నుకో బడ్డారు. కాంగ్రెసు పార్టీకి పూర్తి మెజా రిటీ రానందున కేరళ కాంగ్రెసుతో కలసి మంత్రివర్గ నిర్మాణం చేయటానికి తిరస్క రించారు.

1967 లో జరిగిన ఎన్నికలలో కాం గ్రెసు పార్టీలో మిగిలిన అన్నిపార్టీలు సమి ష్టిగా పోటీచేసినపుడు ఆయన ఓడిపో యారు. 1967 నుండి కాంగ్రెసు కార్య వర్గ సభ్యులు. 1969 లో కాంగ్రెసు పార్టీలో విచ్ఛిత్తి ఏర్పడినపుడు ఆయన సంస్థా కాంగ్రెసు (కాంగ్రెసు-ఓ) లో వుండిపోయారు. 1977 మే నెలలో సంస్థా కాంగ్రెసు జనతాపార్టీలో విలీనం అయ్యే దాకా కార్యవర్గ సభ్యులుగా, ప్రత్యేక ఆహ్వానితులుగా వున్నారు.

1978 ఆగస్టు నెల 14వ తేదీ సాయం త్రం ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పదవీ బాధ్యతలను స్వీకరించారు.

విద్యార్థిగా ఉన్నప్పుడు ఆయన టెన్నిస్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్ మొదలైన ఆటలలో పాల్గొంటుండేవారు. క్రీడా పోటీలలో ఎన్నో స్వర్ణపతకాలను గెల్చుకొన్నారు.

1954 లో పబ్లిక్ అకౌంట్సు కమిటీ సభ్యుడుగా పనిచేశారు. పబ్లిక్ అస్యూ రెన్సెస్-కమిటీ మెంబరుగా వున్నారు. ఎస్టిమేట్స్ కమిటీ సభ్యుడుగా, చైర్మన్‌గా పనిచేశారు. డిస్ట్రిక్టు కమిషనర్‌గా స్కౌటు ఉద్యమంలో ఎంతో సేవ చేశారు.

శ్రీ రామ్‌లాల్

శ్రీ కె. సి. అబ్రహాం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా పదవీ విరమణ చేసిన తరువాత శ్రీ రామ్‌లాల్ గవర్నర్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు.

శ్రీ రామ్‌లాల్ 1929 జనవరి 15వ తేదిన హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా జిల్లాలో బరాటా అను గ్రామంలో జన్మించారు.

శ్రీ రామ్‌లాల్ విద్యార్థి జీవితము చాలా ప్రతిభావంతముగా కొనసాగినది. కళాశాలలో చదివే రోజులలో ఆయన చక్కని క్రీడాకారునిగా పేరు పొందారు. ఆయన హిమాచల్ ప్రదేశ్‌లోని సాంఘిక రాజకీయ జీవితములో సక్రియ భాగస్వామిగా వుండి పలు సాంఘిక, సాహిత్యం, రంగస్థల సంస్థలతో సన్నిహిత సంబంధం కలిగియుండిరి. ఆయన బి.ఎ., ఎల్.ఎల్.బి. డిగ్రీలలో ఉత్తీర్ణులయ్యారు. 1957 నుండి 1983 వరకు హిమాచల్ ప్రదేశ్ అవిచ్ఛిన్నముగా శాసన సభ్యత్వము వహించిన సీనియర్ లెజిస్లేటర్ జబల్ - కొటకాయ్ నియోజక వర్గము నుండి ఆయన ఆరు పర్యాయములు శాసన సభ్యుడుగా ఎన్నికయ్యారు.

ఆయన 1966లో హిమాచల్ ప్రదేశ్ చరిత్రలోనే తొలి పార్లమెంటరీ సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేసి ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న శాఖల బాధ్యతలను ప్రతిభావంతముగా నిర్వహించారు. ఈ బాధ్యతతో పాటు ఆయన కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీకి ఛీఫ్ విప్‌గా నామినేట్ చేయబడ్డారు.

1967 ఏప్రిల్ 24వ తేదిన ఆయన కాబినెట్ హోదా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి విద్యాశాఖను చేపట్టారు. 1967 నుండి 1977 జనవరి 27 వరకు శ్రీ రామ్‌లాల్ అవిచ్ఛిన్నముగా మంత్రి వర్గసభ్యులై విద్యా, పబ్లిక్ వర్క్స్, కో-ఆపరేషన్, ఎక్సైజు పన్నులు, రవాణా, విద్యుత్ ప్రణాళిక, ఆరోగ్య, ఆర్థిక, రాష్ట్ర వ్యవహారాలు, తోటలు, అటవి వ్యవసాయము, పౌర సంబంధ మరియు పరిశ్రమలు మొదలుగాగల అన్ని శాఖలను నిర్వహించారు.

ఆయన 1977 జనవరిలో ప్రప్రథమముగా రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. 1980 ఫిబ్రవరి 14 వరకు రాష్ట్రంలో జనతా ప్రభుత్వం అధికారంలో నున్నప్పుడు ఆయన ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. ఆయన మళ్ళీ ముఖ్యమంత్రి పదవి స్వీకరించి 1983 ఏప్రిల్ 7వ తేది వరకు ఆ పదవిలో కొనసాగారు.

శ్రీ రామ్‌లాల్ చక్కని కర్షకుడు ఏపిల్ తోటల పెంపకంలో ఆయన దిట్ట. వేట, స్కేటింగ్ ఆయనకు ముఖ్యమైన అనుబంధ వృత్తులు.

ఆయన చక్కని ఆరోగ్యము, చురుకైన అలవాట్లు కలిగి స్థానిక ఆచారముల పట్ల ఆసక్తి, గ్రామీణ నృత్యముల పట్ల అభిరుచి మెండుగా ప్రదర్శిస్తారు. ఆయన అమాయకులైన పర్వత ప్రాంత ప్రజల పట్ల విశేష ఆదరాభిమానములు కలిగి వారి ఆనందములలో పాలు పంచుకొనుటకో లేదా వారి కష్టములలో చేదోడు అగుటకో ఎత్తైన కొండలను అధిరోహించుటకు గాని ప్రమాదభరితమైన పర్వత మార్గములలో సుదీర్ఘ ప్రయాణములు చేయుటకు గాని వెనుదీయరు. ఆయన విస్తృతముగా పర్యటనలు సాగించినవారు. 1984 ఆగష్టు 16వ మన ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు శాసన సభలో మెజారిటిని కోల్పోయారన్న కారణంతో ఆయన మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, శ్రీ నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియమించారు. అయితే యీ విషయంలో గవర్నర్ చర్యను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిరసన వెల్లువ వ్యక్తం కావటంతో ఆయన గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.

శ్రీ శంకర్ దయాళ్ శర్మ

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ రామ్‌లాల్ రాజీనామా చేసిన తరువాత రాష్ట్ర గవర్నర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ అంతర్జాతీయ విఖ్యాతి గాంచిన విద్యావేత్త న్యాయశాస్త్ర నిష్ణాతుడు. డా॥ శర్మ 1916 ఆగష్టు 19వ తేదిన భోపాల్‌లో జన్మించారు. తండ్రి పండిత ఖుషీలాల్ శర్మ వైద్య శాస్త్రి. ఆగ్రాలోని సెయింట్ జాన్స్ కళాశాలలోను, అలహాబాదు, లక్నో విశ్వవిద్యాలయాలలో అధ్యయనం చేసి ఇంగ్లీషు సారస్వతంలో యం. ఏ. పట్టాన్ని, హిందీ సంస్కృత భాషలలో యం.ఏ. పట్టాన్ని పొందారు. అనంతరం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలోని ఫిజ్ విలియం కళాశాలలో చేరి యల్.యల్.యం. (క్వాంటామ్) డిగ్రీని, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని సంపాదించారు. లండన్ విశ్వవిద్యాలయం నుండి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డిప్లొమా పొందారు. హార్వర్డ్ న్యాయశాస్త్ర కళాశాలలో, జూరిచ్ విశ్వవిద్యాలయంలో అధ్యయనం చేసి లింకాలన్స్ ఇన్ నుండి బారిష్టర్-ఎట్ లా డిగ్రీని పొందారు. తరువాత యల్. యల్. డి. పట్టాన్ని పొందారు.

1950 మే 7వ తేదిన ఆయన విమలా శర్మను వివాహమాడారు. వారికి

యిరువురు కుమారులు, యిరువురు కుమార్తెలు కలిగారు. భోపాల్‌లో అడ్వకేటుగా ప్రాక్టీసు ప్రారంభించిన డా॥ శర్మ స్వాతంత్ర్య సమరం సంస్థానాల భారత దేశంలో విలీనోద్యమం సందర్భంలో అరెస్టు చేయబడి ఎనిమిది నెలల పాటు కఠిన కారావాస శిక్ష అనుభవించారు. 1952-56 సం॥లో భోపాల్ సంస్థానంలో ముఖ్యమంత్రిగా పనిచేసారు. 1957 నుండి 67 వరకును మధ్యప్రదేశ్ ప్రభు



త్వంలో క్యాబినేట్ మంత్రిగా విద్య, న్యాయావాధిశాఖ, పబ్లిక్ వర్క్స్, పరిశ్రమలు వాణిజ్య పన్నులు జాతీయ వనరులు ప్రత్యేక రెవిన్యూ మున్నగు పలు మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. 1974 అక్టోబరు 10 నుండి 1977 మార్చి 24 వరకు కేంద్రప్రభుత్వ రవాణశాఖ అమాత్యులుగా పనిచేసారు.

1950-53 సంవత్సరాలలో భోపాల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగాను 1967 1968లో మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు గాను పనిచేసారు. 196 - నుండి అఖిలభారత కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. 1968 1972 మధ్య ఇండియన్ నేషనల్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా, 1972 నుండి 1974 వరకు కాంగ్రెసు అధ్యక్షులుగా పనిచేశారు. 28సం॥పాటు అఖిల భారత కాంగ్రెసు కమిటీ సభ్యులుగా వున్నారు.

1952-56 మధ్య భోపాల్ విధానసభలోను, 1956-71 మధ్య మధ్యప్రదేశ్ శాసనసభలోను, 1971-77 మధ్య ఐదవ లోక్‌సభలోను సభ్యులుగా వున్నారు.

పఠనము, రచన, నడక, పర్యటన, పత్రికారచన, ఈత, చదరంగం మొదలగు వానియందు విశేషమైన ఆసక్తి.

అంతర్జాతీయ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, వేదాంతము, విద్య మొదలగు విషయములపట్ల ప్రత్యేక ఆకర్షణ.

విద్యారంగంలోను, కళారంగంలోను వైజ్ఞానికరంగంలోను అపారమైన కృషి చేశారు. లక్నో విశ్వవిద్యాలయం సాంఘికసేవకై చక్రవర్తి స్వర్ణపతకం ఇచ్చి సన్మానిచ్చింది. 1947-48 లో హార్వర్డ్‌లో స్కూల్ ఫెలోగా పని చేశారు. తొమ్మిది నెలలపాటు లక్నో విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రాచారులుగా, 1946-47లో కేంబిడ్జి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రాచార్యులు "కాంగ్రెసు అప్రోజ్ టు ఇంటర్నేషనల్ ఎఫైయిర్స్", "క్రాంతిద్రష్టా" అను గ్రంథాలు రచించారు. 1941-43లో లక్నో లా జర్నల్‌కు, 1942-43లలో "వైట్ అండ్ వెర్నింగ్", "ఇల్మో నూర్" అనే ఉర్దూ పత్రికకు 1971లో "సోషలిస్టు ఇండియా" అను పత్రికకు సంపాదకులు.

డాక్టర్ శర్మ క్రీడారంగంలో సైతం అసాధారణమైన ప్రావీణ్యమును సంపాదించారు. అలహాబాద్ విశ్వవిద్యాలయం క్రాస్ కంట్రీ రేసెస్ చాంపియన్, వరుసగా మూడేళ్ళపాటు లక్నో విశ్వవిద్యాలయం స్విమ్మింగ్ చాంపియన్.

లక్నో విశ్వవిద్యాలయం రోలింగ్ అండ్ స్విమింగ్ క్లబ్ కెప్టెన్‌గా పని చేశారు. 1949-50లో లక్నో విశ్వవిద్యాలయం స్విమింగ్ అండ్ రోలింగ్‌క్లబ్ ప్రెసిడెంటుగా వున్నారు.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, కెనడా, సోవియట్ రష్యా, స్వీడన్, హంగరీ, డెన్మార్క్, యుగోస్లోవియా, ఆస్ట్రియా, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, ఇటలీ, ఈజిప్టు, ఇరాక్, కువైట్, జపాన్, హాంగ్‌కాంగ్, మలేసియా, సింగపూరు, పాకిస్తాన్, బంగ్లాదేశ్, మారిషస్, కెన్యా, హాలండ్, బెల్జియం, లగ్జెంబర్గ్ మొదలగు విదేశాలలో విస్తృతంగా పర్యటించారు.

చిరునామా :

17. H. I. G.
ఒబేదుల్లా గంజ్ రోడ్డు,
భోపాల్,
మధ్యప్రదేశ్.

1984 ఆగష్టు-సెప్టెంబరు మాసాలలో రాష్ట్రంలో తలఎత్తిన రాజకీయ సంక్షోభ సమయంలో డా॥ శర్మ ప్రదర్శించిన రాజకీయ శేముషి సంపద, ప్రాకృతిక సంక్షోభాలకు గురియైన ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల ప్రదర్శించిన సానుభూతిని ఆంధ్రజాతి విస్మరింపజాలదు. రాష్ట్ర చరిత్రలో డా॥ శర్మ గవర్నరుగా వున్న కాలం స్వర్ణ ఘట్టంగా నిలిచిపోతుంది.

మన ముఖ్య మంత్రులు

ఆంధ్రకేసరి

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు

ఆంధ్రప్రజల చిరకాల వాంఛితమైన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగ ఫలితంగా 1953 అక్టోబరు 1వ తేదీన ఆవిర్భవించినప్పుడు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ ప్రకాశం పంతులుగారు 1872వ సంవత్సరంలో ఆగస్టు నెలలో ఒంగోలు తాలూకాలో జన్మించారు. మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబాలకు ఏర్పడిన ఆర్థిక యిబ్బందులకు వారి కుటుంబం కూడ గురి కావటంతో శ్రీ ప్రకాశంగారి కుటుంబం రాజమండ్రికి తరలి పోవలసి వచ్చింది. అక్కడ వారి విద్యాభ్యాసం శ్రీ ఇమ్మానేని నరసింహారావుగారి మార్గదర్శకత్వంలో పూర్తి అయింది. విద్యార్థిగా వున్నప్పటి నుంచి శ్రీ ప్రకాశంపంతులు నాటకాలలో వేషాలు వేస్తూ వుండేవారు. ఎన్నోరకాల ఒడుదుడుకులతో బహుళ వ్యాసంగాలమధ్య వారు మొదటి గ్రేడు ప్లీడరు పట్టాపొంది ప్రాక్టీసు ప్రారంభించారు. న్యాయవాద వృత్తిలో ఆయన ప్రతిభ మూడుపూవులు, ఆరుకాయలుగా వికాసాన్ని పొందినది.

ఒకసారి ఏలూరు కోర్టులో ఏదో కేసు సందర్భంలో విచారణకు వెళ్ళిన శ్రీ ప్రకాశంగారిని గురించి యితర న్యాయవాదులు అల్పంగా ప్రసంగించారన్న వార్తను విని శ్రీ ప్రకాశం బారిస్టరు కావటానికి ఇంగ్లండు వెళ్ళివచ్చారు. బారిస్టరు అయిన తర్వాత ఆయన తన ప్రాక్టీసును మద్రాసుకు తరలించారు. ఆయన దేశభక్తి ప్రపూరితమైన హృదయం ఆయనను జాతీయ కార్యక్రమాల వైపు ఆకర్షించింది. ఆయన కాంగ్రెసులో ముమ్మరంగా ఆ కార్యక్రమాలలో పాల్గొనటమేగాక రాష్ట్రం అంతటా పర్యటించి ఉద్బోధించారు. ప్రజల భావాలను వెల్లడించి తగిన ప్రచారం సాగించాలన్న ఆశయంతో శ్రీ పంతులు గారు స్వరాజ్య అనే ఆంగ్ల దినపత్రికను స్థాపించి ఎన్నో ఏండ్లు నిర్వహించారు. సైమన్ కమీషన్ బహిష్కరణ సందర్భంగా ఆయన ప్రదర్శించిన ధైర్య సాహసాలకు విస్మితులైన దేశ ప్రజలు ఆయనకు ఆంధ్రకేసరి అన్న బిరుదాన్ని యిచ్చి గౌరవించారు.

1930, 33 సంవత్సరాలలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో శ్రీ ప్రకాశం రాష్ట్రం మూలమూలలా పర్యటించి ప్రజలకు ప్రబోధించారు. ఆయన ఆదేశాన్ని శిరసావహించుకొని వేలాది సంఖ్యలో ఆంధ్రులు, ఉప్పు సత్యాగ్రహములోను, శాసనోల్లంఘనంలోను పాల్గొని కారాగారాలకు వెళ్ళారు.

శ్రీ ప్రకాశం స్వరాజ్య పార్టీని బలపరచి శ్రీ సి. ఆర్. దాస్ నాయకత్వంలో శాసనసభలలో కాంగ్రెసు ప్రవేశాన్ని సమర్థించారు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియాయాక్టు 1935 క్రింద 1937లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో శ్రీ ప్రకాశంగారి చైతన్య పూరిత ప్రచారంవల్ల కాంగ్రెసు అఖండ విజయాన్ని సాధించి బొబ్బిలి రాజాగారి జస్టిస్‌పార్టీని, పిఠాపురం రాజాగారి పీపుల్సు పార్టీని చిత్తుగా ఓడించింది. శ్రీ ప్రకాశం మద్రాసులోని ఒక నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు అసెంబ్లీకి ఎన్నుకోబడ్డారు. ముఖ్య మంత్రి కావడానికి అవసరమైన లక్షణాలు కనపడుతున్నా గాంధీ మహాత్ముని ఉదేశాన్ని గౌరవించి శ్రీ ప్రకాశంగారే శ్రీ రాజగోపాలాచారిని నాయకుడుగా ఎన్నిక కావటానికి దోహదం చేశారు.

శ్రీ రాజాజీ మంత్రిమండలిలో రెవిన్యూ మంత్రిగా శ్రీ ప్రకాశం జమీందారీల రద్దుకు బిల్లును ప్రవేశపెట్టి శాసనంచేశారు.

దాదాపు పదేళ్ళపాటు ఆయన కారాగారంలోనే గడిపారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత దేశం స్వాతంత్ర్యం పొందిన దరిమిలా శ్రీ ప్రకాశం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ముఖ్యమంత్రి

అయ్యారు. 1953లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర జిల్లాలను విడదీసి ఆంధ్ర ఏర్పాటు చేయబడినపుడు శ్రీ ప్రకాశం పంతులుగారు తొలి ముఖ్య మంత్రిగా యెన్నుకోబడ్డారు.

దేశమే ప్రాణంగా, దేశసేవయే ఊపిరిగా జీవితాన్ని ధారపోసిన శ్రీ ప్రకాశంగారు ఆశ్రితుల కుట్రలకు గురియై ఎన్నోయిక్కట్టులను ఎదుర్కోవలసి వచ్చింది. అయినా ఎవరిపట్ల శత్రుభావం అనేది లేకుండా ఉత్తమంగా, సగర్వంగా ఆయనజీవితాన్ని దేశానికిఅంకితంచేశారు.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

ప్రకాశం పంతులుగారి తర్వాత 1955లో ఆంధ్రరాష్ట్రానికి ద్వితీయ ముఖ్యమంత్రిగా డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఎన్నికయ్యారు.

శ్రీ గోపాలరెడ్డి 1907 ఆగస్టు 5వ తేదీన నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో సంపన్న రెడ్డికుటుంబంలో జన్మించారు.

శ్రీ రెడ్డి కలకత్తాలోని శాంతినికేతనంలోచేరి విశ్వకవి రవీంద్రనాథఠాకూర్ సన్నిధిలో చదువుకొన్నారు. కళాపోషకుడైన శ్రీరెడ్డి అక్కడ ఆంధ్ర, ఆంగ్ల భాషలలోను బెంగాలీ హిందీ, గుజరాతీ, ఉర్దూ తమిళం, కన్నడ మొదలైన భాషలలో అసాధారణ పరిజ్ఞానాన్ని సంపాదించారు. ఆయన మంచి కవి. సభారంజకంగా ఉపన్యసించగల వక్త.

డాక్టర్ రెడ్డి 1937లో ముప్పదియేండ్ల చిరుత ప్రాయంలో శ్రీ రాజాజీ నాయకత్వంలో శ్రీ ప్రకాశపంతులు, శ్రీ వి. వి. గిరిగార్లతోపాటు అవిభక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రి అయ్యారు. అప్పట్లో అన్ని రాష్ట్రములలోను మంత్రులైన కాంగ్రెసువాదులలో శ్రీ రెడ్డిగారే చిన్నవారు. రెండేండ్లు స్థానిక స్వపరిపాలన శాఖను నిర్వహించారు.

1947లో ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో శ్రీప్రకాశం పంతులుగారి మంత్రివర్గం పడిపోయిన తర్వాత శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్, శ్రీపూసపాటి కుమారస్వామి రాజాగార్లు మంత్రి మండలులను ఏర్పాటు చేసినపుడు శ్రీ రెడ్డిగారు సభా నాయకుడుగా, ఆర్థిక శాఖామాత్యులుగా పనిచేశారు.

1955లో ఆంధ్రరాష్ట్ర శాసన సభకి జరిగిన మధ్యంతర ఎన్నికలలో శ్రీ రెడ్డిగారు నెల్లూరుజిల్లా నుండి శాసనసభకి ఎన్నికైనారు. ఆ సంవత్సరమే వారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైనారు. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిఅయ్యారు.

1956 నవంబరు 1వతేదీన ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు శ్రీ సంజీవరెడ్డి మంత్రిమండలిలో సభ్యులై డాక్టర్ కొంతకాలముపాటు ఆర్థిక, దేశ వ్యవహారాల శాఖలను నిర్వహించారు. 1957లో కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖలో స్టేటు మంత్రిగా నియుక్తులయ్యారు.

1962లో జరిగిన లోకసభ ఎన్నికలలో కావలి నియోజకవర్గం నుంచి ఎన్నికై పండిత నెహ్రూ మంత్రివర్గంలో రేడియో సమాచార శాఖామాత్యులయ్యారు. కొంతకాలం లోక్‌సభలో కాంగ్రెసుపార్టీ ఉపనాయకుడుగా వున్నారు.

1967 నుంచి 1972 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి గవర్నరుగా వున్నారు.

శ్రీ రెడ్డిగారికి ఆంధ్రవిశ్వవిద్యాలయంతో అతిసన్నిహితమైన సంబంధం వుంది. సెనేట్, సిండికేట్లలో సభ్యులుగా కొంతకాలం ప్రోఛాన్సలర్‌గాను వున్నారు. విశ్వవిద్యాలయం ఆయనను గౌరవంగా డాక్టరేట్ పట్టమిచ్చి సత్కరించింది.

1969లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ స్థాపించిన నాటినుంచి ఆయన ఆసంస్థకు అగ్రాసనాధిపతిగా వుంటున్నారు.

విశ్వకవి రవీంద్రుడు బెంగాలీలో రచించిన ఊర్వశి, కాళిదాసు మున్నగు కావ్యాలను డాక్టర్ రెడ్డిగారు ఆంధ్రీకరించారు. ఇవిగాక రవీంద్రుడు రచించిన ఎన్నో బెంగాలీనాటికలను తెనిగించారు.



చదువండి
చదివించండి
చదివి ఆనందించండి

ఆంధ్రనాగారా

శ్రీ నీలం సంజీవరెడ్డి

ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అనంతపురం జిల్లాలోని ఇల్లూరు అనే గ్రామంలో 1913 మే 19వ తేదీన జన్మించారు. అనంతపురంలోని ఎన్మిల్ పాఠశాలలోను, ప్రభుత్వ కళాశాలలోను విద్యాభ్యాసం చేశారు. కళాశాలలో చదువుతుండగానే సత్యాగ్రహోద్యమంలో చేరి చదువుమాని వేశారు.

1938లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగా ఎన్నుకోబడి 1940లో సత్యాగ్రహం చేసి జైలుకు వెళ్ళేవరకు ఆ పదవిని నిర్వహించారు. 1947లో మద్రాసు శాసనసభకు సభ్యులుగా ఎన్నుకోబడినారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రప్రభుత్వంలో మంత్రిగా నియుక్తులై కొంతకాలం మద్యనిషేధ శాఖామాత్యులుగా పనిచేశారు. 1951లో మంత్రిపదవికి రాజీనామా ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. 1952లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

1953 అక్టోబరు 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు శ్రీ ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా శ్రీ రెడ్డి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెసుపార్టీని వదలిపెట్టి వెళ్ళిన శ్రీ ప్రకాశంపంతులుగారు తిరిగి కాంగ్రెసులో చేరి ముఖ్యమంత్రి కావడానికి శ్రీ సంజీవరెడ్డి ఎంతో కృషిచేశారు. 1955లో ఏర్పడిన శ్రీ గోపాలరెడ్డిగారి మంత్రివర్గంలో సైతం శ్రీ సంజీవరెడ్డి ఉప ముఖ్యమంత్రిగా వున్నారు.

1956 నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ పేరుతో విశాలాంధ్ర రాష్ట్రం నిర్మాణం అయినపుడు శ్రీ సంజీవరెడ్డి తొలిముఖ్యమంత్రిగా యెన్నుకోబడ్డారు.

1960 జనవరి 14వ తేదీన బెంగుళూరులో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలో శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షులయ్యారు.

1962లో తిరిగి రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించి మళ్ళీ ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రిఅయ్యారు. కాని 1964లో ముఖ్యమంత్రిపదవికి రాజీనామా యిచ్చి శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుడుగా కొనసాగారు.

శ్రీసంజీవరెడ్డి లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీల ప్రభుత్వాలలో కేంద్రంలో క్యాబినేట్ మంత్రిగా వున్నారు.

1967లో లోక్‌సభకు ఎన్నికై లోక్‌సభ స్పీకరుగా ఎన్నుకోబడ్డారు.

1969-70 సంవత్సరాలలో రాష్ట్రపతి పదవికి శ్రీ వి.వి. గిరితో పోటీచేసి ఓడిపోయారు.

1977లో జనతాపార్టీ సభ్యుడుగా నంద్యాల నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అప్పుడు జరిగిన సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికైన ఏకైక కాంగ్రెస్ యేతర సభ్యులు శ్రీ రెడ్డిగారే. 1977 మార్చిలో శ్రీ రెడ్డి తిరిగి లోక్‌సభస్పీకరుగా ఎన్నుకోబడ్డారు. అదే సంవత్సరం జూలై మాసంలో అన్ని పార్టీల సహకారంతో పోటీలేకుండా రాష్ట్రపతి అయ్యారు.

శ్రీ దామోదరం సంజీవయ్య

శ్రీ దామోదరం సంజీవయ్య 1921లో కర్నూలు జిల్లాలో జన్మించారు. అనంతపురంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాసం చేశారు.

1952కి పూర్వం కొంతకాలం పాటు ప్రభుత్వ ఉద్యోగంచేసి ఆయేదు రాజీనామా చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కొత్త భారత రాజ్యాంగం ప్రకారం 1952లో జరిగిన మొదటిఎన్నికలలో పోటీచేసి ఉమ్మడిమద్రాసు శాసనసభకు ఎన్నుకోబడి 27 సంవత్సరాల చిరుత ప్రాయంలో రాజాజీ మంత్రివర్గంలో మంత్రి అయ్యారు.

1953 అక్టోబరునెలలో ఆంధ్రరాష్ట్రం యేర్పడినపుడు ప్రకాశంగారి మంత్రివర్గంలోను 1955లో శ్రీ గోపాలరెడ్డి మంత్రివర్గంలోను ఆయన మంత్రిపదవిని

నిర్వహించారు. 1956 నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో సభ్యులుగా వున్నారు. 1960లో శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించినపుడు శ్రీ సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. 1962మార్చిలో శ్రీ సంజీవరెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించేవరకు శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రిగా వున్నారు. 1962లో కాంగ్రెస్ అధ్యక్షులై 1964వరకు ఆ పదవిలో కొనసాగారు.

1966లో శ్రీమతి గాంధీ మంత్రివర్గంలో సభ్యులు.

కాంగ్రెసు అధ్యక్షులుగా వుంటూ 1975లో యాభయి యేళ్ళు నిండక ముందే స్వర్గస్థులయ్యారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గుంటూరు జిల్లా తూకాడు గ్రామంలో 1908 జూలై నెలలో జన్మించారు.

నరసరావుపేట, గుంటూరు, బందరు, మద్రాసు, తిరువనంతపురములలో విద్యాభ్యాసంచేసి బి. ఏ., బియల్. పట్టాలను పొంది మద్రాసులో అప్పట్లో ప్రఖ్యాత న్యాయవాది కి. శే. చింతగుంట రాఘవరావుగారివద్ద జూనియర్‌గా ప్రాక్టీసు ప్రారంభించారు. పిదప నరసరావుపేటలో న్యాయవాద వృత్తి నిర్వహించి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్నారు.

1935లో శ్రీ ప్రకాశం పంతులుగారి ఆశీర్వచనంతో కొత్తగా యేర్పడిన ఒంగోలు జిల్లాబోర్డుకు 27 యేళ్ళ వయసులో అధ్యక్షులయ్యారు. 1941 వ్యక్తి సత్యాగ్రహంలోను, 1942 క్విట్ ఇండియా ఉద్యమంలోను సత్యాగ్రహం జరిపి జైలుకు వెళ్ళారు.

1946లో మద్రాసు శాసనసభకు ఎన్నికయ్యారు. 1955లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదే సంవత్సరం జరిగిన మధ్యంతర ఎన్నికలలో ఫిరంగిపురం నియోజకవర్గంనుంచి ఆంధ్రరాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు.

1956 నవంబరు 1వ తేదీన ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలిలో స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులయ్యారు. 1959లో ఆర్థిక శాఖామాత్యులయ్యారు. 1960లో శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలోను, 1964 ఫిబ్రవరి 29 నుండి 1971 సెప్టెంబరు 25 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. 1972 జూలైలో ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశారు.

1974 జనవరి నుంచి ఆ యేడు అక్టోబరు వరకు కేంద్రంలో రవాణాశాఖ మంత్రి, 1974 అక్టోబరునుండి 1977 మార్చి 23వరకు దేశవ్యవహారాల మంత్రి తరువాత కాంగ్రెసు అధ్యక్షులయ్యారు.

1980 జనవరిలో లోక్‌సభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో నరసరావుపేట నియోజకవర్గం నుండి లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు.



శ్రీ పి. వి. నరసింహారావు

శ్రీ పి వి నరసింహారావు 1921లో కరీంనగర్ జిల్లాలో జన్మించారు. 1939లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బి యస్ సి పట్టాన్ని, నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి యల్. యల్. బి. పట్టాన్ని పొందారు. కొంతకాలం నాటి కి. శే. బూర్గుల రామకృష్ణారావుగారి వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేశారు.

శ్రీ పి వి విద్యావేత్త, మంచిపండితుడు, గొప్ప రచయిత. పత్రికా నిర్వహణ గావించి నైజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రచారం చేశారు. కొంతకాలం హైద్రాబాదుస్టేటు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

1956లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి ఉపాధ్యక్షులయ్యారు. 1957 నుండి 1977వరకు మంథని నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికవుతూ వచ్చారు. అఖిలభారత ఖాదీబోర్డులోను, ఉస్మానియా విశ్వవిద్యాలయం సిండికేటు మెంబరుగాను పనిచేశారు.

1962 మార్చి 12నుండి 1967 మార్చి వరకు ఆంధ్రప్రదేశ్ న్యాయ శాఖ మంత్రిగా. 1967 మార్చి నుంచి 1968 జూలై 26వరకు ఆరోగ్యమంత్రి. 1971 సెప్టెంబరు 25వరకు విద్యామంత్రి. 1971 సెప్టెంబరు 25 నుంచి 1973 జనవరి 18 వరకు ముఖ్యమంత్రిగాపనిచేశారు. 1977 మార్చి నుంచి లోక్‌సభ సభ్యులు. 1980లో కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ హోదామంత్రిగా నియమించబడి విదేశ వ్యవహారాల శాఖను నిర్వహిస్తున్నారు.

ఆయన విశ్వనాథ సత్యనారాయణ రచించిన వేయిపడగలు అను నవలను "సహస్రఫణ్" అనుపేర హిందీలోకి అనువదించారు.

శ్రీ జలగం వెంగళరావు

శ్రీ జలగం వెంగళరావు 1921లో జన్మించారు. కోస్తాజిల్లాలో జన్మించిన శ్రీ రావు ఖమ్మం జిల్లాలో స్థిరపడ్డారు.

1948లో మధిర తాలూకా కాంగ్రెసు కార్యదర్శిగా పనిచేశారు తదుపరి ఖమ్మం జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు పదవిని నిర్వహించారు.

1959లో ఖమ్మం జిల్లా పరిషత్తుకు మొదటి చైర్మన్ అయ్యారు. 1962లో ఆంధ్రప్రదేశ్ శాసన సభలో సభ్యులుగా ఎన్నికయ్యారు.

1962 నుంచి 68వరకు రాష్ట్ర పంచాయతీ రాజ్య చాంబరుకు అధ్యక్షులు. పంచాయతీపాలనను పటిష్ఠం చేయటానికి నియమించబడిన సంఘానికి శ్రీ రావు అధ్యక్షులు.

1970 జూలైలో శ్రీ బ్రహ్మానంద రెడ్డి మంత్రిమండలిలో మంత్రిగా నియమించబడి హోం, రాష్ట్రవ్యవహారాల శాఖను నిర్వహించారు. 1971లో శ్రీ పి వి మంత్రివర్గంలో సభ్యులై పరిశ్రమలశాఖను చేపట్టారు. 1973 డిసెంబరు 10వ తేదీన ఆంధ్రప్రదేశ్‌కి ఆరవ ముఖ్యమంత్రిగా పదవిని స్వీకరించారు.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి

స్వతంత్రభారత దేశంలో ముఖ్యమంత్రి పదవిని నిర్వహించిన వైద్యులు యిద్దరే. వారిలో డాక్టర్ బి. సి. రాయ్ పశ్చిమబెంగాలుకు ముఖ్యమంత్రిగా రెండవారు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని నిర్వహించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 1919 జనవరి 13వ తేదీన హైదరాబాదు జిల్లా వికారాబాద్ తాలూకా శిరిపురం గ్రామంలో జన్మించారు.

ఉస్మానియా వైద్యకళాశాలలో చదువుకొని 1941లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి యం.బి.బి.యస్ పట్టా పొందారు. కొంతకాలం వైద్యవృత్తి చేశారు 1935లో ఉద్యమ ప్రచారం సాగించారు. 1941లో హైదరాబాదులో ఆంధ్రవిద్యార్థి మహాసభను ప్రారంభించారు జైలుకు వెళ్ళారు.

స్టేటు కాంగ్రెసు నిర్మాణానికి మొదటి మెట్టు అనదగిన ఆంధ్ర మహాసభకు 1941లో కార్యదర్శి, 1946లో హైదరాబాదు స్టేటు కాంగ్రెసు కమిటీకి కార్యదర్శిగా ఎన్నికయ్యారు

1950లో డాక్టర్ చెన్నారెడ్డి తాత్కాలిక పార్లమెంటులో సభ్యులు. కాంగ్రెసు పార్టీ విప్‌లలో ఒకరుగా వున్నారు.

1952-56 సంవత్సరాలలో డాక్టర్ రెడ్డి హైదరాబాదు ప్రభుత్వం ఆహార శాఖామాత్యులుగా పనిచేశారు.

1955లో రోమ్ నగరంలో ప్రపంచ ఆహార వ్యవసాయ మహాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయదారుల ప్రపంచ మహాసభలకు డాక్టర్ చెన్నారెడ్డి భారత ప్రతినిధి వర్గం నాయకులుగా హాజరయ్యారు. 1955లో ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ సమావేశాలకు భారత ప్రతినిధివర్గ నాయకులుగా రోమునగరం వెళ్ళారు.

1962లో డాక్టర్ రెడ్డికి శాసనసభలో స్థానం లభించి ఆ తర్వాత మంత్రిమండలిలో సభ్యులైనారు. 1962 నుంచి శ్రీ నీలం

సంజీవరెడ్డి రెండవ దఫా రాష్ట్ర ముఖ్యమంత్రియై ఏర్పరచిన మంత్రి మండలిలో డాక్టర్ రెడ్డి సభ్యులై ప్రణాళికలు, పంచాయతీ రాజ్ శాఖలను చేపట్టారు. 1964 నుండి 1967 వరకు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రిమండలిలో సభ్యులై ఆర్థికశాఖను, పరిశ్రమలశాఖను నిర్వహించారు.

1967లో తాండూరు నియోజక వర్గం నుండి డాక్టర్ రెడ్డి శాసనసభకు ఎన్నికై కొంతకాలంపాటు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగారు. తరువాత కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధీ మంత్రివర్గంలోచేరి ఉక్కు, గనుల శాఖమాత్యులయ్యారు. శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చి రాజ్యసభసభ్యులయ్యారు.

1971లో పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో తెలంగాణా నుండి ఎన్నిక కావలసిన 14సీట్లలో 11మంది డాక్టర్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాసమితి సభ్యులుగా ఎన్నిక అయ్యారు.

1974 అక్టోబరు నుండి 1977 సెప్టెంబరు వరకు డాక్టర్ చెన్నారెడ్డి ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా వున్నారు.

డాక్టర్ రెడ్డి గొప్ప కళాభిమాని. పండిత పక్షపాతి, ఆటపాటల్లో మేటి. అనేక విద్యాసాంస్కృతిక క్రీడాకళాసంస్థలతో డాక్టర్ రెడ్డిగారికి సంబంధం వుంది.

డాక్టర్ రెడ్డి 1977 సెప్టెంబరులో గవర్నరు పదవికి రాజీనామా యిచ్చి, 1978లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపొంది మంత్రివర్గాన్ని స్థాపించారు. 1980 అక్టోబరు దాకా ముఖ్యమంత్రిగా కొనసాగి రాజీనామా యిచ్చారు.

డాక్టర్ రెడ్డి రోమ్, స్విడ్జర్లాండు, ఫ్రాన్స్, బెల్జియం, ఇంగ్లండు పాకిస్తాన్, పశ్చిమజర్మని ఈజిప్టు, జెకోస్లోవేకియా, యుగోస్లేవియా, హంగరి రుమేనియా, రష్యా యిత్యాది విదేశాలలో విస్తృతంగా పర్యటనలు జరిపారు.

శ్రీ టి. అంజయ్య

ఆంధ్రప్రదేశ్ ఏడవ ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి అంజయ్య 1919లో మెదక్ జిల్లాలోని భానూరులో జన్మించారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనటానికి విద్యాభ్యాసం వదులుకొన్నారు. శ్రీ అంజయ్య హైదరాబాదులో ప్రముఖ కాంగ్రెసు నాయకులు. 1943లో కార్మిక రంగంలో అడుగుపెట్టి సనత్ నగరులో కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు. అప్పటి హైదరాబాదు రాష్ట్రంలో కార్మికోద్యమ నిర్మాతలలో శ్రీ అంజయ్య అగ్రగణ్యులు. ఆల్విన్ ఫ్యాక్టరీలో ఆరణాల జవారీకూలిగా చేరిన శ్రీ అంజయ్య కేంద్రకార్మిక మంత్రి స్థాయివరకు చేరుకొన్నారు. ఆ తరువాత రాష్ట్ర ఐ. యన్. టి. యు. సి అధ్యక్షులుగా 1952నుండి 1958వరకు ఏడు సంవత్సరాలపాటు [illegible] కొనసాగారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక సంఘం ఉపాధ్యక్షులుగాను, తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగాను పనిచేశారు. 1956లో యునెస్కో పథకం క్రింద [illegible] పర్యటించారు. 1958లో [illegible] పర్యటించారు.

శ్రీ అంజయ్య 1957 నుండి 1978 వరకు [illegible]. 1957లో [illegible] జిల్లాలోని [illegible] నియోజకవర్గం నుండి [illegible] శాసనసభకు [illegible]. 1962లో [illegible] నుండి [illegible] ఎన్నికయ్యారు.

1971లో శ్రీ [illegible] మంత్రి మండలిలో [illegible] శాఖలను నిర్వహించారు. 1973 జనవరి 18న రాష్ట్రపతి పాలన విధించేంత వరకు మంత్రిపదవిలో వున్నారు.

1974 సెప్టెంబరులో శ్రీ వెంగళరావు మంత్రివర్గంలో కార్మిక శాఖామాత్యులయ్యారు. కార్మిక మంత్రిగా రాష్ట్రంలో పారిశ్రామిక శాంతిని పరిరక్షించడానికి విశేషమైన కృషి చేశారు. 1977లో శ్రీ వెంగళరావు రాజీనామా చేసేవరకు మంత్రిగా వున్నారు.

శ్రీ అంజయ్య 1978 ఏప్రిల్‌లో రాజ్యసభకు ఎన్నికోబడ్డారు. 1980 జూన్ 8వ శ్రీమతి గాంధీ మంత్రిమండలిలో స్టేటు మంత్రియై కార్మిక శాఖను స్వతంత్రంగా నిర్వహించారు. ఆయన మంత్రిగా చేరేనాటికి బొంబాయి, మహా

రాష్ట్ర ఉత్తర ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలోని పారిశ్రామిక రంగాలలో అశాంతి వ్యాపించివుంది. అయితే శ్రీ అంజయ్య అక్కడి సమస్యలను పరిష్కరించి పారిశ్రామిక శాంతిని పునరుద్ధరించారు.

1980 అక్టోబరు 11వ తేదిన ఆంధ్రప్రదేశ్ 7వ ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించారు.

శ్రీ భవనం వెంకట్రామరెడ్డి

శ్రీ భవనం వెంకట్రామరెడ్డిగారు గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లితాలూకా ముప్పాళ్ళ గ్రామంలో 1931 జూలై 18వతేదిన జన్మించారు. తండ్రి శ్రీ బి. చంద్రమౌళిరెడ్డి, తల్లి శ్రీమతి శంకర్వమ్మ. గుంటూరు జిల్లాలో పట్టభద్రులై ఆయన నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో యం. ఏ. పట్టాన్ని, న్యాయశాస్త్రంలో డిగ్రీని పొందారు. జాతీయ ప్రేమాభిమానాలు గల శ్రీ రెడ్డి విద్యార్థిదశనుండియే స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొనసాగారు. ఆయన పదునైదవ [illegible] లలో ప్రవేశించి విద్యార్థి సంస్థలలో అనేక పదవులను నిర్వహించారు. 1948–50 సంవత్సరాల మధ్య రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు మహాసంస్థను నెలకొల్పి మహాసభను నిర్వహించారు. విద్యార్థి యువజన ఆందోళనలలో నాయకత్వం వహించినందున ఆయన మూడుసార్లు అరెస్టు చేయబడ్డారు. ఆయన చాలాకాలం గుంటూరు జిల్లా కాంగ్రెసు కమిటీలో క్రియాశీల సభ్యుడుగా వున్నారు. కొంతకాలంపాటు శ్రీ రెడ్డి గుంటూరులోని న్యాయశాస్త్ర కళాశాలలో ఉపన్యాసకుడుగా పనిచేశారు. కులవివక్షత నిర్మూలించబడాలని, కులాల మధ్య వివాహ సంబంధాలు యేర్పడాలని ఆయన గట్టిగా అభిప్రాయపడిరి. ఆయన రెడ్డి కులంలో జన్మించినా శ్రీమతి జయప్రద అనే విశ్వకులానికి చెందిన మహిళను వివాహమాడారు. 1972లో ఆయన గుంటూరు, ఒంగోలు పట్టణాలలో భూ సంస్కరణ మహాసభలను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. చిన్న వయస్సు నుండి శ్రీ వెంకట్రామరెడ్డి కాంగ్రెసు రైతు ఉద్యమాలలో పాల్గొన్నారు.

ఆయన శ్రీమతి గాంధిని చిత్తశుద్ధితో బలపరిచారు. 1969లో బొంబాయిలోను 1978 జనవరిలో ఢిల్లీలోను జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశాలలో పాల్గొని ఆయన శ్రీమతి ఇందిరా గాంధిని సమర్థించారు. ఆయన శ్రీమతి ఇందిరా కాంగ్రెసు రాష్ట్రకమిటీకి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. శాసనమండలి సభ్యుడుగా ఎన్నుకోబడి ఆయన 1978 మార్చి రాష్ట్రమంత్రి మండలిలో క్యాబినెట్ హోదామంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. [illegible] సాంస్కృతిక శాఖామాత్యులుగా రాష్ట్రంలో ఎన్నో విద్యాసంస్కరణలను ప్రవేశపెట్టి అటు ఉపాధ్యాయులు, యువవిద్యార్థులు, సాధారణ ప్రజల మన్ననలకు పాత్రులయ్యారు ఆయన శ్రీ టి అంజయ్య ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రవాణా శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. శ్రీ అంజయ్య ముఖ్యమంత్రి పదవి నుండి వైదొలగినప్పుడు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు.



శ్రీ కె. విజయభాస్కరరెడ్డి

శ్రీ కె విజయ భాస్కరరెడ్డి 1929లో కర్నూలు జిల్లాలోని లద్దగిరి గ్రామంలో జన్మించారు. ఆయన కర్నూలులోని మునిసిపల్ హైస్కూలులోను, కోల్స్ మెమోరియల్ హైస్కూలులోను సెకండరీ విద్యాభ్యాసం చేశారు. తరువాత చిత్తూరు జిల్లాలోని మదనపల్లి బిసెంటు థియసాఫికల్ కళాశాలలో చదివి పట్టభద్రులై 1945–47 సంవత్సరాలలో మద్రాసు న్యాయశాస్త్ర కళాశాలలో అధ్యయనం చేసి లా డిగ్రీపొందారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేసిన శ్రీ కె ఉమా మహేశ్వరంగారి ఛాంబర్‌లో లాయరుగా ప్రాక్టీసుచేశారు. శ్రీ రెడ్డి రాజకీయ జీవితం [illegible]

లోనే ఆరంభమయింది. విద్యార్థిగా మదనపల్లిలో వున్నపుడె ఆయన భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఆంధ్ర ఉమ్మడి మద్రాసు రాష్ట్ర భాగంలో ఉన్నరోజులలో ఆయన మద్రాసు స్టూడెంట్సు కాంగ్రెసును నెలకొల్పి చురుకుగా విద్యార్థి ఉద్యమాలలో పనిచేశారు. 1940-43 సంవత్సరాలలో ఆయన చిత్తూరు స్టూడెంట్సు కాంగ్రెసు అధ్యక్షులుగా పనిచేశారు. దేశస్వాతంత్ర్యం కోసం 1941లో మదనపల్లిలో విద్యార్థి ఆందోళనను కొనసాగించి పోలీసుల జులుముకు గురి అయ్యారు.

పోలీసులు జరిపిన లాఠీచార్జీ సందర్భంలో ఆయన మూడు పర్యాయాలు తీవ్రంగా గాయపడ్డారు.

శ్రీమతి కస్తూరీ బాయి మరణించిన సందర్భంలో మదనపల్లిలో యేర్పాటు చేసిన సమావేశం సమయంలోను శ్రీ మహాదేవదేశాయి మరణించినందుకు యేర్పాటు చేసిన సమావేశం సందర్భంలోను, మహాత్మాగాంధీ నిరశన వ్రతం జరుపుతున్నపుడు ఆయన స్థితిదిగజారిపోయినపుడు నిరశన తెలియచేయుటకై 1943 ఫిబ్రవరి 23వతేదిన ఆందోళన జరిపినపుడు పోలీసులు లాఠీచార్జీ చేశారు. మూడవ పర్యాయము జరిగిన లాఠీచార్జిలో ఆయన అత్యంత తీవ్రంగా గాయపడి ఎన్నోనెలలు ఆసుపత్రిలో చికిత్సపొంది తిరిగి కోలుకోగలిగారు.

1953లో ఆయన మద్రాసు నుంచి కర్నూలుకు వచ్చారు. 1955లో ఆంధ్రలో కాంగ్రెసు ప్రభుత్వం [illegible] కాంగ్రెసు [illegible] ఫిరాయింపు చేసినందువల్ల [illegible]

తీర్మానానికి అనుకూలంగా ఓటుచేసిన వారిలో అప్పట్లో ప్రసిద్ధపార్టీ నాయకుడైన శ్రీ యన్ శంకరరెడ్డి ఒకరు. 1955లో శ్రీ శంకరరెడ్డికి పోటీగా కాంగ్రెసు శ్రీ విజయ భాస్కరరెడ్డిని ఎంపికచేసింది. ఆ నియోజకవర్గంలోని రిజర్వుడు సీటుకి శ్రీ దామోదరం సంజీవయ్య అభ్యర్థి. వీరిద్దరు ప్రతిష్ఠాకరమైన ఆ ఎన్నికలో పెద్ద మెజారిటీతో విజయం పొందారు.

1955 శ్రీ రెడ్డి కాంగ్రెసు లెజిస్లేటివ్ పార్టీ కార్యదర్శిగా ఎన్నికై 1962 వరకు ఆ పదవిలో కొనసాగారు.

1962-64 సంవత్సరాలలో శ్రీ విజయ భాస్కరరెడ్డి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

ఏడేళ్ళపాటు ఆంధ్ర శాసనసభ పబ్లిక్ అకౌంట్సు కమిటిలో పనిచేసి 1959లో చైర్మన్‌గా పనిచేశారు. ఆయన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఎన్నో కమిటీలలో సభ్యులుగా పనిచేశారు.

1959లో ఆయన కర్నూలు జిల్లా పరిషత్తు చైర్మన్‌గా మొదటిసారి ఎన్నికై 1964లో మరల ఎన్నికైనారు.

1960-1967 సంవత్సరాలలో జిల్లా పరిషత్తు స్టేటు ఛాంబరు చైర్మన్‌గా వున్నారు.

1962 నుండి 1967 వరకు ఆయన ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ చైర్మన్‌గా ఉండి ఎన్నో నూతన పథకాలను సంస్కరణలను ప్రవేశ పెట్టారు.

1967లో ఆయన శ్రీ. కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో సభ్యుడుగా చేరి కో ఆపరేటివ్స్, భారీ నీటిపారుదల, ఏజన్సీల నివాసము, ఆర్థికశాఖ మొ॥ ఎన్నో మంత్రిత్వ శాఖలను సమర్థతతో నిర్వహించారు. ఏశాఖను నిర్వహిస్తున్నా ఆయన పరిపాలనా సామర్థ్యము పలువురి మన్ననలను పొందగలిగింది. సామర్థ్యము కల నాయకుడుగా సమర్థుడుగా ఆయన సేవలు పేరెన్నికగాంచినవి.

1954లో ఆయన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడుగా ఎన్నికై ఈనాటి వరకు కొనసాగుతున్నారు.

ఆయనను అఖిలభారత కాంగ్రెస్ సంఘము ఎన్నో రాష్ట్రకాంగ్రెస్ ఎడ్‌హాక్ కమిటీలకు నామినేట్ చేసింది.

ఆయన 1968 నుంచి 70 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడల కమిటికి చైర్మన్‌గా పనిచేశారు. ఆయన క్రీడాకారుడయినందువల్ల రాష్ట్రంలో క్రీడల వ్యాప్తికి వికాసమునకు ఎంతో ఆసక్తిని శ్రద్ధను ప్రదర్శించారు. విద్యార్థి దశలో ఆయన హాకీ, ఫుట్‌బాల్ ఆటలలో తమచదువుచున్న స్కూలుకు, కళాశాలకు ప్రాతినిధ్యం వహించారు. మదనపల్లిలోని బిసెంట్ థియోసాఫికల్ కళాశాల హాకీ, ఫుట్‌బాల్ టీములకు కెప్టెన్‌గా వ్యవహరించారు.

1977లోను 1980లోను రెండులక్షల ఓట్ల మెజారిటీతో శ్రీ రెడ్డి లోక్‌సభ సభ్యుడుగా ఎన్నికయారు. 1977 నుంచి 1982 వరకు ఆయన ఎస్టిమేట్స్‌కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

ఆయన 1982 సెప్టెంబర్ 18వతేదిన ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని ఇంకాం శాసనసభ పార్టీనాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ ఎన్. టి. రామారావు

క్రొత్త పార్టీని నెలకొల్పి తొమ్మిది నెలలైనా నిండకనే ఎన్నికలలో పోటీచేసి అధికారపక్షమైన ఇందిరా కాంగ్రెస్‌పార్టీని గద్దెనుండి దింపిన తెలుగుదేశం నాయకుడు శ్రీ నందమూరి తారక రామారావు కృష్ణా జిల్లా, పామర్రు తాలూకా, నిమ్మకూరు గ్రామంలో 1923, మే నెల 28వ తేదీన జన్మించారు. కీ॥శే॥ లక్ష్మయ్య చౌదరి, వెంకట రామమ్మ గార్లు శ్రీ రామారావు తల్లిదండ్రులు.

ఆయన విజయవాడలో ఇంటర్మీడియట్ తో ఉత్తీర్ణులై, దరిమిలా

గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో చేరి 1947లో బి. ఏ. పట్టమును పొందారు. విద్యార్థి దశ నుండి రంగస్థల నటనపట్ల విశేష ఆసక్తి కలిగియుండి, చారిత్రక, సాంఘిక నాటకములలో స్త్రీ పాత్రలను, పురుష పాత్రలను కూడా నటించారు. ప్రఖ్యాత చలన చిత్ర దర్శకుడు కీర్తిశేషులు పి. పుల్లయ్యగారి చిత్రములో నాయక పాత్ర వహించ వలసి నదిగా పంపిన ఆహ్వానమును విద్యార్థియనమునకు అంతరాయము కలుగునని తిరస్కరించారు.

బి. ఏ. డిగ్రీ పొందిన తరువాత శ్రీ రామారావు ప్రభుత్వ సర్వీసులో జాయింట్ రిజిస్ట్రార్‌గా చేరి కొలది కాలములోనే అనగా 1948లో చలన చిత్రములలో నటించుటకై ఉద్యోగమును విరమించారు.

శ్రీ రామారావు నటించిన తొలి చిత్రము 1949లో శ్రీ ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వములో 'మనదేశము' అను సినిమాలో నటించారు. ఆయన మూడు వందలు పైగా పౌరాణిక, సాంఘిక, జానపద చిత్రాలలో నటించారు. ఆయన ముఖ్యముగా శ్రీ కృష్ణుడు, శ్రీరాముడు, భీష్ముడు, అర్జునుడు, కర్ణుడు, దుర్యోధనుడు, రావణాసురుడు మొదలైన పౌరాణిక పాత్రలలో అద్భుతముగా నటించి విశేషమైన ఖ్యాతిని సంపాదించారు.

శ్రీ రామారావు చలనచిత్ర నిర్మాణము, ఆరంభించి దర్శకత్వమును నిర్వహించారు. ఆయన నిర్మించిన 20 చిత్రములకు ఆయనే దర్శకత్వము వహించారు. 1976లో ఆయన హైదరాబాద్‌లో రామకృష్ణ స్టూడియోను నెలకొల్పారు.

చలనచిత్ర రంగములో నటించిన రోజులలో శ్రీ రామారావు జాతీయ వ్యవహారములలో ఆసక్తి కలిగి, ప్రాకృతిక వైపరీత్యములకు గురియైన తోటి ప్రజానీకము యొక్క కష్టములను తీర్చుటకు చేయూత నిచ్చారు. 1952లో ఆయన రాయలసీమ కరువు నివారణకై యాభై వేలు వసూలుచేసి రామకృష్ణ మిషన్ ద్వారా ఆ మొత్తమును కరువు బాధితుల కొరకు వెచ్చించారు. అదే సంవత్సరము ఆయన ఒక లక్ష రూపాయలు ముఖ్యమంత్రి కరువు నివారణ నిధికి సమర్పించారు. 1965లో ఆయన ప్రజలనుండి మూడు లక్షల వరకు వసూలుచేసి పోలీసు జవానుల కుటుంబాల సంక్షేమమునకు సమర్పించారు. అదే సంవత్సరమున ఆయన జాతీయ రక్షణ నిధికై పది లక్షలకు పైగా వసూలుచేసి ప్రధానమంత్రి కీర్తిశేషులు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి సమర్పించారు. 1969లో కోస్తా జిల్లాలలోని తుఫాను బాధితుల సహాయార్థం ఆరు లక్షల రూపాయలను వసూలుచేసి ఇచ్చారు. 1977లో కోస్తా జిల్లాలలో సంభవించిన పెనుతుఫాను, ఉప్పెనలవల్ల పీడితులైన ప్రజానీకానికి సహాయ పునరావాస కార్యక్రమాలలో కార్యక్రమాలకై మరియొక ప్రఖ్యాత చలనచిత్ర నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుతో కలసి శ్రీ రామారావు 15 లక్షల రూపాయలకు పైగా వసూలు చేశారు.

శ్రీ రామారావు "పద్మశ్రీ" బిరుదమును "కళాప్రపూర్ణ" గౌరవ పట్టాన్ని పొందారు. ఆయన అభిమానులు "నటరత్న" బిరుదము విచ్చి సత్కరించారు. శ్రీశైల పీఠాధిపతి "విశ్వవిఖ్యాత నటసార్వభౌమ" బిరుదముతో శ్రీరామారావును సన్మానించారు.

శ్రీ రామారావు 1982, మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని నెలకొల్పి దాని మొదట అధ్యక్షులయ్యారు.

1983, జనవరి 5వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో శ్రీ రామారావు తిరుపతి, గుడివాడ నియోజక వర్గముల నుండి అత్యధిక మెజారి

టీతో గెలుపొందుటయేగాక తన పార్టీకి అఖండ విజయాన్ని సమకూర్చారు.

1984 జూన్ నెలలో శ్రీ రామారావు గుండెకు శస్త్రచికిత్స చేయించుకొనే నిమిత్తం అమెరికా వెళ్ళి ఆగస్టు 15వ తేదీన తిరిగి వచ్చారు. ఆగస్టు 16వ తేదీన ఆయన విధానసభలో మెజారిటీ కోల్పోయారన్న కారణంతో అప్పటి గవర్నరు శ్రీ రామ్‌లాల్, రామారావు మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి శ్రీ నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియమించారు దరిమిలా దేశవ్యాప్తంగా నిరసన వెల్లువ విజృంభించటంతో గవర్నరు శ్రీ రామ్‌లాల్ తమ పదవికి రాజీనామా చేశారు. డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ క్రొత్త గవర్నరుగా నియమితులయ్యారు. శ్రీ భాస్కరరావును మెజారిటీ నిరూపించుకోవలసినదిగా అప్పటి గవర్నరు యిచ్చిన నెలరోజుల గడువుదాటి పోవటంతో, ఆయన రాజీనామా చేయవలసివచ్చింది.

సెప్టెంబరు 16వ తేదీన గవర్నరు శ్రీ రామారావునే మంత్రివర్గం యేర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించారు.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు

శ్రీ నాదెండ్ల భాస్కరరావు 1935లో గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, దోనేపూడిలో ఒకరైతు కుటుంబంలో జన్మించారు. కృష్ణాజిల్లా, బందరులోని జాతీయ కళాశాలలో ఇంటర్మీడియెటువరకు చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయంనందు బి.ఎ.బి.యల్. పట్టము పొందారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అగ్రశ్రేణి న్యాయవాదులలో [illegible] వాదిగా పదహారు సంవత్సరాలు కొనసాగారు. సమైక్యతావాదిగా ఆయన సమైక్య రాష్ట్రంకోసం ఆందోళన సమయాలలో కృషి చేశారు. ఆయన రాష్ట్ర కాంగ్రెసు, అఖిల భారత కాంగ్రెసు కమిటిల సభ్యులుగా పనిచేశారు. కాంగ్రెసు(ఐ) స్థాపనకు కృషిచేసిన వారిలో ఆయన ప్రముఖులు. రాష్ట్రంలో కాంగి రాష్ట్రసంఘం నెలకొల్పేందుకు ఎనలేని కృషిచేశారు. కాంగి రాష్ట్ర కమిటీకి



ప్రధాన కార్యదర్శులలో ఒకరుగా వ్యవహరించారు. ఆయన రాష్ట్ర శాసనసభకు విజయవాడ రెండో నియోజకవర్గంనుండి పోటీచేసి గెలుపొందారు. 1978 మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగాచేసి మంచి పరిపాలనాదక్షులుగా పేరుతెచ్చుకొన్నారు. డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మంత్రివర్గంలో రేవులు, యక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖలను నిర్వహించారు. శ్రీ అంజయ్య మంత్రివర్గంలో ఆయన వ్యవసాయశాఖామాత్యులుగా పనిచేసారు.

శ్రీ భాస్కరరావు ఇందిరా కాంగ్రెస్ నుండి రాజీనామాచేసి శ్రీ యన్. టి. రామారావుతో కలసి 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశంపార్టీ నెలకొల్పటంతో తోడ్పడ్డారు. 1983 జనవరి 5వ తేదీన జరిగిన విధానసభ ఎన్నికలలో గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం నుండి పోటీచేసి రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు.

తెలుగుదేశం ప్రభుత్వంలో ఆర్థికశాఖామాత్యులుగా పనిచేశారు. 1984 ఆగస్టు 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవినిస్వీకరించి సెప్టెంబరు 16వ తేదీన రాజీనామా చేశారు.

ఆంధ్రుల చిరకాల వాంఛ
ఆంధ్రరాష్ట్ర సాధనకై
తన నూరేళ్ళ బ్రతుకు
పణం పెట్టిన___

అమరజీవి
పొట్టి శ్రీ రాములు
జీవిత చరిత్ర
సచిత్రంగా, ఆకర్షణీయముగా
త్వరలో వెలువడుతుంది.
మీ కాపీలను రిజర్వు
చేసుకొండి.

ప్రతులకు :
ఆంధ్ర నగారా పబ్లికేషన్స్
కొత్తపేట, గుంటూరు-1

1990 మర్రి చెన్నారెడ్డి

మరపురాని
మన ముఖ్యమంత్రులు - సభాపతులు

- వెంకటరమణ

పానగల్లు రాజావారు శ్రీ రామారాయం గారు - ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జస్టిస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో ఆయన శాసనసభా పార్టీకి నాయకులుగా వ్యవహరించినప్పటికి ముఖ్యమంత్రి పదవిని బొబ్బిలి రాజావారికి కట్టబెట్టి ఆపై యెత్తున ఉండి ప్రభుత్వ నిర్వహణ వ్యవహారాలను నిర్వహించేవారట. సభానాయకులుగా తాను అసెంబ్లీ కార్యక్రమాలను పర్యవేక్షించేవారని పెద్దలు అంటారు. ఆయన హుందాతనానికి అదే తార్కాణమని ఈనాటికి చెప్పుకుంటారు. ఆయన హయాంలోనే ఆంధ్రా యూనివర్శిటీ [ఆంధ్ర విశ్వకళాపరిషత్తు] ఏర్పాటు అయింది. అది [బెజవాడ] నేటి విజయవాడలోనే. దాని తొలి వైస్ ఛాన్సలర్ సర్. సి. ఆర్. రెడ్డి.

అంతేకాక జస్టిస్ పార్టీ అధికారంలో వున్న రోజులలోనే కమ్యూనల్ జి వో. అమలులోనికి వచ్చినట్లు చెప్పబడుతున్నది. నేటికి శ్రీ పానగల్లు రాజావారి నిలువెత్తు చిన్న కాంస్య విగ్రహం మద్రాసు త్యాగరాయనగర్‌లోని పాండీ బజారు దాపులలోవున్న పానగల్లు పార్కు లోతట్టు ప్రదేశానికి వెళ్లినవారికి దర్శనం యిస్తూ ఉంటుంది. ఆ విగ్రహం అమర్చిన దిమ్మపై తెలుగు అంకెలతో గూడిన తెలుగు లిపిలోవున్న సమాచారం చూపరులను పలకరిస్తుంటుంది.

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు, బూర్గుల రామకృష్ణారావుగార్లు. వీరిలో ఒకరు మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగాను మరొకరు హైదరాబాదు సంస్థానములో అక్కడి ముఖ్యమంత్రిగాను వ్యవహరించారు. వీరు భూములు, భూసంస్కరణలకు నాంది పలికినవారు కావడం విశేషం. శ్రీ ప్రకాశం పంతులుగారు బహుముఖ ప్రజ్ఞాశాలి. అయితే శ్రీ రావుగారు బహుభాషావేత్త. పాతికేళ్ళ క్రితం వీరిద్దరూ ముఖ్యమంత్రి పదవులలో వున్న రోజులలో నందికొండ ప్రాజెక్టు పేరిట నాగార్జునసాగర్ ప్రాజెక్టు అంకురార్పణ జరిగింది. డా॥ బెజవాడ గోపాలరెడ్డి ముఖ్య పదవిని చేపట్టిన తరువాత దానికి పండిత జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు.

కార్యసాధనలో ఎదురయ్యే విషమ సమస్యలను గడ్డు పరిస్థితులను ఎదుర్కొవడంలోను వాటిని పరిష్కరించడంలోను వీరిద్దరు సమానులేనని చెప్పక తప్పదు సైమన్ కమీషన్ బహిష్కరణ ఉద్యమాన్ని ఫలప్రదం చేయడంలో శ్రీ ప్రకాశం పంతులు కృతకృత్యులైతే, శ్రీ బూర్గుల విశాలాంధ్ర ఉద్యమానికి వ్యతిరేకంగా హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో బయలుదేరిన అలజడిని చల్లార్చడంలో ప్రాణాలను సైతం లెక్కచేయలేదు ఈ కారణంగా వీరిద్దరూ తాలానికి ఎదురొడ్డడంలో ఉద్దండులుగా పేరుపొందారు.

శ్రీ ప్రకాశం పంతులు ఆంధ్రకేసరిగా పరిచితులు కావడానికి సైమన్ కమీషన్ కారణమైతే, బూర్గుల రామకృష్ణారావుకు ఆంధ్రప్రదేశ్ అవతరణకు నాందిపలకడానికి ఆయన రాష్ట్ర నిర్మాత అని అనిపించుకొనడానికి ఆ అలజడితో ఏర్పడింది రాష్ట్ర అవతరణ. తరువాత ఆయన యు. పి. గవర్నరు అయ్యారు. శ్రీ ప్రకాశం పంతులుగారు కేవలం పది నెలలపాటు ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా వ్యవహరించినా ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అదే పదవితో అంతే కాలం కొనసాగిన ఆయన హయాంలోనే తెలుగు జాతిని ఎదుర్కొంటున్న కొన్ని జటిల సమస్యలు పరిష్కారమయ్యాయి. వాటిలో చెప్పుకో తగ్గవి ఇవి.

విజయవాడవద్ద కృష్ణానదిపై బారేజ్ నిర్మాణాన్ని, శ్రీ శైలం దేవస్థానంవరకు డోర్నాలమీదుగా రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఇవి రెండు అచిర కాలంలోనే పూర్తి అయి ఉపయోగంలోనికి వచ్చాయి. శ్రీ బూర్గుల రామకృష్ణారావు నాగార్జునసాగర్ జలాల వినియోగం విషయంలో కన్నకలలు కల్లలు కాలేదనడానికి కృష్ణా జిల్లాలోని నందిగామకు కృష్ణ నీరు సరఫరా కావడమే ప్రత్యక్ష నిదర్శనం. ఒకవేళ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా నీరు లభ్యంకాకపోయినా నందికొండ ప్రాజెక్టుద్వారానైనా నందిగామ ప్రాంతానికి కృష్ణ నీరు ఇవ్వడం ఖాయం అని ఆయన నందిగామ ప్రాంతం ప్రజలకు ఇచ్చిన హామీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్వకథ తెలిసినవానికి గుర్తుకు రాకమానదు.

భావితరాలవారి దృష్టిలో వీరుభయులు చిరస్మరణీయులుగా నిలిచి ఉంటారనడంలో సందేహం లేదు. రాయలసీమ ప్రాంతం వారికి ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని కానుకగా యిచ్చిన కీర్తి ఒక్క ప్రకాశం గారికి (మంత్రివర్గానికి) దక్కుతుంది. అది న్యాయంకూడా. ఆంధ్ర రాష్ట్రమునకు తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారయితే ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కావడం విశేషం. అదేవిధంగా తొలి స్పీకరు పదవులు శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యను, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులును వరించాయి. వీరుభయులు భిన్న ధోరణులలో చరిత్ర ప్రసిద్ధులైన సభాపతులు అయ్యారు. శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారు తన స్పీకరు ఓటును ఓటువేసిన ఫలితంగా అప్పుడు అధికారములోవున్న శ్రీ ప్రకాశం పంతులు మంత్రివర్గం రాజీనామా యివ్వవలసి వచ్చింది. ఈ కారణాన ఆయన తీవ్ర విమర్శలకు గురి కావలసి వచ్చింది. అది వేరే కథ.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తొలి స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి సభాపతి పదవిని స్వీకరించిన వెంటనే అంతవరకు లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీతోను, కాంగ్రెసు సంస్థతోను వుండే సంబంధాలను తెగతెంపులు చేసుకొంటున్నట్లు, తాను శాసనసభలోని పార్టీలకు అతీతంగా ఉండడానికే ఈ నిర్ణయం గైకొన్నట్లు ఒకే ప్రకటనచేసి శాసనసభకు అసలు సిసలైన సభాపతిగా చరిత్ర ప్రసిద్ధులయ్యారు. స్పీకరుకు ఉండే లాంఛనాలకు స్వస్తి చెప్పారాయన. సరిగా నాలుగున్నర దశాబ్దాలక్రితం [illegible] మద్రాసు రాష్ట్రములో శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచార్యులు వారి నాయకత్వాన ఏర్పాటు అయిన కాంగ్రెస్ తొలి మంత్రివర్గం అధికారంలో సాగిన శాసనసభా సమావేశాలకు అప్పటి అసెంబ్లీ స్పీకర్ మహర్షి బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహిస్తుండేవారు. ఆయన అంగవస్త్ర వేషధారులై ఆ పదవిలో కొనసాగారు. శాసనసభలోని ప్రజాప్రతినిధులకు కొల్లాయిగుడ్డలు ధరించిన సభాపతిగా దర్శనమిస్తుండేవారాయన. ఆవిధంగా శ్రీ సాంబమూర్తిగారు కొల్లాయివస్త్రాలు ధరించే సభాపతిగా అందరికి సుపరిచితులయ్యారు. చరిత్ర ప్రసిద్ధులయ్యారు. ఈ ముగ్గురు స్పీకర్లు న్యాయవాదులే, చరిత్ర సృష్టించినవారే.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు తరువాత ఆంధ్రప్రదేశ్ విధానసభకు స్పీకర్లుగా వచ్చిన వారందరు సభాపతులుగా కాక కేవలం స్పీకరులుగానే వ్యవహరించారు. నిన్న మొన్నటి వరకు వీరిలో చాలమంది తాము మంత్రివర్గంలో సభ్యులుగా చేరాలని లోభించినవారే. అందుకు దీనిని ఒక స్టెప్ గ్యాపుగా ఉపయోగించుకొన్నారని గిట్టనివారు జనాంతికంగా అనుకున్నమాట.

రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి తరువాత ఆ పదవిని అలంకరించిన ప్రముఖులలో సర్వశ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పి. వి. నరసింహారావుగార్ల హయాంలో రాష్ట్రంలో రెండు వేర్పాటు ఉద్యమాలు సాగి చల్లారాయి. ఈ రెంటివల్ల వీరు ఉభయుల పేర్లు గోడలకెక్కాయి. అల్లరిపడ్డారు. రాష్ట్ర వ్యవహారాలు నవ్వులపాలయ్యాయి. నెలల తరబడి ప్రజాప్రభుత్వపాలన స్తంభించిపోయింది. రాష్ట్రానికి ఒక పీడకల. వీరిద్దరూ న్యాయవాదులే. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు రాజకీయాలలో చదరపు ఎత్తులు వేయడంలో దిట్ట మాత్రమే కాక గడ్డు సమస్యలలో కూడ తొణకని బెణకని నిండుకుండ అని పేరుపొందారు. మనసున్న మనిషి మృదుభాషి. కార్యసాధకులుగా పేరుపొందారు. యిక శ్రీ పి. వి. నరసింహారావుగారు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారివలె బహుభాషాపండితులు. మాట పెళుసు అయినా మనసు వెన్నవంటిది అని ఆయన సన్నిహితుల అభిప్రాయం. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి వేయిపడగలు నవలకు దేశంలో పేరు రావడానికి, ఆయనకు జ్ఞానపీఠం అవార్డు రావడానికి శ్రీ పి. వి. దానిని హిందీలోకి సహస్రఫణ్ పేరుతో ఆ నవలను అనువదించడమే ఒక కారణమని పలువురి విశ్వాసం. అది నిజమేమో మరి.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని స్వీకరించడానికి ముందు కొద్దికాలం శ్రీ దామోదరం సంజీవయ్యగారు ఆ పదవిని చేపట్టారు. ఆయన హయాంలో శాసనసభా సమావేశాలు ఒక దర్బార్ ధోరణిలో సాగాయి. అయితే ఆ సమయంలో శాసనసభలో సభ్యులుగావున్న ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన ఇద్దరు ప్రముఖ చేనేత నాయకుల మధ్య సాగిన వాద ప్రతివాదాలు తీవ్రస్థాయిగ నడచిన వాగ్యుద్ధం సభాపతుల దృష్టిని ఆకట్టుకోవడమేకాక వాటిని వార్తల రూపంలో యిచ్చే పత్రికలను చదివే పాఠకుల మనస్సులను కూడ చూరగొన్నాయి. ఆ తరువాత అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో వీరు ఉభయులు పరాజితులు కావడం జరిగింది. శ్రీ సంజీవయ్యగారు సౌమ్యులు, సరసులు, విద్వత్ కవి,

నిరాడంబరపరులు, నిగర్వి, అకాలమృత్యు వుకు ఆహూతి అయిన వ్యక్తి ఆయన.

శ్రీ పి. వి. నరసింహారావుగారి తరువాత ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన ముఖ్యులలో సర్వశ్రీ జలగం వెంగళరావు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి శ్రీ జలగం వెంగళరావుగారు ఎమర్జన్సీ అమలులో ఉన్న రోజులలో ముఖ్యమంత్రి పదవిని నిర్వహించారు. ఆయన హయాంలో నక్సలైట్ల హడావుడి తగ్గుముఖం పట్టింది. రాష్ట్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించిన ఘనత ఆయనకే దక్కుతుంది. రాష్ట్రంలో సుస్థిరత నెలకొన్నది. శ్రీ వెంగళరావుగారు అధికారములో వున్న కాలంలో ప్రారంభమైన రాష్ట్ర మంత్రివర్గం వార్షికోత్సవాలు నిరవధికంగా ఈనాటికీ కొనసాగుతున్నాయి.

ఆ తరువాత రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ [ఐ] పార్టీ అఖండ విజయం చేకూరడం డా॥ మర్రి చెన్నారెడ్డి పార్టీ నాయకత్వ బాధ్యతలను నిర్వహించడమే కాక రాష్ట్రంలోను, దేశంలోను కాంగ్రెస్ ఐ పార్టీ బలం పుంజుకొనడానికి కారకు లయ్యారు. శ్రీమతి ఇందిరాగాంధి మెదక్ నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు పెద్ద మెజారిటీతో ఎన్నిక కావడానికి అవిరళ కృషి చేశారు. ఇటీవల లెజిస్లేచర్ పార్టీలో తలెత్తిన కలతల కారణంగా ఆయన పార్టీ నాయకత్వానికి రాజీనామా యివ్వవలసిన పరిస్థితి ఏర్పడింది.

డా॥ చెన్నారెడ్డిగారి హయాంలో రంగారెడ్డి, విజయనగరం జిల్లాలు ఏర్పాటు అయ్యాయి. రాష్ట్రంలో కొన్ని సమితులు తాలూకాలుగా రూపుదిద్దుకున్నాయి. పోచంపాడు ప్రాజెక్టు పేరు శ్రీ రామ సాగర్‌గా మారింది. ఆశ్రమ పాఠశాలల స్థాపనకు కృషి జరిగింది. గోదావరి, కృష్ణపుష్కరాల సందర్భంగా ఆయా ప్రదేశాల శాశ్వత ప్రాతిపదికపై కట్టడాలు, రోడ్ల నిర్మాణము, యుద్ధప్రాతిపదికపైన పూర్తికావడానికి డా॥ రెడ్డిగారి శ్రద్ధాశక్తులే కారణమని ఎవరూ కాదనలేని నగ్న సత్యం.

ఆయన తరువాత ముఖ్యమంత్రి పదవిని చేపట్టినవారు శ్రీ టంగుటూరి అంజయ్యగారు. ఆయన హయాంలో చాలాకాలంగా వాయిదా పడుతూ వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం విశేషం. ఆ ఎన్నికలలో పాత తరం పూర్తిగా కొట్టుకు పోయింది. కొత్తవారు అధికారంలోకి వచ్చారు. వారిలో అధిక సంఖ్యాకులు కాంగ్రెసు ఐ పార్టీ అభిమానులు కావడం విశేషం.

రాష్ట్రంలో ఉన్న మూడు మునిసిపల్ కార్పొరేషన్‌లలో రెండు కొత్తవి. వాటికి జరిగిన ఎన్నికలలో పార్టీ సింబల్స్‌పై పోటీ జరగడంవల్ల కాంగ్రెస్ ఐ పార్టీ విజేతలు ప్రతి పక్ష స్థానాలలో కూర్చోవలసిన పరిస్థితి ఏర్పడింది. వాటికి కూడా మునిసిపాలిటీలకు మొదలైన వాటికి జరిగినట్లు ఎన్నికలు జరిగివుంటే కథ మరొక విధంగా వుండేదని కాంగ్రెస్ ఐ పార్టీ అభిమానులు అభిప్రాయ పడుతున్నారు. శ్రీ అంజయ్యగారి మంత్రివర్గం వార్షికోత్సవాలు జరుపుకొన్నది.

తెలుగునాడు వ్యవసాయ భూములన్నీ సస్యశ్యామల మవుతాయన్న ఆశతో నాడు శ్రీ కొండ రామమూర్తిగారు కలలు కన్న శ్రీ రామపాద సాగర్ ప్రాజెక్టు ప్రతిపాదన సంది కొట్టుకుపోయినా దాని స్థానే గోదావరి నదిపై రెండు ప్రాజెక్టులు నిర్మాణ దశలో వున్నాయి. వాటిలో ఒకటి పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం వద్ద శ్రీ అంజయ్యగారిచే శంకుస్థాపన గావించ బడింది.

శ్రీ టి. అంజయ్యగారి స్థానంలో తరువాత శ్రీ భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. వారి తరువాత ముఖ్యమంత్రిగా శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి నియమితు లయ్యారు.

మన ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శులు

	పదవీ స్వీకారం —	పదవీ విరమణ
1. ఒ. పుల్లారెడ్డి	1-11-56	19- 5-57
2. యమ్. ఆర్. పాయ్	20- 5-57	4- 5-64
3. అనంతరామన్	5- 5-64	28-10-67
4. యమ్ టి. రాజు	29-10-67	22- 1-71
5. వి. కె. రావు	25- 1-71	18- 1-73
6. భగవాన్‌దాసు	19- 1-73	31- 3-77
7. కృష్ణస్వామి	1- 4-77	31-12-77
8 ఐ. జె. నాయుడు	1- 1-78	30- 6-79
9. యస్. ఆర్. రామమూర్తి	1- 7-79	4- 7-82
10. బి. యస్. రామన్	5- 7-82	

పండుగలు

ఆంధ్రదేశంలో పండుగలు

దేశ ప్రజలందరూ జరుపుకొనే పండుగలనే ఆంధ్రులూ జరుపుకుంటారు. జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించటంలో, పండుగల పాత్ర ఎంతయినా వున్నది. ఈ పండుగలు వాటి ప్రాముఖ్యతను బట్టి రెండు రకాలుగా విభజింపవచ్చును. కొన్ని పండుగలు మతపరమైనవి. మరికొన్ని పూర్తిగా ఆయా కాలాలను బట్టి వస్తుంటాయి. జాతి జీవనంలో, సంస్కృతిలో ఈ పండుగలు ఎంతో పెనవేసుకు పోయా యనడంలో సందేహం లేదు. జాతి జీవన వికాసాన్ని సాంఘిక పరమైన ఐక్యతా భావాలను విప్పి చెప్పిన ఈ పండుగలు మనకు చాల కలవు.

ఈ పండుగలలో ముఖ్యభాగం మతపరమైనవి అయినప్పటికీ, హిందువుల పండుగలైన దీపావళి, దసరాలాంటి పర్వదినాల్లో హైందవేతరులు పాలుపంచుకోవడం మనం గమనించవచ్చు.

కొన్ని ప్రాంతీయ పండుగలైన ఉరుసులకు హిందువులు, మహమ్మదీయులు కలిసికట్టుగా పనిచేయడం కూడ చూస్తున్నాము.

క్రీస్తు పుట్టినరోజును, బుద్ధుడు పుట్టిన రోజును అందరూ పర్వదినంగా భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పండుగలు విద్వేషాలకు అతీతమైన పండుగలుగా రూపొందుచున్నాయి అనటంలో సందేహంలేదు.

హిందువుల పండుగలు

ఉగాది:- ఇది తెలుగు సంవత్సరాది చైత్రమాసం శుద్ధపాడ్యమి రోజున ఇది హిందువులకు పర్వదినం. ప్రతి సంవత్సరము మార్చి, ఏప్రిల్ నెలల్లో ఈ పండుగ వస్తుంది. ఈ రోజునే సృష్టి ఆరంభమైనదని హిందువులు విశ్వసిస్తారు. అసలు సరదా, సంతోషము అంతా ఈ పండుగ రోజునే ఉంటుంది. అభిమానం ఆప్యాయతలు పొంగిపొరలే రోజు యిది. ఈ రోజు సంతోషం మరలావచ్చే ఈ రోజువరకు వుంటుందని హిందువులు నమ్ముతారు. జీవితంలో సుఖదుఃఖాల కలయికగా, తీపి చేదులతో కూడిన ఉగాది పచ్చడి సేవించడం ఈ పండుగ విశేషం. తలంట్లు, కొత్తబట్టలు, ఇంటి కోడళ్ల కూతుళ్లు, అల్లుళ్లూ ఇలా అందరు కూడి సంతోషంతో జరుపుకొనే పండగ ఇది.

రైతులు ఈ రోజునే పొలం పనులు మొదలు పెడతారు.

శ్రీరామనవమి:- ఈ పండుగ శ్రీరాముని పుట్టిన రోజున జరుపబడుతుంది. చైత్రమాసం శుద్ధనవమి రోజున, పునర్వసు నక్షత్రంలో శ్రీరామ చంద్రుడు ఈ లోకానికి వచ్చినాడని ఆ రోజును పర్వదినంగా హిందువులు భావిస్తారు.

శ్రీరాముని త్యాగాలను, శ్రీరామ రాజ్యమును గుర్తించుకొనే పండుగ యిది.

శ్రీ రామ చంద్రునకు - సీతా దేవికి కళ్యాణం కూడ జన్మదిన ఉత్సవాల్లోనే జరిపించటం ఈ పండుగ విశేషం.

శ్రీ రాముని త్యాగాన్ని, సీత ఓర్పును ప్రజలకు చాటి చెప్పే ఈ పండుగకు ప్రజలు చాల ప్రాముఖ్య మిస్తారు. అధిక సంఖ్యలో భక్తి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

నాగులచవితి:- శ్రావణ శుద్ధచవితి రోజున [జూలై - ఆగష్టు] నాగులచవితి పండుగగా హిందువులు భావిస్తారు. నాగుల పూజ, పుట్టలో పాలుపోయడం మొక్కులు ఈ పండుగ విశేషాలు. నాగుల పూజ ద్వారా నాగులను ప్రసన్నం చేసుకొంటే ఆపదలు రావని హిందువుల నమ్మకం.

ఈ రోజున ప్రతి పుట్ట ఒక తీర్థ మవుతుంది.

శ్రీ కృష్ణ జయంతి :- శ్రావణ మాసం బహుళ అష్టమి రోజున శ్రీకృష్ణుని పుట్టినరోజుగా హిందువులువేడుక జరుపుకుంటారు. కృష్ణావతారమంటే విష్ణుమూర్తి దశావతారాల్లో ఎనిమిదవ అవతారమని హిందువుల విశ్వాసం. రాత్రంతా జాగారాలతో భక్తి-కీర్తనలతో జాగారాలు చేయడం ఈ పండుగవిశేషం.

శ్రీ కృష్ణుని విగ్రహం ఊయలలో వుంచి పూజించటం ద్వారా హిందువులు శ్రీకృష్ణుని పుట్టుకను కీర్తిస్తారు కృష్ణుని కోవెలల్లో ఈ రోజున పంచామృతాభిషేకం జరుగుతుంది. వడిరకాల పండ్లను ఈ రోజున దేవునికి అర్పిస్తారు.

శ్రీకృష్ణ తత్త్వము మీద హరికథా పురాణకాలక్షేపాలు, కృష్ణుని పరమార్థాన్ని భక్తులు వివరిస్తారు.

వినాయక చవితి:- [ఆగష్టు - సెప్టెంబరు] వినాయక చవితి ప్రతి సంవత్సరము భాద్రపదమాసము చవితి రోజున వస్తుంది. విజ్ఞాన నిధియైన గణేశుని పూజ హిందువులందరూ చాల భక్తితో జరుపుకుంటారు. ఇది వినాయకుడు ఉదయించిన రోజనే విశేషంకూడా ఈ పండుగలోవుంది. ఉండ్రాళ్లు, కుడుములతో ఈ దేవున్ని హిందువులు పూజిస్తారు. ఈరోజున చంద్ర దర్శనాన్ని పెద్దలు నిషేధించారు. చంద్రుణ్ని చూస్తే అపనిందలకు గురి అవుతారని హిందువుల నమ్మకం. పొరపాటున చూస్తే ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. శ్రీకృష్ణ కథను వినటం ద్వారా చంద్రుని దృష్టినుండి తప్పించుకో వచ్చునని పురాణాలు చెపుతున్నాయి.

గణేశ్ జయంతి హైదరాబాదులో చాల గొప్పగా జరుపుతారు. గణేష్ విగ్రహాన్ని పూజించిన తరువాత నీటిలో నిమజ్జనం చేస్తారు.

బతుకమ్మ పండుగ:- ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమినుండి నవమివరకు ఈ పండుగ జరుపబడుతుంది. ఇది స్త్రీల పండుగ పూర్వం బతకమ్మ అనే వైశ్య కులాంగాన వివాహానంతరం, అత్తింటి నుండి పుట్టింటికి దసరా పండుగకు వచ్చింది స్వయాన అన్నగారే ఆమెను మార్గమధ్యంలో భార్య ప్రోత్సాహంతో హత్య చేస్తాడు. అక్కడే శవాన్ని పూడ్చి వేస్తారు. కొన్నాళ్ళకు ఆ పూడ్చిపెట్టిన చోటున ఒక పూలమొక్క మొలుస్తుంది. బతకమ్మే పూలమొక్కైందని ఆ ప్రాంతాలవారి నమ్మకము. బతకమ్మ మరణించినా ప్రజలు ఆమెను మరువలేదు. నూరేళ్లు వచ్చగా బతుకు అంటూ ఆమె పేరుమీద పసుపు కుంకుమలు పంచుకుంటారు.

విజయదశమినాడే ఆంధ్ర ప్రాంతములలో బతుకమ్మను చెరువులో వదులుతారు. తెలంగాణా ప్రాంతములో ఆర్య సమాజ ఆధ్వర్యంలో గజారోహణమున కాని, గుఱ్ఱములమీద కాని ఊరేగింపు జరిపి జమ్మికొడతారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో వేరువేరుగా జరుగుతుంది

దసరా:- ఆశ్వీయుజ మాసం శుద్ధ పాడ్యమి మొదలుకొని - దశమి వరకు ఈ పండుగ ఆచరింప బడుతుంది. ఈ రోజునే శ్రీ రామచంద్రుని పూర్వీకుడైన భగీరధుడు గంగను ఆకాశమునుండి భూమికి తెచ్చాడని పురాణ కథనము.

అంతేకాదు. లోక కంఠకుడైన రావణుని శ్రీరామచంద్రుడు చంపిన దినము ఇదేనని రామాయణం చెప్తుంది.

కనకదుర్గ మహిషాసురుని చంపిన వైనాన్ని కీర్తిస్తూ పురాణ కాలక్షేపం జరుగుతుంది. నవరాత్రులు జరుపబడుతాయి. దుర్గ నవరూపాలను రోజుకొక్కటిగా ప్రదర్శిస్తారు. వృత్తిపరమైన పనిముట్లను కూడ పూజిస్తారు. ఇది బంధు మిత్రులతో కలిసి చేసుకొనే గొప్ప పండుగ.

దీపావళి:- ఆశ్వీయుజ బహుళ చతుర్దశిన పాదీవళి పండుగ వస్తుంది. రెండవరోజు ధనలక్ష్మిపూజ కొందరు వ్యాపారస్తులు జరుపుకొంటారు.

లోకకంఠకుడైన నరకాసురుని శ్రీకృష్ణుడు సత్యభామా సమేతుడై చంపుతాడు లోకంపీడ విరగడైన సంతోషముతో ప్రజలు నరకాసురుని గడ్డిబొమ్మను తగలబెడతారు ఈ సందర్భంగా పండుగ చేసుకుంటారు.

సాయంత్రం దీపాలతో అలంకరిస్తారు. తలంట్లు, క్రొత్తబట్టలు, బాణాసంచా ప్రత్యేక తినుబండారాలు ఈ పండుగ విశేషాలు.

కుటుంబాభివృద్ధికి ఈరోజునే కేదారగౌరీ పూజకూడ చేస్తారు.

మకరసంక్రాంతి :- మకరసంక్రాంతి లేక ఉత్తరాయణ ప్రారంభం అంటారు. సూర్యుడు తిరిగి ఉత్తరదిశగా ప్రయాణం చేయటం ఈ పండుగ ఆంతర్యం. రైతులకు కోతలుపూర్తయిన తరువాత ధాన్యం ఇంటికి చేరిన సంతోషముతో ఉంటారు. కష్టం ఫలించినకాలం, కష్టాలు తీరేకాలం అందుకే ఈ పండుగ. వేడుక. జనవరి 13వ తారీఖునుండి 15వ తేదీ వరకు జరుపబడే మూడు రోజుల పండుగ. మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుము - పల్లెసీమల్లో ఈ మూడవరోజున గోవులను పూజిస్తారు.

మహాశివరాత్రి :- మాఘమాసం 14వ రోజున ఈ పండుగ వస్తుంది. ఇది శైవులకు గొప్పపండుగ. మహాశివరాత్రి పర్వదినాన్ని పాటించటంతో అనేక పాపాలు పటాపంచలై పోతాయని హిందువుల నమ్మకం. ఉపవాసాలతో జాగారాలతో భజనలతో రోజంతా గడుపుతారు.

శివుని అభిషేకములు కార్తీకమాసములో ఆంధ్ర, రాయలసీమలలో జరుగుతవి. శ్రావణమాసమున తెలంగాణాలో ఈ కార్యక్రమములు నిర్వహింపు చున్నారు.

మహమ్మదీయ పండుగలు :-

రంజాన్, బక్రీద్, మొహరం, మిలాద్ ఉన్ నబి, పీర్ - ఇ-దస్తగిరి, షబ్-ఇ-బారాత్ పండుగలు పర్వదినాలుగా జరుప బడుచున్నాయి.

క్రైస్తవ పండుగలు:-

డిశంబరు 25న క్రిస్టమస్ క్రైస్తవులకు గొప్ప పండుగ. క్రీస్తు జన్మించిన దినంగా ఈ రోజు పర్వదినంగా ప్రాముఖ్యతను సంతరించుకొంది.

నూతన సంవత్సరాది జనవరి గుడ్ ఫ్రయిడే ఆంధ్రలో జరుపుకొనే క్రైస్తవ పండుగలు.

ఆంధ్రప్రదేశ్ జనాభా - 1981

	జిల్లా	జనాభా	పురుషులు	స్త్రీలు
1.	శ్రీకాకుళం	1,943,749	959,047	984,702
2.	విజయనగరం	1,802,947	899,470	903,477
3.	విశాఖపట్టణం	2,563 438	1,287,986	1,275,452
4.	తూర్పు గోదావరి	3,700,064	1,854,012	1,846,052
5.	ప॥ గోదావరి	2,865,786	1,439,721	1,426,065
6.	కృష్ణ	3,050,485	1,553,583	1,496,902
7.	గుంటూరు	3,451,343	1,748,583	1,702,760
8.	ప్రకాశం	2,302,014	1,164,699	1,137,315
9.	నెల్లూరు	2,004,914	1,013,474	991,440
10.	చిత్తూరు	2,729,174	1,387,928	1,341,246
11.	కడప	1,917,736	978,322	939 414
12.	అనంతపూర్	2,545,850	1,308,364	1,237,486
13.	కర్నూలు	2,382,501	1,213,354	1,169,147
14.	మహబూబ్‌నగర్	2,456,111	1,232,875	1,223,236
15.	రంగారెడ్డి	1 567,304	801,943	765,361
16.	హైదరాబాదు	2,279,387	1,193,340	1,086,047
17.	మెదక్	1,805,404	911,655	893,849
18.	నిజామాబాద్	1,673,375	831,441	841,934
19.	ఆదిలాబాద్	1,626,688	822,343	804,345
20.	కరింనగర్	2,433,399	1,224,993	1,208,406
21.	వరంగల్	2,297,699	1,169,777	1,127,922
22.	ఖమ్మం	1,739,515	889,017	850,498
23.	నల్గొండ	2,264,736	1,149,704	1,115,032
	మొత్తం	53,403,619	27,035,531	26,368,088

ఆం. ప్ర. తొలి గవర్నరు, తొలి ప్రధాన కార్యదర్శులు

శ్రీ సి. ఎం. త్రివేది - శ్రీ ఒ. పుల్లారెడ్డి

1953లో కోస్తా, రాయలసీమ ప్రాంతాలకు చెందిన 11 జిల్లాలతో కర్నూలు రాజధానిగా ఏర్పాటు అయిన ఆంధ్ర రాష్ట్రానికి, 1956లో తెలంగాణా ప్రాంతానికి చెందిన 9 జిల్లాలతో అవతరించిన ఆంధ్రప్రదేశ్‌కు తొలి గవర్నర్‌గా శ్రీ సి. ఎం. త్రివేది వ్యవహరించారు. ప్రథమ ప్రధాన కార్యదర్శి పదవిలో శ్రీ ఒ. పుల్లారెడ్డి కొనసాగారు.

వీరుభయులు ఐ. సి. ఎస్. ఆఫీసర్లే. తొలి గవర్నర్ పూర్తిపేరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేది. తొలుత ఆయన పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వంలో సహకారశాఖ కార్యదర్శిగా వ్యవహరిస్తుండగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమాలు చూడటానికి స్పెషలాఫీసర్‌గా నియమితులయ్యారు. తరువాత ఆయనే తొలి గవర్నర్ పదవీ బాధ్యతలను స్వీకరించి ఆంధ్రప్రదేశ్‌లో కూడ అదేపదవితో కొనసాగారు.

శ్రీ త్రివేది నిర్దుష్టమైన అభిప్రాయాలు వున్న వ్యక్తి అని నిర్మొగమాటి అని ప్రతీతి. అందుకు గుంటూరు విజయవాడ పట్టణాల మునిసిపాలిటీలు చేసిన విమర్శే ప్రత్యేక నిదర్శనం.

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి నాయకత్వాన ఏర్పాటైన తొలి రాష్ట్ర మంత్రివర్గం పడిపోయిన తరువాత అమలులోకి వచ్చిన రాష్ట్రపతి పాలనకాలంలో గవర్నర్ శ్రీ త్రివేది రాష్ట్రప్రభుత్వ నిర్వహణ వ్యవహారాలను స్వయముగా చూచుకొనేవారట. నిత్యం నిర్ణీతవేళలలో సచివాలయానికివచ్చి ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించనిదే ఎలాంటి నిర్ణయం గైకొనేవారు కారు అని పనిగంటల నియమాన్ని తాను పాలించడమే కాక సిబ్బందికూడ అనుసరించేటట్టు చూచేవారని ఈ విషయములో చండశాసనులుగా వుండేవారని నాటి సెక్రటేరియట్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తమ పాత అనుభవాలను గురించి ముచ్చటిస్తూ ప్రస్తావించడంవున్నది.

శ్రీ ప్రకాశం పంతులుగారి మంత్రివర్గం అధికారంనుంచి వైదొలగడానికి ముందు ప్రభుత్వ దృష్టికివచ్చిన నందికొండ ప్రాజెక్టు ప్రతిపాదనకు సరియైన రూపకల్పన చేసే అవకాశం గవర్నర్ శ్రీ త్రివేదికి అంది వచ్చిందని, దానికి ఆయన ప్రాణంపోసి నాగార్జున సాగర్ ప్రాజెక్టు రూపంలో అవతరించడానికి ఎంతో కృషిచేసి దానికి శంకుస్థాపన జరిపించే బాధ్యతను మధ్యంతర ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గానికి అప్పగించారని ఆ ప్రాజెక్టు పూర్వగాథగా పేర్కొనబడుతున్నది.

కర్నూలులో ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పడానికి కావలసిన వసతిని సమకూర్చడంలో కూడ ఆయన ఎంతో శ్రద్ధ తీసుకొన్నట్టు తోస్తున్నది. కర్నూలునుంచి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు హైదరాబాదుకు తరలిపోయినా అక్కడి కె. సి. కెనాల్ గట్టునవున్న పి. డబ్లు. డి. బంగాళాను చూస్తే నాడు గవర్నర్ త్రివేది నివసించిన గవర్నర్ బంగళా అన్నది స్ఫురణకు వస్తుంది. రాష్ట్ర గవర్నర్ శ్రీ త్రివేది వలెనే శ్రీ ఒ. పుల్లారెడ్డి కూడ కర్నూలు లోనూ, హైదరాబాదు లోను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా కొనసాగారు. వీరుభయులు కర్నూలులో ఇద్దరు ముఖ్యమంత్రులకు హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

కర్నూలులో ఐ. సి. ఎస్. ఆఫీసర్ల అజమాయిషిలో కొద్దినెలలపాటు ప్రభుత్వ వ్యవహారాలు కొనసాగాయి. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం సంపాదించడంలో కూడ వీరి పాత్ర లేకపోలేదంటారు. వీరి హయాములోనే ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు జరిగాయన్నది నిర్వివాదం.

శ్రీ ఒ. పుల్లారెడ్డి అసలు నామధేయం శ్రీ ఓబుళంపల్లి పుల్లారెడ్డి. స్వస్థలం రాయలసీమ ప్రాంతం. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పదవిని స్వీకరించడానికి ముందు కొంతకాలం మద్రాసు నగర మునిసిపల్ కార్పొరేషన్‌కు కమీషనర్‌గా కూడ వ్యవహరించినట్టు జ్ఞాపకం. ఏకకాలంలో గవర్నర్, చీఫ్ సెక్రటరీ పదవులను స్వీకరించిన వీరిద్దరు ఒకే సమయములో హైదరాబాదునుంచి ఢిల్లీకి బదిలీ కావడం గమనార్హం.

గుంటూరులో ఏర్పాటైన ఆంధ్ర హైకోర్టుకు తొలి న్యాయమూర్తిగా నియ

మితులైన శ్రీ కోకా సుబ్బారావు గారు తిరుపతిలో ఏర్పాటైన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి మొదటి ఛాన్సలర్ అయ్యారు. దేశంలోని విశ్వవిద్యాలయాల చరిత్రలోనిది అపూర్వ సంఘటన.

అప్పుడు అధికారంలోవున్న తొలి మంత్రివర్గం రూపొందించిన ఆ యూనివర్సిటీ బిల్లులో చీఫ్ జస్టిస్ యీ పదవిని స్వీకరించే అవకాశాన్ని ఒక క్లాజు ద్వారా కలుగచేసింది. ఆ క్లాజు కూడ ఒక ఓటు మెజారిటీతో అసెంబ్లీ ఆమోదం పొందింది. మరి మంత్రివర్గం ఆ క్లాజును బిల్లు సవరణతో తొలిగించింది.

చీఫ్ జస్టిస్ శ్రీ కోకా సుబ్బారావుగారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కూడ అదే పదవిలో కొంతకాలం కొనసాగి సుప్రీం కోర్టుకు న్యాయమూర్తిగా వెళ్లారు. తరువాత కాలంలో పదవీ విరమణ గడువు పూర్తి కాకముందే రాజీనామా యిచ్చి రాష్ట్రపతి పదవికి పోటీచేశారు. దేశంలో సంచలనం కలిగించారు.

తెలుగు దేశంలో స్వాతంత్ర్య యోధులు

అల్లూరి సీతారామరాజు

ఆధునిక జాతీయ స్వాతంత్ర్యోద్యమములో అల్లూరి శీతారామరాజు నడిపిన విప్లవం అత్యంతాద్భుతమైంది. రవిఅస్తమించని బ్రిటిషు సామ్రాజ్య సింహాసనాన్ని పునాదులతో సహా పెకలించి వేయుడానికి కంకణం కట్టుకున్న విప్లవవీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు. బ్రిటిషు సైన్యం గుండెల్లో నిదురించి, ముప్పదికోట్ల భారతీయుల గుండెల్లో చెరగని స్థానం ఏర్పరచుకున్న విప్లవజ్యోతి సీతారామరాజు

సీతారామరాజు 1897వ సంవత్సరం జన్మించారు. చిన్నతనంలో పరాయి చదువులను తిరస్కరించాడు. పరాయి పాలనను ఎదిరించాడు. వయస్సు పెరుగుతున్న కొద్ది పరాయి పాలనలో బ్రతుకుతున్న భారతదేశ ప్రజల బానిసత్వం తొలగించాలన్న కాంక్ష ఆయనలో ఎక్కువ కాసాగింది. ముఖ్యంగా, అమాయకులైన మన్య ప్రాంత ప్రజలు అనుభవిస్తున్న బాధలు, బానిసత్వం ఆయన్ని కృంగదీసింది. ఫలితంగా సీతారామరాజు విప్లవ వీరుడయ్యాడు. స్వాతంత్ర్య సంగ్రామ భేరి మ్రోగించాడు. దేశప్రజలను చైతన్యవంతులను చేసేందుకు బ్రిటిషు ప్రభుత్వముపై తిరుగుబాటు జెండా ఎత్తాడు. మన్య ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించాడు.

విశాఖ పట్టణం, తూర్పు గోదావరి జిల్లాలలో సీతా రామ రాజు సాగించిన సాహసోపేతమైన సాయుధ పోరాటం, తెల్లదొరలను ముప్పతిప్పలను పెట్టింది. మన్యం ప్రాంతంలో ఆటవిక జాతులను సమీకృతంచేసి, తెల్లవారి దోపిడిలనుండి వారిని విముక్తులను చేయడానికి సీతారామరాజు వరసగా పోలీసు ఠాణాలపై దాడి చేసి, వాటిని వశపరచుకుంటూ ముందుకు సాగాడు అయితే అతను హింసను, దౌర్జన్యాన్ని దూరం చేస్తూనే వచ్చాడు. 1922 ఆగస్టు 23వ తేది కృష్ణదేవిపేట, సెప్టెంబరు 24న పెదవలస, అక్టోబరు 15న అడ్డతీగల, 19న చోడవరం, 23న రామవరం, డిశంబరు 6న పి.ఓ. పాలెం పోలీసు స్టేషనులను వశం చేసుకుని, ఆ ప్రాంతాలను విముక్త ప్రాంతాలుగా సీతారామరాజు ప్రకటించాడు.

స్వాతంత్ర్యకాంక్షా బద్ధుడైన సీతారామరాజును మన్యప్రాంతంలో ప్రజలు దేవుడిలా ఆరాధించారు. అతనికోసం తమ ప్రాణాలను సైతం ఇవ్వడానికి సిద్ధమయ్యారు. సుశిక్షితులు, అంగబలం అర్థబలం లెక్కకు మిక్కిలిగాగల సైనికదళం సీతారామరాజు నేవిధంగానైనా బంధించాలని విశ్వప్రయత్నం చేసింది. సైనిక పటాలాలు నాలుగు దిక్కులనుంచి చుట్టుముట్టాయి సీతారామరాజు జాడ తెలియజేయమంటూ, బ్రిటిషు సైనికులు మన్య ప్రజలను చిత్రహింసలు పెట్టారు. ఆడవాళ్ళను అవమానించారు. మగవాళ్ళను పొట్టన పెట్టుకున్నారు. అయినా ఆయన జాడను ఎవరూ తెలియ చెయ్యలేదు. అంతటి ప్రేమాభిమానాలను రామరాజుపై పెంచుకున్నారు మన్యప్రజలు. మన్య ప్రాంతంలో ఊరూరా సీతారామరాజుకు హారతులు పట్టారు. నీరాజనాలు అర్పించారు ఆయన్ని తమగుండెల్లో దాచుకున్నారు.

సంధినెపంతో పిలిపించి సీతారామరాజును దారుణంగా చంపివేశారు బ్రిటిషు సైనికులు. మన్యదేశ స్వాతంత్ర్య సమర యోధుల్లో సీతారామరాజు చిరస్మరణీయుడు, చరితార్థుడు. ధైర్యసాహసాలు మూర్తీభవించిన అల్లూరి సీతారామరాజు పేరు భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపదగింది.

★ తెలుగు గవర్నర్లు ★

భారత దేశములో బ్రిటిష్ ప్రభుత్వ పాలన కొనసాగిన కాలంలో రెండు రాష్ట్రాలకు గవర్నరులుగా నియమితులైన ఇద్దరు తెలుగు ప్రముఖులలో ఒకరు సర్ కూర్మా వెంకటరెడ్డి నాయుడుగారు. ఆయన స్వస్థలం పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు. శ్రీ నాయుడుగారు ప్రముఖ న్యాయవాది మాత్రమేగాక నాడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో అధికారంలోవున్న జస్టిస్‌పార్టీకి పట్టుగొమ్మగా ఉండేవారట. ఆయన రాష్ట్ర గవర్నరుగా తాత్కాలికముగా నియమితులయ్యారు. ఈ పదవీ కాలంలో శ్రీ రెడ్డి నాయుడుగారు పాప్యులర్ గవర్నరుగా వినతికెక్కారు. ఆ రోజులలో న్యాయవాది ధరించే టర్బన్‌ను వీడకుండా దానితోనే జిల్లాలో పర్యటించారు. దానితో టర్బన్ గవర్నర్‌గా ఆయనను చూచినవారి మనసులలో చెరగని ముద్ర పడ్డది శ్రీ వెంకటరెడ్డి నాయుడుగారు పశ్చిమగోదావరి జిల్లాలో ప్రముఖ న్యాయవాదిగాను సహృదయులుగాను పేరుపొందడమేకాక మంచి అడ్మినిస్ట్రేటర్‌గా పాలకుల దృష్టిని ఆకట్టుకొన్న వ్యక్తి అని వినికిడి.

ఇక రెండవ వ్యక్తి ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారు. ఆయన సెంట్రల్ ప్రావిన్సెస్‌కు (మధ్యపరగణాలు) గవర్నర్‌గా నియమితులయ్యారు. అంతకు ముందు వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా వుండేవారు. శ్రీ రావుగారి స్వస్థలం క్రిష్ణాజిల్లాలోని ఒక గ్రామం అయినప్పటికి ఆయన కుటుంబీకులు సెంట్రల్ ప్రావిన్సెస్‌లోని బిలాస్‌పూర్‌కు తరలివెళ్లి అక్కడ స్థిరనివాసం ఏర్పరచుకొన్నట్లు పాత తరానికి చెందినవారు చెప్పేమాట.

శ్రీ రాఘవేంద్రరావుగారు ఎంత వైస్రాయ్ కౌన్సిల్‌లో సభ్యులుగావున్నా తెల్లటి లాంగ్ కోటు, గాంధీ టోపి ధరించివుండేవారు. ఆయన గవర్నర్‌గా ఉండే రోజులలో కృష్ణాజిల్లాలోని తమ స్వగ్రామానికి వచ్చిన సమయంలో వేసుకున్న డ్రెస్‌ను చూచినవారికి ఆయన వేషభాషలు, వెంటనే గుర్తుకురాక మానవు. ఇద్దరు గవర్నర్‌లు తియ్యటి తెలుగుతో మాట్లాడి జనాలను ఆకట్టుకునేవారట. ఇక స్వతంత్ర భారతంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు గవర్నర్‌లుగా నియమితులైన తెలుగు ప్రముఖుల సంఖ్య అధికముగానేయున్నది.

దేశానికి స్వతంత్రం వచ్చిన కొత్తలో సెంట్రల్ ప్రావిన్సెస్‌కు గవర్నర్‌గా డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నియమితులయ్యారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి మాత్రమే కాక జాతీయ నాయకులుగాను, గొప్ప మేధావిగాను భాసించిన వ్యక్తి కాంగ్రెస్‌కు చరిత్రకారులుగాను బాపూజీ వారికి భాష్యకారులుగాను ప్రసిద్ధికెందారు. డాక్టర్ పట్టాభి స్వస్థలం పశ్చిమ గోదావరిజిల్లా గుండుకొలను గ్రామం అయినా ఆయన కార్యకలాపాలకు మచిలీపట్టణం స్థానం కావడముతో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు ఆయనకు పీడని బంధాలుగా రూపొందాయనే చెప్పవచ్చు, డాక్టరుగారు మంచి మాటకారిగాను, పొదుపరిగాను, వ్యవహర్తగాను సుపరిచితులు.

తరువాయి కాలంలో గవర్నర్‌లుగా నియమితులైన వారిలో చెప్పుకో తగ్గవారు శ్రీ వి. వి. గిరి. ఆయన ఐరిష్ బారిష్టర్. స్వస్థలం ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రంలో వున్న బరంపురం. శ్రీ గిరిగారు 1936 వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో శ్రీమాన్ రాజగోపాలచార్యుల వారి నాయకత్వాన ఏర్పాటు అయిన తొలి మంత్రివర్గంలో పరిశ్రమలు కార్మికశాఖల మంత్రిత్వ బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందే రైల్వే కార్మికుల సమ్మెలకు నాయకత్వం వహించి ప్రముఖ కార్మిక నాయకులుగా పేరుపొందారు. ఆ తరువాత ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి నాయకత్వాన మద్రాసు రాష్ట్రంలో ఏర్పాటు అయిన మలి ప్రజాప్రభుత్వంలోకూడా మంత్రిగా నియుక్తులయ్యారు.

అనంతరం కేంద్రంలో పండిత జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన ఏర్పాటు అయిన మంత్రి వర్గంలో శ్రీ గిరి కార్మిక మంత్రిగా నియమితులై కొంతకాలం ఆ పదవిలో కొనసాగిన తరువాత బ్యాంకు ఉద్యోగుల అవార్డువిషయంలో తలెత్తిన వివాదం ఫలితంగా మంత్రిపదవికి రాజీనామా యిచ్చారు. తరువాత సిలోన్‌లో భారత హైకమీషనర్ పదవి నిర్వహించిన మీదట కొన్నాళ్లపాటు వివిధ రాష్ట్రాల గవర్నర్ పదవీ బాధ్యతలను నిర్వహించినారు.

అనంతరం ఉపరాష్ట్రపతి పదవిని, రాష్ట్రపతి పదవిని స్వీకరించారు. ఆయన జీవితాంతం ప్రజల మనిషిగా విలసిల్లారు. కార్మిక సంక్షేమం తమ జీవిత లక్ష్యంగా భావించారనడంలో విడ్డూరంలేదు. ఆయన తాను నమ్మిన సిద్ధాంతములు, ఆశయాల కోసం కన్నుమూసేవరకు పోరాడిన వ్యక్తి.

వీరి తరువాత పేర్కొనవలసిన వారు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వివిధ శాఖలకు మంత్రిగా వ్యవరించారు. కర్నూలు రాజధాని ఏర్పాటైన ఆంధ్రరాష్ట్ర మలి మంత్రివర్గానికి నాయకత్వం వహించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణకు ముందు జరిగిన పెద్దమనుషుల ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కోవలో సంతకం చేశారు. శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వాన ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్ తొలి మంత్రివర్గంలో కొంతకాలం మంత్రిగా వ్యవహరించారు. ఉర్దూ, తెలుగు, తమిళం, ఆంగ్ల భాషలలో ధారాళంగా మాట్లాడనేర్చిన వ్యక్తి. బెంగాలీ మొదలైన భాషలలో కూడ పరిచయమున్నట్లు గుర్తు, మంచి కవి. పరిపాలనా నిర్వహణలో అందెవేసిన చెయ్యి సాహితీ, కళారంగాలను ప్రోత్సహించడానికి వెనుకాడడని వారి సన్నిహితుల అభిప్రాయం. జాతీయవాది. కలకత్తాలోని శాంతినికేతనం, బందరులోని నాటి ఆంధ్రజాతీయ కళాశాల ప్రభావం ఆయనపై నేటికి నిలిచి వున్నదనడంలో అతిశయోక్తి లేదు. అందుకు ఆయన నాటి విద్యార్థి కావడమే నని పాత తరానికి చెందినవారు డాక్టరు గోపాలరెడ్డిగారిని గురించి అనుకొనడం వున్నది. ఆయనను మేధావుల, భావుకుల జాబితాలో చేర్చడం సబబు. అదే న్యాయం. డా॥ గోపాలరెడ్డిగారి స్వస్థలం నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరులోని ఆయన నివాసం కవి పండితులకు కళాకారులకు దర్బార్ లాంటిది.

ఇక రెండవవారు డా॥ మర్రి చెన్నారెడ్డి. ఆయన ఈ గవర్నర్ పదవికి రావడానికి ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మంత్రివర్గంలోను, అంతకు ముందు హైదరాబాదు సంస్థానంలో అధికారంలో వున్న డా॥ బూర్గుల రామకృష్ణరావుగారి మంత్రివర్గంలోను సభ్యులుగా వున్నారు. డా॥ చెన్నారెడ్డి వృత్తి రీత్యా ఎం. బి. బి యస్. డాక్టరు అయినా దాని జోలికి పోకుండా రాజకీయాలలోనే స్థిరపడిన వ్యక్తి. అంతేకాక ఆచార్య ఎన్. జి. రంగాగారి రైతాంగ విద్యాలయములో తయారైన ప్రముఖ రాజకీయవేత్తలలో ఒకరు. ఉర్దూ, తెలుగు, ఆంగ్లభాషలలో గంటల తరబడి ఉపన్యసించగల వ్యక్తి మంచి ఆర్గనైజరు, వాలంటీర్ నాయకు లనే చెప్పాలి. ఆ యన ఎట్టిపరిస్థితులలోను వర్కర్లు - లీడరులకు. పట్టు విడుపులు వున్న వారని లెక్క. ఉద్యమ నాయకుడుగాను, పరిపాలనా దక్షుడుగాను పేరు పొందినవారు డా॥ చెన్నారెడ్డి ఆయన ఆస్తికులు. దైవచింతనాపరులు. కవి పండితులకు కళాకారులకు విలువ-గౌరవం యిచ్చి వారిని ప్రోత్సహించడంలోను, తెలుగు సంస్కృత సంప్రదాయాలను అభిమానించడంలోను అగ్రగణ్యులు. డా॥ గారి మాటలలోను చేతలలోను హుందాతనం తెలుగుదనం కొట్టవచ్చినట్టు కనపడుతుంది. అదే ఆయనకు రక్షణగా నిలిచివున్నది. ఆయనను ఆశ్రయించిన వారు రిక్తహస్తాలతో తిరిగి వెళ్ళన్న నానుడి లేకపోలేదు. ఎవరికైనా ఆయన వల్ల పని జరగకపోతే దానిని ఆశించినవారి దురదృష్టమే అనుకోవాలని డాక్టరుగారి సన్నిహితుల మాట. ఆశ్రయించిన వారి వల్లనే చిక్కుల్లో పడుతుంటారని వాఖ్య.

డా॥ బెజవాడ గోపాలరెడ్డి, డా॥ చెన్నారెడ్డిగార్లకు ముందు వెనుకలుగా సర్వశ్రీ వి. వి గిరి, బూర్గుల రామకృష్ణా రావుగార్లు ఉత్తరప్రదేశ్ గవర్నరు పదవి బాధ్యతలను చేపట్టిన తెలుగువారు. ఈ కారణంగా రెండురాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొన్నాయి

బూర్గుల రామకృష్ణరావుగారు పూర్వ హైదరాబాదు రాష్ట్ర తుది ముఖ్యమంత్రి ఆయన బహుభాషా పండితులు. ప్రముఖ మితవాద నాయకుడుగాను వినుతికెక్కారు ఆంధ్రప్రదేశ్ అవతరణకు సారధ్యం వహించడమే కాక పెద్దమనుషుల ఒప్పందంపై సంతకం చేశారు. ఆయన ఆంధ్రప్రదేశ్‌కు రాజముఖ్యమంత్రి అయివుంటే రాష్ట్ర పరిస్థితులు ఇంకోరకంగా వుండేవని ఇప్పటికీ నా నమ్మకం. రాష్ట్ర మునకు వుండేది కాదు అని అనుకొనే వారు లేకపోలేదు. ఇక గౌరవప్రదమైన స్వీకరుగా వ్యవహరించిన శ్రీమాన్ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ బీహారు గవర్నరుగా అందరికి సుపరిచితులు. ఆయన ప్రముఖ న్యాయవాది. లోకసభ స్పీకరుగా ఆ నాటి అనన్యసామాన్య సార్థక గాధి మూసనుంచి పోరాకొన్నవ్యక్తి. ఆయన స్వస్థలం తిరుపతి క్షేత్రం. శ్రీ అయ్యంగారు ఏ పదవిలో కొనసాగినా ఆయన మనసు శ్రీ తిరుమల శ్రీనివాసుని యందు లగ్నమై వుండేదట శ్రీ అయ్యంగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవిలో కొంతకాలం కొనసాగారు. ఒరిస్సా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన శ్రీ పూసపాటి కుమారస్వామి రాజా తమిళనాడులోని రాజుపాళయంలోనే స్థిరపడిన తెలుగు ప్రముఖులలో ఒకరు. ఆయన శ్రీ పి. వి. రాజుగారి బంధువులు.

ఆంధ్రప్రదేశ్‌లో కళలు

సంగీతం: మనకు సంగీతం గురించి క్రీ॥ శ॥ 1వ శతాబ్దానికి ముందే తెలుసు. చరిత్రను పరిశీలించినట్లయితే, హాల మహారాజు కాలంలో 700 పద్యాలతో కూర్చిన సంగీత వాఙ్మయం 'గీతా సప్త సతి' పేరుతో ప్రాచుర్యం చెందినట్లు తెలుస్తుంది. ఇంకా నాగార్జున కొండ, అమరావతి, శిల్పసంపదను పరికిస్తే మన గొన్న సంగీత, వాయిద్య విశేషాలనేకం తెలుస్తాయి.

అనేక రాజులు సంగీతాన్ని పోషించారు. 12వ శతాబ్దానికి చెందిన జాయన అనే కాకతీయ ప్రభువు 'గీతా రత్నావళి' మరియు 'నాట్య రత్నావళి' అనే గ్రంథాలు వ్రాసినట్లుగా చరిత్ర పుటల్ని తిరగేస్తే తెలుస్తుంది మరెందరో మహనీయులు సంగీతాన్ని పోషించి, చిరస్మరణీయు లయ్యారు. 'సంగీత రత్నాకరాన్ని' యాదవ సింగన రచించారు. 'వసంత రాజయం'ను కుమారగిరి రచించారు. సంగీత సారస్వతాలు సంస్కృతికి రెండు కళ్ళులా పనిచేశాయి. పాల్కురికి సోమ నాథుడు వ్రాసిన 'బసవపురాణం' మరియు పండితారాధ్య చరిత్ర మనకు సంగీతాన్ని గురించిన ఎన్నో రహస్యాల్ని తెలుపు చున్నాయి.

సంగీత రసాస్వాదనంలో యిహాన్ని మరచి పరమాత్మ చింతనలో ఎన్నో కీర్తనలు రచించిన తాళ్ళపాక అన్నమాచార్యులు, భక్త రామదాసు, త్యాగయ్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు మరియు క్షేత్రయ్య లాంటి మహనీయులు మనకు చిరస్మరణీయులు.

పూర్వం మన రాష్ట్రంలో సంగీతం యక్షగానాలు, వీధినాటకాల రూపంలో ప్రజల్ని ఆకట్టుకొంది.

తెలుగు గడ్డపై మరో కళ హరికథలు బుర్రకథల రూపంలో అవతరించింది. పురాణ, ఇతిహాస కథలను ప్రాతిపదికగా తీసుకొని శ్రావ్యంగా, రాగయుక్తంగా, భావయుక్తంగా పాడి ప్రజలను మిక్కిలిగా ఆకర్షించిన ప్రక్రియ యిది. ఇంతే కాదు యిందులో హాస్యరసం బాగా పోషింపబడటం వల్ల ప్రజలను యిది బాగుగా ఆకర్షింపగలిగింది. స్వాతంత్ర్య పోరాటంలో ఈ రెండు ప్రక్రియలు ప్రజలను జాగృతం చేయటంలో ఎంతో సహాయ పడ్డవి. గాంధీపై హరికథలు, బుర్రకథలు బ్రిటిష్ ప్రభువులపై ప్రజలను సమీకరించటానికి ఎంతో ఉపయోగపడ్డవి. స్వర్గీయ ఆదిభట్ల నారాయణ దాసుగారు ఈ హరికథలకు పితామహులవంటి వారు. వారి శిష్యులు, ప్రశిష్యులు ఎందరో!

బుర్రకథలు సాంఘిక, చారిత్రక కథలకు మాత్రమే ప్రాముఖ్య మిచ్చాయి. ఈ రెండు కళలు తెలుగు గడ్డపై పోషింపబడుతూ వుండటమే దీని గొప్పదనం.

ఇంకా ఎన్నో రకాల కథలు, జక్కుల కథ, ఒగ్గుకథ, గొల్లసాధల కథ.

అంతరించి పోతున్న మరొక కళ, ప్రపంచ ప్రఖ్యాతి చెందినదైనా ప్రభుత్వ సహాయానికి నోచుకోని కళగా యిది పేర్కొనబడుతుంది. ఇదే 'తోలుబొమ్మలాట' ఇది పురాణ కథలను పెట్రోమాక్సు దీపం సహాయంతో తోలు బొమ్మలను తెరపై కదపటం ద్వారా వినోదం కల్గించవచ్చు. ఆటకు తోడుగా పాట - దీని ప్రత్యేకత.

తెలుగు దేశంలో లలిత సంగీతం ఒక కళ. నాటక-సినిమా కళల వల్ల కొంత వెనుకబడ్డా ఈ మధ్య వాటి ఆటుపోట్లను తట్టుకొని నిలువబడగలిగింది. ఈ కళలో శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ, శ్రీరంగం గోపాలరత్నం, శ్రీపాద పినాకపాణి, శ్రీ ఈమని శంకరశాస్త్రి, శ్రీమతి సుబ్బలక్ష్మి లాంటివార్లు తెలుగు దేశం గర్వించదగిన వ్యక్తులు, కర్నాటక సంగీతానికి ప్రాణం పోస్తున్న వ్యక్తులుగా గణింపదగినవారు.

రంగస్థలం: తెలుగు రంగస్థలానికి 100 సం॥రాల చరిత్రవుంది కన్నడ, మహారాష్ట్రి డ్రామా కంపెనీ, తెలుగు రంగస్థలంపై మొదట పౌరాణిక కథలను పద్య నాటకాలుగా ప్రదర్శించినవి. ప్రసిద్ధ కవులు తిరుపతి వెంకట కవులు, శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతం, శ్రీ వేదం వెంకటరాయ శాస్త్రి, మరియు శ్రీ ధర్మవరం కృష్ణమాచార్యులు అనేక పద్య-నాటకాలను రచించి తెలుగు నాటక రంగానికి వన్నె తెచ్చిన వారు శ్రీ ధర్మవరం కృష్ణమాచార్యులు తెలుగు నాటక రంగానికి పితామహుల వంటివారు. వారు రచించిన 'చిత్ర నళీయం' మొదటి తెలుగు నాటకం. తిరుపతి వెంకట కవులు రచించిన 'పాండవోద్యోగ విజయాలు' నాటకం తెలుగు ప్రజల్లో చాల ప్రాచుర్యం పొందిన నాటకం. సాంఘిక నాటకాల్లో శ్రీ గురజాడ వారి 'కన్యాశుల్కం' తెలుగునాటక రంగములో ఒక విప్లవం అని చెప్పవచ్చు.

'రక్త కన్నీరు' సాంఘిక నాటకాన్ని ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఆదరిస్తున్నారు.

తెలుగు నాటక రంగంలో బళ్లారి రాఘవ, యడవల్లి సూర్యనారాయణరావు, మాధవపెద్ది వెంకటరామయ్య, కపిలవాయి రామనాధశాస్త్రి, అద్దంకి శ్రీరామమూర్తి, స్థానం నరసింహారావు, బెల్లకొండ సుబ్బారావు, సి. యస్. ఆర్. ఆంజనేయులు, బందా కనకలింగేశ్వరరావు ఎందరో నటనకు అర్థం చెప్పిన మహానుభావులు.

నాట్యం : ఆంధ్రదేశంలో నాట్యం పురివిప్పి ఆడింది. కాలంతోపాటు భంగిమల్లో, రీతుల్లో సాంప్రదాయాల్లో అనేక మార్పులను సంతరించుకొంది. భగవత్ సాన్నిధ్యంలో ప్రదర్శించే కళగా యిది మొదట కాలికి గజ్జె కట్టింది. దీని ప్రేరణ భక్తి, ఫలితం ముక్తి.

సాంప్రదాయ నాట్య రీతులలో 'కూచిపూడి' నృత్యం చాల పేరుపొందింది. భరత నాట్యంలో ఒక గొప్ప ప్రక్రియగా యిది రూపొందినది. దీని పుట్టుక కృష్ణా జిల్లాలోని దివితాలూకాలోని కూచిపూడిగా చెప్పబడుతుంది. శ్రీ సిద్ధేంద్ర యోగుల వారిచే యీ నాట్యకళ అభివృద్ధి పరుచబడింది. 'భామా కలాపం' అనే 'కథాగానం' చాల ప్రసిద్ధిచెందింది. కథకులే పాత్రలను ప్రేక్షకులకు పరిచయం చేస్తారు. కథకులే కథను నడిపిస్తారు.

హస్తకళలు : హస్త కళల్లో ఆంధ్రులు బహునేర్పరులు. నేర్పు, భావుకత, అర్థం మూర్తీభవించిన ఈ కళా విశేషాలు ప్రపంచ ప్రజల మన్ననలందుకొన్నాయి. నగిషీ పనులు, నిర్మల్ బొమ్మలు, కలంకారీ, తివాసీలు, వెండి, బంగారు, కంచు పనులు, లేసులు, వస్త్రాలు అనేక వస్తువులు ఆంధ్రుల హస్తకళా కౌశలాన్ని ఎలుగెత్తి చాటుచున్నాయి.

శిల్పం : శిల్పకళ పూర్తిగా మతపరమయినదే. ఈనాటి నాగరికతా సంస్కృతి చాటి చెప్పే విషయంలో శిల్పకళచరిత్రకు ఎంతో సేవచేసింది.

అమరావతిలోని 'స్తూపం' అశోకుడి కాలంలో నిర్మించబడింది. ఖండాంతర ఖ్యాతి తెచ్చింది. విశాఖపట్టణం దగ్గర శంకర్ గుహారామాలు, ఏలూరు దగ్గర వున్న గుంటుపల్లిలోని గుహారామాలు శిల్పకళను చాటుతున్నాయి.

ఉండవల్లిలోని రాతికట్టడాలు, బిక్కవోలు సామర్లకోట దగ్గరలోని గోపురాలు ఆంధ్రులకు శిల్పకళ మీదనున్న మక్కువను తెలియజేస్తాయి. వీటిని పోషించిన తూర్పు చాళుక్యరాజులు ధన్యులు.

తూర్పు గో॥లో ద్రాక్షారామం చోళ చాళుక్య శిల్ప రచనా సాంప్రదాయాలను కలిపిన గొప్ప సంగమస్థానం.

తూర్పు చాళుక్యులపై ఓఢ్రరాజుల ప్రభావం శ్రీకాకుళంలోని 'ముఖలింగం' గుడుల కట్టుబడిలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

మహబూబ్‌నగర్‌లోని 'అలంపూర్' గోపురాల నిర్మాణ కౌశలం పొగడదగినది.

తూర్పు చాళుక్యుల తదనంతరం వచ్చిన కళ్యాణీ చాళుక్యులు అనేక కట్టడాలు తెలంగాణా ప్రాంతంలో నిర్మించారు. వారి తదనంతరం హోయసలరాజు శిల్ప కళను పోషించారు.

కాకతీయుల ఘనతకు హనుమకొండలోని వేయిస్తంభాల మంటపం దర్పణం పడుతుంది 'హంపి' శిల్ప సంపద విజయనగర రాజుల అమరత్వాన్ని యిచ్చేదనటంలో సందేహం లేదు.

మహమ్మదీయ రాజుల పరిపాలనలో శిల్పసంపద పూర్తిగానాశనంచేయబడింది. బ్రిటిష్ పరిపాలనలో రాజరికాలు తగ్గి, రాజపోషణ లేకుండా పోయింది.

రాతికి సోయగాలు రచించి, రాగాలు నేర్పిన అమరశిల్పులు, పరమార్థ సంభరత చిహ్నాలుగా నిలచిన హీనయానుల శిల్ప విలాసం, మతాతీత ధావాన్ని బోధించిన బౌద్ధ శిల్ప విధానం, ఆంధ్రదేశాన్ని రసదేశంగా మార్చినాయనటంలో సందేహములేదు.

అకాడమీలు : తెలుగు కళలు, సాహిత్యం ఈ రెంటి అభివృద్ధిపరచటమే ధ్యేయంగా పెట్టుకొని కొన్ని సంస్థలు ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉద్భవించాయి.

సాహిత్య అకాడమీ :

దీనిని 1957 లో స్థాపించారు. కలంజీవుల ప్రోత్సాహానికి తెలుగులో ఆమోదయోగ్యమైన వ్యాకరణం రచించటానికి, ఇది స్థాపించబడింది. ప్రసిద్ధ రచనలు చేసిన కవులను ప్రోత్సహించి, గౌరవించటంద్వారా ఈ సంస్థ కళాసేవ చేస్తుంది.

పరిశోధకులకు తన సహాయ, సానుభూతులను అందిస్తుంది.

లలితకళా అకాడమీ :

ఇది 1961లో స్థాపించబడింది. శిల్ప, చిత్రలేఖనాదిగాగల కళలను ప్రజల మధ్యకు తీసుకెళ్లడానికి తోడ్పడుతుంది.

కళాకారులు వారి కళాఖండాలను ప్రదర్శించుకొనేందుకు వీలుగా ప్రదర్శనశాలను 'కళా భవన్' హైదరాబాదు నిర్వహిస్తుంది. కళాకారులను గౌరవించి ప్రభుత్వ పరంగా సన్మానిస్తుంది.

సంగీతనాటక అకాడమీ :

సంగీత, నాట్య, నాటకాదులను ప్రోత్సహించి అభివృద్ధి పరచటం దీని పని. నాట్య కళాశాలను సంగీతకళాశాలను నిర్వహిస్తుంది.

తెలుగు అకాడమీ :

ఇది 1968 లో పుట్టింది అధికార భాషగా తెలుగు వుండాలనే వాదనకు బలాన్ని చేకూర్చింది. భోధనా భాషగా తెలుగును వుంచటంలో చాలకృషిచేసింది ప్రామాణిక, తెలుగు పాఠ్యపుస్తకాలను అచ్చొత్తించి ప్రజలకు విజ్ఞానాన్ని పంచి పెడుతుంది.

బాలల అకాడమీ :

1976 లో దీనిని స్థాపించి బాలల సాహిత్యాన్ని అభివృద్ధి చేస్తున్నారు. బాలలలోని సృజనాత్మక శక్తిని గుర్తించి ప్రోత్సహించటం లక్ష్యంగా యిది నెలకొల్పబడితే 'బాల చంద్రిక' అనే పిల్లల సాహిత్య పుస్తకాన్ని విడుదలచేస్తుంది.

ఉర్దు అకాడమీ :

1976 లోనే యిది కూడా స్థాపించబడింది. ఉర్దుబాష పోషణ, ఉర్దు గ్రంథాలను ప్రోత్సహించటం దీని ఆశయాలు. 67 పుస్తకాలను యింతవరకు వెలువరించింది.

No. I 908

THE GUNTUR DISTRICT CO-OPERATIVE MARKETING SOCIETY LIMITED, GUNTUR-4

ACTIVITIES

Distribution of Chemical Fertilisers, Pesticides, Sugar, Wheat, Wheat Products, Rice, Controlled Cloth and Procurement of paddy. Supply of Chillies Corriander Cotton and pulses on Agency basis to NAFED, N.C.C.F. etc.

BRANCHES

Guntur, Bapatla, Nidubrole, Repalle, Tenali, Narasaraopet, Vinukonda, Sattenapalli, Piduguralla, Gurazala, Pedanandipadu, Chilakaluripet.

BOARD OF MANAGEMENT

1. District Collector — Chairman
2. Divisional Co-opperative Officer, Guntur, — Person
3. Business Manager — Person

Date of Registration : 30-6-42
Date of Starting : 1-9-42

	No.	Share Capital
a) Individuals	183	Rs. 1,848
b) Societies	839	1,47,700
c) Government	—	Nil

Paid up Share Capital Rs. 1,89,548/—
Turnover during 1980-81 Rs. 3,08 Crores

M. SEETHARAMAIAH, M.A.,
Office Manager

Y. V. RAGHAVASWAMY, H. D. C.,
Deputy Registrar/Business Manager

ఆంధ్రరాష్ట్ర అవతరణ

ముఖ్య ఘట్టాలు - 52-53

అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష ప్రారంభము	— —	19-10-52
పార్లమెంటులో ప్రధాని నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ తొలి ప్రకటన	—	9-12-52
అమరజీవి పొట్టి శ్రీరాములు నిర్యాణం	—	15-12-52
పార్లమెంటులో నెహ్రూ రెండవ ప్రకటన	—	19-12-52
వాంఛూ కమిటీ నియామకం	—	19-12-52
ఆంధ్రలో వాంఛూ కమిటీ పర్యటన	—	19-1-53 నుండి 20-1-53
కేంద్ర ప్రభుత్వానికి వాంఛూ కమిటి నివేదిక సమర్పణ	—	7-2-53
ఆంధ్ర కాంగ్రెస్‌కు లెజిస్లేచర్ నాయకుడుగా శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక	—	19-3-53
వాంఛూ కమిటీపై ప్రజాసభలో చర్చ ప్రారంభం	—	25-3-53
బళ్ళారి సమస్యపై విచారణకు న్యాయమూర్తి మిశ్రా నియామకం	—	23-4-53
న్యాయమూర్తి మిశ్రా బళ్ళారి రాక	—	30-4-53
విచారణ ప్రారంభం	—	1-5-53
కేంద్ర ప్రభుత్వానికి మిశ్రా నివేదిక సమర్పణ	—	10-5-53
ఆంధ్ర రాష్ట్ర తాత్కాలిక రాజధాని నిర్ణయంపై ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన ఆంధ్ర శాసన సభ్యుల సమావేశం	—	1-6-53
కర్నూలు తాత్కాలిక రాజధానిగా నిర్ణయం	—	5-6-53
ఆంధ్రరాష్ట్ర బిల్లు ముసాయిదా ప్రతిపాదన	—	14-7-53
స్పెషల్ ఆఫీసరుగా త్రివేది నియామకం	—	18-7-53
ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానిపై మద్రాసు శాసన సభలో విజయం	—	26-7-53
త్రివేది ఆగమనం	—	6-8-53
బళ్ళారి సమస్యపై ఉపవాస దీక్ష విరమణ	....	9-8-53
భారత్ ప్రజాప్రతినిధుల సభలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం బిల్లు ప్రతిపాదన	....	10-8-53
పార్లమెంటులో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం బిల్లు ఆమోదం		12-9-53
ఆంధ్రరాష్ట్ర నిర్మాణం బిల్లుకు భారత్ రిపబ్లిక్ అధ్యక్షుని ఆమోదం	....	14-9-53
ప్రజా సోషలిస్టు పార్టీనుండి ప్రకాశం పంతులు రాజీనామా	....	26-9-53
కర్నూలుకు గవర్నర్ త్రివేది రాక	....	27-9-53
ఆంధ్రరాష్ట్ర అవతరణ	....	1-10-53

తెలుగునాడు పైతాళికులు

జి. వి. ఆర్.

తెలుగునాడు, దేశానికి ఉద్దండులైన కవిపండితులు, ప్రముఖ జర్నలిస్టులను రచయితలను అందజేసింది. వీరి సంఖ్య అపారం. వీరిలో కొందరు తెలుగు భాషకు, మరికొందరు ఆంగ్లభాషకు ఇంకొందరు హిందీ ఉర్దుభాషకు అత్యంత సన్నిహితత్వం కలిగి ఆ భాషలలో నిష్ణాతులయ్యారు.

తెలుగు, ఆంగ్లభాషలకు చెందిన జర్నలిస్టులను, కవులను సృష్టించి వారిని ప్రోత్సహించిన కీర్తిశేషులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు, డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య, దేశోద్ధారక విశ్వదాత కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు, సురవరం ప్రతాపరెడ్డిగార్లు ఉర్దూ భాషా విషయములో సర్వశ్రీ మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణారావు ప్రభృతులు, పేర్కొనతగిన వ్యక్తులు, హిందీ విషయంలో శ్రీ మోటూరి సత్యనారాయణగారి కృషి చిరస్మరణీయము

సర్వశ్రీ కొలవెన్ను రామకోటేశ్వరరావుగారు, ముట్నూరి కృష్ణారావుగారు "త్రివేణి, కృష్ణా" పత్రికల ద్వారా చరిత్ర ప్రసిద్ధులయ్యారు. వీరిద్దరికి ముందు శ్రీ కందుకూరి వీరేశలింగం, చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు, తెలుగు పత్రికలు నడిపి తెలుగునాట తెలుగు పత్రికల బాటకి వరవడి పెట్టారట. వీరుభయులు రాజమహేంద్రవరానికి చెందినవారు కావడం గమనార్హం. వీరి కాలంలోనే దిగ్గంతుల మధ్య భాషాయుద్ధాలు సాగాయని వినికిడి.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు దేశంలో స్వాతంత్ర్యోద్యమ ప్రచారం కోసం ప్రారంభించిన ఆంగ్ల దిన పత్రిక "స్వరాజ్య" ద్వారా పెక్కుమంది ప్రముఖ జర్నలిస్టులు, రచయితలు వెలుగులోకి వచ్చారు. డా॥ పట్టాభి ప్రారంభించిన మరో ఆంగ్ల దిన పత్రిక "జన్మభూమి"ద్వారా మరికొందరు యీ వృత్తిని స్వీకరించి ఉద్యమ వ్యాప్తికి దోహదం చేశారు. శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు బొంబాయిలో తొలుత వార పత్రికగా ప్రారంభించిన ఆంధ్ర పత్రికను మద్రాసుకు తరలించి దానిని తెలుగు దిన పత్రికగా మార్చి నడిపారు.

ఆంధ్ర పత్రిక ఎందరెందరో కవులకు పండితులకు రచయితలకు స్వాతంత్ర్యోద్యమాల్లో పాల్గొన్న అసంఖ్యాకులైన వాలంటీర్లకు ఆశ్రయం ఇచ్చి వారిని ఇతోధికముగా ప్రోత్సహించింది. దానిలో పని చేసిన జర్నలిస్టులలో ముఖ్యులు ఇతర రాష్ట్రములలో స్థిరపడి అక్కడి ఆంగ్ల దిన పత్రికలకు సంపాదకులయ్యారు. వారిలో పేర్కొన తగినవారు శ్రీ కోటంరాజు సోదరులు (పున్నయ్య, రామారావు గార్లు). శ్రీ కోటంరాజు పున్నయ్యగారు కరాచీలో "సింధు అబ్జర్వర్" దిన పత్రికకు బహుకాలం ఎడిటరుగావున్నారు. శ్రీ రామారావుగారు అలహాబాదులో నేషనల్ హెరాల్డుకు, పాట్నాలో ఒక ఆంగ్ల దిన పత్రికకు సంపాదకులుగా వ్యవహరించారు వీరి స్వస్థలం గుంటూరు జిల్లా, బాపట్ల. ఆంధ్రరత్న, జి. కె. దుగ్గిరాల, శ్రీ భైరవలతో సహా సర్వశ్రీ ఎం చలపతిరావు చెయ్యి తిరిగిన జర్నలిస్టులు తెలుగునాడుకు చెందినవారే.

ఆచార్య రాయప్రోలు, కవిసామ్రాట్ విశ్వనాథ, ఉన్నవ లక్ష్మినారాయణ, గరిమెళ్ళ సత్యనారాయణ, మల్లంపల్లి సోమశేఖరశర్మ, అడవి బాపిరాజు, తలిశెట్టి రామారావు గొబ్బూరు వెంకటానంద రాఘవరావు మొదలైన వారి రచనలు ఆంధ్ర పత్రికద్వారా తెలుగు పాఠకులకు పరిచయమయ్యాయి. తిరుపతి వేంకట కవుల అవధానాల విశేషాలు, స్వాతంత్ర్యోద్యమకారుల కార్యకలాపాలు వార్తల రూపంలో దేశానికి అందించిందీ పత్రిక. దీని సోదర సాహితీ మాసపత్రిక 'భారతి' నాటి వివరాలను సమగ్రంగా యిచ్చి యువతరంలో భావచైతన్యాన్ని తీసుకొని వచ్చింది.

హైదరాబాదు సంస్థానంలో తెలుగు ఉర్దు భాషా పత్రికలు కూడా కవులను రచయితలను జర్నలిస్టులను సృష్టించాయి. వాటిలో పేర్కొనదగినవి నీలగిరి పత్రిక గోలకొండ పత్రిక మిలాప్ 'మిజాన్' సియాసత్ తెలంగాణాపత్రిక ఇత్యాదులు. సర్వశ్రీ సురవరం ప్రతాపరెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల, డా॥ ఎన్. వి. జయసూర్య, డా॥ చెన్నారెడ్డి హైదరాబాదు సంస్థానంలో ఎందరో కవులను పండితులను రచయితలను జర్నలిస్టులను వెలుగులోనికి తెచ్చి వారిని ప్రోత్సహించారు. హిందీ భాష విషయములలో శ్రీ మోటూరి సత్యనారాయణగారి తరువాత చెప్పుకో తగిన ప్రముఖులు ఆంధ్రప్రదేశ్

మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత విదేశీ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ పాములపర్తి వెంకటనరసింహారావు, ఆరెకపూడి రమేశ్ చౌదరి, శ్రీ రేణు (హైదరాబాదు ఆలిండియా రేడియో) వేమూరి ఆంజనేయశర్మ ఉన్నవరాజు గోపాలక్రిష్ణయ్యగార్లు.

తెలుగు పత్రిక ప్రపంచంలో పాత కొత్త తరాలకు చెందిన ప్రముఖులు ఎందరెందరో వున్నారు. వారందరు తెలుగు జర్నలిజం కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపచేయడంలో ఎవరికి ఎవరు తీసిపోరు వారి జాతీయతా దృక్పధం శంకించరానిది. వారు తమ జీవితాలను ఈ వృత్తికి అంకితం చేసిన మహానుభావులు. వారికి నమస్సులు.

అనే విధంగా జాతీయ భావాలు నిర్దిష్టమైన అభిప్రాయాలు కలిగిన కవులు, రచయితలు మన రాష్ట్రంలో కోకొల్లలుగా వున్నారు, వారిలో వెనుకటి తరానికి చెందినవారు చాలామంది ప్రస్తుత పరిస్థితులలో రాజీపడలేని సంకట స్థితిలో వున్నారు. ఎటూ చెప్పలేని సందిగ్ధవస్థలో వున్న దశలో విస్తారం ఏమిలేదు.

CHETANA PULVERISING MILLS

Factory : Nallapadu, GUNTUR-522 005

Grams : CHETANA Phones : Off. : 23020 Fact. : 23234 Res. : 24813, 22237

24 - 11 - 153 Patnam Bazaar, GUNTUR-3 (A. P.)

Mfg. : BIRD BRAND PESTICIDES & INSECTICIDES

	Name of the Product		C. I. B. Regd. Nos.		
1	B. H. C.	10% D. P.	VI 391	(1)/BHC (DP)	539
2	D. D. T.	10% D. P.	VI 391	(2)/DDT (DP)	423
3	CARBARYL	10% D. P.	VI 1307	(1)/CARBARYL (DP)	611
4	MALATHION	5% D. P.	VI 391	(3)/MALATHION (DP)	350
5	B. H. C.	50% W. D. P.	VI 1307	(9)/B. H. C. (WP)	1333
6	D. D. T.	50% W. D. P.	VI 1307	(3)/D. D. T. (WP)	1241
7	CARBARYL	50% W. D. P.	VI 1307	(2)/CARBARYL (WP)	612
8	CHETANACOP (Copper Oxychloride)	50% W. D. P.	VI 1307	(4)/C. O. C. (WP)	133
9	D. D. T.	25% E. C. (W/W)	VI 1307	(10) D. D. T. (EC)	1242
10	MALATHION	50% E. C. (W/W)	VI 1307	(8)/MALATHION (EC)	854
11	FENITROTHION (EC)	50% E. C. (W/W)	VI 1307	(6) FENITROTHION (EC)	129
12	TOXAPHENE	63% E. C (W/W)	VI 1307	(7) TOXAPHENE (EC)	114
13	ENDOSULPHAN	35% E. C. (W/W)	VI 1307	(5) ENDOSULPHAN (EC)	345
14	FLOROFIX	(ANA 4.5 W/W)	VI 1664	(6)/ANA (SOL)	39
15	CHEMIDOL	2% D. P.	CIR-425,80/METHYL PARATHION	(D. P.)	130

Our company is registered with the Central Insecticides Board.

మన ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవులు

కింకవీంద్ర ఘటా పంచానన

శతావధాని
శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి

ఆంధ్ర సరస్వతి కీర్తి ప్రతిష్ఠలను దిగంతముల వరకు వ్యాపింపజేసిన తిరుపతి వెంకట కవులలో ఒకరైన శ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి గారు ఆంధ్రభాషకు తొలి ఆస్థాన కవిగా నియమించబడిరి. 1949వ సంవత్సరమున ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శ్రీ పి. యస్. కుమార స్వామిరాజా ముఖ్యమంత్రిగాను, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆర్థిక శాఖామాత్యులుగాను వున్నప్పుడే ఈ నియామకం జరిగింది.

తిరుపతి వెంకట కవులు పండిత పామరులకు సమానంగా భాషా మాధుర్యాన్ని పంచి పెట్టారు. వారు రచించిన "పాండవోద్యోగ విజయము"లోని పద్యములు తెలియని తెలుగువాడు లేడంటే అతిశయోక్తి కానేరదు. తిరుపతి వేంకటకవులు శతావధానులు, సంస్కృతాంధ్రములయందు అసమాన పాండిత్యముగల దిట్టలు ఆశు కవితా విశారదులు. వారు దేశంలోని రాజాస్థానములన్నింటిని దర్శించి తమ శతావధానముల ద్వారా తెలుగు సరస్వతికి నీరాజనము పట్టిరి. వారు రచించిన 'నానారాజ సందర్శనము' వారి పాండితీ ప్రకర్షను చాటుతున్నది.

క్రీ. శ. 1870లో జన్మించిన కీ॥ శే॥ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు, శ్రీచర్ల బ్రహ్మయ్య శాస్త్రిగారివద్ద శిష్యులుగా చేరిరి. అంతకుముందు నుండియే శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారి శిష్యులైన కీ॥ శే॥ దివాకర్ల తిరుపతిశాస్త్రిగారు వీరికి సహాధ్యాయులైరి. వీరిరువురు జంటగా కవనము అల్లుచు జంట కవులైరి.

వీరుభయులు కలిసి అష్టావధాన శతావధానములు చేయుచు ఆంధ్ర సరస్వతిని గణుతికెక్కించి ఆంధ్రావని యందంతటను ఊరేగించిరి.

1904వ సం॥రం నుండి 1918 సం॥రం వరకు శ్రీ వేంకటశాస్త్రిగారు మచిలీపట్టణమున ఒక ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేసిరి. ఈ కాలమందే ఆచార్య పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వెంకటేశ్వరరావు, విశ్వనాథ సత్యనారాయణ, వేటూరి ప్రభాకరశాస్త్రివంటి ఉద్దండ కవి పండిత ప్రకాండులు ఎందరో వేంకటశాస్త్రిగారికి అంతేవాసులైరి.

శ్రీ వేంకటశాస్త్రిగారు పెక్కు గ్రంథములను రచించిరి. శివనామములు జపించుచు "శివలీలలు" రచించిరి. జ్యోతిషశాస్త్ర మందలి మక్కువ కొలది తమ జాతక చక్రమును పురస్కరించుకొని తమ జీవిత చరిత్రను వ్రాసుకొనిరి. ఇదియే తెలుగున పద్య రూపమున రచింపబడిన మొట్టమొదటి స్వీయచరిత్ర.

వేంకటశాస్త్రిగారు తమకున్ను, తమ కుటుంబ సభ్యులకును వచ్చిన ఆపదలను, అనారోగ్యములను నివారణను గోరుచు కామేశ్వరీ శతకము, ఆరోగ్య కామేశ్వరి, ఆరోగ్య భాస్కర స్తవము, మృత్యుంజయ స్తవము, సౌభాగ్య కామేశ్వరీ స్తవము మొ॥ ఎన్నియో గ్రంథములను రచించిరి.

ఆస్థానకవిగా నియుక్తులైనప్పుడు వేంకటశాస్త్రిగారికి విజయవాడ పట్టణమున బ్రహ్మాండముగా సన్మానము జరుపబడినది. నాటి సభలో శాస్త్రిగారి శిష్యవర్గము చాలవరకు పాల్గొనెను. విద్యాధికులు, రాజకీయవేత్తలు వాఙ్మయసేవలు పెక్కు వర్గములకు చెందినవారు వచ్చిరి. కీ॥ శే॥ డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి, మైసూరు ముఖ్యమంత్రి కీ॥ శే॥ కె. చెంగల్వ రాయరెడ్డి, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతులు సభ నలంకరించిరి.

బ్రహ్మయ్యశాస్త్రిగారివద్ద శిష్యత్వము ఒనరించుటకు ముందు వేంకటశాస్త్రిగారు కొంత కాలము కీ॥ శే॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి శిష్యులుగా నుండిరి. శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారు సజీవులై వుండగానే వేంకటశాస్త్రిగారు ఆస్థాన కవులై అగ్రతాంబూలము నందుకొనిరి.

వేంకటశాస్త్రిగారు పత్రికలలో ప్రచురించిన పెక్కు వ్యాసములు "కథలు — గాథలు" అనే పేరున గ్రంథముగా ప్రకటింపబడినవి. ఫ్యూడల్ వ్యవస్థ అమలులో వున్నకాలంలో అటు సంస్థానాధీశులచేతను, దరిమిలా ప్రజారాజ్యవ్యవస్థలో ప్రజల చేతను వేంకటశాస్త్రిగారు సన్మానాలను పొందగలిగిరి.

వేంకటశాస్త్రిగారు 1950వ సంవత్సర ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి పర్వదినమున కృష్ణానదీ తీరమునగల విజయవాడ పట్టణంలో శివసాయుజ్యమును పొందిరి.

కవి సార్వభౌమ, మహామహోపాధ్యాయ

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

వేంకటశాస్త్రిగారు పరిణించిన తర్వాత ఉమ్మడి మద్రాసు ప్రభుత్వము కవిసార్వభౌము మహామహోపాధ్యాయ శ్రీ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారిని ఆస్థానకవిగా నియమించింది. శ్రీ కృష్ణమూర్తిశాస్త్రిగారు పదేళ్ళపాటు ఆస్థానకవిగా వుండి 1953లో ఆంధ్రఅవతరణను, 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరణను దర్శించారు.

కృష్ణమూర్తిశాస్త్రిగారు 1866లో జననమందిరి. వారు ప్రాచీన మార్గమునసరించి కవితారచనసాగించినవారిలో అగ్రగణ్యులు. వారు శరాధికగ్రంథకర్తలు. భారత, భాగవత, రామాయణములను స్వతంత్ర కావ్యములుగా రచించిన ఉద్దండపండితకవులు. వీరు మిక్కుటముగా శ్రీనాథుని అభిమానించి, అదే పద్ధతిలో కవితారచనను సాగించిరి. శ్రీనాథునివలెనే వీరు కూడ కవిసార్వభౌములైనారు. కనకాభిషేకము జరిపించుకొనిరి. కవిగండపెండెరము కాలికి తొడిగించుకొనిరి. గజారోహణాది సత్కారములను బడసిరి.

గురుశిష్యులైన శ్రీకృష్ణమూర్తి శాస్త్రిగారును, శ్రీ వేంకటశాస్త్రిగారును 1920నుండి పదిహేనేళ్ళపాటు భాషావిషయకమైన వైరుధ్యమును పూని పరస్పర నిందారోపణలకుదిగి, చివరికి కోర్టుదాకా కెక్కిరి.

కృష్ణమూర్తి శాస్త్రిగారు వేదశాస్త్రాదులయందు పారంగతులు. అకలంకమైన దేశభక్తికలవారు. వారు నిస్వార్థదేశ భక్తుడైన లోకమాన్యుని జీవితమును ఆధారముగా చేసుకొని "తిలక్ మహారాజు" అను రాజకీయ రూపకమును రచించిరి. లోకమాన్యుని జీవితచరిత్రమందు అభివర్ణింపబడెను.

శ్రీ శాస్త్రిగారు అత్యంత జనరంజకముగా "బొబ్బిలి యుద్ధము" అను మరియొక నాటకము రచించిరి. ఇది తెలుగు ప్రజల అభిమానమును ఎక్కువగా చూరగొన్నది.

*



అవధాన శిరోమణి

శ్రీ కాశీ కృష్ణాచార్యులవారు

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు 1961లో పరమపదించిన తర్వాత శ్రీ కాశీకృష్ణాచార్యులవారు ఆస్థానకవిగా నియమించబడిరి. శ్రీ ఆచార్యులవారు సంస్కృతాంధ్రములయందు పండితులు, కవులు. విశేషించి సంస్కృతమున మహాపండితులు. కన్నడ భాషయందు, మాధ్వగ్రంథములందు, ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత వేదాంతములయందు, పరిపూర్ణ ప్రజ్ఞనుగడించిన నిష్ణాతులు. సంస్కృతమున అపారమైన పాండితీప్రతిభగల శ్రీఆచార్యులవారు సంస్కృత భాషాభ్యాసమును సులభతరం చేయుటకై పలు గ్రంథాలను రచించి విద్యార్థులకు, అధ్యాపకులకు ఎంతో సహాయం చేశారు.

శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణేత్యాది బిరుదాంకితులగు శ్రీ శ్రీ తాతా సుబ్బరాయశాస్త్రిగారివద్ద విజయనగరములో శిష్యరికము నెరపి తర్కవ్యాకరణాది శాస్త్రములను క్షుణ్ణంగా అభ్యసించారు.

గుంటూరు పట్టణము ప్రముఖ హిందూ కళాశాలగా మారినప్పుడు దాని ప్రిన్సిపాలుగా ఆచార్యులుగారు ఉద్యోగమును స్వీకరించి నిర్వహించారు. ఆ కాలమున వీరివద్ద చదువుకొనినవారిలో శ్రీ రా ప్రముఖులయినవారెందరో ముఖ్యులు.

వీరుకూడ వెంకట శాస్త్రిగారి వలెనే తిరుపతి శాస్త్రిగారు పరమపదించిన తర్వాత ప్రాచార్యులవారితో కలిసి చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు వలె, కొంత అష్టావధానములను చేసియున్నారు.

కవి సామ్రాట్

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

శ్రీ కాశీకృష్ణాచార్యులవారు పరమపదించిన పిదప ఆస్థానకవి పీఠము కొంత కాలము ఖాళీగానే వుండిపోయింది. 1971 లో కవిసామ్రాట్

శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు ఆస్థానకవిగా నియమించబడిరి.

సహస్రమాస జీవియై సహస్రచంద్రోదయ దర్శనం చేసుకొనిన శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారు 1895 సెప్టెంబరునెలలో జన్మించారు.

శ్రీసత్యనారాయణగారు కీ. శే. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి శిష్యులు. ఆయన సహాధ్యాయి సరాసరి ... బి. ఏ చదువుకు స్వస్తి చెప్పి 1921-26 మధ్యకాలమున బందరు లోని జాతీయకళాశాలలో ఉపన్యాసకులుగా పని చేశారు. 1927లో జయంతి అను పత్రికను నడిపారు. 1928-33 మధ్యకాలమున సత్తెన పల్లిలో యం. ఏ. పట్టముపొంది గుంటూరు లోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఉపన్యాసకులైరి. 1933-38 మధ్యకాలమున స్వతంత్ర ఉద్యోగము చేయలేదు. 1938 నుండి 55 వరకు విజయవాడలోని యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాలలో తెలుగుశాఖ అధిపతిగా పనిచేశారు.

1933-34 సంవత్సరములు 28దినములలో వేయిపడగలు అనునవలను వ్రాసి ఆంధ్ర విశ్వ విద్యాలయమువారి బహుమతిగ్రహించి కవి సామ్రాట్ బిరుదును స్వీకరించిరి.

1957 6 కాలమున ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులు. 1958లో శాసన మండలి సభ్యులైరి. 1959-61 మధ్యకాలమున కరీంనగర్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పని చేశారు.

1963లో కేంద్రసాహిత్య అకాడమీవారు, వీరురచించిన విశ్వనాథమధ్యాక్కరలకు బహుమతినొసంగిరి. అకాడమీలో విశిష్ట సభ్యత్వము లభించెను. ఆకాలమందే ఉత్తరప్రదేశ్‌లో పలు చోట్ల ఆయన సన్మానింపబడిరి. కళాప్రపూర్ణ డాక్టరేట్ బిరుదులు పొందిరి.

1970లో పద్మభూషణ బిరుదము, 1971లో వీరు రచించిన రామాయణ కల్పవృక్షమునకు జ్ఞానపీఠ బహుమానము లభించెను.

వీరి రచనలు పలు భాషలలోనికి అనువ దింపబడెను. వీరి వేయిపడగలు అనే నవలను ఉపవిదేశవ్యవహారాల మంత్రిగానున్న శ్రీ పి. వి. నరసింహారావుగారు "సహస్ర ఫణ్" అను పేరుతో హిందీలోనికి అనువదించిరి.

వీరిరచనలలో కావ్యములు, నవలలు కథలు నాటకములు, మహాకావ్యములు పలువిధము లుగానున్నవి. వీరు 1976 అక్టోబరు నెలలో గుంటూరు జనరల్ ఆసుపత్రిలో పరమపదిం చారు.

డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య

కీర్తిశేషులు శ్రీవిశ్వనాథ సత్యనారాయణ గారు పరమపదించిన తర్వాత పదినెలలకు అనగా 1977 ఆగస్టు16వ తేదీన డాక్టరు దాశరథి కృష్ణ మాచార్య ఆస్థాన కవిగా నియమించబడినారు.

డాక్టర్ దాశరథి 1927 లో జన్మించారు. వారు ఖమ్మంజిల్లాకు చెందినవారు. చిన్నతన మున ఖమ్మంలో విద్యాభ్యాసం చేశారు. సంస్కృతాంధ్ర పారశీక ఉర్దూ భాషలలో చక్కని ప్రవేశంగల రచయిత. ప్రాచీన నవీన కవితారీతులు రెండింటిని తరిచూచినదిట్ట.

తెలంగాణమును నైజాము నుండి స్వతంత్రం చేయడానికి ఎన్నోగేయాలు రచించి జైలు పాలయిన దేశభక్తుడు.

తిమిరంతో సమరం అను ఆయనకావ్యానికి కేంద్రసాహిత్య అకాడమీ బహుమతిలభించింది. దాశరథి రచించిన "గాలిబు గీతాలు" ఆయన కవితావనంలోని సురభిళ కుసుమాలు.

గాలిబు ప్రజాకవి సాంప్రదాయానికి దాశరథి కూడా కవితకు వస్తువులను చేశారు. ఆయన రచించిన ద్విపదుల పాలకుం మనో గత భావాలను, వారికి ఎదురయ్యే సమస్యలను ప్రతిబింబిస్తాయి. శ్రీదాశరథి చక్కని అనువాదాలు స్వతంత్ర రచనలవలె దీపిస్తున్నవి.

ఆంధ్ర ఆస్థాన కవి పీఠమును అధిష్ఠించిన తొలితెలంగాణా ప్రాంతీయుడు డాక్టర్ దాశరథి చలనచిత్రాలకై ఆయన రచించిన గేయాలు మనోహరంగా వుంటున్నవి.

తెలుగు వెలుగుకు దారిచూపి, తెలుగు సాహిత్యానికి, సంస్కృతికి అర్థం చెప్పిన

తెలుగు సరస్వతి పూజారులు

దివాకర్ల తిరుపతిశాస్త్రి

వేలూరి శివరామశాస్త్రి

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి

కాటూరి వెంకటేశ్వరరావు

పింగళి లక్ష్మీకాంతం

వానమామలై వరదాచార్యులు

గడియారం వెంకటశేషశాస్త్రి

దుర్భాక రాజశేఖర శతావధాని

పుట్టపర్తి నారాయణాచార్యు

TOBACCO BOARD INDIA

పొగాకు బోర్డు సారథ్యంలో భారతీయ పొగాకు ప్రపంచ విపణి వీధులలో విజయ విహారం!

భారతదేశంలో పండించే వర్జీనియా పొగాకు వ్యాపారాన్ని క్రమబద్ధం చేసే విశిష్ట కార్యక్రమానికి పొగాకు బోర్డు నడుము కట్టింది. పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులకు ఇప్పుడున్న విదేశ మార్కెట్టులను మెరుగు పరచడానికే కాక కొత్త మార్కెట్టుల స్థాపనకు కూడ కృషిచేస్తోంది. పొగాకు గ్రేడింగు పద్ధతులలో శాస్త్రీయమైన విధానాలను ప్రోత్సహిస్తుంది. "వేలంద్వారా పొగాకు కొనుగోలు" పద్ధతిని ప్రవేశపెట్టి పొగాకు పండించే రైతుకు పూర్తి రక్షణ కల్పిస్తోంది. పొగాకు రైతు తన కృషికి తగిన పూర్తిఫలం పొందే విధంగాను, పొగాకు పరిశ్రమ సమర్థవంతంగా కొనసాగే విధంగానూ పొగాకుబోర్డు నిరంతర కృషి సల్పుతోంది.

భారతీయ పొగాకు అభివృద్ధికై...

TOBACCO BOARD INDIA

పొగాకు బోర్డు
గుంటూరు-522 007
ఆంధ్రప్రదేశ్

ASP/T/793 TEL

తెలుగు సినీ బ్రహ్మ

రచన :
ఇంటూరి వెంకటేశ్వరరావు

తెలుగు సినీ పరిశ్రమ పితామహులు

రఘుపతి వెంకయ్య

చరిత్ర లోతుల్లోకి తొంగి చూస్తే భారత సినిమా పారిశ్రామిక సౌధానికి 1910లో పునాదిరాయి వేసినవారు దాదా సాహెబ్ ఆర్. జి. టోర్నె. ఆయన హిందీలో "భక్త పుండరీక" చిత్రాన్ని తీశాడు. విదేశ సినిమా సాంకేతిక శాస్త్రజ్ఞుల సహకారంతో యీ చిత్రం నిర్మింపబడడంచేత, నాటక రంగస్థలి మీద పేరొందిన నాటకాన్ని యథాతథంగా వెలుగు నీడలలోకి ఎక్కించడంచేత టోర్నె భారత సినిమా జనకుడు అని పిలువబడడానికి నోచుకోలేక పోయాడు. ఆ పేరుతో పిలువబడే గౌరవం 1913లో దాదాసాహెబ్ ఫాల్కేకు ముట్టింది. ఆయన తీసిన చిత్రంపేరు రాజా హరిశ్చంద్ర. విదేశీయ సాంకేతిక శాస్త్రజ్ఞుల సహాయంలేకుండా ఫాల్కే యీచిత్రాన్ని తీసి విఖ్యాతికెక్కాడు. చంద్రమతిపాత్ర పోషణకు ఎంత ప్రయత్నించినా ఒక స్త్రీమూర్తి దొరకక పోవడం చేత సాలుంకి అన్న మగవాడు యీ స్త్రీ పాత్రను పోషించ వలసి వచ్చింది.

టోర్నె ఫాల్కేలకంటే ముందు మనదేశ గడ్డమీద సినిమా పరిశ్రమకు ప్రాణప్రతిష్ఠ జరిపినవాడు రఘుపతి వెంకయ్య అని బుద్ధిమంతుడయిన ప్రతివాడు ఒప్పుకోక తప్పదు. వాళ్ళిద్దరు చిత్రనిర్మాణంతో ప్రారంభిస్తే వెంకయ్య చిత్రప్రదర్శన శాఖతో సినిమా పరిశ్రమకు జీవంపోశాడు.

1909లో వెంకయ్య మద్రాసులో మౌంట్ రోడ్‌పైనున్న 161వ నెంబరు యింట్లో ఒక ఫొటోస్టూడియోను నడుపుతుండేవాడు. మద్రాసు రాష్ట్రంలోని రాజాలు, జమీందారులు వెంకయ్యకు ఎంతో ప్రోత్సాహం యిస్తుండేవారు. ఆనాటి గవర్నరు కూడా ఆయనపట్ల ఎంతో అభిమానం చూపెట్టేవాడని ఆయన 'లెటర్ హెడ్' విశదం చేస్తుంది. తలపాగా చుట్టుకొని వెంకయ్య తన గుర్రపుబగ్గీమీద మౌంట్‌రోడ్‌లో వస్తుంటే అందరు ఆయన్ను ఒక మహారాజులా చూచేవారు. ఫొటోగ్రాఫర్‌కు కూడా వెంకయ్య తైలవర్ణ చిత్రాలను కూడా తయారుచేసేవాడు ఎన్నో మహారాజుల చిత్రపటాలను ఆయన చిత్రించాడు. చిత్రలేఖనంలో ఆయన కనపరిచిన ప్రతిభకు ఆయనకు ఎన్నో సువర్ణ పతకాలు ముట్టాయి.

ఒకనాడు ఆయన వార్తాపత్రికలను తిరగేస్తుంటే ఆయన దృష్టి ఒకవార్తను ఆకర్షించింది. "క్రోనోమెగఫోన్" అన్న పేరుతో ఒక సినిమాటోగ్రాఫిక్ ఎక్విప్‌మెంటు కనిపెట్టబడ్డదని, పిక్చరు ప్రొజెక్టు అయ్యేటప్పుడు రికార్డెడ్ డిస్కు సాయంతో దానిలో శబ్దం వెలువడుతుందని ఆ వార్తలో వుంది. ఈ ఎక్విప్‌మెంటు సృష్టికర్తలు లండన్‌లోని గౌమాంట్ కంపెనీ అధినేతలని, బకింగ్‌హాం రాజభవనంలో పంచమ జార్జి సార్వభౌముని, మేరీరాణి సమక్షంలో వీరు యీ క్విప్‌మెంటుతో ప్రథమ ప్రదర్శన యిచ్చారని, ప్రదర్శన చాలా సంతృప్తికరంగా విజయవంతంగా నడిచిందని కూడా ఆ వార్తలో వుంది. అనుక్షణం కొత్తపంథాలు తొక్కడానికి అభిలషించే వెంకయ్య వెంటనే మద్రాసులోని జాన్ డికిన్‌సన్ అండ్ కంపెనీ వారిని కలుసుకొని, క్రోనోమెగఫోన్ ఎక్విప్‌మెంటుకు ఆర్డరు యిచ్చాడు.

ఈ ఎక్విప్‌మెంటు ఖరీదు 30 వేల రూపాయలు. తన ఫొటో స్టూడియోను తాకట్టుపెట్టి వెంకయ్య యీ డబ్బు తీసుకొచ్చి, ఆ ఎక్విప్‌మెంటును కొనేశాడు. దీనితో ఆయన మొదటి ప్రదర్శనను విక్టోరియా పబ్లిక్ హాలులో (యిప్పుడు మద్రాసులో కార్పొరేషన్ బిల్డింగు పక్కగా వున్న వి. పి. హాలు) యేర్పాటు చేశాడు. మూడునాలుగు వందల అడుగుల పొడవుగల పన్నెండు 'షార్ట్‌రీల్స్' ఆనాటి కార్యక్రమంలో

అగపరచబడ్డాయి. వాటిల్లో యీ క్రింది చిత్రాలు వున్నాయి

1. అండర్ ది సెనాస్ - సౌండ్ రికార్డెడ్ డబల్ డిస్క్ - 4"
2 స్వింగ్ సాంగ్ - 18" డిస్క్
3. ఫైర్‌మన్ సాంగ్ - 18" డిస్క్
4 సీసర్పెంట్ - 18" డిస్క్
5 మేకాడో - 18" డిస్క్

పిక్చర్సు ప్రారంభం అవడంతోటే రికార్డుకూడా 'స్విచ్ ఆన్' అయి శబ్దం ఉత్పన్నమయ్యేది మొదటి ప్రదర్శనకు ఆట్టే సంతృప్తికరమైన వసూళ్ళు రాలేదు. అయినప్పటికి వెంకయ్య నిరాశ చెందకుండా 1910లో మద్రాసులోని ఎస్ప్లనేడులో డేరా సినిమా నెలకొల్పి, ఎన్నో ప్రదర్శనల నిచ్చాడు. క్రమక్రమంగా యీ ప్రదర్శనలు ప్రజాబాహుళ్యదృష్టిని ఆకర్షించాయి

విదేశాలనుంచి దిగుమతి కాబడ్డ యీ క్రింది పొట్టి చిత్రాలను ఆయన తన డేరా సినిమాలో చూపెట్టాడు. అవి :

1. పెరల్‌ఫిషర్
2 సిగార్ బాక్స్
3. రాజాస్ కాస్కెట్
4. బ్లాక్ ప్రిన్సెస్

తరువాత వెంకయ్య తన డేరా సినిమాతో బెంగుళూరు ఆంధ్రప్రదేశలోని కొన్ని పట్టణాలను పర్యటించాడు ఈ పర్యటనలో పెద్ద లాభాలు రాకపోయినా ఆయనకు నష్టం మటుకు రాలేదు. సినిమా అంటే జనం వేలం వెర్రిగా వస్తున్నందుకు ఆయన ఎంతో సంతోషించాడని వేరే చెప్పనక్కర్లేదు.

సింహాళంనుంచి వెంకయ్య రంగూను వెళ్ళి, అక్కడ కొన్ని ప్రదర్శనల నిచ్చి తరువాత బర్మాలోని మాండలే, మౌల్మిన్, పెగు బర్మాటౌన్ మొదలైన పట్టణాలలో ప్రదర్శనలను యేర్పాటు చేశాడు. 1911లో ఆయన మన దేశానికి తిరిగి వచ్చి మద్రాసులోని హారిస్‌ట్రీట్ సమీపంలో గెయిటీ థియేటరును నిర్మించాడు కొన్ని 'సీరియల్' చిత్రాలను ఆయన విదేశాల నుంచి తెప్పించి ఆ థియేటరులో ప్రదర్శించాడు. అవేమిటంటే :

1 మిలియన్ డాలర్ మిస్టరీ
2 మిస్టరీస్ ఆఫ్ మైరా
3. క్లచింగ్ హాండ్

తరువాత ఆయన మద్రాసులోని మింట్ స్ట్రీట్‌లో క్రౌన్ థియేటరు కట్టాడు పురశువాకంలోని గ్లోబ్ థియేటరు (ఇప్పటి రాక్సీ) కు ప్రారంభోత్సవం చేశాడు. యూనివర్సల్ పిక్చర్ వారి సుప్రసిద్ధ సీరియల్ చిత్రాలు గ్లోబ్ థియేటర్‌లో ప్రదర్శింపబడుతుండేవి. వాటిలో ముఖ్యమైనవాటిని యీ క్రింద యిస్తున్నాం.

1 బ్రోకెనకాయిన్
2. గ్రేట్ రివార్డ్

వీటిల్లో మొదట నటుడుగా అగుపించి తరువాత హాలీవుడ్‌లోని గొప్ప దర్శకులలో ఒకడుగా ప్రఖ్యాతికెక్కిన జాన్‌ఫోర్డు సోదరుడు ఫ్రాన్సిస్‌ఫోర్డ్ నాయకపాత్రలను పోషించాడు జాన్‌ఫోర్డ్ ఎందరో 'కౌబాయ్ హీరోల' సృష్టికర్త అని మన తెలుసుకోవాలి ఎన్నో సీరియల్ చిత్రాలలో అబ్రహాంలింకన్, ఎడ్డిపోలో పాత్రలను ఫోర్డ్ పోషించి అంతర్జాతీయ ఖ్యాతి ఆర్జించాడు.

1913లో గ్లో[illegible] 'స్టార్ ఆఫ్ [illegible]' [illegible] నెలకొల్పి, దాని [illegible] [illegible] ప్రకాష్ [illegible] [illegible] [illegible] మన దేశానికి [illegible] వెంకయ్యకు [illegible] 'మత్స్యావతారం', '[illegible]', '[illegible] ప్రతిష్ఠ' మొదలైన [illegible] చిత్రాలు వెంకయ్య [illegible] నిర్మాణం పొందాయి

వెంకయ్య కొడుకు ప్రకాష్ [illegible] వద్ద సహాయకుడుగా పనిచేస్తున్న రోజుల్లో జరిగిన ఒక సంఘటనను ప్రకాష్ స్వయంగా నాతో ఇల్లా చెప్పాడు :

"[illegible] మూవ్‌మెంట్స్ చిత్రంలో ఒక దృశ్యం ఆనాడు షూట్ చేయబడుతోంది. కెమేరా చుట్టూగా జనం పోగయ్యారు. [illegible] గుడ్డలు లేవు. 'స్టార్టు ప్లీజ్' అన్నాడు డైరెక్టరు మిల్లీ. షాట్ నడుస్తోంది కెమేరా తిరుగుతోంది. 'షాట్'మధ్యలోనే 'కట్' చేశాను - 'కట్ ప్లీజ్' అంటూ దర్శకుడు మిల్లీ కోపంతో నన్ను చూసి 'ఆ షాట్ను ఎందుకల్లా కట్ చేశావు అని అడిగాడు. '[illegible]'

నేషన్లు లేవు కదా - కెమేరా దగ్గరగా నడుస్తున్న ఒక మనిషి చేతిమీద 'వాక్సినేషన్ మార్కు' స్పష్టంగా అగుపిస్తోంది. దానిని చూడకుండా అట్లాగే వదలిపెట్టేస్తే ప్రేక్షకులు దానిని చూసి, మీ దర్శకత్వాన్ని విమర్శిస్తారు. మీ మీద ఆ కళంకముద్ర పడకుండా వుండడానికి నేను మీ అనుమతి లేకుండా 'కట్ ప్లీజ్, అని అరిచి, ఆ షాట్‌ను కట్ చేశాను అన్నా. మరో దర్శకుడయితే అలా చేసినందుకు నామీద విరుచుకుపడేవాడు. మర్చి అలా రాకుండా నేను చేసిన పనిని ఎంతో శ్లాఘించి, సహాయ దర్శకులలో నాకు అగ్రస్థానాన్ని యిచ్చి, నన్నెంతో గౌరవించాడు "

తన కొడుకు ప్రకాష్ సాయంతో వెంకయ్య తీసిన చిత్రాలు సాంకేతిక శాస్త్రరీత్యా తక్కువస్థాయిని అగపరచడంచేత అవి అంతగా మార్కెట్లో పోలేదు. ఆయన థియేటర్లలో స్టూడియోలో పనిచేసిన కొందరు వ్యక్తులు స్వలాభంకోసం వెంకయ్యను వెన్నుపోటు పొడిచి, వ్యాపార రంగంలో ఆయన దివాలా తీయడానికి కారణభూతులయ్యారు.

చిత్రప్రదర్శనశాఖతో తెలుగు సినిమా పరిశ్రమకు ప్రాణ ప్రతిష్ఠ సలిపిన వెంకయ్య తన కొడుకుకు వ్యాపారమంతా అప్పచెప్పి 1929లో రంగం నుంచి విశ్రమించాడు. పన్నెండేళ్ళ పాటు ఆయన తెలుగు సినిమా పారిశ్రామిక వటవృక్షం విశాల వ్యాప్తిని అందుకొంటే చూసి ఎంతో సంబరపడ్డాడు.

ఆయన అడుగుజాడల్లో విజయవాడలో పోతిన శ్రీనివాసరావు, ఐందరులో పి. వి. దాసు, ఏలూరులో మోతే కృష్ణారావు, విశాఖపట్టణంలో జి. కె. మంగరాజు, కాకినాడలో సి. పుల్లయ్య బళ్ళారిలో గోపాలరావు, రాజమహేంద్రవరములో నిడమర్తి సూరయ్య పంతులు, పెద్ద పెట్టుబడులతో చిత్రప్రదర్శనశాలలు కట్టి, చిత్రప్రదర్శన శాఖకు పరిపుష్టిని చేకూర్చారు. తాను వేసిన బీజం మొలకెత్తి పెద్ద వృక్షంగా రూపొందుతోంటే ఎంతో సంతోషించిన వెంకయ్య 1941లో శాశ్వతంగా కన్నుమూశాడు. విద్యారంగంలో విఖ్యాతికెక్కిన సంస్కృత సంస్కారకర్తగా పేరుప్రతిష్ఠలు సంపాదించిన మహర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడు తమ్ముడు వెంకయ్య అని మనం తెలుసుకున్నప్పుడు మనం పొందే ఆనందం అంతా యింతా కాదు. తెలుగు సినిమా చరిత్రలో రఘుపతివారి కుటుంబానిది ఒక ప్రత్యేక అధ్యాయం.

వ్యాధిగ్రస్తుడయిన వెంకయ్యను నేను 1940లో చూచి, ఆయన జీవిత విశేషాలను తీసుకొని, అప్పుడు మద్రాసులో ప్రచురింపబడుతున్న ఆంగ్ల పక్ష పత్రిక 'ఫ్లాష్'లో ఆయన్ను గురించి వ్రాశాను. ఆయన చనిపోయాక ఆయన్ను గురించి 'ప్రజామిత్ర'లో, 'చిత్రకళ'లో తక్కిన పత్రికల్లో నేను వ్రాయడం జరిగింది. వెంకయ్యను గురించి మరొకరెవ్వరూ వ్రాసినట్లు నేను ఏ పత్రికలలోను చూడలేదు.

రఘుపతి వెంకయ్య స్మారకార్థం ఒక అవార్డును ప్రవేశపెట్టవలసిందిగా నేను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అర్థించాను. దక్షిణ భారత సినిమా సాంకేతిక శాస్త్రజ్ఞుల సంఘం ఒక తీర్మానం ద్వారా నా కృషికి ఎంతో ఊపును, ఊతను యిచ్చింది.

1981లో వెంకయ్య అవార్డు శ్రీ ఎల్. వి. ప్రసాద్‌కు, 1982లో శ్రీ పి. పుల్లయ్యకు, 1983లో శ్రీ బి ఏ. సుబ్బారావుకు యీ అవార్డులు ముట్టినవి

మన ముఖ్యమంత్రులు - పదవీకాలములు

సర్వశ్రీ	ఎస్. సంజీవరెడ్డి	1-11-56	నుండి	19-1-60
,,	డి. సంజీవయ్య	10-1-60	నుండి	7-3-62
,,	ఎమ్. సంజీవరెడ్డి	12-3-62	నుండి	28-2-64
,,	కె. బ్రహ్మానందరెడ్డి	29-2-64	నుండి	29-9-71
,,	పి. వి. నరసింహారావు	30-9-71	నుండి	18-1-73
,,	జలగం వెంగళరావు	10-12-73	నుండి	6-3-78
,,	డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి	6-3-78	నుండి	11-10-80
,,	టి. అంజయ్య	11-10-80	నుండి	10-10-81
,,	భవనం వెంకట్రావు	11-10-81	నుండి	18-9-82
,,	కె. విజయభాస్కరరెడ్డి	19-9-82	నుండి	8-1-83
,,	యన్. టి. రామారావు	9-1-83		
,,	N. చెన్నారెడ్డి			

చెంచు పుట్టుక

కొల్లాపురి గట్టు, అది చెంచువారి మెట్టు. వీరికి ఆహార పదార్థములు వేటాడుట. జంతువులను చంపి తినుట. తేనె, చెంచుగడ్డ, వెదురు బియ్యం, చింతకాయలు, జాలు పండ్లు, కలిమిపండ్లు, చెటిముటిపండ్లు, నెమ్మిపండ్లు, రేగిపండ్లు, గాలి పప్పు, చారిలి పప్పులు, పుల్ల పండ్లు, కొండ ఈతపండ్లు.

నరసింహస్వామికి, చెంచులక్ష్మికి గరుడాచెలంలో వివాహము జరిగినది. వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడుగారు చెంచులలో కొంతమందిని చింతపల్లి కోటకు తీసుకొని వెళ్ళినారు వాసిరెడ్డి వెంకటాద్రిగారు చేసే దుండగములకు చెంచులు అంగీకరించినందున వీరువుండే గవర్నమెంటు నుండి వారికి అపకారము రావచ్చునని వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడుగారు చెంచులను నరికించినారు. వీరికి ఆ పరిస్థితులలో చెంచుజాతి కొంతమంది శ్రీశైలము మరికొంతమంది పొరుగు ఊళ్ళపైకి, కొంతమంది కృష్ణాజిల్లా సమీపమునందుగల కొండపల్లి దగ్గరగానున్న అడవిలోని లోయలోకి వచ్చిన చెంచులు ఆకులు కట్టుకొనేవారు ఆకులు లేనందున ఆకులు గుడ్డలను కట్టుకొని, బొంతలు కట్టుకొన్నారు. వీరి నామము బొంత చెంచులు అని పిలిచెదరు. వీరు చేతి కత్తులతో ముల్లుగర్రలు, కావడిబండ్లను, మంచం కర్రలు, చల్లగుత్తులు, మంచాలు తయారుచేసి చుట్టుప్రక్కల పల్లెలకు అమ్ముకొనుచు జీవించెడివారు. అక్కడ కొన్ని తరాలు గడచిన తరువాత వైద్యసహాయము లేక కొండపల్లి గ్రామములో ఒకదిబ్బను ఆక్రమించి నివసించినారు. ఇప్పటికి కొండపల్లి గ్రామములో ఒక దిబ్బను ఆక్రమించి నివసించినారు. ఇప్పటికి కొండపల్లి గ్రామములో చెంచులు నివసించిన స్థలములో చెంచుల దిబ్బ అని పేరుగలదు. ఆ దిబ్బ నుండి కర్రలు, కావడి బద్దలు, నిచ్చెనలు, చల్లగుత్తులు చేసుకొని కోటప్పకొండ తిరునాల, మంగళగిరి తిరునాల, పొన్నూరు తిరునాళాలలో అమ్ముకొనుచు గుంటూరు, తెనాలి, విజయవాడ, ఒంగోలు, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, తాడేపల్లి మొదలగు పట్టణములలో నివసించుచున్నారు. వీరు మొట్టమొదటగా శ్రీశైలము గవర్నమెంటుకు పుల్లరికట్టి శ్రీశైలము వెళ్ళి వేస సంత్రాల పోతురాజు వెంట 20, 30 కుటుంబములు ఒక గుంపుగా వెళ్ళి చింతల అనే అడవులలో మకాముచేసి, స్వంత చేతి కత్తులతో ముల్లు కర్రలు, మంచములు, చల్ల గుత్తులు తయారుచేసికొని, నాటుబళ్ళ మీద వేసుకొని గ్రామాలకు చేరి అమ్ముకొని జీవించెడివారు కొన్ని సంవత్సరముల తరువాత ఆ అడవులను గవర్నమెంటువారు వేలము వేయగా ధనికవర్గమువారు ఆ అడవులను పాడుకొన్నారు. ఆ పాడిన కంట్రాక్టరువద్దకు వెళ్ళి పర్మిట్ పెట్టుకొని ఆ సరుకులను వేసుకొనివచ్చి జీవించెడివారు. ఇప్పుడు గవర్నమెంటు స్వాధీనమైనందున మొట్టమొదటి నుండి వీరికి అదే వృత్తి గనుక వీరు వేరే పని చేయలేక బస్తీలో టింబరు డిపోలలో ఆ యొక్క వెదురును కొనుక్కొని జీవించుచున్నారు. ఈ తెగమొట్టమొదటగా పాటుహాకును, బచ్చుపెట్టును పెట్టేవారు. అడవు లేనందున ఆకులవలె బొంతలు తయారుచేసుకొని కట్టుకొనెడివారు బస్తీలలో ఒకచోటికి అనుభవంగా వున్నందున ఇప్పుడు పేరు కట్టుకొనుచున్నారు. ఈ వృత్తి చేసి వచ్చిన బొంత చెంచులు అని, నరసింహస్వామి చెంచులని, శ్రీశైలములో నూరెళ్ల అడవులలో నివసించెడివారిని అడవి చెంచులని, గుత్తికొండ, అనుపాలెం, పోన్నూరు, వెంకటాయపాలెం, రెడ్డిపాలెం మొదలగు గ్రామాలలో నివసించువారు ఊరి చెంచులని, నెమలీకులచెలు కట్టుకొని తిరిగేవారు కృష్ణ చెంచులని, కర్నూలు జిల్లా ఆత్మకూరు తా॥ చుట్టుప్రక్కల వున్నవారిని పాతరి చెంచులని, వీరి వెంట పుట్ట పెంట మొదలగు తెగలు ఉన్నవి. కాని మొత్తము మీద ఇవి చెందిన వారు గిరిజనులు (ఎస్. ...)

చెంచువారు దేవుని భక్తులు దావి పెట్టుక ... వీరి పిల్లలకు విద్యాభ్యాసముగాని నివసించుటకుగాని సరియైన ఇండ్లులేవు. చెంచులు ఆనాటి నుండి గిరిజనులకు చెందినవారు.

స్వరాజ్యము వచ్చిన తరువాత గిరిజన ... యానాది, చెంచుల లంబాడీ జాతులను (నెం. 636 X 1956) షెడ్యూల్ జాతుల జాబితాలో 25-9-1956వ తేదీన వారిని షెడ్యూలుగా చేర్పించినారు. ఇ ం డి యా గవర్నమెంటు గజిట్ పేజీ 10, 7 సూచన షెడ్యూల్.

చరిత్ర పుటలలో రాజకీయ చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన గర్తపురి మండలము :

మహాభారతంలోను, పురాణాలలోను ప్రస్తావించబడిన ఆంధ్రశబ్దం గుంటూరు మండలము కేంద్రస్థానముగా ప్రభవిల్లినది.

మహావిజేతలైన అనేకమంది చక్రవర్తులను, కవులను, పండితులను ఆంధ్ర చరిత్రకు అందించి, అసామాన్యమైన రాజకీయ చైతన్యం ఉరకలెత్తిన మండలము ఇది. (క్రీ. పూ.) నేటి బీహారులో పాటలిపుత్రం (పాట్నా) రాజధానిగా ప్రభవిల్లిన మౌర్య సామ్రాజ్య పతనానంతరం భరతఖండ రాజకీయాధికారం గుంటూరు మండలమునుంచి విజృంభించి శాతవాహన వంశజులు చేతజిక్కినది.

గుంటూరు మండలమునగల అమరావతి రాజధానిగా, శాతవాహనుల ప్రభుత్వం ఉత్తరాదిన గంగానది వరకు విస్తరిల్లినది.

ముఖ్యంగా నాటి సాంఘిక ఉద్యమముగా భారతీయసంస్కృతికి ప్రభావాన్ని కలిగించిన బౌద్ధమతమునకు ఈ మండలము కేంద్రస్థానమై చరిత్ర ప్రసిద్ధిచెందినది.

నేటి రేపల్లె తాలూకా భట్టిప్రోలు, మాచర్ల తాలూకాలో శ్రీ పర్వత (నాగార్జునకొండ) ప్రాంతము ఖ్యాతిగాంచిన బౌద్ధ ఆరామాలుగా వెలసిల్లినవి. అమరావతిలో నిర్మించబడిన ఆరామం, సునిశితమయిన శిల్ప వైషమ్యంతో సాంచి, సారనాద్ మరి ఇతర జగత్ ప్రసిద్ధములైన బౌద్ధనిర్మాణాలకు గీటురాయిగా నిలిచినది.

అంతేకాకుండా శ్రీ పర్వతంపై ఆచార్య నాగార్జుననిచే నెలకొల్పబడ్డ విశ్వవిద్యాలయం ప్రపంచంలోగల అనేక ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను అనేక రంగాల్లో నిష్ణాతులను గావించడమే కాకుండా, భారతీయ సంస్కృతిని ప్రపంచం నలుమూలలా విస్తరింపజేసినది.

దక్షిణప్రాంతంలో ప్రసిద్ధిచెందిన అనేక రాజవంశాలకు గుంటూరు మండలము మాతృస్థానం అయివున్నది. దక్షిణ

ప్రాంత సార్వభౌమత్వాన్ని నలుమూలలకూ విస్తరింపజేసిన పల్లవులకు గుంటూరు మండలము జన్మస్థానము. చోళ, చాళుక్యులకు అధికారకేంద్రము.

ఈ మండలములోగల చందోలు రాజసంస్థానము తెలుగు సారస్వతమునకు ఒనకూర్చిన పోషణ, సేవ చరిత్రాత్మకమయినది. విష్ణుకుండినపురం(వినుకొండ) రాజధానిగా పాలించిన విష్ణుకుండిన వంశీకులు ఆంధ్రదేశ సంస్కృతికి జేసిన సేవలుగా విశేషమయినది.

మధ్య యుగములో తురుష్కుల దండయాత్ర వలన నాటి దక్షిణ దేశ ప్రముఖ రాజ్యాలయిన దేవగిరి, ఓరుగల్లు, మధుర పతనానంతరము మ్లేచ్ఛులను ప్రతిఘటించి, ప్రభవిల్లిన అనేక ప్రజా ఉద్యమాలకు ఈ మండలము మార్గదర్శకత్వం వహించి స్వధర్మ పరిరక్షణకు జాతిని మేలుకొలిపినది. నలుమూలల అలుముకొన్న ముస్లిం రాజకీయ అధికారం మధ్య తెలుగుజాతి వీరతేజాన్ని చాటిచెప్పిన రెడ్డి రాజ్యాలకు ఈ మండలము హృదయసమానమయినది. మహమ్మదీయ అధికార విస్తరణకు ఎదురొడ్డి పోరాడిన తెలుగు వీరులకు ఈ మండలములోని కొండవీడు, పలనాడు ప్రాంతాలు వీరవాసములు.

స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిషు పాలకులచే ప్రత్యేకముగా గుర్తించబడి, విశిష్టమయిన స్థానముపొందినది గుంటూరు జాతీయ సమరోజ్జ్వల పరిస్థితులలో ఈ మండలము పన్నుల నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహాల ఉద్యమాలలో అగ్రస్థానము వహించి, జాతికి ప్రేరణ అయినది.

పలువురు జాతీయ స్థాయి నాయకులు సర్వశ్రీ ఉన్నవ లక్ష్మినారాయణ, వింజమూరి భావనాచారి, దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కనగపల్లి రామస్వామిగుప్త స్వామి సీతారాం, ఆచార్య రంగా, యన్. వి. యల్. నరసింహారావు, సంపత్ కుమార్, విష్ణుంబొట్ల సూర్యనారాయణ, చామరాజు, పుండరికాక్షుడు, మాడభూషి నరసింహాచారి, జి. వి. పున్నయ్యశాస్త్రి, పులికొండ హనుంతరావుగుప్తా, మద్ది రంగయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, ఎ.యన్. చలపతిరావు, గుర్రం మల్లయ్య, కావూరి వెంకయ్య, పర్వతనేని వీరయ్య చౌదరి, నాళం సుట్టుపల్లి, శరణం రామస్వామి చౌదరి, తుమ్మల గోపాలకృష్ణయ్య, నన్నపనేని వెంకట్రావు, మంతెన వెంకట్రామరాజు, ఉప్పుటూరి పున్నారావు వాసిరెడ్డి వెంకయ్య, శ్రీపతి పూటుకూరి లక్ష్మీకాంతమ్మ, పాదర్తి సుందరమ్మ లాంటి మహిళలు కూడా సుప్రసిద్ధులై ఈ మండలమునందు జన్మించిరి.

భాషా ప్రాతిపదికపై రాష్ట్ర విభజన తీర్మానాలకు జన్మస్థానము అయిన ఈ మండలము ఆంధ్రోద్యమానికి వెన్నెముకగా నిలిచినది.

స్వాతంత్ర్యానంతరము అవిర్భవించిన ఆంధ్ర రాష్ట్రంనుండి నేటి ఆంధ్రప్రదేశకు నలుగురు ముఖ్యమంత్రులను అందించిన ఘనత, కీర్తి గుంటూరు జిల్లా సొంతమయినదనుటలో సందేహం లేదు. ప్రపంచ చరిత్రలోనే నాటి నుండి నేటి వరకు చెక్కు చెదరని ఘనత నిల్పుకున్నది గుంటూరు మండలమే.

With the best compliments of :

UMA BINDING WORKS

S. K. P. Temple St., Main Road, GUNTUR-3

Phone : 25720

గుంటూరు జిల్లా నుంచి మంత్రిత్వ స్థాయిలో ప్రసిద్ధి చెందిన ప్రముఖులు

తెలుగునేలకు భౌగోళికముగా అతి కీలక స్థానములో వుండి రాజకీయ చైతన్యానికి పాత్ర ప్రసిద్ధి చెందిన గుంటూరు మండలమునుండి 11వ శతాబ్దమునుండి మంత్రులుగా వ్యవహరించినవారి సంక్షిప్త వివరములు ఈ దిగువ ఇస్తున్నాము.

—ఎడిటర్.

నెం.	పేరు	శతాబ్దం	నివాసం	తాలూకా	రాజు
1	రావుళ్ళ విజయ ప్రగడ	11	కారంచేడు	బాపట్ల	విమలాదిత్య
2	అరవల్లి నాగమాంబ	11	చిట్టిగామాలపాడు	గురజాల	అలగామరాజు
3	నండూరి కోమన్న	11	నండూరు	బాపట్ల	రాజేంద్రచోడ
4	రావూరి యెల్లన్న	12	రావూరు	కోమన్నపాడు	తెలుగుచోడకొణిదెన
5	గోపరాజు రామప్రధాని	13	తంగెళ్ళమూడి	గుంటూరు	గణపతిదేవ
6	తూములూరి శివదేవయ్య	13	తాళ్ళూరు	సత్తెనపల్లి	కాకతీయ గణపతి
7	నండూరి గందన్న	13	నండూరు	బాపట్ల	వెలనాటి రాజేంద్రచోడ
8	అగస్త్యమహాకవి ఎలియా వైద్యనాథ్	13	కొండవీడు	నర్సరావుపేట	ప్రతాపరుద్ర వరంగల్
9	శ్రీనాథ	14		ఒంగోలు	కోమటి వేమారెడ్డి
10	నాదెండ్ల గోపన్న	15	నాదెండ్ల	నర్సరావుపేట	వీరకంపెలాత్య
11	మామిడి శింగన్న	15	బలిజేపల్లి	సత్తెనపల్లి	వేమభూపాల
12	వనన కందరమూర్తి	15	రావెల	గుంటూరు	ముప్పాభూపాలుడు రామదుర్గం
13	దూపగుంట్ల కోమన్న	15	దూపగుంట్ల	ఒంగోలు	శిరిగిరి కోమటిరెడ్డి
14	శాలువ రాచయామాత్యులు	16	కొండవీడు	నర్సరావుపేట	చంద్రగిరిరాజు
15	సాలువ తిమ్మరుసు	16	కొండవీడు	,,	కృష్ణదేవరాయలు
16	తరిగొప్పుల దాతన్న	16	రాజన్నపురం	సత్తెనపల్లి	వెంకటపతిరాజు చంద్రగిరి
17	చందలూరి గంగయ్య	16	చందలూరు	ఒంగోలు	బసవన్నపాలుడు
18	నాదెండ్ల అప్పన్నమూర్తి	16	నాదెండ్ల	నర్సారావుపేట	విజయనగరు

19	రాయసం రామయ్యామాత్యుడు మరియు బయకెరి రామప్ప	16	వినుకొండ	వినుకొండ	అచ్యుతరాయుడు
20	సంఘటం తిమ్మరుసు	16	గుంటూరు	గుంటూరు	,,
21	పింగళి మాదన్న	17	పిన్నెల్లి	పలనాడు	తానీషా
22	న్యాపతి మాధవరావు	20	గుంటూరు	గుంటూరు	మైసూరు
23	టంగుటూరి ప్రకాశం	,,	టంగుటూరు	ఒంగోలు	ఉమ్మడి మద్రాసు రాష్ట్రం
24	కల్లూరి చంద్రమౌళి	,,	అమర్తలూరు	తెనాలి	,,
25	నూతక్కి రామశేషయ్య	,,	నూతక్కి	గుంటూరు	[illegible] మరియు ఒరిస్సా
26	కేంద్రంలో కేబినెట్ మంత్రిగా శ్రీ కొత్త రఘురామయ్య గారు	,,	జాగర్లమూడి	తెనాలి	భారత ప్రభుత్వంలో
27	కాసు బ్రహ్మానందరెడ్డి	,,	తూబాడు	నర్సరావుపేట	ఆంధ్రప్రదేశ్
28	అనగాని భగవంతరావు	,,	కూచినపూడి	రేపల్లె	,,
29	వెనిగళ్ళ సత్యనారాయణ	,,	దుగ్గిరాల	తెనాలి	,,
30	పాములపాటి అంకినీడుప్రసాద్	,,	పొన్నూరు	బాపట్ల	,,
31	శ్రీమతి భవనం జయప్రద	,,		వినుకొండ	,,
32	చేబ్రోలు హనుమయ్య	,,	ఉప్పలపాడు	గుంటూరు	,,
33	యడ్లపాటి వెంకట్రావు	,,	వేమూరు	తెనాలి	,,
34	భవనం వెంకట్రామ్‌రెడ్డి	,,	ముప్పాళ్ళ	సత్తెనపల్లి	,,
35	కె. రోశయ్య	,,	వేమూరు	తెనాలి	,,
36	గోగినేని నాగేశ్వరరావు	,,	పొన్నూరు	పొన్నూరు	,,
37	కాసు వెంకటకృష్ణారెడ్డి	,,	నర్సరావుపేట	నర్సరావుపేట	,,
38	నాదెండ్ల భాస్కరరావు	,,	దోనెపూడి	తెనాలి	,,
39	నన్నపనేని రాజకుమారి	,,	తెనాలి	తెనాలి	,,

గుంటూరు జిల్లా పురోగమనానికి ఆంధ్రాబ్యాంకు అపూర్వ తోడ్పాటు

గుంటూరు జిల్లా, వ్యవసాయ, పారిశ్రామిక, చేతి వృత్తులు మున్నగు వివిధ రంగాలలో శీఘ్ర పురోగమనం సాధించుటకు ఆంధ్రా బ్యాంకువారు అందిస్తున్న సహాయసహకారములు అభినందనీయములు. ఆంధ్ర ప్రజల బహుముఖాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ఏర్పడిన ఆంధ్రా బ్యాంకు, తన గత చారిత్రక ధ్యేయములకు అనుగుణంగానే గుంటూరు జిల్లా వివిధ రంగాలలో బహుముఖాభివృద్ధిని సాధించుటకు జరుగుతున్న కృషిలో ప్రధానపాత్రను నిర్వహించుతూ తన పేరును సార్థకపరుచుకుంటున్నది.

ఆంధ్రా బ్యాంకు స్థాపన చరిత్ర

భారతదేశ ఆర్థిక వ్యవస్థ పరాయి పాలకులైన బ్రిటిషు సామ్రాజ్యవాద పాలకుల ఇనుప పిడికిళ్ళలో దిగ్బంధించబడియున్న సమయంలో, జాతీయ పారిశ్రామిక, ఆర్థిక, వ్యవసాయరంగాలు ఎటువంటి ప్రోత్సాహములేని దుర్భర పరిస్థితులలో, ఆశాకిరణంగా ఆంధ్రా బ్యాంకు మన రాష్ట్రంలో ఆవిర్భవించింది.

జాతీయతావాదాన్ని-దేశభక్తిని ప్రజలలో పెంపొందించుటకు మచిలీపట్టణంలో జాతీయ కళాశాల స్థాపించినట్లే, జాతీయ ఆర్థిక వ్యవస్థను బలపరచి ప్రజలలో దేశభక్తి, ఆత్మవిశ్వాసాలను పెంపొందించి సుస్థిర పరచుటకు జరిగిన ప్రయత్నాల ఫలితమే ఆంధ్రా బ్యాంకు అవతరణ. ప్రముఖ జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, జాతీయ - ఆర్థిక శాస్త్రవేత్తలు అయిన కీ శే. డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారివంటి పెద్దల సారథ్యంలో రూపురేఖలు దిద్దుకున్నది ఆంధ్రా బ్యాంకు.

దేశ ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రుల వ్యక్తిత్వానికి ప్రత్యేక జీవన సరళిని ప్రతీక ఆంధ్రా బ్యాంకు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆర్థిక స్వాతంత్ర్యము సాధించుకొనుటకు యావత్ భారతదేశానికే ప్రేరణగా నిలిచింది ఆంధ్రా బ్యాంకు.

స్వాతంత్ర్యానంతరం సైతం భారతదేశం ఆర్థికరంగంలో స్వయంసమృద్ధిని సాధించుకొనుటకు వెన్నెముకలైన బ్యాంకింగ్ పరిశ్రమలో ఆంధ్రా బ్యాంకు మన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కీలకమైన పాత్రను నిర్వహిస్తూ భారతదేశ ఆర్థికాభివృద్ధికి శ్లాఘనీయమైనతోడ్పాటును అందించుటఆంధ్రులకే గర్వకారణం. ఈనాటికి భారతదేశ మంతటా విస్తరించుకొని, మన రాష్ట్ర జీవనంలో అతికీలకమైన పాత్రను నిర్వహిస్తున్న ఆంధ్రా బ్యాంకు గుంటూరు జిల్లాలో 68 బ్రాంచీలను ఏర్పరచుకొని, వివిధ రంగాలలో గుంటూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధిని సాధించుటకు అందిస్తున్న తోడ్పాటును, ఈ క్రింద వివరిస్తున్నాం!

ఈ సంవత్సరం అనగా 1984 లో అమలు జరుపుతున్న పథకాలు :—

రంగం	అంచనా		31-3-84 ఇచ్చినవి
పంటలకు	10001.00	—	211.76 లక్షలు
వ్యవసాయమునకు	116.85	—	76.04 లక్షలు
చిన్నతరహా పరిశ్రమలుకు	117.60	—	22.29 లక్షలు
ఇతర రంగాలకు	43.40	—	22.87 లక్షలు
మొత్తం	1278.85	—	332.96 లక్షలు

	1983 లో		ఇచ్చినవి
		83	31-12-83 వరకు
పంటల పథకం	1111-00	954-00	923-44 లక్షలు
వ్యవసాయ పంటలు	150.49	57-77	102-97 లక్షలు
చిన్నతరహా పరిశ్రమలు	193-62	91-32	101-44 లక్షలు
పేవారంగం	79-98	25.18	67.72 లక్షలు
మొత్తం వివిధ రంగాలకు	1535-09	1125-55	1995-57 లక్షలు

(1980 - 82)

పంటల పథకాలు	650-00	740-65 లక్షలు
వ్యవసాయం	114-01	180-92 లక్షలు
చిన్నతరహా పరిశ్రమలు	112-34	215-62 లక్షలు
పేవారంగం	72-62	72-12 లక్షలు
మొత్తం వివిధ పథకాలకు	948-97	1209-31 లక్షలు

గ్రామీణాభివృద్ధి పథకాల క్రింద :-

	అంచనాలు	ఇచ్చిన మొత్తం
1981-82	73 78	50-43 లక్షలు
1982-83	48-22	64-28 లక్షలు
1983-84	55 76	71-70 లక్షను

పేదవ్యాల్డు కుటుంబాల అభివృద్ధికి :-

సంవత్సరం	అంచనాలు	కుటుంబాలు	ఇచ్చింది
1981-82	2000	1738	50.43
1982-83	2250	2478	67 20
1983-84	2250	2545	69.64

గిరిజన సంక్షేమ పథకాల క్రింద :-

సంవత్సరం	కుటుంబాలు	ఇచ్చిన మొత్తం
1981-85	209	10.39 లక్షలు
1982-84	314	9.60 లక్షలు
1983-84	312	8.71 లక్షలు

ఇవికాక మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన 20 సూత్రాల పథకం క్రింద ది 30-6-84 సంవత్సరం వరకు 11,990 లక్షల రూపాయలకుగాను 19,379,000 రూపాయలు ఆంధ్రా బ్యాంకు వారు ప్రజలకు అందచేశారు.

రీజనల్ బ్రాంచీలు అవసరం

బ్యాంకు లావాదేవీలు త్వర త్వరగా జరుగుటకు, బ్యాంకులు రూపొందించుకున్న వివిధ పథకములు సక్రమంగా అమలుజరుగుటకు, సామాన్య ప్రజలకు బ్యాంకులు జాప్యం లేకుండా అప్పులు మంజూరు చేయుటకు, తిరిగి సక్రమంగా వాటిని వసూలు చేయుటకు ప్రతి జిల్లాలోను రీజినల్ బ్రాంచీలను ఏర్పరచి, రీజినల్ మానేజర్లను నియమించుట ప్రస్తుత పరిస్థితులలో అనుసరించవలసిన అతి ముఖ్య చర్య! అప్పుడా బ్యాంకులు సామాన్య ప్రజలకు పరపతి సౌకర్యములను అందింపులో నిజమైన ఆప్తునిగా నిలనిల్లి బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల దైనందిన జీవితంలో ఒకటిగా మిళితంకాగలదు.

విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

రవి కళాశాల

బ్రాడీపేట — గుంటూరు - 2.

డైరెక్టర్: C.V.N. ధన్, M.A., C. రూప్సిలక్ష్మిబాయి, M.A.,M.Ed , C.I.R ,

గుంటూరుజిల్లా సర్వతోముఖాభివృద్ధికి జిల్లా అధికారుల అవిశ్రాంత కృషి-

గుంటూరు జిల్లాలో వివిధరంగాలలో అభివృద్ధిని సాధించి, జిల్లాను సర్వతో ముఖంగా అభివృద్ధి చేయుటకు జిల్లా అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన వివిధ ప్రణాళికలను అమలు జరిపుటకు అవిశ్రాంత కృషి చేయుట ప్రశంసనీయం.

ఇందుకుగాను 1984 సంవత్సరం పథకముల అమలుచేయుటకు 70 కోట్ల రూపాయలు వెచ్చించుతున్నారు. 84-85 సంవత్సరంకు 39.00 కోట్ల రూపాయలు కేంద్ర; రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుకు వెచ్చించనున్నారు.

ఈ కార్యక్రమాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ పథకముల క్రింద ఇచ్చు గ్రాంటులు, సబ్సిడీలుకాక ఆర్థిక సంస్థలు బ్యాంకులు, సొసైటీలుకు ఇచ్చు రుణాలు. సబ్సిడీలు సైతం వున్నవి.

ఈ పథకములలో బలహీనవర్గాల ఆర్థిక సంక్షేమం షెడ్యూల్డ్ కులాల, గిరిజన, సజాతుల సంక్షేమ పథకాలు, పొలమూ పుట్రా లేని గ్రామీణులకు ఉద్యోగ కల్పనా పథకాలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ బ్యాంకుల ప్రతినిధుల సమిష్టి సహకారములతో అమలు జరుపుటకు తీవ్రంగా కృషి జరుపుతున్నారు. ఈ పథకాలను సక్రమంగా అమలుజరప గలిగితే గుంటూరు జిల్లా స్వరూపమే మారి నూతన రూపంలో మన జిల్లా దర్శనీయమైన జిల్లాగా సాక్షాత్కరిస్తుం దనుటలో ఎట్టి సందేహం లేదు.

గ్రామీణాభివృద్ధి పథకం :-

3,500 రూపాయలు, అంతకు తక్కువ ఆదాయంతో అస్తుబిస్తుగా బ్రతుకుతున్న గ్రామా

లలో నిరుద్యోగ, పాక్షిక నిరుద్యోగ కుటుంబాల వారి దారిద్ర్యాన్ని పారద్రోలి, వారి ఆర్థికం సౌష్టవం పెంపొందించుటకు ఉద్దేశించిన పథకం ఇది.

1984-85 లో 14,908 గ్రామీణ పేద కుటుంబాల సముద్ధరించుటకు 419.27 లక్షల రూపాయలతో తుదిమెరుగులు దిద్దుకొన్నది ఈ పథకం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 : 50 నిష్పత్తిలో 153.49 లక్షల రూపాయలు విడుదల చేసినవి. 58.83 లక్షల రూపాయలు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషను అందచేసినవి. జిల్లాలో వివిధ షెడ్యూల్డ్ మరియు సహకార బ్యాంకులు 221.95 లక్షల రూపాయలు అందజేసినవి.

ఈ పథకం క్రింద ప్రయోజనం పొందు 14,908 కుటుంబాలలో 7,184 కుటుంబాలు షెడ్యూల్డు కులాలవారు. 1,653 కుటుంబాలు గిరిజనులు; 8,534 కుటుంబాలవారు వెనుకబడిన కులాలకు చెందినవారు. ఈ కుటుంబాలలో అత్యధికులు వ్యవసాయంపై జీవించుతు వ్యవసాయ, వ్యవసాయేతర వృత్తులైన చేతివృత్తులపై ఆధార పడుతున్నారు.

అందువలన ఈ కార్యక్రమంలో 60.00 లక్షలు, సబ్సిడీరూపంలో 47.00 లక్షల రూపాయలు వ్యవసాయాభివృద్ధికి, పశుపోషణకు కేటాయించబడినవి. పారిశ్రామిక వాణిజ్య రంగాల వారికి 66.00 లక్షల రూపాయలు కేటాయించ బడినవి.

ఈ కార్యక్రమాన్ని అమలు జరుపుటకు 21 వాణిజ్య, సహకార బ్యాంకులకు చెందిన 207 బ్రాంచీలు భాగస్వామ్యం వహిస్తున్నవి.

షెడ్యూల్డుకులాల సంక్షేమమునకు :-

షెడ్యూల్డు కులాల కుటుంబాల వారిలో 50 శాతం కుటుంబాలకు ఆర్థిక పటిష్టతను 6 వ ప్రణాళికలో చేకూర్చుటకు 1980-81 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం విధిగా అమలు జరుపవలసిన సంవత్సర పథకమును రూపొందించి అమలు జరుపుతున్నారు.

1984-85 సంవత్సరం 11,656 షెడ్యూల్డు తరగతుల కుటుంబాల సముద్ధరణకు 345.14 లక్షల రూపాయల పథకం రూపొందించారు.

963.57 లక్షల రూపాయలు పెట్టుబడులతో షెడ్యూల్డు కులాల సముద్ధరణకు ఈ క్రింది విధంగా పథకాలు అమలు జరుగుతున్నవి.

ఆర్థిక సంక్షేమము :-

		లక్షలలో
ఎ)	1) యస్. సి. కార్పోరేషన్‌ద్వారా	143.48
	2) కేంద్ర సహాయ పథకాలు	50.00
బి)	ప్రాథమిక కనీస అవసరాల తీర్చుటకు	127 99
		15.00
		336.47 లక్షలు

జాతీయ గ్రామీణ ఉద్యోగ పథకం :-

గ్రామీణ ప్రాంతములలో నిరుద్యోగ, పాక్షిక నిరుద్యోగ యువకులకు ఉద్యోగావకాశములు కల్పించుటకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ పథకం ఇది. ఈ పథకం క్రింద గ్రామాలలో లింకు రోడ్లను నిర్మించుటకు 201.56 లక్షలు, 204 పాఠశాల భవనములు నిర్మించుటకు 84.60 లక్షల రూపాయలు ఉద్దేశించబడినవి.

గ్రామాలకు నీటి సరఫరా పథకములు :-

జిల్లాలో 614 గ్రామాలు నీటికి కటకట లాడునవి ప్రభుత్వం గుర్తించింది. వీటిలో 31-3-1983 కు 478 గ్రామాలు, 83-84 సంవత్సరం 80 గ్రామాలకు నీటిఎద్దడ తొలగించి, నీటి వసతి కల్పించారు.

మిగిలిన 56 గ్రామాలకు నీటివసతి శీఘ్రముగా కలిగించుట అవసరమైన ప్రతిపాదనలు అంగీకరించబడినవి. 7 గ్రామాలకు 83-84: 84-85 లో పని పూర్తి చేయుటకు వి. ఆర్. సి గ్రాంటు అందచేయుటకు అంగీకారం లభించింది.

గుంటూరు జిల్లా పరిషత్తువారు 16 గ్రామాలకు తమ గ్రాంట్లనుంచి అవసరమగు నిధులు ఇస్తున్నారు. మిగిలిన 33 గ్రామాలకు 5.00 లక్షల రూపాయలు వ్యయంతో మంచినీటిని అందించు పథకాలను జిల్లాపరిషత్ స్టాండింగ్ కమిటీ మీటింగ్ అంగీకారమునకు సిద్ధంగా వున్నవి.

పి. ఆర్. సి. పథకాల క్రింద 77.36 లక్షల రూపాయలు, ఆర్. డబ్ల్యు. యస్. పథకం క్రింద 546.08 లక్షల రూపాయలు వెచ్చించి కార్యక్రమాలు జిల్లాలో కొనసాగుతున్నవి.

1984-85 సంవత్సరంలో 2.10 కోట్ల రూపాయల ఖర్చుతో 8000 బయోగ్యాస్ ప్లాంటులు ఏర్పాటుచేయనున్నారు.

వివిధ గ్రామాలలో హరిజన వాడలు' గ్రామశివార్లు (హామ్లెట్స్) లును అంచెల వారీగా విద్యుద్దీకరణ చేయుటకు, పంపుసెట్లకు 87.65 లక్షల రూపాయలు కేటాయించారు.

ఇళ్ళులేని పేదలకు గృహవసతి పథకం :-

1984-85 సంవత్సరం జిల్లాలో ఇళ్ళులేని నిరుపేదలకు గృహవసతి కల్పించుటకు 3,42,6[illegible],[illegible]00 రూపాయలు వెచ్చించు పథకం అమలుజరుప సంసిద్ధమై వున్నది.

1,99,08,00/- రూపాయలు వెచ్చించి, ఒక్కొక్కటి 6,000 రూపాయల ఖర్చును 3,318 గృహాలు నిర్మించుటకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు అంగీకారము కోరుతూ ప్రతిపాదనలు పంపించబడినవి; 1,48,55,000/- రు.లు అవసరమైన 1,598 పక్కాఇళ్ళు (ఒక్కొక్కటి 9,300 రు.లు) నిర్మించు ప్రతిపాదనలు మేనేజింగ్ డైరెక్టరుగారి పరిశీలనలో వున్నవి

ఇళ్ళస్థలాలు :-

1983-84 లో జిల్లాలో 23,600 ఇళ్ళస్థలాల పట్టాలు పంపిణీ చేయబడినవి. ఈ సంవత్సరం 23,600 ఇళ్ళస్థలాలకు పట్టాలను ప్రభుత్వం సంకల్పించింది. ఈ సంవత్సరం ఇవ్వ సంకల్పించిన ఇళ్ళస్థలాల పట్టాలు ఈ సంవత్సరం డిశంబర్ లోగా పూర్తి కానున్నవి. గ్రామాల వారీగా పంపిణీ చేసిన ఇళ్ళస్థలాల పట్టాల వివరాలు, ఇవ్వవలసినవాటి వివరాల రిజిష్టరు సంసిద్ధమగుచున్నవి.

నిత్యావసర వస్తువుల సరఫరా :-

జిల్లా వ్యాపితంగా ప్రస్తుతం 6,55,346 ఆకుపచ్చ కార్డులు పంపిణీ చేయబడినవి. 25 కిలోలకు మించకుండా మనిషికి 5 కిలోల చొప్పున కిలో 2 రూపాయల ఖరీదు బియ్యం సరఫరా జరుగుచున్నది. పచ్చకార్డులు గల పేదలకు చౌకగా

బియ్యం అమ్మటకు వీలుగా ప్రతినెలా 1,870 మెగాటన్నుల బియ్యం చౌకడిపోలద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నది.

అంతేకాక, 1,414 మెగాటన్నుల పంచదార, 500 మెగాటన్నులు పామోలిన్ ఆయిల్, 2,200 కిలోలీటర్ల కిరోసిన్ ప్రజల సౌకర్యార్థం చౌకడిపోలకు ప్రతినెల ప్రభుత్వం విడుదల చేస్తున్నది.

చౌకడిపోలు సక్రమంగా పనిచేయించుటకు నిత్యం చౌకడిపోల పవితీరును నిశితంగా పర్యవేక్షిస్తూ, గత 6 మాసాలలో అధిక ధరలకు అమ్ముతున్న 150 మంది చౌకడిపో యజమానులను పట్టుకొని, వారిపై కేసులు పెట్టుటేకాక, 15 లక్షల రూపాయల విలువచేయు నిత్యావసర వస్తువులను ప్రభుత్వం స్వాధీనపరచుకున్నది.

ధాన్య సేకరణ :-

భారత ఆహార సంస్థవారికి ఖరీఫ్ సీజనులో 1,19,181 మెగాటన్నుల ధాన్యాన్ని, జిల్లా సివిల్ సప్లయ్ కార్పొరేషనుకు 15,794 మెగాటన్నుల ధాన్యాన్ని వసూలు చేశారు.

రబీ సీజనులో భారత ఆహారసంస్థను 9,000 మెగాటన్నులు సేకరించవలసివుండగా 25,000 మెగాటన్నులు, సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌కు 14,000 మెగాటన్నుల ధాన్యం సేకరించనున్నారు. సివిల్ సప్లయ్‌ల కమీషనర్ నిర్ణయించిన కోటాను రెండుమాసాలలో పూర్తిచేయనున్నారు మన జిల్లా అధికారులు.

పన్నుల వసూళ్ళు :-

	బాకీలు	ప్రస్తుతం	మొత్తం లక్షలు
డిమాండ్	232.68	282.87	515.55
వసూళ్ళు	22.37	247.38	269.69
మిగిలివున్నది	210.37	35.49	245.86
వసూళ్ళ శాతం	9.5%	87%	52%

గత సంవత్సరం 68 శాతం భూమి శిస్తు వసూలు కాగా, గ్రామాధికారులు లేనప్పటికీ ఈ సంవత్సరం 63 శాతం వసూలు చేయగలుగుట ప్రశంసార్హం.

వెనుకబడిన వర్గాల వారి సంక్షేమమునకై 84-85 కు సొసైటీ 30 శాతం మార్జిన్ మనీలో 30-6-19 4 వరకు 3.51 లక్షల రూపాయలు విడుదల చేసింది. ఇందువలన 681 వెనుకబడిన కులాల సభ్యులకు వుపయోగం జరిగింది

వీరి అభివృద్ధికిగాను 76,00 లక్షల రు॥లు వెచ్చించనున్నది. అందువలన 2,000 మంది ఆర్థికంగా కోలుకుంటారు.

సాంఘిక సంక్షేమ పథకాలు :-

1984-85 లో 293.20 లక్షల రు॥ల షెడ్యూల్డు కులాల విద్యార్థుల స్కాలర్‌షిప్పులు, భోజన వసతులు కల్పిస్తూ ఇది - 65,487 విద్యార్థి విద్యార్థుల హాస్టళ్ళు నిర్మించుటకు, 186 మంది విద్యావంతులైన నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తున్నది.

గిరిజన సంక్షేమానికై జిల్లా స్థాయి కమిటీ ఆర్థిక తోడ్పాటు నందించు పథకంక్రింద ఉద్దేశించిన 41,65,450 రూపాయలలో 83-84 సంవత్సరానికి 20 శాతం మార్జిన్ మనీతో 8,85,090/- రు॥లు 1851 గిరిజనులకు సహాయం అందించింది,

84-85 సంవత్సరం 1500 మంది గిరిజనులకు తోడ్పడుటకు 1, 1,650/- రు॥లు మొత్తం కేటాయించగా అందులో 20 శాతం మార్జిన్ మనీతో 6,26,330/- రూపాయల ఋణాలు ఇచ్చింది 84-85 కు 1,19,500/- రూపాయలు ఇవ్వాళలసివుండగా 20 శాతం మార్జిన్ మనీతో 23.900/- రూపాయల 74 గురు గిరిజనులకు ఋణసహాయం చేసింది.

మహిళల పురోభివృద్ధికై ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ జిల్లాస్థాయి కమిటీద్వారా 5,000 నిరాధారులైన మహిళలలో వివిధ పథకాల క్రింద 12 00 లక్షల రూపాయలు మార్జిన్ మనీక్రింద ఇవ్వగా బ్యాంకులు 48.00 లక్షల రు॥లు ఇచ్చినవి.

1984-85 కు [illegible] మంది మహిళలకు తోడ్పడుటకుగాను 3.60 లక్షల రు॥లు ఇచ్చుటకు సంకల్పించారు. ○

With the best Compliments of:

Telegrams & Cables :
SUNDARAM

Telephones :
21852 & 21611

Telex : 0471-215 PSS

Sundaram Tobaccos

TOBACCO PACKERS & EXPORTERS.

P. O. Box No. 77

GUNTUR - 522 007 (A. P.)

గుంటూరు జిల్లాలోని వ్యవసాయరంగము ప్రగతి

వ్యవసాయ శాఖ కృషి రాష్ట్రానికి గర్వకారణం !

మన రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పోల్చిచూస్తే, వ్యవసాయరంగంలో గుంటూరు జిల్లా 83-84 సంవత్సరములో 2.67 లక్షల మెట్రిక్ టన్నుల వ్యవసాయ పంటలను అధికంగా పండించి షుమారు 2.87 కోట్ల రూపాయల అధిక ఆదాయం సమకూర్చుట మన జిల్లా సాధించిన అద్భుతమైన ప్రగతి. వ్యవసాయరంగంలో ఇంతటి విజయం సాధించుటకు చెమటోడ్చి, ఆరుగాలం రేయనక పగలనక కష్టించి సేద్యం చేసిన గ్రామాలలోని మన రైతాంగం; పంటలను పండించుటకు అవసరమైన జిల్లా వ్యవసాయశాఖ అధికారులు అభినందనీయులు.

ఇదే విధమైన అన్యోన్యత రైతులు, వ్యవసాయశాఖ మధ్య నిరంతరం కొనసాగితే, వ్యవసాయరంగంలో గుంటూరు జిల్లా మన రాష్ట్రంలోనే భారతదేశ మ్యాపులో ప్రథమస్థానం ఆక్రమించుటకు పోటీపడగలదు.

మన జిల్లాలో ప్రధానంగా వరి, మిరప, ప్రత్తి, పొగాకు మొదలైన పంటలను అత్యధిక ప్రాంతములలో పండిస్తున్నారు. పంటల దిగుబడిని పెంపొందించుటకు జిల్లా వ్యవసాయ శాఖవారు మేలురకములకు వంగడములను రూపొందించి, ఇతర ప్రాంతములనుంచి దిగుమతి చేసుకొని మన రైతులకు సరఫరా చేసి, అధిక దిగుబడికి వివిధ రూపములలో సహాయ సహకారములను అందించుట అభినందనీయమైన పరిణామం !

ఆరవ పంచవర్ష ప్రణాళికారంభములో సాగుచేస్తున్న పైర్లు; వాటి విస్తీర్ణంలో ఈ క్రింది విధముగా వున్నది.

పైరు	ఖరీఫ్ (హెక్టార్లు)	రబీ హె.	మొత్తం రబీ హె.లలో
వరి	2,87,195	19,666	3,06,861
జొన్న	8,630	21,984	30,614
ప్రత్తి	65,350	1,584	6,934
పప్పుధాన్యాలు	16,382	1,05,142	1,21,924
వేరుసెనగ -			
నూనెగింజలు	16,293	15,460	31,753

అధికోత్పత్తిని సాధించుటకు ఈ క్రిందివిధముగా ప్రణాళికలను రూపొందించి అమలు జరిపించారు.

1. సామూహిక నారుమళ్ళు ఏర్పాటుచేసి, వరినారు సకాలములో అందించుటకు వీలుగా అందుబాటులో వుంచారు.

2. అధిక దిగుబడికి తోడ్పడు ప్రదర్శన క్షేత్రముల ఏర్పాటు; పరిశోధనా క్షేత్రములకు రైతుల ప్రదర్శన ఏర్పాట్లు.

3. వరిపంటపైన తరచుగా తెగుళ్ళు వచ్చు ప్రాంతములను నిర్ణయించి, ఆ ప్రాంతముల రైతులకు సబ్సిడీపై సకాలములో పురుగుమందుల సరఫరా !

4. మెట్టపైరుల క్రింద విత్తనముల మార్పిడి పథకాలు.

5. నూనెగింజల అభివృద్ధి కార్యక్రమాలు.

6. పప్పుదినుసులు, ప్రత్తి, పొగాకు అభివృద్ధి పరచు కార్యక్రమములు.

7. ధాన్య రక్షణ కార్యక్రమము.

8. సబ్సిడీపైన సస్యరక్షణ పరికరముల సరఫరా చేయుటకు అన్ని ఏర్పాట్లను జిల్లా వ్యవసాయ శాఖవారు కొనసాగించారు.

పై కార్యక్రమములను అమలుపరచుటయే గాక బ్యాంకు, కో-ఆపరేటివ్ సొసైటీలో ఇతర సంస్థల ద్వారా సంవత్సరమునకు సగటున 30 నుండి 50 కోట్ల వరకు ఋణ పరపతి కలిగించుటకు ఏర్పాట్లు చేసిరి.

పై కార్యక్రమాలను అమలుపరచుటకు, ఆరవ ప్రణాళికను అమలు జరిపించుటకు గాను . కోట్ల రు॥ లను ప్రభుత్వం వెచ్చించినది.

ఇందువలన 1983 - 84 సంవత్సరమునకు వివిధ పంటలలో అధిక ఉత్పత్తి ఈ క్రిందివిధముగా సాధించుట సాధ్యమైనది.

పైరు	83-84 లో దిగుబడి లక్షల మెట్రిక్ టన్నులలో	79-80 లో	అధికం లక్షల మెట్రిక్ టన్నులు	
వరి	7.50	5.80	1.70	5100 లక్ష
జొన్న-సజ్జ	0.46	0.31	0.15	450 ,,
ప్రత్తి	4.50	2.14	2.36	11,800 ,,
పప్పుధాన్యాలు	1.02	0.85	0.17	680 ,,
నూనెగింజలు	0.64	0.35	0.29	1450 ,,
			4 67	287 కోట్లు

With the best Compliments of:

PBX : 24224

NATARAJ HOTEL

(LODGINO DIVISION)

A.C. & NON - A.C. ROOMS

Kothapet, Naaz Centre,

GUNTUR - 522 001 (A. P.)

విధి నిర్వహణలో

కలెక్టరు, జాయింట్ కలెక్టరుగార్లు

ప్రజాసేవలో
గుంటూరుజిల్లా కలెక్టరు
శ్రీ. కె. చంగప్ప,
I. A. S.

శ్రీ చెంగప్పగారు జిల్లాకలెక్టరుగా జిల్లాకు అరుదెంచి షుమారు 6 మాసములు అగుచున్నది.

గుంటూరు, జిల్లాలో ప్రాంతీయ భేధాలను కాని, కులతత్వాలను కాని ఎట్టి తావులేకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములు నిర్దేశించిన ప్రణాళికా పథకములను సమర్థవంతముగా అమలు జరిపించుటకు ఎంతో చాకచక్యముగా వ్యవహరిస్తున్నారు మన జిల్లా కలెక్టరు శ్రీ చెంగప్పగారు.

ప్రజాహిత కార్యక్రమాల
పెన్నిధిగా జిల్లాజాయింట్
కలెక్టరు శ్రీ P K.
మహంతి, I.A.S.

రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్ళపైన నడుస్తుంది. అను సామెతకు కాలదోషం పట్టించి, జిల్లా కలెక్టరు చెంగప్పగారు తమ విధి నిర్వహణలో నిర్విరామకృషి చేయుట అభినందనీయం

వివిధ శాఖలను సమన్వయ పరచి గుంటూరు జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయ విజయాలను సాధించుటకు, బలహీనవర్గాలు, బడుగువర్గాల వారి ఆర్థిక సంక్షేమానికి జిల్లాకలెక్టరు శ్రీ చెంగప్పగారు తీసుకొంటున్న చర్యలు, వివిధ పథకాలను అమలు జరిపిస్తున్నతీరు ప్రజలందరి హర్షామోదాలను పొందుతున్నది.

సేవా భావం మూర్తీభవించి, సమర్థవంతుడైన వ్యక్తి జిల్లా కలెక్టరుగా రావటం గుంటూరు జిల్లా పురోగమనయినను శుభ సూచకం ! మంచిమనసున్న మన జిల్లా అధికారికి మనమందరం మన తోడ్పాటును అందించి మన జిల్లాను ఆదర్శప్రాయమైన జిల్లాగా రూపొందించుకుందాం! గతంలో ఘనకీర్తిని సాధించుకున్న గుంటూరు జిల్లా ఆకీర్తిని మరింతగా పెంపొందించుకొనుటకు జిల్లాకలెక్టరు శ్రీ చెంగప్పగారి సారథ్యం ముందుకు, మునుముందుకు పయనించుదాం!

"ఎందరో మహానుభావులు - అందరికి మా వందనాలు,,

ఈ మాటకు అర్హులు చాలా అరుదుగా కనుపిస్తుంటారు. కాలక్రమంలో ఎంతోమంది వస్తుంటారు, ఎంతోమంది పోతుంటారు. వాళ్ళు చేసిన మంచిపనులు మాత్రం ప్రజలు మరచిపోలేరు. మంచివాడై, ప్రజల కష్ట నష్టాల్లో భాగస్తుడైన అధికారి ఎవ్వరైనాసరే ప్రజాబంధుగానే కలకాలం ప్రజాహృదయాల్లో నిలబడిపోతారు.

చాలామంది అధికార్లు అధికారం (పదవి) స్వీకరించిన తరువాత ప్రజలు చెప్పుకునే బాధలు వినడానికీ అంగీకరించరు. పైగా ప్రజలకు దర్శనం ఇవ్వడానికి కూడా ఏవో అంక్షలు విధిస్తుంటారు. ఒకవేళ ప్రజలు వెతుక్కుంటూ ఆయనదగ్గరికెడితే ఆయన అతి ముభావంగా కనుపిస్తాడు. దాంతో తన బాధలు చెప్పుకోడానికి వచ్చిన బాధితుడు కంగారుపడి దణ్ణంపెట్టి మరీపోతాడు. ఇక అటువంటి అధికారి దగ్గరకు ఏ వ్యక్తి పోవడానికి సాహసించడు. అటువంటి అధికార్లు ప్రజాబంధువులు కానేకారు. వాళ్ళు అధికారంలోకి వచ్చిందీ, పోయిందీ ఎవ్వరూ గమనించరు.

ఇక ప్రజాశ్రేయస్సుకోసం అహర్నిశలూ కష్టపడే అధికార్లు చాలా అరుదు. ఇటువంటి అధికార్లలో గుంటూరు జిల్లా జాయింటు కలెక్టరు శ్రీ పి. కె. మహంతి ఒకరు.

శ్రీ మహంతి ప్రజలకు ఓ. ఐ. ఏ. యస్. అధికారిగా కాకుండా ఓ మంచి స్నేహితుడిగా కనుపిస్తుంటారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన పల్నాడు, వినుకొండ, ఈపూరు ప్రాంత బలహీన వర్గాల ప్రజలకు ఈయన చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు ఈయన మంచితనానికి రుజువులుగా కనుపిస్తాయి వినుకొండ ప్రాంతంలో బడుగుప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన బంజరు భూములను మాగాణి భూములుగా మార్చేందుకు కావలసిన వనరుల గురించి అధిక శ్రమ పడుతున్న వ్యక్తి శ్రీ మహంతి.

అంతేకాకుండా జిల్లాలో అనేక గ్రామీణ ప్రాంతాల్లో సేద్యపు భూములకు నీరు అందించడానికి ఓ నిర్దుష్టమైన కార్యక్రమంగా గొట్టపు బావుల నిర్మాణాన్నికూడా తలపెట్టారని తెలుస్తుంది.

గుంటూరు జిల్లా వ్యవసాయకంగాను, పారిశ్రామికంగాను అభివృద్ధి చెందాలనే కాంక్ష ఆయన మనస్సులో బలంగా నాటుకుంది. కాబట్టే జిల్లానుండి ఏ మారుమూలప్రాంతం నుండైనా సరే, ఎవ్వరు వచ్చినా వాళ్ళను వెంటనే కలుసుకుని, వాళ్ళుచెప్పేదేమిటో విని, దానిని వెంటనే పరిష్కరించడం అలవాటు ఆయనకు.

స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బడుగుప్రజల శ్రేయోభివృద్ధికి రూపకల్పన చేసిన 20 సూత్రాల ప్రణాళికను అమలుపరచడంలో శ్రీ మహంతి చేస్తూన్న సేవ అపారం.

ఇటువంటి వ్యక్తి జిల్లా జాయింటు కలెక్టరుగా వుండి, జిల్లాకలెక్టరుగారితో కలసి జిల్లా అభివృద్ధికి, బలహీన వర్గాలవారి శ్రేయస్సుకు పాటుపడటం ఈ జిల్లా ప్రజల అదృష్టమే!

కార్యదక్షతగల రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు

శ్రీ సి. సత్యనారాయణగారి కృషి-

"అధికార్లంటే బ్రిటీష్ వాళ్ళ హయాంలో వున్న వాళ్ళే అధికార్లయ్యా! మంచిచేసినా, చెడ్డ చేసినా వాళ్ళలో గౌరవం ఉండయ్యా"

ఈ మాటలు మన తాతయ్యలు అనడం ఈ నాటికీ మనం వింటూనే ఉంటాం.

అయితే, ఇది కేవలం నిరాశా నిస్పృహలతో అనే మాటలు తప్ప మరేమీకాదు. మంచి అధికార్లు ఆనాడూ వున్నారు, ఈనాడూ వున్నారు. అలాగే చెడ్డ అధికార్లనూ, మారుతూన్న కాలం దృష్ట్యా ప్రభుత్వరూల్సు అధికార్ల మనస్తత్వం కూడా మారుతుంటాయి. ఇది సహజంకూడా. పాత తరానికీ కొత్తతరానికీ మధ్య బోలెడు వ్యత్యాసం కనుపిస్తుందనేది నిజమే. అయితే ప్రతి అధికారీ ప్రజలకు పూర్తిగా మంచి చెయ్యడం అనేది దుర్లభం, రూల్సుకు వ్యతిరేకం కానంతవరకూ ఏ అధికారియైనా తన కర్తవ్యాన్ని తాను పూర్తిగా నెరవేర్చగలడనేది గుంటూరు రెవిన్యూ డివిజన్ అధి కారి గారిని చూస్తే ఇట్టే అర్థమవుతుంది.

గుంటూరు ఆర్. డి. ఒ. గా పనిచేస్తూన్న సి. సత్యనారాయణ ఈ మధ్య కాలంలో పని చేసిన అధికార్లందరికంటే కూడా మంచి ఉద్యోగిగా, తను నమ్మిందీ, రూల్సుకు వ్యతిరేకంగానిదీ ఏ పనైనా సరే రికమెండేషన్సు లేకుండానే చేస్తారనే మాట చాలా మంది అంటున్నారు. ఇది నిజమని కూడా మా నమ్మకం. ఎందుకంటే అంతకు పూర్వం పెండింగులో వున్న అనేక ఫైళ్ళను పూర్తి చెయ్యడమే కాకుండ, ఇప్పటి ఫైళ్ళను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయడం వీరి కార్యదక్షతకు నిదర్శనం.

ఒక్కో అధికారి కేవలం రికమెండేషన్సు మీదనే ఆధారపడి ఫైల్సు చూడ్డం అలవాటు. ఈ అలవాటు లేనివారిలో శ్రీ సత్యనారాయణ గారు కూడా ఒకరని చెప్పక తప్పదు.

మన తాతయ్యలు చెప్పే పాత అధికార్లు అంటే, బ్రిటీష్ కాలంనాటి సజాయితీ ఆఫీసర్ల కోవకే చెందిన శ్రీ సత్యనారాయణగారి సేవలను గుంటూరు జిల్లా ప్రజలు పొందడం అంటే ఇది కేవలం మన గుంటూరు రెవిన్యూ డివిజన్ కే గర్వకారణం కాగలదు.

జిల్లాలో ఈనాడున్న సుపీరియర్ ఆఫీసర్సు చాలామంది నిస్వార్థపరులేనని చెప్పడానికి అనేక ఆధారాలున్నాయి. ఇటువంటి మంచి కార్యదక్షతగల అధికార్లున్న ఏ జిల్లాయైనా పురోభివృద్ధి గాంచక ఏమనగలదు!.... ○

ప్రగతిపథంలో
గుంటూరుజిల్లా పారిశ్రామికరంగం

ఈనాడు రాష్ట్రం అనేక విధాలుగా అభివృద్ధి చెందినదనడంలో ఎటువంటి సందేహం లేదు. అందులో భాగంగా మన గుంటూరుజిల్లా అగ్రస్థానం వహిస్తుండడం ఎంతో సంతోషం.

అనేక పరిశ్రమలకు గుంటూరు జిల్లా కేంద్రస్థానమైంది. పరిశ్రమల అభివృద్ధికి, వాణిజ్యాభివృద్ధికి జిల్లా పారిశ్రామిక సేవా కేంద్రం ఎంతో సేవ చేస్తుందనే సంగతి మనందరికి తెలుసు.

గత పదేండ్లకాలం (1970-1980) లో పరిశ్రమలు అభివృద్ధి చెందినవని చెప్పవచ్చు. గుంటూరు జిల్లాలోని పరిశ్రమలన్నియు ముఖ్యముగా వ్యవసాయానికి సంబంధించినవిగా వున్నాయి. వాటిలో పొగాకు రీడ్రైయింగు, ప్రత్తి, జిన్నింగు, బియ్యపు మిల్లులు, నూనెమిల్లులు, డాల్ మిల్లులు వున్నాయి. ఖనిజ సంబంధంగా సిమెంటు ఫ్యాక్టరీలు, రసాయనిక సున్నంపరిశ్రమ, నాపరాళ్ళు పాలిషింగ్, రాళ్ళు కంకరకొట్టే పరిశ్రమలు వున్నాయి. వ్యవసాయంగాను, ఖనిజ సంపదను కలిగివున్న యీజిల్లా వ్యవసాయ-ఖనిజ పరిశ్రమలు వృద్ధి అవటానికి ఎంతో దోహదకారిగా వుంది. ఇటువంటి పరిశ్రమలు కలిగిన యీ జిల్లా రాష్ట్రంలో ఒక ఉన్నత స్థానాన్ని సంపాదించింది. యీ జిల్లాలోని పరిశ్రమలలో కెల్ల ముఖ్యంగా పేర్కొనదగినవిగా ఆ ప్రత్తిగింజలనుండి నూనెతీసేవి, 4 తవుడు నుండి నూనె తీసేవి; యివి అన్నియు మధ్యతరహా పరిశ్రమలుగా 10 కోట్ల రూపాయిల పెట్టుబడి మూల ధనంతో స్థాపించ బడ్డాయి. ఖనిజపరంగా పదికోట్ల రూపాయిల వెచ్చింపుతో యీ జిల్లాలో మొత్తం 3 సిమెంటు ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. గతించిన పదేళ్ళ కాలం కంటే యిప్పుడు జిల్లాలో పరిశ్రమాభివృద్ధి మరీ ఎక్కువ అయింది. 1-4-1973 కాలంనాటికి 1500 గా వున్న చిన్న తరహా పరిశ్రమలు ది. 1-4-1983 కు 3,500 సంఖ్యకు చేరుకున్నాయి. 1978 లో ఏర్పడిన గుంటూరుజిల్లా పరిశ్రమల కేంద్రము చిన్న తరహా పరిశ్రమల పరిధిలో వాటి అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేసింది.

ప్రస్తుతం యీ జిల్లాలో వున్న 26 మధ్య తరహా పెద్దతరహా పరిశ్రమలను యీ క్రింది తరగతులుగా విభజించవచ్చు.

1. ఆహార-వ్యవసాయపరమైన పరిశ్రమలు	15
2. రసాయనిక మిశ్రమ (ఎరువుల) పరిశ్రమలు	3
3. నూలు పరిశ్రమలు	2
4. జనపనార సంబందిత పరిశ్రమ	1
5. సిమెంటు పరిశ్రమలు	3

౯. యంత్రసామగ్రి (ఇంజనీరింగ్) పరిశ్రమలు 2

జిల్లాలో మొత్తం 3,500 చిన్న తరహా పరిశ్రమలు పని చేస్తున్నాయి. వాటిలో 40 శాతం పరిశ్రమలు స్వశక్తిపై, మిగిలిన 60 శాతం యితర వనరులపై ఆధారపడి పని చేస్తున్నాయి.

ఆరవ ప్రణాళికలోని మొదటి 4 సంవత్సరాల కాలంలో చిన్న తరహా పరిశ్రమలు పెక్కు స్థాపించబడ్డాయి. ఈ కాలంలో పరిశ్రమలు స్థాపించటానికి నిర్దేశింపబడిన సంఖ్య, స్థాపించబడిన సంఖ్య యీ క్రింది విధంగా వున్నాయి.

సంవత్సరం	పరిశ్రమలు స్థాపించుటకు కేటాయింపు సంఖ్య	పరిశ్రమలు స్థాపించబడిన సంఖ్య
1980-81	210	274
1981-82	250	282
1982-83	300	339
1983-84	350	403

ఆరవ ప్రణాళికా రచన పునశ్చరణ

పరిశ్రమలు స్థాపించడానికి తగిన సహకారం, సాంకేతిక సలహాలు మొదలైనవి లభించనందున, ముడిపదార్థాలు కొరత వలన సరియైన నిధులను విడుదల చేయలేదు. అయినా కొంత మేరకు యీ క్రింది పథకాలద్వారా పరిశ్రమలు అభివృద్ధి చేయటానికి నిధులను విడుదల చేయబడ్డాయి.

1. SES ప్రోగ్రాము క్రింద మార్జిన్ ధన సహాయం : ఈ పథకం క్రింద చదువుకొన్న నిరుద్యోగులకు బ్యాంకులనుండి, యితర ధనసహాయం చేసే సంస్థలనుండి 10 శాతం ధనసహాయం. ఈ పథకంలో వ్యక్తులకు వారి వ్యక్తిగత హామీపైగాని, ఇతరత్రా హామీలపైగాని రూ 5,000 మొదలు రూ 5,000 వరకు అప్పుగా మంజూరు చేయుట.

2. చిన్న పరిశ్రమలకు – చేతి పరిశ్రమల వారికి DIC ప్రోగ్రాం కింద అప్పులు మంజూరు-

2 లక్షల రూపాయిల పెట్టుబడి లోపుగల చిన్న పరిశ్రమలకు, చేతి పనుల పరిశ్రమలకు 10 శాతం మార్జిన్ ధనసహాయంగా మంజూరు చేయుట.

3. ప్రత్యేక ప్రణాళికా కార్యక్రమాలు : గత పదేళ్ళ కాలంలో యీ డిపార్టుమెంటు సంవత్సరానికొకసారి పంచాయితీ సమితి కేంద్రాలలో పరిశ్రమలు విస్తరణ చేసే దృష్టితో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. క్రొత్త పరిశ్రమలు స్థాపించే వారిని ప్రోత్సహించే నిమిత్తం, వారి ప్రణాళికా రచనలు పరిశీలించి సహాయ పడటానికి ఏర్పాటుచేసింది. అభిరుచికల వ్యక్తులకు ప్రోత్సాహమునిచ్చి సహాయపడేటందుకు యీ సందర్భములో సలహాలు నిచ్చు సాంకేతిక నిపుణులను, ధన సహాయం చేయుటకు బ్యాంకులు మరియు యితర సంస్థలను, ఆయా పరిశ్రమ సంబంధిత అధికారులను అక్కడకు రప్పించి యీ పథకానికి తోడ్పడేటట్లు చూసారు. పరిశ్రమలు స్థాపించే వారికి వారి సమయాన్ని అప్పుడు వెచ్చించి తోడ్పడ్డారు.

4. రాష్ట్రప్రభుత్వ ప్రోత్సాహం. స్థాపించబడిన పరిశ్రమలకు ప్రోత్సాహము నిచ్చే ఉద్దేశంతో కొన్ని వెనుకబడిన ప్రదేశాలలోని పరి

శ్రమలకు ప్రత్యేక సదుపాయాలను కలుగ చేయటం యీ ప్రణాళికా ముఖ్య లక్ష్యం. అటువంటి వాటికి రాష్ట్రప్రభుత్వమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని వసతులను కల్పించింది. కేంద్ర ప్రభుత్వ సహాయం పొందటానికి గుంటూరు జిల్లాకు అర్హతలేదు. కాని గ్రసూత్రాల ప్రకారం యీ జిల్లాలో వెనుక పడ్డ ప్రదేశాలైన సత్తెనపల్లి, వినుకొండ తాలూకాలకు రాష్ట్రప్రభుత్వం కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించింది. 1-4-1976 నుండి 31-3-1981 వరకు గల మధ్యకాలంలో ఆపై తాలూకాల్లోని పరిశ్రమలకు పెట్టుబడి ధనంమీద సబ్సిడీతోను, వడ్డీ లేకుండా అమ్మకపు పన్ను రాయితీతో అప్పు మంజూరు చేసింది.

a) పెట్టుబడి సహాయనిధి. (Investment Subsidy) పారిశ్రామిక వేత్తలు క్రొత్త పరిశ్రమలు స్థాపించే నిమిత్తం, మరియు స్థాపించబడిన పరిశ్రమలు విస్తృతం చేసుకొనే నిమిత్తం యీ పథకం ద్వారా పెట్టుబడి సహాయధనం మూలధన విలువపై 10 శాతం చొప్పున 10 లక్షలవరకు సహాయం పొందుటకు అర్హులు.

b) వడ్డీ లేకుండా అమ్మకపు పన్ను రాయితీతో అప్పులు. పారిశ్రామిక వేత్తలు IFST పథకం క్రింద పరిశ్రమ నిర్మాణం చేసి వస్తువులు మొదలగునవి కొనుగోలు మీద APS GST పన్ను విలవ మేరకు అప్పుగా తీసుకొనే నిమిత్తం అర్హులు ; మరియు CST పన్నులు మేరకు ఉత్పత్తులు ప్రారంభం మొదలు 5 సంవత్సరాల వరకు మూలధనం పెట్టుబడి విలువమేరకు 10 శాతం చొప్పున ముడిసరుకులు కొనుగోలుకు మేర అప్పులు పొందడానికి అర్హులు.

5. విద్యుత్ శ్చక్తి సబ్సిడి (Power Subsidy) యీ పథకం కింద జిల్లాలో ఎక్కడైనను క్రొత్తగా స్థాపించే పరిశ్రమలకు ఉత్పత్తి అయ్యే 3 సంవత్సరాల కాలంవరకు పరిశ్రమకు వాడే విద్యుచ్ఛక్తికి టారిఫ్ రేటుపై 25/శాతం రాయితీ పొందే అర్హత కలదు.

6. పారిశ్రామిక ప్రదేశాలు (Industrial Estates) పరిశ్రమలు అభివృద్ధి చెందే నిమిత్తం, పరిశ్రమలకు ఉపయోగపడే పరిసరాలు, పరిస్థితులు అవసరం, అప్పుడే పరిశ్రమలు వేగంగా వృద్ధి కాగలవు. పరిశ్రమలు అభివృద్ధి పరిచే దృష్టితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. గుంటూరు జిల్లాలో మొత్తం 7 పారిశ్రామిక ఎస్టేట్లు వున్నవి. అవి గుంటూరు, తెనాలి, పేరేచెర్ల, నర్సరావుపేట, సత్తెనపల్లి, బాపట్ల మరియు నౌలూరులో వున్నాయి. ఇవి కాకుండా గుంటూరులో ఆటోనగర్, నడికూడిలో పరిశ్రమాభివృద్ధి ఏరియాలు అదనంగా వున్నాయి. ఈ పారిశ్రామిక ఎస్టేట్లు విస్తీర్ణతలలో యీ విధంగా వున్నాను.

వరుస నెం	పారిశ్రామిక ఎస్టేటు పేరు	ప్లాట్లు అభివృద్ధి చెందినవి	కేటాయించినవి	షెడ్లు నిర్మాణం జరిగినవి	కేటాయించబడినవి
1.	గుంటూరు	40	40	—	—
2.	తెనాలి	35	35	[illegible]	4
3.	పేరేచెర్ల	14	12	10	10
4.	నర్సరావుపేట	52	51	4	3
5.	సత్తెనపల్లి	88	33	4	4
6.	బాపట్ల	55	6	—	—
7.	నౌలూరు	71	3	6	6

7. పారిశ్రామిక సహకార సంస్థలు: వెనుకబడిన వారిని ప్రోత్సహించి పరిశ్రమలు అభివృద్ధికై అప్పులరూపంగా ధనసహాయం ఏర్పాటు చేయుటకు పారిశ్రామిక సహకార సంస్థలు యీ క్రింది పథకాలను అమలులో నుంచాయి.

1. పారిశ్రామిక సహకార సంస్థలలో సభ్యులుగా వున్నవారికి పెట్టుబడి మూల ధన సహాయం.
2. పనిమొదలు పెట్టి వ్యాపారాభివృద్ధి కొరకు అపప్పులు మంజూరు.
3. కార్య నిర్వాహణతకు ధనసహాయం.
4. చేతిపని నిపుణులకు వ్యాపార కుండేని భవన సదుపాయం.

చేతిపని నిపుణులకు వ్యాపారాభి వృద్ధికొరకు పనిచేసే షెడ్డులతో కూడిన వసతులు కలిగిన వ్యాపారకూడలి భవన సదుపాయం ఏర్పాటుచేయబడింది. అంతేకాకుండా వ్యాపారానికిగాను, పరికరాలు వగైరా కొనుగోలు కొరకు ధనం అప్పుగా మంజూరు చేసారు.

31-3-1934 అంత్యవరకు యిటువంట్టి వ్యాపార భవన సముదాయాలు 14 నిర్మించబడి, మొత్తం 256 చేతపనులవారి కుటుంబాలకు భృతి కల్పించింది. ఈ పథకం క్రింద DRDA సంస్థ, బ్యాంకులు, షెడ్యూల్డుకాస్టు, వెనుకబడిన జాతుల సేవాసహకార సంస్థలు అప్పులు మంజూరు చేస్తున్నాయి. యీ చేతి పని నిపుణులు తమ స్వస్థానాన్ని వదలి యితర వసతులు కల్పించుకొనుటకు యితర ప్రదేశాలకు పోయి అక్కడ పరిశ్రమలు నిర్వహించలేరుగాన వీరికి భారి పరిశ్రమలు నిర్మించుటకు అప్పులు మంజూరు చేయుటలేదు.

గుంటూరుజిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందినదనడానికి పైన ఇచ్చిన అనేక వివరాలు రుజువులు కాగలవు. అయితే ఇంజనీరింగ్ పరిశ్రమలో కొంత వెనుకబడి వున్నామనే విషయం జిల్లా పారిశ్రామికాధికారి గమనించి, దాని అభివృద్ధికి కూడా తగుచర్యలు తీసుకొనడం అవసరం

వీరు విధినిర్వహణలో ఏ ఫైళ్ళుకూడా ఆలస్యం జరగటం ఏమైనా అనుమానం వస్తే సరాసరి పిటీషనుదారిని పిలపించి అందులోవున్న అనుమానాలు తెలుసుకొని వారికి ఎట్టి జాప్యము జరగకుండా చూస్తున్న వీరి కృషి ప్రశంసనీయం. ఇంతవరకు ఇటువంటి అధికార్లను ఇటీవల చూడలేదని పల్నాడు ప్రాంతములోని పారిశ్రామికవేత్త వెలిబుచ్చిన అభిప్రాయము. కానీ ఇంతకుముందు ఎందరో అధికారులు మాటలు చెప్పేవారికి స్వంత లాభము ఉంటే వెంటనే పనులు జరిగాయి. లేకపోతే పనులు జరగలేదు. ఇటువంటి అధికారులు ఉంటే ఎవరైనా పరిశ్రమల స్థాపనకోసము ముందుకు వస్తారు అనికూడా పారిశ్రామికవేత్త వెలిబుచ్చియున్నారు.

గనుక ఇటువంటి అధికారి ఉంటే పారిశ్రామిక రంగాభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీ వి. వెంకట్రామయ్య గారి సేవలు గణనీయమని చెప్పవచ్చును.

○

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః
గురుదేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పర బ్రహ్మ
తస్మైశ్రీ గురవేనమః

మన పొన్నెకంటి హనుమంతరావు గారు



గురుపీఠానికి అంజలి ఘటించటం, గురుదేవుని విష్ణుమూర్తిగా, పరబ్రహ్మగా, మహేశ్వరునిగా ఆరాధించటం, మన ఆర్య సాంప్రదాయం. అజ్ఞానమనే తిమిరంలో సుజ్ఞానమనే దివ్వెను చేబూని తాను ముందు నడుస్తూ అంతేవాసులను నడిపించే మహనీయుడే గురుదేవులు. అల్పసత్వులు ఆచార్య స్థానాన్ని అందుకోలేరు. అందుకు అకుంఠిత దీక్ష కావాలి. దక్షత కావాలి. జ్ఞానతృష్ణ కావాలి. దివ్యదృష్టి కావాలి. ఒక్క మాటలో చెప్పాలంటే అదొక తపస్సు. మనస్సును లక్ష్యం మీద కేంద్రీకరించాలి. ఈ యోగానికి వయస్సు బేధం లేదు. ఈ జ్ఞాన సముద్రానికి అవధులు లేవు. సృష్టి అనంతం, దాని రహస్య భేదనే జ్ఞానం. ఇదీ అనంతం అదీ అనంతం. ఈ మర్మం విప్పి చెప్పినందుకే ఆచార్యుని కంతటి గౌరవం. సమకాలీన సమాజాన్ని తన చిరునవ్వుతో, ప్రభావితం చేయగల మహాత్తు ఆచార్యుల కున్నది; అనేది సత్యం. జగద్విదితం, అందుకే ఆయన కంతటి గౌరవం.

రాజులు మారవచ్చు - రాజ్యాలు మారవచ్చు, రాజ్యాధికారం మారవచ్చు. సమాజాలు ఎదగవచ్చు - కూలిపోవచ్చు. కాని నాటికీ నేటికీ చిరస్థాయిగా నిలిచింది ఒకే ఒక వ్యవస్థ. అదే గురుకులం. ఇది ఒక ఆటవికుడు, ఏకలవ్యుడు గుర్తించిన సత్యం. ఈనాటి నవీన విద్యార్థికి అర్థం కాని విషయం.

పై సోపానం పరుగులు తీసే ఈ సమాజంలో విద్యకు విలువ మరుగునపడింది.

సమాజం విపరీత మార్పుకు లోనయింది. విద్యార్థికి విద్య అక్కర్లేదు. తల్లిదండ్రులకు ఆలోచించే తీరికలేదు. ఈమార్పు మంచికో ! చెడుకో ! ఈ సంధిలో గురువు భవిష్యత్తు ఏమిటి ! కర్తవ్యం ఏమిటి ! ఇది ఈనాటి ప్రశ్న !

ఇది కాలప్రవాహానికి కొట్టుకుపోయే మనుషుల మాట. ఆనాటికి ఈనాటికి సమాజంలో మార్పులకు అతీతంగా గురుస్థాన పవిత్రతని, పరిరక్షిస్తూ వస్తున్న వారెందరో మహనీయులు

వున్నారు. గుర్తించినా, గుర్తించకపోయినా వారు వారి గురుతర బాధ్యత కొనసాగిస్తూ వున్నారు. వారందరికి ఈ సమాజం ఎంతో ఋణపడి వుంది. వారిని గుర్తించి, గౌరవించటం మన సమాజం యొక్క కనీస నైతిక బాధ్యత.

గురువుని గుర్తించి గౌరవించడం ద్వారా మన ప్రభుత్వం సమాజానికి వెలుగుబాటను చూపిందనడంలో సందేహం లేదు. ఇందుకు మన ప్రభుత్వాన్ని అభినందించవచ్చు. గురువుని గౌరవిస్తున్న భావనలోని సంతోషంలోదే ఈ ఆత్మ పరిశీలన.

నవంబరు 1, ఆంధ్రులకు పవిత్రదినం. శ్రీ అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మ బలిదానంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అవతరించిన రోజు. ఈ రోజున ప్రభుత్వం గురుదేవుని గౌరవించడం ద్వారా సమాజాన్ని గౌరవిస్తున్న శుభదినం.

గురువుగా భావించి, తన విద్వత్తుతో కొన్నిదశాబ్దాలపాటు గుంటూరు సీమను విజ్ఞాన సీమగా చేసిన నిరాడంబరులు శ్రీ పొన్నెగంటి హనుమంతరావుగారికి ఈ 'ఉత్తమ అధ్యాపక' కీర్తి రావడం అత్యంత సంతోషకరమైన విషయం. అందుకు కావల్సిన అర్హతలు ఆయనకు సంపూర్ణంగా వున్నాయి. విశేషం ఏమిటంటే, ప్రజలకు ఆయన ఉత్తమోత్తమ అధ్యాపకులని ఏనాడో తెలుసు. ఈ కీర్తి కిరీటాన్ని వీరు ఏనాడో ధరించారు. ప్రభుత్వం గుర్తించడం కొంచెం ఆలస్యమయింది అంతే ! ! !

బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ హనుమంతరావుగారు. సూదిమొన దేలిన ముక్కు వారి ముక్కుసూటి మనస్తత్వాన్ని చెప్పకనే చెప్తుంది. కన్నుల్లో ఆ కాంతి కోటి విజ్ఞానదీపాలు పెట్టు. సాంప్రదాయ సిద్ధమైన పంచె, కండువా ఇదీ మాష్టారు బాహ్యాకారం. శ్రీ హనుమంతరావుగారు మాష్టార్లా వుంటాడా ? లేక మాష్టారు హనుమంతరావుగార్లా వుంటారా అంటే, కొంచెం తికమక. ఎందుకంటే ఈ ఇద్దరూ ఒక్కరే. ఆయన ఎప్పుడూ మాష్టారే.

మాష్టారికి ఎందరో విద్యార్థి పరమాణువులు. అందులో మాష్టారికి తెలిసినవారు కొంత రైతే, మాష్టారికి తెలియని ఏకలవ్య శిష్యులెందరో ! వారిందరికీ వీరి జీవితం ఆదర్శప్రాయం కావాలి.

శ్రీ పొన్నెగంటి హనుమంతరావుగారు గుంటూరు పట్టణంలో 1931 వ సంవత్సరం మార్చి 31 వ తేదీన జన్మించారు. వారి ప్రాథమిక విద్యాభ్యాసం గుంటూరు యు. ఎల్.సి.యమ్ హైస్కూలులో జరిగింది. తదుపరి వీరు హిందూ కాలేజీ హైస్కూలులో ఉన్నత విద్యను అభ్యసించారు. 1948-53 వ సంవత్సరంలో గుంటూరు హిందూ కాలేజీలో ఇంటరు-డిగ్రీలను చదివారు. ఆ రోజులలో వారు ఉత్తమ విద్యార్థిగా ఎన్నో బహుమతులు అందుకొన్నారు. 1953-55 సంవత్సరంలో తెలుగు సాహిత్యంలో మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ నుండి యమ్. ఏ., పట్టా పుచ్చుకున్నారు. శ్రీ హనుమంతరావుగారి ప్రతిభను గుర్తించి ఆంధ్ర లయోలా కాలేజీ యాజమాన్యం వారు ఆయనను ట్యూటర్‌గా నియమించారు. కాని అంతలోనే గుంటూరు హిందూ కాలేజీ యాజమాన్యం శ్రీ హనుమంతరావుగారిని తెలుగు విభాగంలో ట్యూటర్‌గా నియమించటం జరిగింది. అనతికాలంలోనే వారు 1957 లో ట్యూటర్ పదవినుండి ఆంధ్రోపన్యాసకునిగా

పదోన్నతి పొందారు. 1972 లో వారు తెలుగు సంస్కృత విభాగానికి అధిపతిగా బాధ్యతలను స్వీకరించటం జరిగింది.

1981 ఆగష్టు 11వ తేదీన ఆయన హిందూ కాలేజి ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటినుండి నేటివరకు ఆ పదవికి ఎంతో వన్నె తీసుకొని వచ్చారనటంలో సందేహం లేదు.

శ్రీ హనుమంతరావుగారు ఒక వైపు ఆంధ్రోపన్యాసకులుగా రాణిస్తూ, మరొకవైపు పరిశోధక విద్యార్థిగా (ఆంధ్రా యూనివర్సిటీ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ సెంటర్) ఆచార్య శ్రీ యస్. వి. జోగారావుగారివద్ద శిష్యరికం చేశారు. మహాకవి దూర్జటి కవి మీద వీరు సమర్పించిన వ్యాసానికి మెచ్చి 1974లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ బిరుదు యిచ్చి సత్కరించారు.

శ్రీ హనుమంతరావుగారు మంచి కవి, వక్త. వీరిచే రచించబడిన 'సత్రాజితి' పౌరాణిక నాటకం వీరికి ఎంతో పేరు తెచ్చింది. వీరు నవలా ప్రక్రియలో కూడ అందెవేసిన చేయి. వారు వ్రాసిన 'స్వర్ణ యుగం' అనే నవల ఆంధ్రా మెట్రిక్, మైసూరు పి. యు. సి., విద్యార్థులకు పాఠ్యగ్రంథమైనది

వీరు చిన్నయసూరి రచించిన బాలవ్యాకరణమును సుబోధకమగు శైలిలో 6 అధ్యాయాలలో సోదాహరణంగా వివరించారు.

వీరు రచించిన అనేక కథలు, వ్యాసాలు, నాటికలు తెలుగు వారపత్రికల్లో ప్రచురించబడ్డాయి.

శ్రీ హనుమంతరావుగారు సాహిత్యాభిలాషి మాత్రమే కాకుండా మంచి రంగస్థల నటులు, మరియు దర్శకులు. వీరి ఆధ్వర్యంలో హిందూ కాలేజిలో షుమారు ఒక 50 నాటకాలు ప్రదర్శించబడ్డాయంటే అతిశయోక్తి కాదు

అంతేకాదు, శ్రీ హనుమంతరావుగారు హిందూ కాలేజీలో అనేక చర్చావేదికలు జరిపారు. విద్యార్థులలోని వాక్‌పటిమను వెలుగులోనికి తెచ్చి వారిని సమర్థవంతులైన నాయకులుగా తీర్చిదిద్దారు.

వీరికి క్రీడారంగమంటే ఎంతో ఆసక్తి. కేరమ్స్ ఆటలో ఆయన ఎప్పుడూ ముందే. టేబుల్ టెన్నిస్ ఆయన అభిమాన ఆట. శ్రీ హనుమంతరావుగారు జిల్లా క్రీడా మండలి సభ్యులు. క్రీడలపట్ల ఆయనకున్న ఉత్సాహము అలాంటిది.

సాంఘిక సేవా కార్యక్రమాలలో శ్రీ హనుమంతరావుగారు గుంటూరు జిల్లాకు చిరపరిచితులే. డాక్టర్ల సమ్మె సందర్భంలో శ్రీ రావుగారు కార్యదర్శిగా వున్న ఆంధ్ర రత్న సేవా సమితివారు 64,000 మంది రోగులకు చికిత్స చేసిన విషయము మన కందరకు తెలుసు.

ఇన్ని అర్హతలు తన స్వంతం చేసుకొని, నిరాడంబరంగా, అహానికి అతీతంగా, విద్యకు, విద్యార్థులకు అతి చేరువలో వున్న శ్రీ హనుమంతరావుగారిని ఉత్తమోత్తమ అధ్యాపకునిగా ఎన్నిక చేయటం హిందూ కాలేజీకే కాదు, గుంటూరు నగరానికే గర్వకారణం. ○

నూతన సంక్షేమ పథకాలు – కరువు ప్రాంతాలలో సహాయక చర్యలు

మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారి స్ఫూర్తివంతమైన నాయకత్వంలో విస్తృత స్థాయిన ప్రస్తుతం అమలుచేస్తున్న వివిధ పథకాలతో పాటుగా దుర్భిక్షానికి గురైన ప్రాంతాల ప్రజలకు సాధ్యమైన గరిష్టస్థాయిలో సహాయాన్ని అందించేందుకుగాను అనేక సంక్షేమ చర్యలను చేపట్టింది.

నూతన పథకాలు

- 60 సంవత్సరాల పైబడ్డ వయోవృద్ధులైన 5 లక్షలమంది వ్యవసాయ కార్మికులకు ప్రతిమాసం వృద్ధాప్య పింఛన్ల పథకం క్రింద రూ. 30/- చెల్లింపు.
- రాష్ట్రంలోని రిక్షా కార్మికులకు తాము నడిపే రిక్షాలను స్వంతం చేసుకొనేందుకు వీలు కల్పిస్తూ సబ్సిడీ రూపంలో కోటి రూపాయలు మంజూరు; బ్యాంకుల నుండి ఋణ సౌకర్యం.
- ఆకుపచ్చ రేషనుకార్డుగల కుటుంబాలకు 1985 జనవరి 14 నుండి 50 శాతం సబ్సిడీ ధరకు ధోవతులు, నేతచీరల సరఫరా.
- వరిసేద్యం చేసే రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘం నిర్దేశించిన ధాన్యం సేకరణకు ధరలకు అదనంగా సహకార సంఘాల ద్వారా క్వింటాలు ఒక్కంటికి రూ. 10/- లు చెల్లింపు.
- అల్పసంఖ్యాకవర్గాల ఆర్థిక సంస్థ స్థాపన.
- హైదరాబాదు పాతబస్తీ అభివృద్ధి రూ. 20 కోట్లు కల్పన.

దుర్భిక్ష ప్రాంతాల్లో సహాయక చర్యలు

- దుర్భిక్షానికి గురైన ప్రాంతాలలో తక్షణ సహాయక పనులకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు విడుదల చేసింది. కేంద్రప్రభుత్వం మరొక రూ. 20 కోట్లు తాత్కాలిక గ్రాంటు మంజూరు చేసింది.
- సన్నకారు రైతులు తీసుకొన్న స్వల్పకాలిక ఋణాల తిరిగి చెల్లింపును 1985 జూన్ నాటికి వాయిదా వేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

DIPR / Andhra Pradesh, Advt. No. 10 / C4 / 84, Dt. 6-11-84

ఆంధ్రదేశ చరిత్రలో ముఖ్యఘట్టాలు

క్రీ॥ పూ॥	332	మెగస్తనీసు కళింగదేశ పర్యటన
,,	260	అశోకుడు కళింగదేశంపై యుద్ధం
,,	220	శాతవాహన రాజ్యస్థాపన
,,	184	మౌర్యరాజ్య పతనం
,,	171	ఖారవేలుడు సింహాసన మెక్కుట
క్రీ॥ శ॥	19-24	హాల శాతవాహుని పాలన, గాథాసప్తశతి రచన
,,	77	ప్లినీ అనే విదేశయాత్రికుని కాలం
,,	78	శాతవాహన యుగారంభం
,,	130	టాలమీశాస్త్రవేత్త భూగోళ రచన
,,	225	శాతవాహన యుగం అంతం
,,	225-277	ఇక్ష్వాకు రాజవంశ పాలన
,,	234	పల్లవ రాజ్యస్థాపన
,,	270-290	బృహత్పలాయన రాజవంశ పాలన
,,	300-420	శాలంకాయన రాజవంశ పరిపాలన
,,	336	సముద్రగుప్తుడు సింహాసన మెక్కుట
,,	343	వేంగిదేశంపై సముద్రగుప్తుని దండయాత్ర
,,	350-440	వాశిష్ఠి వంశస్థుల కళింగ పాలన
,,	375-500	ఆనందగోత్రికుల రాజ్యపాలన
,,	440-485	మాఠర వంశ కళింగ పాలన
,,	450-611	వేంగిదేశంలో విష్ణుకుండినుల వంశ పాలన
,,	497	గాంగవంశ రాజ్యస్థాపన
,,	550	పశ్చిమ చాళుక్య రాజ్యస్థాపన
క్రీ॥ శ॥	614	కుబ్జ విష్ణువర్ధనుడు సింహాసన మెక్కుట, తూర్పు చాళుక్య వంశీయుల పాలన ప్రారంభం.
,,	625	పల్లవరాజ్య పతనం
,,	631-35	రెండవ పులకేశి - కొల్లేరుకోట యుద్ధం.
,,	640	హ్యూయన్‌సాంగ్ ఆంధ్రదేశ పర్యటన.
,,	848-892	గుణగ విజయాదిత్యుని పరిపాలన
క్రీ॥ శ॥	892-918	మొదటి చాళుక్య భీమరాజు పాలన బుద్ధపంచారామాల నిర్మాణం
,,	945	మొదటి అమ్మరాజ విష్ణువర్ధనుని పాలన ప్రారంభం, రాజమహేంద్ర నగర నిర్మాణం.
,,	973	కళ్యాణి చాళుక్యరాజ్య స్థాపన.
,,	1022	రాజరాజనరేంద్రుని పరిపాలనా ఆరంభం
,,	1040	మహాకవి నన్నయ మహాభారత రచన, రాజరాజనరేంద్రునికి కృతిసమర్పణ
,,	1050	మల్లికార్జునపండితారాధ్యుని జననం
,,	1117	ఓరుగల్లు రాజధానిగా కాకతీయ బేతరాజు పరిపాలనారంభం.
,,	1176-82	పల్నాటియుద్ధం
,,	1198	కాకతీయ గణపతిదేవుని పరిపాలనారంభం

క్రీ॥ శ॥	1212-13	కోస్తా ఆంధ్ర కాకతీయ రాజుల ఆధిపత్యంలోకి వచ్చుట
,,	1230	తిక్కన సోమయాజి జననం
,,	1262	రుద్రమదేవి రాజ్యాధికారాన్ని చేపట్టుట
,,	1294	కాకతీయ ప్రతాపరుద్రుని పరిపాలనారంభం
,,	1303	అల్లావుద్దీన్ దక్కన్‌పై మొదటి దండయాత్ర
,,	1309	మాలికాఫర్ వరంగల్లు ముట్టడి
,,	1323	కాకతీయ రాజ్యపతనం, ప్రతాపరుద్రుని మరణం.
,,	1324	కొండవీటి రెడ్డిరాజ్య పాలనారంభం
,,	1325	ప్రోలయ నాయకత్వాన భద్రాచలం వద్ద రేకపల్లిలో తిరుగుబాటు, ప్రభుత్వ స్థాపన
క్రీ॥ శ॥	1336	విజయనగర రాజ్యస్థాపన
,,	1377	తెలంగాణా విముక్తి, కాపయ నాయకుని పరిపాలన ప్రారంభం
,,	1347	బహమనీ సుల్తానుల రాజ్య స్థాపన
,,	1400	శ్రీనాథుని పల్నాటి వీరచరిత్ర, కాశీఖండ రచన
,,	1424	కొండవీటి రెడ్డిరాజ్య పతనం
,,	1438	బమ్మెర పోతన భాగవత రచన
,,	1480	యోగి వేమన నిర్యాణం
,,	1510	కృష్ణదేవరాయలు పట్టాభిషేకం
,,	1512	గోల్కొండ రాజ్యస్థాపన
,,	1514-15	కృష్ణదేవరాయలు ఆంధ్రదేశ క్షేత్రయాత్ర
,,	1535	తంజావూరులో విజయనగర రాజ్యస్థాపన

WITH BEST COMPLIMENTS OF :—

Regd. No. 3823/83

Phones : Office : 23494
Factory :

Amaravathi Glass Works (P) Ltd.

Manufacture of Glass Containers

(Specialised in Goods (Goli Soda))

COMING SOON INTO PRODUCTION

Office : D. No. 26-1-133, Nagarampalem, G U N T U R - 522 004

Factory : G. T. Road, Lalpuram, G U N T U R - 522 006

క్రీ॥ శ॥	1539	మధురలో విజయనగర రాజ్యస్థాపన
,,	1565	తళ్ళికోట యుద్ధం, విజయనగర రాజ్యపతనం
క్రీ॥ శ॥	1572	గోల్కొండ నవాబులచే సర్కారు జిల్లాల ఆక్రమణ
,,	1611	మచిలీపట్టణంలో ఇంగ్లీషువారు ఫ్యాక్టరీని నెలకొల్పుట
,,	1628	భీమునిపట్నం, జగన్నాథపురం (కాకినాడ)లో డచ్చివారు ఫ్యాక్టరీల నిర్మాణం
,,	1639	మద్రాసులో కోట నిర్మాణానికి ఇంగ్లీషువారు చంద్రగిరి రాజువద్ద అనుమతి పొందుట.
,,	1669	మచిలీపట్టణంలో ఫ్రెంచివారిచే వ్యాపారం ప్రారంభం.
,,	1682	విశాఖపట్టణంలో ఇంగ్లీషువారు ఫ్యాక్టరీ స్థాపన
,,	1687	ఔరంగజేబుచే గోల్కొండ రాజ్య ఆక్రమణ
,,	1724	నైజాం నవాబుల పరిపాలన ప్రారంభం
,,	1753	కోస్తా జిల్లాలు ఫ్రెంచివారి వశమగుట
,,	1757	బొబ్బిలి యుద్ధం
,,	1758	చందుర్తిలో ఫ్రెంచివారికి, ఇంగ్లీషువారికి యుద్ధం.
,,	1759	కర్నల్ ఫోర్డుచే మచిలీపట్నం ఆక్రమణ
,,	1706	కోస్తా జిల్లాలు (గుంటూరు మినహా) ఇంగ్లీషువారికి శాశ్వత కౌలుకిస్తూ నైజాం నవాబు ఒప్పందం.
,,	1788	గుంటూరు జిల్లాను ఇంగ్లీషు వారికి నైజాం నవాబు దఖలుపర్చుట
,,	1800	నైజాం నవాబు కడప, కర్నూలు, బళ్ళారి, అనంతపురం జిల్లాలను ఇంగ్లీషువారికి స్వాధీనం చేయుట
,,	1801	ఆర్కాటు నవాబుచే నెల్లూరు జిల్లా ఇంగ్లీషువాళ్ళకు దఖలుపరుచుట
,,	1806	బందరులో సిపాయిల తిరుగుబాటు
,,	1806	మద్రాసులో తెలుగు గ్రంథ ప్రచురణ
,,	1823	ఇంగ్లీషువారు నైజాం నవాబుకు 116.5 లక్షల రూపాయలనిచ్చి ఉత్తర సర్కారు జిల్లాలపై అతనికున్న హక్కులను కొనివేయుట.
,,	1835	మొదటి తెలుగు- ఇంగ్లీషు నిఘంటువు ప్రచురణ
,,	1845-48	విశాఖపట్టణం జిల్లా, గోలుకొండ ఏజన్సీ ప్రజల చారిత్రాత్మక తిరుగుబాటు
,,	1848	యుగపురుషుడు కందుకూరి వీరేశలింగం పంతులుగారి జననం
,,	1851	గోదావరి ఆనకట్ట నిర్మాణం
,,	1855	కృష్ణ ఆనకట్ట నిర్మాణం
,,	1857	గోలుకొండ ఏజన్సీప్రజల ద్వితీయ బ్రిటిషు వ్యతిరేక పోరాటం
,,	1861	గురజాడ అప్పారావుగారి జననం
,,	1877	బకింగ్‌హాం కాలువ నిర్మాణం
,,	1879-80	ద్వారబంధాల చంద్రయ్య నాయకత్వాన రంపపితూరీ
,,	1886	ఆంధ్రలో (విశాఖపట్టణం) మొదటి గ్రంథాలయ స్థాపన
,,	1891	గోలుకొండ ఏజన్సీ ప్రజల తృతీయ పోరాటం

,,	1901	గుంటూరులో జొన్నవిత్తుల గుర్నాథం ప్రభృతులచే ఆంధ్ర సాహితీసంస్థ ఆవిర్భావం
,,	1906	విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి స్థాపన
,,	1903	బందరులో ఆంధ్ర మహాసభ
,,	1908	బొంబాయి నుండి ఆంధ్ర పత్రిక (వారపత్రిక) ప్రారంభం
,,	1912	కొమర్రాజు లక్ష్మణరావుగారిచే ఆంధ్ర విజ్ఞాన సర్వస్వ ప్రచురణ
,,	1913	బాపట్లలో ఆంధ్రమహాసభ సంస్థాపన
,,	1915	ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ విశాఖపట్టణంలో ఆంధ్ర మహాసభ తీర్మానం.
,,	1915	మహాకవి గురజాడ అప్పారావుగారి నిర్యాణం
,,	1919	వీరేశలింగంగారి నిర్యాణం
,,	1921	చీరాల-పేరాల పోరాటం
,,	1921	భారతదేశంలో ప్రప్రథమంగా పలనాడు, పెదనందిపాడులలో పన్నుల నిరాకరణోద్యమం
,,	1921	పలనాడు వీరహనుమంతు రూథర్‌ఫర్డ్ నాయకత్వంలో హత్య
,,	1922	అల్లూరి సీతారామరాజు నాయకత్వములో మన్యంప్రజల తిరుగుబాటు
,,	1923	ఆంధ్రా బ్యాంకు స్థాపన
,,	1923	కాకినాడలో అఖిల భారత కాంగ్రెసు సమావేశం
,,	1926	ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతిష్ఠాపన
,,	1927	ఆంధ్ర నాటక కళాపరిషత్ స్థాపన
,,	1928	ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ స్థాపన
,,	1928	మద్రాసులో ఆంధ్ర వాణిజ్యమండలి ప్రారంభం
,,	1930	హెచ్. యం. రెడ్డిగారిచే తొలి తెలుగుచిత్ర నిర్మాణం
,,	1930	జోగిపేటలో మొదటి తెలంగాణా ఆంధ్ర మహాసభ
,,	1933	విశాఖపట్టణం హార్బరు నిర్మాణం ప్రారంభం
,,	1934	ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ పుట్టుక
,,	1946	తెలంగాణా సాయుధ పోరాటం ప్రారంభం
,,	1947	స్వతంత్ర భారత్ అవతరణ
,,	1947	జమీందారీ రద్దు సమస్యపై మద్రాసు రైతు యాత్ర
,,	1951	ఫిబ్రవరి 11, వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి ప్రారంభోత్సవం
,,	1954	శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన.
,,	1954	ఫిబ్రవరి 13, ప్రకాశం బ్యారేజికి శంఖుస్థాపన
,,	1955	అక్టోబరు 2, తుంగభద్ర ప్రాజక్టు దిగువ కాల్వ పథకానికి ప్రారంభం
,,	1955	డిశంబరు 19, నాగార్జున ప్రాజక్టుకు శంఖుస్థాపన
,,	1956	నవంబరు 1, ఆంధ్రప్రదేశ్ అవతరణ.

చదవండి ! చదివించండి !

ఆంధ్రనగారా

విజ్ఞానవంతులు కండి !

With best Compliments of:



Phone : 2 3 4 5 9

VIJAYA COTTON ENTERPRISES

GORANTLA . 522034

GUNTUR Dist.

WITH BEST COMPLIMENTS OF :—

Phones : Shop : 23674
Resi. : 24976

Padarthy Enterprises

CEMENT, CEMENT SHEETS, SANITARYWARE,
PAINTS & HARDWARE MERCHANTS

Distributors for :
M/s. Ravi Paints & Chemicals Ltd., Madras.

Authorised Stockists for :
M s. Southeran Asbestos Cement Ltd., ("RAMCO") Cement Sheets)

Stockists for :
Garware Paints Ltd., Bombay, Jenson & Nicholson (India) Ltd., Calcutta

UNION BANK ROAD, **GUNTUR-522003**

WITH BEST COMPLIMENTS OF :—

... [illegible], బాంగిల్స్, ప్రెజెంటేషన్సు వస్తువులు సరికొత్త రకములు లభించును

— ఒక్కసారి మా దుకాణమునకు దయచేయండి —

LAKSHMI NOVELTIES

Leela Mahal Road, Kothapet,

GUNTUR-522001 (A.P.)

ORIENTAL RESEARCH INSTITUTE
TIRUPATI
No.
Da
UNIV... LIBRARY

ఆంధ్రప్రదేశ్ మిమ్మల్ని
ఆహ్వానిస్తోంది

అనాదిగా తెలుగు ప్రజలు లలితకళలకు పెట్టింది పేరు. శిల్పచిత్రకళలు, సాహిత్యకళలు, సాహిత్య సంగీతాలు తెలుగు వారి చేతిలో ఎన్నెన్నో సోయగాలు పోయి శోభించాయి.

దక్షిణ భారతానికి సింహద్వారాలు తెరచే ఆంధ్రప్రదేశ్‌ను దర్శించండి. భిన్న భిన్న ప్రాంతాలతో రకరకాల సౌందర్య నిధులతో కళ్ళకు విందుచేసే నేల యిది.

శాతవాహనుల శిల్ప విన్యాసం, చాళుక్యుల నిర్మాణ ప్రాభవం, కాకతీయుల శిల్ప చాతుర్యం, కుతుబ్ షాహీయుల కట్టడాల కౌశలం ప్రత్యక్షంగా చూసి ఆనందించండి.

సందర్శించండి :

- చరిత్ర ప్రసిద్ధిగాంచిన చార్మినార్, గోల్కొండ కోట
- కుతుబ్ షాహీల సమాధులు
- అమరావతి, నాగార్జున కొండల్లోని బౌద్ధ స్థూపాలు
- లేపాక్షిలోని బ్రహ్మాండమైన రాతి నంది
- తిరుపతి, సింహాచలం, శ్రీశైలం, భద్రాద్రిలోని పురాతన దేవాలయాలు
- విశాఖపట్నం సముద్రతీరపు యిసుక తిన్నెలు

రండి, ఈ అపురూప దృశ్యాలను దర్శించండి. ఇక్కడి ప్రజల సహృదయ, స్నేహాభిమానాలను స్వయంగా అనుభవించండి.

డి.ఐ.పి.ఆర్., ఆంధ్రప్రదేశ్ Proc. No. 588 / ADVT IIX / 84 23-11-84


ఆంధ్రజాతి ఐక్యత కొరకు ప్రాణాలర్పించిన
శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగఫలితం
ఆంధ్రప్రదేశ్ 28వ. అవతరణోత్సవ సందర్భమున
మా శుభాకాంక్షలు.
ఇదిగో వస్తోంది!
సమర్థవంతమైన
ఆటో-రథం
చైర్మన్
డా॥ సుంకు బలరామ్
సుంకు
సితారా